There can be only three batches in the Public Examination since the duration of the Second Paper is two hours.

2. An oral and practical Examination, including mechanism, embracing the following simple questions on the manipulation and care of the machines; possible desects and temporary derangements, their causes and rectification, alignment, tension, inking, devices, marginal notes the methods of spacing and stencil cutting and the taking of duplicates.

GOVERNMENT OF ANDHRA PRADESH

TECHNICAL EXAMINATION: ACCOUNTANCY
LOWER GRADE

1. Theory of Double entry – Objects and Advantages.
2. Journal – Rules for journalising.
3. Ledger – Kinds of accounts balancing and closing of accounts.
4. Tribal Balances – Objects – Errors disclosed and not disclosed and their rectification — Agreement of tribal balance—difference in books of accounts and suspense accounts.
5. Subsidiary journals (a) Cash Book Simple and Columnar Petty cash book – Bank Reconciliation Statement (b) Purchase – Sales Returns and Bills Books and Journal Proper.

6. Final accounts of a Sole Trader – Manufacturing Trading and profit and loss accounts and balance sheet making simple adjustments — Provision for bad debits discounts reserves on debtors and creditors balances provision for unpaid and prepaid amounts.

7. Bills of Exchange Hundies Promissory Notes and Cheques Transactions relating thereto.

8. Consignments — Complete and incomplete — Outward and inward Consignments — Account Sales P.oforma Invoice Del Credare Commission Transactions — relating thereto.

9. Depreciation Methods (a) Straight line (b) Reducting balance and (c) Revaluation.

10. Single entry book – Keeping Its defects — Ascertainment of profits under single entry system.

11. Partnership Accounts – Simple problems involving adjustments on admission and retirement of partners Good will and its treatment in accounts.

12. Joint Stock Company Accounts — Formation Issue Allotment and calls on shares and Debentures Forfeiture and Re-issue of shares preparation of profit and loss account and balancc sheet.

13. Commercial Terms and abbreviations in connection with the above.

The Examination will be entirely a written examination.

I. Paper 1 to 7 Time — Three hours.

II. Paper 8 to 13 Time — Three hours.

	Maximum		Minimum for passing	
	Subject matter.	Handwriting and neatness of execution.	First class	Second Class
First Paper ..	90	+ 10 ..	75 ..	45
Second Paper ..	90	+ 10 ..	75 ..	45
Total ..	180	+ 20 ..	150 ..	90

Books recommended :

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, రాజమండ్రిలో Vocational Training Graduate course నడుపుతున్నారు. దీనిని ప్రభుత్వం recognize చేయలేదు. ప్రభుత్వంవారు University కి వ్రాసి దీని recognition కొరకు ప్రయత్నం చేస్తారా?

(శ్రీ ఎ. రామస్వామి:—ఆలోచిస్తాము.

Answers to questions Nos. 785, 786, 788, 789, 793, 794 and 798 to 800 are included under Written Answers to Questions.

WRITTEN ANSWERS TO QUESTION

LAVONI CASES PENDING UNDER MANERU PROJECT

785—

*1478-(S) Q.— Sri G. Bupati (Nerella) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the reasons for keeping in pendancy the Lavoni cases which have been recommended under Maneru Project so far;

(b) the total extent of ayacut of the said project and the extent of cultivated land (Kastu) and uncultivated (Pandau) therein respectively; and

(c) the reasons for having uncultivated land (Padavu) therein?

A:—

(a) Laoni cases are pending for want of details in the Collector's office relating to market value of the land under the commanded area of Maneru Project. The Collector is being instructed to obtain from the Chief Engineer (Major Irrigation & General) the details of the market value as fixed in the Project estimate and then dispose of the pending laoni cases.

(b) 17,000-00, 13,131-30 and 3,868-10 acres respectively.

(c) For want of some more sluices at the tail end of the villages and also due to lack of supply of water on account of accumulation of silt in the canals.

HUTS IN YOUSUFGUDA TANK

786—

*1486-(T) Q.—Sri Sultan Salahuddi Owasi (Charminar) :—Will the hon. Minister for Revenue and Civil Supplties be pleased to state:

(a) whether it is a fact that a large number of houses and huts are pitched up in the tank of Yousufguda;

(b) whether it is a fact that Kisans of the area lodged a complaint to the Chief Minister and Collector of Hyderabad district for evicting the hut dwellers;

(c) whether it is a fact that by converting the tank into a housing colony, about 200 acres of land under cultivation will suffer for want of water; and

(d) whether it is a fact that almost all the hut dwellers, possess their own houses elsewhere?

A:—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) There is no proposal to convert the tank into housing Colony

(d) No, Sir.

ADMINISTRATION OF SUB-JAILS

788—

* 1602 Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Prisons be pleased to state:

(a) whether it is a fact that the administration of Sub-Jails is going to be taken over by the Jails Department;

(b) if so, the reasons therefor; and

(c) when is the transfer likely to take place?

A:—

(a) Yes, Sir, ultimately.

(b) For better administration and to provide more facilities to the prisoners.

(c) When the financial position improves.

AUDIT OF ACCOUNTS OF GOVERMENT HOSTELS

789—

* 1500 (O) Q.—Sri N. Raghava Reddy :— Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether the accounts of the Government hostels in the State are being audited by the Government;

(b) if so, by whom;

(c) if not, whether steps will be taken at least now; and

(d) whether steps will be taken to get the accounts of the subsidised hostels audited ?

A:—

(a) Yes, Sir.

(b) By Local Fund Accounts Department.

(c) Does not arise.

(d) The accounts of the Subsidised Hostels are being audited by Local Fund Accounts Department.

LICENCE FOR WINE DEALERS

793—

* 1509 Q. Sri Ahmed Hussain :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

(a) whether there is any proposal before the Government to grant further licence to the new dealers and retailers of wine; and

(b) if so, when it will be implemented ?

A:—

(a) Applications have been received for grant of new licences for vending foreign liquor wine etc.

(b) They are under the consideration of Government.

EXPORT OF KHANDSARI

794—

* 1353 Q.— Sri K. Rajamallu (Chinnur) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that the Khandsari is allowed to be exported to other States by the dealers and the producers as well; and

(b) whether the Government have any sort of control over the prices of jaggery and khandsari?

A:—

(a) By the millers (producers) only.

(b) Not at the moment.

SALE OF STAMPS

798—

* 1488 (P) Q.—Sri V. Palavelli :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that the Government is proposing to entrust the sale of stamps to retired clerks instead of stamp vendors; and

(b) if so, the reasons therefor ?

A :—

(a) No, Sir.

(b) Does not arise.

SANCTION FOR HOSTEL AT ILLURU VILLAGE

799—

* 1492-(T) Q.—Sarvasri T. Purushotham Rao, D Satyanarayana (Chevella) and R. Bhoom Rao (Bodhan) :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that sanction has been given for a hostel at Illuru Village, Madhira Panchayat Samithi, Khammam District for the years 1966-67 and 1967-68 by the Social Welfare Department;

(b) whether the Panchayat Samithi or the Zilla Parishad or the District Social Welfare Officer, stating that the said hostel was functioning there, have requested the Government for the sanction of the same;

(c) whether the Samithi or the Block Development Officer or the District Social Welfare Officer have submitted any report after inspection stating that the said hostel functioned last year; and

(d) whether the Government will take any action in view of the fact that efforts are being made to obtain grants by creating a fictitious record stating that the said hostel which has not existed at all has functioned there last year ?

A:—

(a) A Harijan Boys Hostel at Illuru was recognised during 1966-67 by mistake. It has since been cancelled. No Scholarships or boarding grants were paid.

(b) and (c) No, Sir.

(d) Yes, Sir.

HOSTELS IN DARSI AND PODILI TALUKS

800—

* 1500-(B) Q.—Sri R. Mahananda (Darsi) :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that some of the Hostel (Private-subsidised) Managers gave up running of the Hostels in Darsi and Podili taluks, Nellore District due to difficulties in getting grants regularly and hence the boarders are left to themselves; and

(b) is there any proposal to start Government Hostels at their places of Kurichedu and Tarlupadu in Nellore District this year ?

A:—

(a) and (b)—No, Sir.

MOTIONS

re: No-Confidence in the Council of Ministers

Mr. Speaker :—I have received two notices of No-Confidence Motion today. The first one is signed by Sarvasri G. Latchanna, Ch. Rajeswara Rao, T. Nagi Reddy, Vavilala Gopalakrishnayya, B. V. Ramanayya, Salahuddin Owasi, A. Madhava Rao and C.V.K. Rao.

How can I receive more than one notice ? Sri C. V. K. Rao signed the No-Confidence Motion along with the other Members; and again, separately he wants to send one.

Sri C. V. K. Rao :—It can be merged.

Mr. Speaker :—Sri K. Butchirayudu's motions reads like this:

"This House expresses its want of confidence in the Council of Ministers."

The next one is signed by Sri B. Ratnasabhapathi, Sri K. Govinda Rao, Sri V. Rama Rao and Srimati J. Eswaribai and Sri K. Butchirayudu. It reads like this :

"This House expresses its want of confidence in the Council of Ministers."

Are they asking the leave of the House?

Sri Ch. Rajeswara Rao :—Yes.

Mr. Speaker :—Those in favour of leave being granted may please rise in their seats.

(Sixty-two Members rose in their seats)

Mr. Speaker :—Since the number of Members standing is more than 58, viz. the required number of Members for granting leave, i.e. one fifth of the total members of the House, leave is granted.

I shall fix the dates and time in consultation with the Leader of the House as well as the leaders of opposition parties. We shall take it after fifteen minutes. We shall discuss the Motion this morning, today afternoon and tomorrow morning.

Sri K. Brahmananda Reddy:-If it is convenient, it may be taken up straightaway.

Mr. Speaker :—After ten minutes. it will be taken.

Sri C. V. K. Rao :—The Chief Minister is very sportive ; that should be, Sir.

Mr. Speaker :—They anticipate all your moves. (Laughter)

Sri B Ratnasabhapathi :—I have given notice of an adjournment motion yesterday.

Mr. Speaker :—Why should there be adjournment motions when you are having a vote of no-confidence ?

Sri B. Ratnasabhapathi :—Before it is taken up, I just want to know what has happened to my adjournment motion ?

Mr. Speaker :—The convention is that when a motion of no-confidence is moved all adjournment motions lapse. They are not taken note of. Nobody takes notice of adjournment motions; they are less important.

Sri T. Nagi Reddy :—True, Sir ; the House cannot be adjourned when there is a motion of no-confidence.

Mr. Speaker :—That is what I am saying.

POINT OF INFORMATION

re :—THE HEALTH OF SRI A. C. SUBBA REDDY, MINISTER FOR HOME.

(శ్రీ ఎం. వీరరాఘవరావు :—అధ్యక్షా ! Home Minister సుబ్బారెడ్డి గారి ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని తెలిసింది. ఆ విషయమై ముఖ్యమంత్రి గారు వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నిన్ననే, నేను డాక్టర్ గారితో Phone లో మాట్లాడినాను. కొంత శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉందని తెలిపింది. అందుకని ఈ వేళ వెళ్లాలని అనుకొన్నాను. But I have to post pone it Sir. Again I have put a Trunk Call and I am excpecting it in the after-

noonagain Sir. హైదరాబాదులో మొన్న వచ్చిన దానికంటే కొంచం చెడిందని అంటున్నారు. But in any case I will get more particulars Sir.

శ్రీ ఎస్. వేమయ్య :—ఆయన వెళ్లి రావటం అవసరం అయితే వెళ్లి రమ్మనండి. తర్వాత take up చేయవచ్చు అదికూడా ముఖ్యమైనటువంటి సమస్య కాబట్టి—వెళ్లి రావటం అవసరం అయితే వెళ్లి రావటం మంచిది.

Mr. Speaker.—Let us take up some other work. It depends upon the condition.

Sri K. Brahmananda Reddy :—If we can furnish this today or tommorrow and then I will go.

Mr. Speaker :—Do you want to go? tomorrow evening

Sri K. Brahmananda Reddy :—I hope, Sir, tomorrow we can complete by 6-30 p.m. and then I can go by plane, at 7-30 p.m.

Mr. Speaker :—Tomorrow by 1-30 it will be over. We will be sitting today evening also from 4 O' clock. Discussion will be taken up now and again from 4 to 8 p.m. and again tomorrow from 9-30 to 1-30.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సుబ్బారెడ్డిగారు హైదరాబాదులో ఉన్నారని విన్నాను అయితే ఇక్కడ లేరా?

మిస్టర్ స్పీకర్ :—మద్రాసు పోయినారు.

PAPERS LAID ON THE TABLE

Ad hoc Regulation making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963

Sri K Brahmananda Reddy :—Sir, I beg to lay on the Table a copy of the ad hoc Regulation issued with G. O. Ms. No. 637, General Administration (Services-A) dated 19-7-1967 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963, in accordance with clause (5) of article 320 of the Constitution.

Mr. Speaker :—Paper laid on the Table.

Motion

re: No-Confidence in the Council of Ministers

Sri G. Latchanna :—Sir, I beg to move :

"This House expresses its want of confidence in the Council o Ministers."

Mr. Speaker :—Motion moved.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా! ఈ నాడు ఈ విశ్వాసరాహిత్య తీర్మానం ప్రకటించవలసిన సందర్భం ఎందుకు వచ్చింది అనే విషయమై తమరు ఆ యొక్క మరి ప్రతి పక్షాల వారి యొక్క అసంతృప్తిని ప్రకటించడానికి గాను వేరే మార్గం లేక తప్పనిసరి అయి చేయవలసి వచ్చిందన్న సత్యాన్ని తమరు గమనించి ఉంటారని నా విశ్వాసం. అధ్యక్షా! మీరు చూస్తూనే ఉన్నారు. 1967 వ సం॥ ఎన్నికలు అయిన తరువాత, ఏది అయినా న్యాయమైన సమస్యమీద ప్రతిపక్షం

ఏది అయినా సూచనచేస్తే అధికారపక్షం అనేది, దానియొక్క మంచి చెడ్డల గురించి చర్చించడంగాని, దాన్ని విమర్శించటంగాని లేక ప్రతిపక్షాలు చేసిన సూచనలలో ఉన్నటువంటి అసభ్యతను, అసంబద్ధాన్ని నచ్చచెప్పడానికి ప్రయత్నించటం గాని అనే ధోరణి అధికార పక్షానికి పూర్తిగా లేకుండా పోయిందని చెప్పేదానికి అనేక నిదర్శనాలు ఉన్నాయి. ఉదాహరణకు Land Revenue సమస్య పరిశీలించబడింది. ఈ land revenue సమస్య అనేది గత 6 ఏండ్లనుంచి ప్రజాసామాన్యంలో జరుగుతున్నటువంటి తీవ్రమైన సంచలనం, ఆందోళనకు కారణం అయిన సమస్య. 62 ఎలక్షన్స్‌లో ఏమాత్రం అయినా Congress Manifesto పరిశీలిస్తే రైతులకు అనేక విధాల సదుపాయాలు చేస్తాం వారియొక్క జీవితం తీర్చి దిద్దుతాం. అన్న మాటలు, ఎన్నికల ప్రణాళికలలో ఉపయోగించటం, ఎన్నికలలో రైతు బాగుపడాలంటే "ఎద్దులకే" ముద్ర వేయండని ప్రచారం చేసుకోవటం "ఎద్దులకే" ముద్రవేసి. Majority తెచ్చుకొన్న తర్వాత రైతులు నెత్తిమీద చేయిపెట్టటం అలవాటుగా మారిపోయింది. ఎప్పుడు, ఏ విధంగా డబ్బు కావాలన్న డబ్బు అవసరంగా కావలసివచ్చింది కాబట్టి వ్యవసాయం మీద పన్ను వేయాలనే సంకల్పం తప్ప ఎంతవరకు భారం పడింది, ఇక వీరిమీద భారంవేయటం సబబా అనిగాని, ఏ విధంగా ఆర్థిక సమస్యను పద్ధుబాటు చేసుకొనడానికి మరొక మార్గాలు ఉన్నవా, లేవా అనే పరిశీలన చేయకుండా, సంపూర్ణంగా, ప్రభుత్వానికి అవసరం అయినప్పుడల్లా మాకు డబ్బు కావాలి కాబట్టి ఏదో విధంగా రైతులు మీద పన్నులు వేయాలనే పద్ధతిసాగి పోతోంది

అధ్యక్షా! ప్రత్యేకంగా గత 10 ఏండ్ల చరిత్ర చూస్తే, ఇప్పటికి అనేక రూపాలుగా పన్నులు పెంచారు. Irrigation case అన్నారు. అంతే గాకుండా Equalization మామూలుగా తక్కువ శిస్తు ఉన్న భూములు—ఎక్కువ శిస్తు ఉన్న

[Mr. Deputy Speaker in the Chair]

భూములు కలిపి సరిసమానం చేస్తాం అని చెప్పి, ఎక్కువ దానితో తక్కువ పెంచుకొంటూ వచ్చారే గాని,—అది ఎక్కువ ఎంత అయింది, ఇది తక్కువలో ఉండటం సబబా కాదా అనే పరిశీలన మాత్రం లేకుండా, మొత్తం మీద డబ్బు పెంచడానికి ఏనో ఒక సాకు తీసుకొని పెంచటం సాగుతూవచ్చింది. 62 లో రూపాయికి—రూపాయి అని పేరు చెప్పి—రూపాయికి, 3, 4, 5 రూపాయలకు పెరిగిన సంధర్భాన్నీ ప్రభుత్వ దృష్టికి, Select Committee స్థాయిలో—ఇది సబబుకాదు, ఈ నాడు భారత రాజ్యాంగ చట్టం ప్రకారం—మన దొయొక్క భూమిశిస్తు విధానం ఆములు సందేహాస్పదంగా ఉందని—ఆసలు ఈ నాడు ఆమలులో ఉన్నటువంటి భూమిశిస్తు చట్ట బద్ధం కాదనే సమస్య ఉండవే ఉండగా, శిస్తు మీద శిస్తు పెంచే ఈ చర్య చెల్లదు సుమా, దీని వల్ల చాలా ఆందోళనలు, అశాంతులు వస్తున్నాయని, శాసన సభలో, Select Committee లో ఎన్నో విధాల నచ్చచెప్పినా, ప్రభుత్వం తమ యొక్క సంఖ్యా బలాన్ని ఆధారంగా చేసుకొని—మళ్ళి మళ్ళి మూడేమో వ్యయాలు శిస్తులు పెంచడానికే అధికారం ఇచ్చారనే ధోర

హంకార పూరితమైనటువంటి సమాధానాలు, ప్రకటనలు చేస్తూ—శిస్తు పెంచిన సంగతి తమకు తెలుసు. ఆ విధంగా పెంచిన తర్వాత, ఏర్పడిన పరిస్థితిలో, తమ సంఖ్యా బలాన్ని చూచుకొని వ్యవహారం చేసేటప్పుడు, ప్రజలకు తప్పని సరి అయి, తమ యొక్క అసంతృప్తిని ప్రకటించడానికి—ప్రతి పక్షాలు సత్యాగ్రహాలు ప్రారంభించక తప్పని పరిస్థితి ఆనాడు ఏర్పడింది. సత్యాగ్రహాలు సాగుతూఉంటె, చైనావారి దురాక్రమణ వచ్చింది. మన జాతీయ స్వాతంత్రం మీద దాడి జరుగుతున్నప్పుడు, దేశంలో సత్యాగ్రహాలు చేయడం అనేది సబబు కాదని, సత్యాగ్రహాలు విరమించుకొన్నాం, ఈ స్వారాజ్యం వచ్చిన తరువాత, వారు అధికారానికి వచ్చినా తమకు డబ్బుకావలసివచ్చినపుడల్లా రైతుమీద శిస్తులు పెంచడమే ఒక పరిపాటి కాదు, ఒక అలవాటు క్రింద మారిపోయింది. దీనిని ఏ విధంగానైనా అడ్డుకోకపోతే ఈ రోజు రూపాయికి రూపాయి అని 5 రూపాయలు పెంచారు రేపు ఇంకొక 10 రూపాయలు పెంచవచ్చు. మొత్తం మీద ప్రభుత్వము యొక్క సంకల్పం, వారియొక్క land ceiling లోనే, ఆ సిద్ధాంతం ద్వారా అసలు రైతుకు భూమి లేకుండా చేద్దాము అనే సంకల్పం ఇందులో స్పష్టంగా కన్పడుతుంది. రైతు మీద శిస్తులు పెంచితే, ఈ భూభారమునకు అక్కరలేదని వాడంతటవాడే తొలగిపోతాడు, మాకు ఇంకేమి బాధలేదు అనే దురుద్దేశం ఈ ప్రభుత్వానికి స్పష్టంగా కన్పడుతుంది. దీని యొక్క న్యాయాన్యాయాలు, కనీసం న్యాయ స్థానంలోనైనా తేల్చుకొండామని తప్పని సరి అయి ఈ వ్యాయస్థానానికి ఈ వ్యాజ్యాలు తీసుకువెళ్లడం జరిగింది. మొట్ట మొదటసారిగా, శ్రీకాకుళం, సోంపేట తాలూకాల నుంచి ముగ్గురి చేత ఒక వ్యాజ్యం వెళ్లడం జరిగింది. ఒకరికి 3 రెట్లు, ఒకరికి 4 రెట్లు ఒకరికి 5 రెట్లు పెరిగిన సందర్భాలలో వ్యాజ్యం వేస్తే, High Court వారు ఆ వ్యాజ్యాన్ని file లోకి తీసుకొంటె, stay order ముగ్గురికే వర్తిస్తుందని అన్నారు. అందువల్ల తప్పనిసరిఅయి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారము చేసి అవేకమంది అనేక జిల్లాల గురించి, సుమారు ఆరువేలకుపైగా వకాల్తాలు దాఖలుచేసి, Writs దాఖలుచేసిన సంగతి తమందరికి తెలుసు. అవన్నీ పరిశీలించారు. High Court అనేది ఒక ప్రతి పక్షానికో, అధికార పక్షానికో సంబంధించిందికాదు. న్యాయముగా, ధర్మంగా, మన రాజ్యాంగచట్ట సూత్రాన్ని పరిశీలించుకొని వారు అన్ని విషయాలను సమగ్రముగా పరిశీలించి ప్రభుత్వానికి భూమిమీద శిస్తువేసే అధికారము ఉన్నా, ఆ అధికారానికి ఒక పద్ధతి ఉన్నది. మన రాజ్యాంగ చట్టములో చెప్పబడినటువంటి ధర్మశాస్త్రానికి సంబంధించి అది ఒక పద్ధతిమీదనే అమలు చేయవలసిందేగాని తమకు డబ్బుకావాలి కాబట్టి తమకు ఇష్టంవచ్చినట్లుగా పెంచుకోడానికి వీలులేదనే భావముతో వారు స్పష్టంగా settlements జరుగకుండా, తరాలు నిర్ణయించకుండా మరి ఏ తరానికి, ఏ భూమికి ఎంత పండుతున్నది, దానికి కిమ్మత్తు ఎంత అవుతున్నది, రైతుకు ఎంత మిగులుతుంది, అనే విషయాలు పరిశీలించకుండా శిస్తు నిర్ణయమేచేయడానికే వీలులేదని, అటువంటి శిస్తు నిర్ణయం వర్తతులు అమలులో ఉండేటప్పుడు, ఆ శిస్తు పెంచడం తప్పు అనే విషయం మీదను, మనయొక్క ప్రధానంగా 4 సూత్రాలమీద, మన

యొక్క ఈ అదనపు శిస్తు చట్టమును High Court రద్దు చేసింది. అందులో మొదటిది ఏమో settlement అన్నారు. రెండవది, వేసినటువంటి శిస్తుగాని, పెంచిన శిస్తుగాని equity గా ఉండాలని, సమానంగా ఉండాలని, అంటే ఇప్పుడు హైదరాబాదులో ఒకటవ తరం భూమికి ఎంత శిస్తు పెంచుతున్నారో, అదే ఆదిలాబాదులో ఉన్నటువంటి ఒకటవ తరముకుకూడా అదే దామాషాలోనే ఉండాలిగాని అక్కడ 20 రూ. లు ఉంటే, ఇక్కడ 30 రూ. లు గాని, ఇక్కడ 30 రూ. లు ఉంటె, అక్కడ 50 రూ. లు గాని ఉండకూడదని అది అసమంజసం, ఆ విధంగా అసమానత్వం పనికిరాదనే సూత్రంమీద ఈ అదనపు శిస్తు చట్టము కొట్టివేయడం తమకు తెలుసు. కొట్టివేసిన తరువాత, ఈ ప్రభుత్వము ఆ నాడు ఆర్థిక మంత్రిగా ఉన్నటువంటి నేటి మన ముఖ్యమంత్రిగారి హయాములో ఈ అదనపు శిస్తు బిల్లు వచ్చింది. High Court దానిని కొట్టివేసేసరికి, మన ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడుకూడా ముఖ్యమంత్రిగా ఉండి High Court వారు చెప్పిన దానిలో సబబు ఉన్నదా లేదా అనేది ఆలోచించడానికికూడా అవకాశం ఇవ్వకుండా మేము appeal కు వెళ్లుతాము అన్నారు. Appeal కు వెళ్ళారు. ఎవరి డబ్బుమీద appeal కు వెళ్ళారు. మళ్లీ మన రైతుల దగ్గర పిండిన రక్తము తోనే వారిమీదనే appeal చేశారు. Supreme Court లో appeal చేశారు. న్యాయశాస్త్రరీత్యా వారికి appeal చేయడానికి అధికారము ఉన్నా, ఈ నాడు రైతులగురించి, ఇన్ని ఆందోళనలు, ఇన్ని సత్యాగ్రహాలు జరుగుతున్నాయి, ఇన్ని వేలమంది జైలుకు వెళ్ళారు. ఇన్ని బాధలు పడ్డారు. High Court శాస్త్రానికి సంబంధించినంతవరకు ఉన్నతమైన న్యాయస్థానం, అది తీర్పు ఇచ్చింది. అందులో ఏదైన సబబు ఉందో లేదో చూస్తాము, పరిశీలిస్తాము అనే సంకల్పంకూడా వారికి కలుగలేదు. ఏదైన, మాకు అధికారము ఉన్నది, ప్రజల డబ్బు మన చేతిలో ఉన్నది. కాబట్టి మనము appeal కు పోదాము అని appeal కు పోయివారు. Appeal కు పోయి, Stay order తెచ్చుకొన్నారు. Stay order పరతులు పరిశీలిస్తే, ఆ Stay order లో స్పష్టంగా ఏదైనా పరిస్థితులలో ఈ ప్రభుత్వము appeal కొట్టివేసేటప్పుడు, అదనంగా వసూలుచేసిన డబ్బు కోర్టువారు చెప్పిన రీతిగా మళ్లీ ముదరా ఇస్తాము అని మీరు ఇస్తే మేము Stay order ఇస్తాము అని ఒక condition పెట్టింది. High Court ఆ condition కు ఒప్పుకొన్నది మన ప్రభుత్వము. దానికి ఒప్పుకొనే Stay order ఏమో తెచ్చుకొన్నారు. ఆ Stay order లో స్పష్టంగా అసలు శిస్తుకు, అదనపు శిస్తుకు వేరు వేరు రశీదులు ఇవ్వాలని అన్నారు. ఎన్నిచోట్ల రసీదులు ఇవ్వబడినాయి అనేది ఆత్మ పరిశోధన చేయాలని మనవి చేస్తున్నాను. Stay order దొరికిందే తడవుగా ఉద్యోగులను ఉసిగొల్పారు, గ్రామాలమీదికి. కలెక్టర్లసమావేశం పెట్టి మళ్ళీ ఈ Supreme Court తీర్పు పరిష్కారం అయ్యేలోగా పాత బకాయిలతో నిమిత్తంగా పూర్తిగా డబ్బు వసూలుచేయాలనే ఒక సంకల్పం పెట్టుకొని ఆ విధంగా ఎవరు వసూలు చేయకపోతే ఆ కలెక్టరును పనికిమాలిన కలెక్టరుగా మేము పరిగణిస్తాము అని వాళ్ళమీద దాడిచేసి, నిర్భంధనచేసి, రైతులమీద తమకు ఉన్నటువంటి అపార మైన ప్రేమ, కరుణ, యావత్తుకూడా ఒకసారి వొలకపోశారు. గ్రామాలమీదికి

రండయాత్రలు పాగించారు. Supreme Court ఇచ్చిన condition కు గాని, షరతుకుగాని ఏ మాత్రం మర్యాద చూపించకుండా, మరి వారికికూడా అవసరం లేని ఎంత, అసలు లిస్టు ఎంతో ఈ రోజుకుకూడా లెక్కలు తెలియవు ప్రభుత్వానికి. మరి ప్రభుత్వానికే తెలియనప్పుడు, అధికారులకు తెలిసే విషయంలేదు. వేరువేరు రసీదులు ఇవ్వమంటే, ఇవ్వకుండానే అసలు పట్టాదారు ఒకరైతే, భూమి దున్నేవాడు ఒకరైతే, పొరపాటున ఆ joint family కి చెంది భూమితో నిమిత్తం లేకుండా బ్రతుకుతున్న వాళ్ల ఇళ్లలోకూడా బొరబడుతూ జబర్దస్తీగా, అమానుషంగా కిరాతులలాగా ఇవి సాగించారు. సాగిస్తూ, ఒక ప్రక్కన దేశరక్షణ అనే పేరుచూపిస్తూ, జాతీయ రక్షణ అనే పేరు చూపిస్తూ Emergency Act వల్ల ఏర్పడినటువంటి హక్కులను చేజపట్టుకొని రైతులమీద విశ్వవిహారం సాగించారేగాని న్యాయాన్యాయాలను పరిశీలించారు అని చెప్పడానికి వారికి ఏమాత్రం అవకాశంలేదు. అవిధంగా సాగించి, మొత్తం డబ్బు అంతా గుంజుకొని తీరా మోసి వ్యవహారం ఎన్నికల వరకు వచ్చింది. ఎన్నికల సందర్భంలో, తమకు తెలిసిన విషయమే. ఆటు కాంగ్రెసు ప్రభుత్వము మరి ఆ అధికారములో మొట్ట మొదట్లో మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము అయ్యో అయ్యో, ఈ భూమి లిస్టులు చాలా దుర్మార్గము అయినవి, పురాతనమైనవి, ఇవి మేము తిరిగి రాబోయే ఎన్నికల అనంతరం తప్పకుండా రద్దు చేస్తామని Cabinet లో తీర్మానం కూడా చేయకుండా ఒక ప్రత్యేకమైనటువంటి కమిటీని వారు వేశారు. ఒక Special Officer ను వేశారు. ఈ భూమి లిస్టు రద్దు చేయడానికి అవసరమైన చర్యలను ఏవిధంగా తీసుకోవాలో పరిశీలించడానికి ఒక Special Officer ను నియమించిన సంగతి తమకు తెలుసు. దాని వెంటనే మైసూరు కాంగ్రెసు ప్రభుత్వము, మధ్య ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వము, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వము, యావన్మంది కూడా మేము రద్దు చేస్తాము, మేము రద్దు చేస్తాము అని పోటీలు పడుతూ ప్రకటనలు చేశారు. ఆఖరికి మన కామరాజు నాడార్ గారు, కాంగ్రెసు అధ్యక్షులు, వారు కూడా ఇది నిజమే, ఇది అన్యాయము, ఇది రద్దు కావలసిందే అని వారు కూడా ఒక statement ఇచ్చారు. అదే సందర్భంలో మన ముఖ్యమంత్రిగారిని హైదరాబాదులో పత్రికా విలేఖరులు అడిగారు, అందరు రద్దు చేస్తామని అంటున్నారు,—అప్పటికి ఇంకా Supreme Court లో appeal విచారణలో ఉన్నది—మీరు ఏమి అంటారు అని అడిగితే, ఎన్నికలు అయిన తరువాత ఆలోచిస్తాము అన్నారు. ఇందులో ఒక ఆతురము కూడా అబద్ధం ఉంటే వెంటనే ముఖ్యమంత్రిగారు ఖండించవచ్చు, వాకేమీ అభ్యంతరం లేదు. మేము ఎన్నికల తరువాత ఆలోచిస్తాము అనే మాట యొక్క అర్థము—రద్దు చేయకుండా నిలుపుతాము అనే అర్థం వస్తుందా? లేక అందరు రద్దు చేస్తామని అంటున్నారు, మీరేమి అంటారు అన్న మాటకు ఎన్నికలు అయిన తరువాత ఆలోచిస్తాము అంటే రద్దు గురించి ఆలోచిస్తారని ప్రజలు భావించడంలో ఏ మాత్రమైన తప్పు ఉంటుందా అని నేను అడుగుతున్నాను. ప్రజలకు ఆ విధంగా యుక్తియుక్తంగా మరొక సమాధానం చెపుతాము ఏమీ ఈ రోజున మేము ఎన్నికలలో మేము స్పష్టంగా మా programme ఏదో చెప్పాము అంటే

వారి programme లో శిస్తులు పెంచుతామనేది లేదు. Supreme Court లో ఉన్నటువంటి వ్యవహారం దురదృష్టవశాత్తు విచారణ ఏమో ఎన్నికల ముందే జరిగింది. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు 10th February తో Supreme Court లో arguments అన్ని పూర్తి అయి పోయినాయి. మనకు 27th February 1967 ఎన్నికలలో ఆఖరు రోజు. 18 నుంచి ప్రారంభం అయి 21 తో పూర్తి అయినాయి, అయితే 10th February తో విచారణ పూర్తి అయినా, judgment మాత్రము 28 వ తేదీన ప్రకటించారు. Supreme Court లో, ఎన్నికలు అయిన తరువాత. ఆ judgment ఎన్నికల ముందే వచ్చినట్లయితే మన రాష్ట్రము యొక్క పరిస్థితులు ఏ విధంగా ఉండేవో, నేను ఈ రోజు చెప్పుకొంటే, అది ఆడంబరంగా, అహంకారంగా మరి వాఖ్యానాలు చేయడానికి అవకాశము మీకు వస్తుంది. కాని అప్పటి మాటలు యిప్పుడు అనవసరం. నేను మనవి చేసేది—సుప్రీంకోర్టువారు స్పష్టంగా జడ్జిమెంటు యిచ్చారు. హైకోర్టు తీర్పును ఖాయపరుస్తూ వారి కారణాలను సమర్థిస్తూ జడ్జిమెంటు యిచ్చి ఆర్డరు జారీ చేశారు—Stay Order యిచ్చేటప్పుడు, యీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — మేము ఏదైనా సందర్భంలో అప్పీల్ డిస్మిస్ చేయవలసివస్తే మేము చెప్పినట్లుగా ముజరా యిస్తామని ఒప్పుకున్నారు కాబట్టి, ఆ షరతు ఉన్నది కాబట్టి, యీ అప్పీలు డిస్మిస్ చేస్తున్నాము. హైకోర్టు జడ్జిమెంటును ఖాయపరుస్తున్నాము అందువల్ల లోగడ అక్రమంగా వసూలు చేసిన డబ్బు నగదు రూపముగా గాని లేక కోర్టు వారు చెప్పినట్లు ముజరా యిస్తామని అంగీకరించారు కాబట్టి—రైతు చెల్లించవలసిన శిస్తు ఉంటే అది రాబోయే సంవత్సరాలలో జమకట్టండి అని స్పెషల్ ఆర్డర్సు జారీ చేశారు. అది అనేక సార్లు యీ సభలో చెప్పాము—ఆ విధంగా ఆర్డరు జారీ అయితే యిక్కడ వెంటనే స్టేటుమెంట్సు వచ్చాయి—సబబు, లేనబబులో నిమిత్తం లేకుండ ఎన్నికల ఫలితాలు వచ్చాయి కాబట్టి మనకు మెజారిటీ వచ్చింది కాబట్టి మనం యీ తీర్పును—మంచి చెడ్డలతో నిమిత్తం లేకుండ, సుప్రీంకోర్టు నుంచి వచ్చిన మరు క్షణంలోనే—యీ జడ్జిమెంటువలన అదనపు శిస్తు పోయింది గాని అసలు శిస్తు వసూలు చేసే అధికారం ఉన్నదని అన్నారు. ఆర్డినెన్సు జారీ చేస్తామన్నారు అవసరం అయితే—దానిని బట్టి వారిలో అహంభావం ఎంత ఘనీభవించి ఉన్నదో గమనించాలి. సుప్రీంకోర్టు—ఒక ఉన్నత న్యాయస్థానం యిచ్చిన జడ్జిమెంటులోని మంచి చెడ్డలు పరిశీలిద్దాం—దానికి మన అప్పీలే లేదు కదా, దానివల్ల రైతులకు మనం ఏదైనా బాధ్యతగా ఉండవలసివస్తుందా, లేదా, అనే విచక్షణ లేకుండ వెంటనే పాతశిస్తు వసూలు చేసుకోడానికి అధికారం ఉన్నదని, ఆర్డినెన్సు అవసరమయితే జారీ చేస్తామని, భూమి శిస్తు వసూలు చేస్తామనే పంతానికిదిగింది యీ ప్రభుత్వం. మళ్ళీ Land Revenue Bill మీద యిక్కడ చర్చ వస్తుంది. ఈ బిల్లు మీద ప్రభుత్వం అవలంభించిన విధానం, తొందరపాటు తనం—వెనక ఇంగ్లీషు కథలో చెప్పినట్లు—మైథాక్ తత్వం, వంతగొండి తనం, కక్ష సాధించి తీరుతాం అనేది, మా చేతుల్లో మెజారిటీ ఉంది అనే దురహంకారంతో అవలంభిస్తున్న పద్ధతి యీ విషయాలను పరిశీలించి

గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం ఉన్నది. ఆనాడు ప్రకటించిన మేరకు, ఏ విధంగా పాత శిస్తు వసూలు చేయడానికి అధికారం ఉన్నది?—అంటే ఉన్నదని అంటారు. ఎన్నికల తరువాత జరిగిన శాసన సభలో రెవెన్యూ మంత్రి గారు కూడ అదేపాట. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తే, కేబినెట్ తీర్మానం చేసేస్తే—ఏ మంత్రిగాని యిష్టం ఉన్నా లేక పోయినా సరే, ఆ పాట పాడి తీరాలి; లేకపోతే పైకి పోవాలి. పైకి పోవడానికి సిద్ధముగా లేరు కాబట్టి ఆ పాట పాడక తప్పదు. 'మాకు అధికారం ఉన్నది'—అంటారు; ఉంటే రైతుకు నోటీసు యివ్వండి—అన్నాము. అధికారం ఉందని విశ్వాసం ఉంటే రైతుకు నోటీసు యివ్వండి, పాత శిస్తు ఎలా వసూలు చేస్తారో చూస్తాము అంటే—అప్పుడు కొలిగ్రామ్సు యిచ్చారు—కలెక్టర్సుకు ఏ శిస్తూ వసూలు చేయవద్దని అంతవరకు అది వసూలు చేయడానికి అధికారం ఉన్నదనే ఆడంబరంతో గంతులు వేశారు, కేకలు పెట్టారు. అటువంటి నికృష్ట పరిస్థితి ఎందుకు కలిగింది? మనకు అధికారం ఉన్నది. శాసన సభకు అధికారాలు లేవని ఎవరూ అనరు. కాని ఎవరికీ ఏ అధికారాలు ఉన్నా ఆ అధికారాలను అనుసరించుటలో ధర్మము అనేది ఉంటుంది; దానికి లోబడి అధికారాలను అనుసరించాలి గాని ధర్మాన్ని తప్పి, మాకు అధికారం ఉంది కాబట్టి యిష్టం వచ్చినట్లు చెలాయిస్తామంటే చెల్లదు. ఇవాళ న్యాయ స్థానంలో ఉన్న జడ్జికి ఉరి శిక్ష చెప్పే అధికారం ఉన్నదంటే—ఆ ఉరి శిక్ష చెప్పడానికి నేరం బుజువు అయితేనే ఉరి శిక్ష చెప్పే అధికారం ఉంటుందిగాని ఎవరు ఏ కేసు పెట్టినా ఉరి శిక్ష వేయడమనేది సాధ్యంకాదు; ఆవిధంగా ఎక్కడా జరగలేదు. కాని అది మన ప్రజాస్వామ్యంలో పోయింది. ఇది నిండయిన, ప్లానింగ్‌తో పరిపక్వమైన ప్రజాస్వామ్యం. అధర్మానికి ఆడ్డూ అదుపూ లేకుండ ఉన్నది. ఆనాడు ఆదర్శంగా మాట్లాడటం జరిగింది. ఎందుకు యీ పరిస్థితి తెచ్చుకోవలసిన అగత్యంవచ్చింది? ఈ నాడు తిరిగి పునశ్చరణ చేస్తున్నారు—దురదృష్టవశాత్తు అధికారంలో ఉన్న పెద్దలు. 1962 ఎన్నికల అనంతరం మూడవ ప్రణాళికకు డబ్బు కావాలని రూపాయికి రూపాయి శిస్తు వేయడానికి ఎట్లా తయారయినారో, 67 ఎన్నికల అనంతరం మళ్లీ యీనాడు డబ్బు కావాలని తయారవుతున్నారు. రాజస్థాన్ కొట్టి వేసిన పద్ధతిని తిరిగి వీరు పునరుద్ధరిస్తున్నారు. దానికి వీరు ఒకటే అంటారు—న్యాయస్థానం భూమి శిస్తుమ వేయవద్దని చెప్పిందా? భూమి శిస్తువేసే అధికారం లేదని న్యాయస్థానం చెప్పలేదు, ప్రతివక్షాలు చెప్పలేదు. ప్రజలు ఎవరూ అనడంలేదు. ఏవిధంగా ఎంతవరకు వేయాలనేదే సంఘర్షణ. Land Revenue Bill మీద యీ చర్చ వస్తుంది. నేను యీ సందర్భంలో మనవి చేసేది—ఈనాడు దురహంకారముగా, తమ చేతుల్లో అధికారం ఉన్నదని మెజారిటీ ఉన్నదని ఎవరికి యిష్టం ఉన్నా లేకపోయినా చేతులు ఎత్తుతారా లేదా అంటే—ఎత్తక విధిలేని పరిస్థితులలో మెజారిటీ పార్టీని నిలబెట్టుకొని చేస్తున్నారు; 12½ కోట్లలోటు వచ్చింది, భర్తీ చేసుకోవాలంటారు; భర్తీ చేసుకోవాలంటే దానికి ఎవరు కనబడతారంటే—రైతులు తప్ప ఎవరూ లేదంటారు. మామీద నేరారోపణ ఏమంటే—పెద్ద రైతుల

ప్రోత్సాహకారులని, పట్టుకొమ్మలమని మమ్ములను అంటారుకానీ మేము చెప్పినది ఏమిటి ? ప్రతిపక్షాలందరు ఏకగ్రీవంగా చెప్పారు. సెలెక్ట్ కమిటీలో అయితేనేమి, శాసన సభలో అయితేనేమి, ప్రజలలో అయితేనేమి బహిరంగంగా అయితేనేమి—యీ భూమిశిస్తు విధానం చాల అక్రమమనేది—యీనాడు రాజాజీ, రంగాగారు చెప్పినదేకాదు; అది గాంధిగారు చెప్పినది. ఇప్పుడున్న యీ గాంధి వేరిట భక్తులకు ఆ మాటలు ఎంతవరకు తెలుసునో తెలియదు. 1930 లో కరాచీ కాంగ్రెసు సమావేశంలో కాంగ్రెసు ఆర్థిక ప్రణాళిక ప్రకటించిన ఆ మహాసభలో గాంధిగారి చేత ప్రతిపాదించబడ్డ ఆర్థిక ప్రణాళికలో—యీ భూమిశిస్తు దుర్మార్గమైనదని, పురాతనమైనదని నికృష్ట పద్ధతి అని అన్నారు. ఇది ఏ ఆదాయాలు లేనప్పుడు ఆనాటి ప్రభుత్వాలు ఒక్క భూమిశిస్తు ఆదాయం మీదనే పరిపాలన చేసిన రోజుల్లో పెట్టిన పద్ధతి; ఇది రద్దు కావాలని, కాంగ్రెసు అధికారంలోకి వస్తే రద్దు చేస్తుందని 1930 లో కరాచీ కాంగ్రెసు వేదిక నుంచి గాంధిగారు ప్రకటించిన నగ్నసత్యం ఎవరైనా బ్రతికి ఉన్న కాంగ్రెసువారు కాదనగలరా ? ఎవరైనా చానికి కాదు, అన్యాయం అని చెప్పగలరా ? అంతే కాదు. ఆనాడు గాంధిగారు ఏర్పాటు చేసిన ఆర్థిక ప్రణాళికలో భూమిశిస్తు రద్దు ఆర్థిక సిద్ధాంతమును ఆధారంగా చేసుకొని స్వర్గీయ సర్దార్ పటేల్ గారు బార్డోలీ సత్యాగ్రహం బ్రిటిష్ సామ్రాజ్యవాదులమీద నడిపించడానికి ఏది కారణమైనదో అది ఒక సారి ఆత్మ పరీక్ష చేసుకొనమని కోరుతున్నాను. కొద్దో గొప్పో నేనే కాంగ్రెసు చరిత్ర తెలిసివాడనని, మిగతావారు కాదని దురహంకారముగా నేను మాట్లాడుటలేదు. కాంగ్రెసు చరిత్ర తెలిసినవారు యీనాడు మంత్రులలోకూడ ఉన్నారు. అందులో రెవిన్యూమంత్రిగారు ప్రపంచంలో లేని చరిత్రలు కూడ తెలుసుకోగలిగిన శక్తివరుడు; ఉన్న చరిత్ర మరచిపోవడానికి వీలులేదు.

(శ్రీ) వి. బి. రాజు :—ఇప్పుడు Land Revenue మీద చర్చ postpone అయింది. ఇది no confidence motion మీద—

(శ్రీ) జి. లచ్చన్న :—ఇది no confidence motion మీదనే—ఇవి ఎందుకు తెచ్చామంటే మూడు కారణాలు ప్రధానంగా ఉన్నవి—ఉన్నతమయిన న్యాయ స్థానం యిది అన్యాయమని చెప్పినా, మెజారిటీబలం పెట్టుకొన్న దురహంకారముగా, దుర్మార్గముగా యీనాడు మీరు చేస్తున్న, అక్రమంగా రైతుల పైన వేస్తున్న అదనపు శిస్తు పద్ధతిని గర్హించడానికి, దేశంలో మీరు అవలంబించే కంట్రోల్సువల్ల—మైజ్ సంగతి చెప్పారు, మైజ్ మీద కంట్రోలులేదుగాని తమ భక్తులమ పోషించుకునేందుకు మార్కెటింగ్ సొసైటీస్‌కు గుత్తాధికారం యిచ్చారు; భక్తులను యీ పద్ధతుల్లో నిలబెట్టుకొని ప్రత్యక్ష పరోక్ష కంట్రోల్సు పెట్టి చేస్తున్నందువల్ల ప్రజలు తిండికి లేకుండ అవస్థపడుతున్న సంగతి చూస్తున్నాము. ఈ రోజున పత్రికలలో వచ్చింది—బందరులో మంచి బియ్యం లేవని. అక్కడే లేకపోతే యిక ప్రపంచంలో ఎక్కడ ఉంటాయి ? ఎందుకు యీ దౌర్భాగ్య పరిస్థితిరావాలి. దేశంలో తిండి ఉండికూడ ప్రజలు తిండి లేకుండ బాధపడే నికృష్ట పరిస్థితి యీ గవర్నమెంటువల్ల ఏర్పడింది. ఈ అపార

పరిస్థితి మీద మా అసమ్మతి తెలియజేయడానికి యిది తెచ్చాము. తరువాత యీ ప్లానింగ్ అని చెప్పి కావలసినన్ని డిపార్టుమెంట్సు పెంచి ఉద్యోగస్థులను పేశారు, ఉద్యోగస్థులను పెంచేశారు. వారి పొట్టలు బాగా నిండాయో, లేదో, తెలియదు గాని—యిప్పుడు అది భారమైనదని, డబ్బు లేదని, ఉద్యోగస్థులను తగ్గించాలని చెప్పి బంట్రోతులను, గుమాస్తాలను, మేస్త్రీలను కత్తిరించేస్తున్నారు. పెద్ద వారికి ప్రమోషన్సు యిస్తున్నారు. అసిస్టెంటు సెక్రెటరీ డిప్యూటీ సెక్రెటరీ అవుతున్నాడు; సూపరింటెండెంట్ అసిస్టెంటు సెక్రెటరీ అవుతున్నాడు. మంత్రులు చాలరని యింకా పెంచుతున్నారు—12 ఉంటే 18 అన్నారు—అష్టాదశ ప్రగవా సంఖ్య వచ్చింది. ఇంకొక ఆరుగురు రాబోతున్నారంటున్నారు. ఈ వచ్చిన వారిలో కొత్తగా చేరిన వారికి chance యిస్తారో, లేదో, మీపంపకాలు నాకు తెలియదు. ఒక్క ఆడమనిషి వైనా వేసుకోలేకపోయారు. ఈ విధంగా దౌర్భాగ్య ముఖాశ్చర్యం; మీకు పంచుకొనుటకు చాలకపోతే వారికి ఎక్కడ, స్త్రీలు గట్టిగా అడగడానికి గ్రూప్సులేవు మంత్రులకు గ్రూపులు ఉన్నవి పంచుకొనడానికి అవకాశం దొరికింది. ఈ విధంగా నావాళ్లకు ఇద్దరం అంటే నావాళ్లకు ఇద్దరు, ఎవరు ఎంత-విధంగా చేస్తారన్నది లెక్క లేదు. మీరు యీ విధంగా మంత్రివర్గాన్ని పెంచుకోవటం, పెద్ద ఉద్యోగులను పెంచుకోవటం జరుగుతున్నది. పే కమీషన్ పరిశీలన మూడున్నర సంవత్సరాలు జరిగింది. ఆ పే కమీషన్‌కు ఎంత పే చేశారో మీకే తెలియాలి. మాకు తెలిసినంతవరకు తక్కువలో తక్కువ నాలుగు లక్షల రూ.లు పే చేసి తయారుచేసిన పే కమీషన్ రిపోర్టు పనికిరాదని మీరే చెప్పుకొంటున్నారు. అట్లాంటి రిపోర్టు తయారు చేయించినవారు మీరు పనికి రానివారా? లేక తయారు చేసినవారు పనికిరానివారా? ఆ పే కమీషన్ క్రింద 4 లక్షల రూ.లు తగులబెట్టారు. ఇపుడు బంట్రోతులను గుమాస్తాలను కత్తిరించి నిరుద్యోగ సమస్య తెచ్చిపెట్టారు. ఈ రోజున ప్రజలలో అనవసరంగా ఆహార సమస్యని క్లిష్టతకు తెచ్చి ఎంతో మందిని బాధపెడుతున్నారు. ఇవాళ బస్తీలో గుమాస్తా ఆఫీసుకుపోతే, భార్య రేషన్ డిపో దగ్గర పడిగాపులు పడి వుండాలి. ప్రొద్దున వెడితే, సాయంత్రం నాలుగు గంటలకు ఒక కిలో బియ్యం దొరికితే అందులో నూకలు ఎన్నో, పురుగులు ఎన్నో, విటమిన్లు ఎన్నో బనవ రాజుగారికే తెలియాలి. ఇటువంటి యీ దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు తెచ్చి పెట్టాలి? ఈ డిపోలలో బియ్యం ఇక్కడ వున్నవారు ఎవరైనా తింటున్నామా? తింటున్నామని చెప్పగలిగితే మీ ఫొటో దేవుని ఫొటోగా పెట్టి ఊరేగిస్తాము. ఎందుకు వచ్చిన యీ స్టేట్యూటరీ రేషనింగ్? స్టేట్యూటరీ రేషనింగ్ యీ ఊళ్లో పెట్టి, మీరు మంచి సన్నబియ్యం తెచ్చుకోవటం—పులావ్‌లు, తద్దినాలు, డిన్నర్ పార్టీలతో కాలక్షేపం చేయటం జరుగుతున్నది. అక్కడ ఆహార్యులైన ఆమాయకులైన ప్రజలు రోడ్‌మీద ఎండలో రేషన్ డిపోవద్ద ఉదయంనుండి సాయంత్రంవరకు బియ్యంకోసం నిలబడాలి. ఆ రేషన్ డిపో—కి అడుగుల వెడల్పు, నాలుగు అడుగుల పొడవు ఉండే గది. ఆ గదిచుట్టూ 50 మంది పొద్దుననుండి సాయంత్రంవరకు నిలబడాలి. ఆ డిపో మూడు రోజులు తెరుస్తారు. నాలుగు రోజులు మూసివేస్తారు. ఏమిటి అంటే స్టాక్ లేదు అంటారు. అదేమని రేష

నింగ్ ఆఫీసుకు వెళ్ళి అడిగితే—స్టాకులేదు కాబోలు, వచ్చేవారం వెళ్లండి ఇస్తారు అంటారు. మంత్రిగారికి రేషనింగ్ అధికారులకు ఉన్న బాంధవ్యం ఏమిటో—యీ రేషన్ డిపో అధికారులకు ఆ దుకాణాలలో ఉన్న సరుకుకు ఏమి బాంధవ్యమో? పగలు వెడితె అక్కడ సరుకు ఉండదు. రాత్రి దొడ్డిదారిన ఎంతైనా అమ్మతూ వుంటారు. ఎందుకు వచ్చిన దౌర్భాగ్యం ఇది? అందువల్లనే యీ సమస్యమీద తమకు యీ భజన చేయవలసివస్తున్నది. మేము గెలుస్తామనికాదు. మీకు 188 మంది ఉండగా, ఇంకా చాలదనిచెప్పి పి.పి.డి ని సగం పిండిచేశారు. ఇంకా మీకు మాలోంచి ఇద్దరు, ముగ్గురు రావాలి. మీకు కడుపు ఏమీ చాలదు. ఈ పాపానికి ప్రాయశ్చిత్తం ముందు ఉత్తరదిశలో ప్రారంభం అయినది. ఉత్తరాన హిమాలయ పర్వతాలబడ్డనుండి ప్రారంభమయినటువంటి యీ దండయాత్ర మిమ్మల్ని హిందూమహాసముద్రమువరకు నెట్టివేసే రోజులు దగ్గరకు వచ్చాయి. అది మీరు గుర్తుంచుకోవటంలేదు. మీరు నేర్పిన పాఠాలే ఇవి. ఈనాడు మధ్యప్రదేశ్‌లో మీ కాంగ్రెస్ కూలిపోయింది అన్నా, ఉత్తర ప్రదేశ్‌లో మీ కాంగ్రెసుకు దిక్కూమొక్కూ లేకపోయిందన్నా, హరియానాలో కాంగ్రెస్ చెప్పుకోటానికి అగత్యం లేకపోయిందన్నా—అధికారం మీరు జోరుగా చెలాయిస్తున్న రోజుల్లో ప్రతిపక్షాలలో ఉన్నటువంటి పెద్దపెద్ద నాయకులకు గవర్నర్ పదవులు, ప్లానింగు కమీషన్ ఉద్యోగాలు యిచ్చి, పార్టీ నాయకులినే పల్టీలు కొట్టించి పాఠాలు నేర్పిన మీ పాఠాలు ఇపుడు మీకు అప్పచెప్పబడుతున్నాయి. జ్ఞాపకం పెట్టుకోండి. గురువుగారు చెప్పిన పాఠాన్ని శిష్యుడు అప్పచెప్పకుండా విడిచిపెడతాడా? అది ఎపుడూ జరగదు. వంగ సామాలు పెట్టటం తథ్యము. మీరు ఒకరికి పెడితే మీకు మరొకరు పెడతారు. ఇది యీనాడు యీ దేశంలో జరిగిన చరిత్ర. ఇది మీరు అర్థం చేసుకోలేరు. క్రిందటిసారి ఇట్లాగే నో-కాన్‌ఫిడెన్స్ మోషన్ పెట్టినపుడు—సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రి. స్వర్గీయ ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. సంజీవ రెడ్డిగారు "చూస్తాములే—ఏమి జరుగుతుందిలే" — అన్నారు. ఈనాడు స్వర్గానికి వెళ్ళాడు మా నీరకొండ రామారావు. అతడు "చూద్దుగాని—మరొక గంటకు — గూబ గుయ్యి మంటుంది" అన్నాడు. ఆనాడు శాసనసభలో చెప్పినమాట మనవిచేస్తున్నాను. ప్రభోనందరెడ్డిగారికి అది బాగా జ్ఞాపకం ఉండి ఉంటుంది. అపుడు ఆయన మెంబరు కామలెండి, ప్రక్కన ఉంటున్నారు. 1948 నుండి నేను మెంబరుగా ఉంటున్నాను. అది ఏమీ పోలేదు. అదేమీ మనకు పట్టాకాదు. ఉన్న పట్టాలే ఊడదీస్తున్న మహానుభావులు ఉంటే "అమ్మా—మీ ఓటు, అయ్యా—మీ ఓటు అని అడుక్కొనే యీ పట్టా మనకు శాశ్వతమా? ఇది ఎపుడు వస్తుందో, ఎపుడు పోతుందో తెలియదు. మాకూ ప్రజలు ఉన్నారు—అని నిన్ననే ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను వినయ పూర్వకంగా ఒకటి మనవి చేస్తున్నాను, మీరు రాజీనామా ఇవ్వవద్దు. మీరు యివ్వలేరు. మీకు నైతికంగా కాదు. మీరు కాస్టానికి కాలు వెళ్ళిపోతున్నా రాజీనామా యివ్వటానికి మీకు మనసు ఒప్పదు. రాజీనామా చేయమని అనను. ఈ రోజున లాండ్ రెవిన్యూ ఇస్యూమీద మన ఎలక్ట్రిసిటీ దగ్గర పోలింగు తీసుకొంచాము.

మీరుగాని మెజారిటీ తెచ్చుకొంటే మేము మీ పార్టీలో చేరము, మేము వాట్ అడగముగాని, మీరు ఎన్ని గుంజీలు తీయమంటే అన్ని గుంజీలు తీయటానికి నేను సిద్ధము. మీరు అందుకు సిద్ధపడతారా అని అడుగుతున్నాను. మనం రాజీనామా ఇవ్వవద్దు. మీకు భయం. రాజీనామా ఇచ్చి ప్రజల దగ్గరకు వెళ్లటం అంటే తమాషా కాదు. రాజీనామా ఇవ్వటానికి నేను సిద్ధము. మీరు ఇస్తామంటే నేను ఇస్తానుగాని—రాజీనామా ఇవ్వటానికి మీకు దమ్ములు లేకపోతే కనీసం గుంజీలుతీయాలి. ఈ సమస్యమీద గుంజీలేకాదు నేను ఏ పని చేయమన్నా చేస్తాను. మీకు బ్రహ్మ కత్తి రించమన్నా కత్తిరిస్తాను తుపరం చేయమన్నా చేస్తాను. ఏదైనా చేస్తాను. ఏ పనిష్‌మెంటు అయినా వేయండి. ఏదైనా చేయటానికి సిద్ధమే. దీనికి ఎవరికి ఏమీ ప్రమాదము ఉండదుకదా. దీనికి పెద్ద ఖర్చు కాదుకదా. మాకూ ప్రజలు ఉన్నారు—అని అంటున్నారు. ప్రజలనుతెచ్చి ఇక్కడ ఊరేగింపు చేసుకొంటామంటే వద్దు అంటున్నారు. ఏమి అంటే అపుడు ఏదో దోచుకొన్నారు అన్నారు. ఆగస్టు ఆఖరువారంలోగాని, సెప్టెంబరు మొదటివారంలోగాని, 8వ తేదీ పూర్వం ఈ వూళ్లో ఒక్క ఊరేగింపుకూడా—కార్మికుల ఊరేగింపు జరగలేదా? జరగలేదని యీ గవర్నమెంటు చెప్పగలదా? ప్రతిపక్షాలవారము మేము ఊరేగింపు చేస్తామంటే, ఊరేగింపులకు వీలులేదు అంటారా? ఇలా అన్నవారు ఎన్ని రోజులు ఉండిపోయారండీ? వీరు ఉండిపోగలరా? అది మీకు సాధ్యమవుతుందా? మాకూ ప్రజలు ఉన్నారని మీరు అంటున్నారుకదా. మీరు తెండి ప్రజలను, మేమూ తెస్తాము. ప్రదర్శిద్దాము. దానికి మీరు ఎందుకు ఒప్పుకోకపోవాలి? ప్రజలు మాకూ ఉన్నారు అనేవారు.

పంచాయితీరాజ్యంలో ఏమి చేస్తున్నారు? ఎవడు అధికారంలో ఉంటే, వాడికి భజన చేయాలి. లేకపోతే వాడి రాజ్యం సూన్యం. వాడు గోవిందే. ఈ పంచాయితీరాజ్యంవల్ల మీరు చేస్తున్న వ్యయం ఎంతో మీరు లెక్క పెట్టండి. ఈ నాడు డబ్బులేదని బంట్రోతులను, గుమాస్తాలను, మేస్త్రీలను ఏడిపించుకు తింటున్నారు. 8, 9, 10 సంవత్సరాలనుండి సర్వీసు చేస్తున్నటువంటి, పదిమంది పిల్లలతో చస్తున్నవారిని మీరు యీ నాడు బజారులో నెట్టేశారు. హృదయం లేకుండా, మానవత్వం అన్నది లేకుండా, అభిమానంలేకుండా, లేకుండా మీరు పంచాయతీరాజ్యంక్రింద మీ భజనపరులక్రింద ఎంత ఖర్చు పెడుతున్నారో ఆలోచన చేయండి. మీరు ఇస్తున్న లోన్స్ మీకు తిరిగి వస్తున్నవా? ఖాదీ బోర్డు క్రింద గత మూడు ప్రణాళికల క్రింద ఎంత సొమ్ము మీ భక్తులకు పంచిపెట్టారో చెప్పగలరా? మీరు ఇచ్చినటువంటి గానుగల సొసైటీలలో, మీరు ఖర్చుపెట్టిన యీ దంపుడు బియ్యం సొసైటీలలో, మీరు పంచిపెట్టిన యీ కుమ్మరి సొసైటీలలో, కుమ్మరి సొసైటీలలో ఒక్క కమ్మరివాడుగాని, కుమ్మరివాడుగాని, బియ్యం దంచినవాడుగాని ఉన్నాడా? తిన్నవాడు తప్ప. ఇదంతా ఎవరి సొమ్ము అని ఖర్చు పెట్టారు? ఇదంతా పంచుకొని తినటం కాదా? ప్లాను అంటే ప్లాను ప్రకారంగా పంచుకొని తినటం తెలిసినవాడే యీ ప్లానింగులో బాగుపడతారు. అది తెలియని వాళ్ళంతా పాతాళలోకం పట్టేది. పంచాయితీరాజ్యం లెక్కలు తీసుకొంటే—పంచాయతీ రాజ్యాన్ని పొలిటికల్ రాజ్యంగా పెట్టుకొని

మరకు ఎవరు వ్యతిరేకంగా వుంటే, ఆయన తప్పు చేయకపోయినా, అతడిని డిస్‌మిస్ చేయటం అటువంటి వంద కేసులు మనం ఇక్కడ చర్చించుకొన్నాము. ఐదారు లక్షలు తినేశారు, చెరువుమీద పన్ను వేయలేదు, మరుపు కట్టలేదు, డబ్బు తినేశారు విచారణ చేయండి అంటే—ఎంక్వయిరీ రిపోర్టు రాలేదని సమాధానం చెబుతారు. ఏ పాపం ఎరుగని ఇద్దరు ఉద్యోగస్థులను కలెక్టర్ వాళ్లు ఇచ్చినది తీసుకోలేదు కాబట్టి అని చెప్పి, మూడున్నర సంవత్సరాలు మంత్రులు చుట్టూ ప్రదక్షిణాలు చేయించుకొని—వాడు మన పార్టీలోనికి రాడండి—అనే మాట మీకు రుజువై పోతే వాడిని ఊప్టింగ్ చేసిన కేసులు ఎన్నో ఉన్నవి. ఇవి మీ పక్షపాతదృష్టికి రాజకీయ ముఠా తత్వానికి నిదర్శనాలు కావని చెప్పగలరా? మేము చేసిన నేరారోపణలను బహిరంగ విచార చేయటానికి మీరు ఒప్పుకుంటారా? అవి మేము రుజువు చేయలేకపోతే మేము శాసనసభలో అడుగు పెట్టటానికి అనర్హులమని మేము ఒప్పుకొంటాము. మేము చేసిన నేరారోపణలు విచారించటానికి మీరు సిద్ధంగాలేరు. మా మాట దేవుడెరుగు. ప్రతిపక్షాలలో ఉన్నవారం కేకలు వేయటంతప్ప అంటారేమో. అధికార పక్షంలో ఉన్నవారినే మేము అణగద్రొక్కుతుంటే మీ నంగతి మాకు ఎందుకయ్యా—అని మీరు అనవచ్చును. మీ దగ్గర ఉన్నవారినే మీరు అణగద్రొక్కుతుంటే—ఇక మన దేశంలో కొలత బద్ద ఏది? జవాబు చెప్పకుండా, తు. చ. తప్పకుండా ఎస్‌సర్ అని చెప్పి వెంటనే అమలు పెట్టగలిగినవాడు నెంబరు వన్ భక్తుడు; వాడికి సామర్థ్యం ఉన్నా, లేకపోయినా, మీ ధర్మమా అంటూ, యీ కాంగ్రెసు ప్రణాళికలో గాంధీగారు పెంచిన కాంగ్రెసులో గాంధిగారుచచ్చి పోయినా తర్వాత పట్టాలు పుట్టించిన పెద్దలు ఇప్పుడు కాంగ్రెసు ప్రభువులై పోయారు. వీరు ప్రభుత్వులై ఏమి చేశారు? గాంధీగారు చెప్పిన సత్యం అహింసలు అన్నవి—వెనకటి రోజులు. ఈ రోజున కావలసినది ఏమిటి? ఎవరికి చేతికి ఏది అందితే రెండవవాడికి తెలియకుండా భోంచేసే శక్తిగలవాడు నెంబరు వన్ ప్రతిభావంతుడు.

వాడు మళ్ళీ భక్తుడుగా ఉండాలి. అధికారంలో ఉన్న వాడికి భక్తుడు yes అంటే 'yes' 'No' అన్నవాడు పనికి రాడు. అదే కదా ఈనాడు రాజకీయ రంగంలో కొలతబద్ద. గాంధిగారు పెంచి పెద్ద చేసిన కాంగ్రెస్‌లో సత్యం అహింస, స్వార్థ త్యాగం అనే తత్వాలతో, పద్ధతులతో పెరిగిన ఈ కాంగ్రెస్‌లో 20 సంవత్సరాల తరువాత ఈ రోజు వచ్చిన గతి ఏమిటి? అబద్ధం ఆడకోగాని బ్రతకలేని దౌర్భాగ్యస్థితి తెచ్చారు. దేశంలో నిజం చెప్పిన వాడికి ఈ దేశంలో మంచి నీళ్ళు దొరుకు తున్నాయని ఎవరైనా చెప్పగలరా? ఇన్ని అబద్ధాలు ఆడకపోతే వాడికి ఆనలు యింటిలో భత్యం నడవదు సామాన్యమైన వేద జనులు గుమాస్తాలు కంటికి కనబడక 5 రూపాయలు 10 రూపాయలు పుచ్చుకొన్నవాడు పాపాత్ముడు. వాడే లంచగొండి అనుకుంటారు ప్రజలు.

[The bell was rung]

నాకు యిచ్చిన time ఎంత?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— మీరు ఆడుగలేదు. మేము యివ్వలేదు. Bell కొడుతున్నాను.

(శ్రీ జి. లచ్చన్న:— మామూలు దానిలోనే గంటన్నర యిస్తూ ఉంటే దీనిలో 8 గంటలు అయినా యివ్వకపోతే పని ఎలా నడుస్తుంది ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— మీరు ఒక్కరే తీసుకుంటే చాలా ?

(శ్రీ జి. లచ్చన్న:— 18 మంది మంత్రులు. ఒక్కొక్కరి చరిత్ర చెప్పాలంటే 18 పర్యాలు. నెల రోజులు పడుతుంది. 18 మందికి ఒక్కొక్కరికి ఒక రోజు తీసుకున్నా 18 రోజులు అవుతుంది. కనీసం 7 రోజులు అయినా యిస్తారు అంటే యివ్వము అన్నారు. ఇప్పుడు నేను అడగడానికి వీలు లేదు. Business advisory committee లో మొర పెట్టుకున్నాము. ఇది వరకు 2 రోజులు కాబట్టి యిప్పుడు రెండు రోజులు ఇది వరకు 10 మంది మంత్రులు ఉంటే యిప్పుడు 18 మంది అయినారు. అది వారికి అక్కరలేదు. ఇదివరకు రెండు రోజులు యిచ్చినాము కాబట్టి యిప్పుడు రెండు రోజులు అన్నారు. Majority మీద ఒప్పించేశారు ఒప్పుకున్నాము. మామూలుగా కనీసం గంటన్నర మాట్లాడడానికి అవకాశం యిస్తూఉంటే యిప్పుడు మూడు గంటలు కాకపోతే రెండు గంటలు అయినా యివ్వరా? బేరం పెడుతున్నాను అంటారేమో బేరం కాదు. చరిత్ర చెప్పాలి కదా! ఒక్కొక్కరిది సామాన్య చరిత్రా? వ్రాసే వాడు ఉంటే ఎన్ని పురాణాలు వ్రాసినా తరుగు తుందా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— తమరు ఒక్కరే చెప్పరు గదా! అందరు చెపుతారు. ప్రతివారు కొంచెం కొంచెం వాటా తీసుకుంటారు.

(శ్రీ జి. లచ్చన్న:— మానేయమంటే మానేస్తాను.

Mr Deputy Speaker:— How much time do you require ?

(శ్రీ జి. లచ్చన్న:— గంటన్నరకు ఏమాత్రం తక్కువ అయినా నేను మాట్లాడను, కూర్చుంటాను. మీ ఆజ్ఞ అక్షరాల 100 కి 100 పాళ్ళు శిరసా వహిస్తాను. మమ్మల్ని పీడిస్తున్న ప్రభుత్వ orders ను మేము పాటిస్తుంటే మీ ఆర్డర్ పాటించమా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— మీరు continue చేయండి నేను bell కొట్టినప్పుడు మానేద్దురుగాని We will come to compromise later on. 1½ గంట అంటే కుదరదు.

(శ్రీ బి. రత్న సభాపతి:— Opposition leader speech అయి పోయిన తరువాత మీరు time fix చేయాలి గాని వారికే time fix చేయడం సాంప్రదాయం లేకుండా చేస్తే ఎలా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— 45 minutes ఉన్నదని అనుకున్నాము కాదంటే చూసుకుందాము.

(శ్రీ బి. రత్నసభాపతి:— ఇదివరకు Opposition leaders కు time fix చేసినది లేదు. Members of the Opposition do that.

(శ్రీ జి. లచ్చన్న:— 1½ గంట అవకాశం ఇవ్వలేనప్పుడు నేను మాను కోవడం మంచిది. మరికొంత మంది అయినా మాట్లాడుతారు. నేను మీ మీద భారం మోపలేదు. 1½ గంట అయితే మాట్లాడగలనని మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— తమరు చెప్పినది మేము వినాలని అనుకుంటున్నాము కదా. He may continue.

(శ్రీ) జి. లచ్చన్న:— మధ్యలో bell కొట్టము అంటే మాట్లాడుతాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— 1½ గంట యివ్వడానికి వీలులేదు.

(శ్రీ) జి. లచ్చన్న:— No confidence motion మీద opposition leader కు 1½ గంట యివ్వరా? What is this? మీకు వీలులేదు అంటే మానేస్తున్నాను. నేను మిమ్ములన్నేమి అనడంలేదు.

Smt J. Eshwari Bai:—What is the difficulty in giving him 1½ hours if there are 9 hours alloted for the debate?

Mr. Deputy Speaker:—You will know it if you are occupying the Chair.

(శ్రీ) జి. లచ్చన్న:—వచ్చేసారి panel of Chairman యిస్తారు. ఇప్పుడు Cabinet chance యిప్పించగలరా? చెప్పండి.

(శ్రీ) బి. రత్నసభాపతి:—మిగతా members కు తగ్గించాలి గాని leader of the opposition కు time fix చేస్తే ఎలా? ఎక్కడలేని సాంప్రదాయం యిప్పుడు వస్తోంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—Leader of the Opposition కు time fix చేయడం యిప్పటివరకు జరిగింది. జగగలేదు అనికాదు. 1½ hours వారు తీసుకున్న తరువాత తక్కిన leaders కు ఎట్లా?

(శ్రీ) జి. లచ్చన్న:—దానిని గురించి చర్చ అనవసరం, మీకు యిష్టంలేదు అంటే మానేస్తాను. మరొకరిని పిలవండి;

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—అసంతృప్తి ప్రకటిస్తే బాగా ఉండదు.

(శ్రీ) జి. లచ్చన్న:—1½ గంట ఉండాలని నా కోరిక. 1½ గంట యివ్వడానికి వీలులేదు అన్నారు. మరొకరిని పిలవండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—9-55 కు మొదలు పెట్టారు. 45 minutes కు కాకపోతే one hour తీసుకొని మీరు పూర్తి చేయవచ్చు. All right continue.

(శ్రీ) జి. లచ్చన్న:—నేను penalise చేస్తాను నీవు యిప్పుడు 1½ గంట తీసుకో మీ పార్టి సంగతి నేను చూసుకుంటాను. అంటే- యిది న్యాయమైన పద్ధతి కాదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—అన్యాయం చేయడం లేదని నేను అంటున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న:—నేను అన్యాయం అనలేదు. రాజుగారి పెద్ద భార్య పతివ్రత అనే చెపుతున్నాను.

Mr. Deputy Speaker.—He may continue.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఎక్కువ time తీసుకున్నప్పటికి మా time లో curtail అవుతుంది గాని whole House లో ఎట్లా curtail అవుతుంది. అందువల్ల పూర్తిగా మాట్లాడనీయండి.

Mr. Deputy Speaker:—Every member of the Opposition or even the Treasury Benches may also like to speak.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అది నేను కాదనడం లేదు. Whatever time is given to the Opposition, out of that time may be alloted to the Leader of the Opposition.

Mr. Deputy Speaker:—I do not mind. That way we may adjust,

(శ్రీ) జి. లచ్చన్న:—చీఫ్ మినిస్టర్ గారు ఎంతో తియ్యగా మాట్లాడుతారు. ఆబ్బే అదేమి ఉన్నది, చూద్దాములెండి అంటారు, ఆ టోపి తిప్పేస్తారు. అందులోనే అది మాయమవుతుంది. తరువాత అది అజ ఉండదు. ఆ టోపి మీద చెయ్యివేశారు అంటే ఏదో plan వేశారన్నమాటే. ఆ నవ్వు. ఆ టోపి. ఆ నవ్వులోనే ఆ టోపీలోనే ఉన్నది మొత్తం ఈ మూడు పంచవర్ష ప్రణాళికల రహస్యం అంతా. ఆ చిరునవ్వులోను, ఆ టోపి తిప్పడంలోను ఉంటుంది. అందులో యిమిడ్చేశారు అంతా. ఎవరు చూసినా అయ్యో అయ్యో, చక్కగా విన్నారు, చూస్తామన్నారండి అంటారు. చూస్తూనే ఉంటారు, వీడి బ్రతుకు కూడా అవుతూనే ఉంటుంది. ఏమి జరగదు. ఇది ఒక అలవాటు అయిపోయింది. అందుచేత ఈ విధంగా మనం ఏదైన ఉంటే—స్పష్టంగా చెప్పుకోవాలి. Land revenue కు సంబంధించినంతవరకు ముందు చర్చ వస్తుంది. ఒక్కమాటమాత్రం చెప్పదలచుకొన్నాను. మీకు దేముడు అవకాశం యిచ్చాడు. మేము ప్రాధేయ పడ్డాము. ఆఖరికి ఏదో మొరటుగా ప్రతిపక్షంవారు కూర్చున్నారని యిష్టం వచ్చినట్లుగా ప్రచారం చేశారు. Select Committee proceedings Table మీద పెట్టండి. మొత్తం అంతా తెలుస్తుంది. సీలింగు అక్టు పెట్టారు. ఈ సీలింగు అక్టులో ఫామిలీ హోల్డింగు అన్నారు. ఫామిలీ హోల్డింగు అంటే బ్రతకడానికి అవకాశంగదా. ఒక కుటుంబం బ్రతకాలంటే—ఫామిలీ హోల్డింగు యింత వుండాలనే సిద్ధాంతం వుంటుంది. ఆ ప్రకారం ఎగ్జంప్షన్ యివ్వమంటే అట్లా అయితే మాకు పన్నెండు కోట్లు, పదిహేను కోట్లు ఎట్లా వస్తాయి? అంటారు. ఈ రోజున బసవరాజుగారు చెబుతున్నమాట ఏమిటి? వారు రెవిన్యూమంత్రిగా వున్నారు కాబట్టి చెబుతున్నారనుకోండి. వారు అంటున్నది ఏమిటి? మొత్తం మాకు రావలసిన డబ్బు ఎట్లా రాబడతాం? అంటారు. ఈవాడు బడ్జెటులోని లోటును ఎట్లా సరిదిద్దుకుందాము? అని కాదు. మాకు 22 కోట్లు కావాలి, మాకు 16 కోట్లు కావాలి, మాకు యిన్ని కోట్లు కావాలి. ఎట్లానైనాసరే ఆ డబ్బు రాబట్టుకోవాలి అనే ఎంత నేపూ ఆలోచన. ఎందుకు మీకు కావాలి? పంచుకుతినడానికి. ఇప్పటికప్పుడే శాసనసభ వచ్చినతరువాత, దగ్గరదగ్గర 6 కోట్లు పెంచారు అదనపు శిస్తులు. స్టాంపు డ్యూటీవల్ల అయితేనేమి, మోటార్ వెహికిల్ టాక్సేషన్ వల్ల అయితేనేమి, యీ విధంగా పెంచుకుంటూపోతూ కూడా చాలదు అంటారు. సర్దుబాటు చేసుకోండి. దేవుడు మీకొక అవకాశం యిచ్చాడు. అన్ని రాష్ట్రాలు కాంగ్రెసు ప్రభుత్వాలన్ని రద్దుచేస్తున్నాయి. మీరు మాత్రం ఎందుకు యిట్లా చేస్తున్నారు? అంటే లేదు, లేదు మేము పట్టిన కుందేలికి మూడేకాళ్లు అంటున్నారు. ఇది

రైతులపై కక్ష సాధించడం కాకపోతే మరేమిటి? మేమూ రైతులకు పుట్టిన వాళ్లమే, మేము గ్రామాలనుండి వచ్చినవాళ్లమే, మాకూ భూములున్నాయి, మాకుమాత్రం రైతులగురించి తెలియదా?' అంటారు. మీరు గ్రామాలనుండి రావడంవల్లనే సర్వనాశనం చెయ్యడం. అడవిలోని చెట్లను కట్టెలుగా తెగగొట్టడానికి గొడ్డలి మద్దతు లేకపోతే సాధ్యంకాదని ఒక కథ చెబుతారు. ఆ కథ మాదిరిగా వుంది. రైతులలో పుట్టిన మాకు మాత్రం రైతులపై అభిమానం లేదా? అంటారు. ఒక్క భూమిపై పండిన పంటపైననే బ్రతికేవాడికి ఆ సంగతి తెలుస్తుంది. ప్రక్కన అనేక ఆదాయాలుండి, పర్మిట్లు, వ్యాపారాలు, వాటాలు, కంట్రాక్టులు యివన్నీ వున్నవారికి భూమి దున్నుకుని, దానిపైననే బ్రతికేవారి సంగతి ఏమి తెలుస్తుంది? సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎట్లా తప్పించుకుంటారో చూస్తాం అని రైతులపై కక్షబూనారు. రైతులపై దండయాత్ర ప్రకటించారు. 'వినాశకాలే విపరీతబుద్ధి' అని పెద్దలు అంటారు. మీకా బుద్ధిపుట్టింది. మీరు ఇదంతా 'మా చేతిలో వుంది' అనుకుంటున్నారు. వెనక సంజీవరెడ్డిగారుకూడా యిలాగే అనుకున్నారు. అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారే ఆర్థికమంత్రి, సలహాదారు కూడా. ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి. బసవరాజుగారు ప్రధానసలహాదారు అనుకుంటారు. వీరియొక్క సలహాపై వారు నడుస్తున్నారనుకుంటాను. నడుస్తున్నారో, లేదో—కొంతమంది వారి సలహాపై వే నడుస్తున్నారంటారు, కొందరు కాదంటారు, ఆ విషయమేమీ నాకు ఆక్కరలేదు. వద్దుబాబూ, వద్దు, యిది న్యాయంకాదు. కనీసం యీ ఫామిలీ హోల్డింగ్ విషయమైనా ఒప్పుకోమంటే మీరు ఒప్పుకోలేదు. పోనీ అవ్ ఎక్ నామిక్ హోల్డింగ్ నిర్ణయించండి అన్నాం. దానికీ మీరు ఒప్పుకోలేదు. ఆఖరికి ప్రకాశంగారి పేరుచెప్పి పది రూపాయలు అన్నారు. అయన ఎప్పుడుచెప్పారు? 1965 నవంబరులో చెప్పారు. ఆఖరికి మేము అడిగింది ఏమిటి? ఆ పదిరూపాయిలది వల్లపు రైతులకు యివ్వండి అంటే కాదు, మాకు డబ్బు కావాలి అన్నారు. ఇప్పుడు నేనా సెలక్టు కమిటీ వ్యవహారాలలోకి వెళ్లదలచుకోలేదు. నేను చెప్పదలచుకున్నదల్లా—మీరు రైతులపై కక్ష సాధించడానికి ఉద్దేశించారు; అది మంచిది కాదు.

రెండవది—ఆహార సమస్య. అనేకసార్లు మేము చెప్పివున్నాం. స్వతంత్ర పార్టీ 'స్వేచ్ఛా వ్యాపారం' అంటే - డబ్బు వున్నవారు దోచుకుని తినడం అని మీరు వెక్కిరిస్తుంటారు. మీకు అది అలవాటు అయిపోయింది. మాకు ఇదొక పాట అయిపోయింది. మీరు చేసిన విధానాలవల్ల చివరకు మిగిలినదేమిటి? న్యాయంగా ఆహార పదార్థాలను పంపకం చేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది అని కంట్రోళ్లు తీసుకువచ్చారు. స్టాట్యూటరీ రేషనింగు రెండు సిటీలలో పెట్టారు, వైజాగ్, హైదరాబాద్‌లలో. ఈ రెండుచోట్ల ఎవరికైనా మంచి బియ్యం దొరుకుతున్నాయా? ఈ రోజున ఆహార పదార్థాల ఉత్పత్తిలో బాగా తరుగుగావున్న మద్రాసు రాష్ట్రంలో—వారు శపథంపట్టి రూపాయికి పది బియ్యం అమ్ముతున్నారక్కడ, యితర దేశాలనుండి తెప్పించుకుని. ఇక్కడ మన రేటు ఎంత? 8కి పైసలు, 85 పైసలు, 88 పైసలు. ఒక కె.జి. బియ్యం తెచ్చుకుని బాగు

చేసుకుంటే ఎన్ని బియ్యం అవుతాయో మీరు చెప్పగలరా? అందులో కనీసం మూడవవంతు యిసక, నూకలు కొంత, తవుడు కొంత, మిగిలిన బియ్యంతో అన్నం వండుకుంటే ఎట్లా వుంటుంది? అవి అంతర్జాతీయ బియ్యం. అందులో అన్ని రకాలూ కలుస్తాయి. ఒక బియ్యం మెత్తగా అయిపోతుంది, ఒకటి పలుకుగా వుంటుంది; మీరు సప్లయ్ చేస్తున్న బియ్యం యీ విధంగావున్నాయి. ఇది కాదని ఎవరూ చెప్పడానికి వీలులేదు. మొన్న యిక్కడ అఖిల భారత పత్రికా సంపాదకుల మహానభ జరిగింది. ప్రభుత్వం డిన్నర్ పార్టీ యిచ్చింది. వారికి రేషన్ బియ్యంతో ఆ పార్టీగనుక యిచ్చివుంటే పత్రికలవారికి కొంత పరిస్థితి తెలిసేది, వారికి ప్రజలు పడుతున్న అవస్థలు తెలిసేవి. కాని, వారికి పస్టుక్లాసైన పులావ్ బియ్యం తెచ్చి వండిపెట్టారు. దానితో వారు ఆంధ్రదేశం ఫస్టుగా వుందంటున్నారు. మొన్న మన ప్రధాన మంత్రి ఇందిరాదేవిగారు యిక్కడకు వచ్చినప్పుడు నాగార్జునసాగర్ విషయమై డెప్యూటేషన్‌గా వెళ్లాం. 'మీరు యితర రాష్ట్రాలకు బియ్యం ఇచ్చారా, ఆక్కడ వారంతా చచ్చిపోతూ వుంటే మీరు కడుపునిండా తింటున్నారు' అన్నదామె. ఎవరిని చూసి? తన చుట్టూ తిరిగే మనుషుల కడుపులను చూసి ఆ మాట అంటున్నదామె. ఆమెకు దూరంగా వున్న మనుషుల కడుపులు కనబడవు. ఆమె చూడదు. ఇక్కడ పండిన వంట యిక్కడ తినలేక చస్తున్నారని మన ప్రధానమంత్రికి తెలియదు....మనం పెట్టిన కంట్రోలు వల్ల వచ్చిన పరిస్థితి యిది. 'నాగార్జున సాగర్ ప్రాజెక్టు యివ్వండమ్మా' అంటే మీరు బియ్యం యివ్వలేదు అంటుంది. దేశంలో యితర చోట్ల ఆనేక పరిశ్రమలు, పెద్ద ప్రాజెక్టులు యిచ్చారు, కోట్లాది రూపాయిలు వాటిపై ఖర్చుపెడుతున్నారు. యిక్కడ ఏమి యిస్తున్నారు? అని అడిగితే అది తరువాత మాట్లాడదాం, యిప్పుడు డబ్బులేదు, మీరు బియ్యం యివ్వండి అంటుందామె. మీరు యిస్తూనే వున్నారు. అడగంగానే యిస్తూనే వున్నారు. ఇక్కడ మాత్రం జనం చస్తున్నారు. రాజధాని ప్రజల గతే యీ విధంగా వుంది, యింక కోస్తా గ్రామాలకు, మెట్ట ప్రాంతాలకూ వెళ్లి చూడండి. ఈ విషయా అన్నీ మీరు ఎందుకని పరిశీలించరు? మీకు చాతగాని కంట్రోల్సు ఎందుకు పెట్టారు? కంట్రోలు పెట్టడం అంటే చాలు బ్లాకుమార్కెటు విజృంభిస్తుంది. వెంటనే బ్లాకుమార్కెట్ వచ్చేస్తుంది. ఈ రోజున సిమెంటుపై కంట్రోలు తీసివేస్తే కేంద్ర ప్రభుత్వం సిమెంటు బ్లాకుమార్కెటు ఎంతవరకు వచ్చింది? మీరెందుకని వట్టుబట్టి షుగర్‌పై కంట్రోల్ తీయించరు? పంచదార మనకు కావలసినదానికంటే అదనంగా ఉత్పత్తి అవుతున్నదని ఒక ప్రక్కన లెక్కలు యిస్తారు, మరొక ప్రక్క దానిపై కంట్రోలు పెడుతున్నారు. మన రాష్ట్రంలో యిన్ని పంచదార ఫ్యాక్టరీలు వుండగా యిక్కడ పంచదార కె. జి. అయిదు రూపాయిలు అమ్మడమా? బస్తా మూడువందల రూపాయిలా? శాసనసభ్యుల కార్డులకే దిక్కూమొక్కూ లేదు. నాకు గతవారం దొరక్కపోతే ఎవరికో దణ్ణం పెడితే ఒక కె. జి. యిచ్చారు. మరొకవారం మరొకరికి దణ్ణం పెడితే యింకొక కె. జి. యిచ్చారు. ఇంక గ్రామాలలోవారి గతి ఎట్లావుంది? ఇంక, పాల సంగతి చెప్పనే అక్కరలేదు. ఆ బొంబాయిలోనివారు కూడా మనదగ్గర నేర్చుకోవాలి

తెల్ల పాలై తేనేమి, పచ్చ పాలై తేనేమి, ఎర్రపాలై తేనేమి అన్నీ మొత్తం పిండి పాలు. గట్టిగా 'ఏమండి బాగులేవు' అంటే రెండురోజులు కాస్త బాగుంటాయి మూడవ రోజున మళ్లీ మామూలు పద్దతే. ఈ విధంగా ప్రభుత్వంయొక్క దురహంకారంవల్ల, నిర్బంధమైన కంట్రోలువల్ల దేశంలో తిండి వుండికూడా తీండి లేకుండా చచ్చే పరిస్థితి తెచ్చిపెట్టారు.

మూడవది—నిరుద్యోగ సమస్య. దీనికి యీనాడు కారకులెవరు? మేము అందరికీ ఉద్యోగాలు యిస్తాం అని పెద్ద పెద్దస్కీమ్ము పెట్టి, ఖర్చుపెట్టి, ఆడంబరంగా పెంచేశారు డిపార్టుమెంటును. ఇప్పుడు పెంచిన డిపార్టుమెంట్సు బరువై పోయి తీసేస్తున్నారు. దీనికి కారకులెవరండీ? మీరు కాదా? అని అడుగుతున్నాను.

ఈ మూడు సమస్యలను ప్రధానంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, కొంత కాకపోతే కొంతవరకైనా యీ ప్రభుత్వం ప్రజలకు కొద్దిగానైనా న్యాయం చేకూరుస్తుందేమోనని, ఆ అవకాశం వారికి యిద్దామని, ప్రతిపక్షంలోని పిన్నలు, పెద్దలు యింక మేము ఏమి మాట్లాడినా లాభం లేదని యిప్పటికైనా యిదొక అవకాశంగా తీసుకుని ప్రభుత్వం తను చేసిన పొరబాట్లను సర్దుబాటు చేసుకొనడానికి ప్రయత్నిస్తుందేమోననే ఆశతో యీ విశ్వాసరాహిత్య తీర్మానం యివ్వడం జరిగింది. ఇక, మొన్న ప్రొహిబిషన్ ఆక్టు తీసుకువచ్చారు. అదేమి ఆక్టు? ఎవరైనా చూసి నవ్వుతారనికూడా మీకు అనిపించలేదా? సారా ఉత్పత్తికి లైసెన్సు ఇస్తాము అంటున్నారు, ఉత్పత్తి అయిన సారా త్రాగడానికి పర్మిట్సు యిస్తామంటున్నారు. కల్లు గియ్యడానికి వీలుల్లేదు, తీపికల్లు పేరుతోమాత్రమే తీయాలి అంటారు.

అదిప్రొహిబిషను ఆక్టు అంటారు. సారా ఉత్పత్తిని, త్రాగుడును పెంచడం. చెక్ చంద్ కమిటీ చరిత్ర ఆలోచించండి. కేంద్రప్రభుత్వం మద్యపాన నిషేధం జయప్రదంగా చేయడానికి ప్రభుత్వములు ఏయేచర్యలు తీసుకోవాలో సలహా ఇవ్వమని వేసినటువంటిది చెక్ చంద్ కమిటీ. ఆయన అన్నీ విచారణచేసి మొదటప్రాసిన సిఫార్సు కల్లు త్రాగడానికి అనుమతి యివ్వాలని. మద్యనిషేధం విజయం కావాలంటే కల్లు తీయడానికి, ఉపయోగించడానికి అవకాశం యివ్వాలని ప్రాశారు, ప్రాస్తే—కేంద్రానికిగాని, మన రాష్ట్రానికిగాని ఒకటే లెక్క. ఏదో ఒక సమస్యమీద ఆందోళన వస్తే ఒక కమిటీ వేయడం, వేసిన కమిటీ ప్రాసిన రిపోర్టు గంగలో పడేయడం, యిది ఒక అలవాటు అయిపోయింది. చెక్ చంద్ కమిటీ ఒకటి చెబితే ఇప్పుడు కల్లుమాత్రం తీయడానికి వీలులేదు, తీపి కల్లు అనే పద్దతే వుండాలి అంటారు. సారా ఎవరెవరు త్రాగుతారో చెప్పండి. మేము పర్మిషనులు యిస్తాము అంటారు. ఇది ప్రొహిబిషనుఆక్టు అమెండుమెంటు బిల్లు. ఇది దేనికి చేసినట్లు? అసలు ప్రొహిబిషనుమీద వారికి విశ్వాసం వున్నదా? లేదు. ప్రొహిబిషను వంద పర్సంటు అమలుకావాలనే సిద్ధాంతం వున్న ఆ ప్రభాకర్ జీ, ఎన్. ఎల్. సుబ్రహ్మణ్యం—వీరిని సాక్ష్యానికి పిలవండి, నేను యీ ప్రొహిబిషనువల్ల అరాచకాలు ఏవిధంగా వున్నాయో చెప్పడానికి

ఒకరిద్దరు పెద్ద మనుషులను పిలుస్తాను, పాత్యం తీసుకోండి అంటే అది వీలులేదు అంటారు. శాంతి రామమూర్తి కమిటీ రిపోర్టు గంగలో పడేశారు. చోక్‌చంద్ కమిటీ రిపోర్టు గంగలో పడేశారు. మేము చెప్పేదానికి వీలులేదంటారు. మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి, మేముమాత్రం అంగీకరించము అంటే చేతులు ఎత్తండి అంటారు. రేపొద్దున వారు ప్రతిపక్షానికి వస్తే పగతి వారికిపట్టుతుంది? ఇప్పుడు మాకు పాఠాలు నేర్పుతున్నారుకదా. వారు అక్కడే పర్మనెంటుగా వుంటారుకదా. అది ఖాయంకదా. రేపొద్దున వారు ప్రతిపక్షంలోకివచ్చినప్పుడు— అధికారపక్షంవారు యిట్లా మర్యాదగా వుంటే మంచిదనేది యీనాడు వారికి భగవంతుడు అధికారం యిచ్చినప్పుడు చూపించాలి. వారికి ఆ యోగ్యత లేదు, ఆ మర్యాద లేదు, ఆ పాంప్రదాయంలేదు. ప్రత్యక్ష శత్రువుకంటె అనుకూల శత్రువు మరీ ప్రమాదం. తడిపోతతో గొంతుక కోయడంమాత్రం బాగా నేర్చుకున్నారు, దానివల్ల, అదే దేశంలో అరాచకానికి దారితీస్తోంది. ఈ ప్రొహిబిషను నిరుపయోగం. మొదటి సంవత్సరం రద్దుచేస్తే—మూడవవంతుభాగంలో-బడ్జటులో యిచ్చినది 15 కోట్ల రూపాయలు. ఆంధ్రప్రదేశ్‌లో మూడవవంతు భాగం తెలంగాణానుంచి వచ్చేఆదాయం 15 కోట్లరూపాయలు అనిచూపిస్తున్నారు. మిగతా రెండువంతులు 30 కోట్లు యిప్పుడు వస్తాయని ఇప్పుడు ఎవరూ చెప్పే అవకాశం లేదు కాని మొదటి సంవత్సరం పదికోట్లు తప్పకుండా వస్తుంది. దీని వల్ల జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, —అన్నిటికంటె ఈనాడు ప్రభుత్వ సిబ్బందియొక్క నిజాయితీని, క్రమశిక్షణను జాగ్రత్తపరుద్దామనే ఆలోచన కూడ ఎందుకు లేకుండా పోతున్నదో శోచనీయం. ప్రొహిబిషనువల్ల ప్రజలలో చట్టము భిక్కరించాలనే అలవాటు పెరగడమేకాక, ప్రభుత్వ సిబ్బందిలో చట్టం మీద గౌరవం వున్నదా? చట్టాన్ని అమలుచేయవలసిన ఉద్యోగస్థులు-తిరుపతి దేవస్థానం బంగళాలలోకూడ ఖాళీ బ్రాందీబుడ్లు దొర్లుతూ వుంటాయి. తిరుపతి వెంకటేశ్వరస్వామి-బంగళాలలోకూడ, ప్రొహిబిషనువున్న ఏరియాలో-అక్కడ కూడ బుడ్లు దొర్లే పరిస్థితి తెచ్చిపెట్టారు. చట్టాలను ఉల్లంఘించాలని—ప్రభుత్వ సిబ్బందికే చట్టాలు లెక్కలేకపోతే ప్రజలకు ఏ విధంగా వుంటుంది? ప్రొహిబిషను బిల్లు యీనాడు చర్చకు వచ్చేటట్లులేదుగాని, వస్తే దాని చరిత్ర మరికొంత చెప్పేవారం. ఏయే దేశాలలో అమలుచేశారో, అక్కడ వచ్చిన పరిణామాలు వీమిటో, అక్కడ ఆర్థిక, సాంఘిక శాస్త్రవేత్తలు అనుభవపూర్వకంగా చెప్పిన ధర్మాలు ఏకరువుపెట్టడానికి ఇప్పుడు సమయంలేదు. ప్రొహిబిషను రద్దుచేయండి అంటే రద్దుచేయరు. ఈనాడు కో-ఆపరేటివ్ ప్రయత్నం ఒకటివుంది. పంచాయతీ రాజ్యాలు ఒక పద్ధతి, ఒక సాధనం, కో ఆపరేటివ్ సొసైటీలు రెండవ సాధనం. భక్తులైనవారికి ఒక పద్ధతి, భక్తులు కానివారికి యింకొక పద్ధతి. కో ఆపరేషను అంటే స్నానింగురోజులలో వచ్చిన పరిభాష అపరేషను అని. చక్కగా ఆపరేట్ చేసుకోవడమే, కాదని ఎవరైనా చెప్పగలరా? ఇది నగ్నసత్యంకాదా? ఈనాడు మా శ్రీకాకుళంజిల్లాలోని అరసుమిల్లిలో పెట్టిన కో ఆపరేటివ్ మిల్లు ఇప్పుడు శాశ్వతంలో వుంది. పది లక్షల రూపాయల నికర లాభం చిట్టాలో చూపిన తరువాత. దానివి ఇంతవరకు విచారించలేదు, చర్య లేదు. ఆడిట్ రిపోర్టులో పది

లకుల దూపాయలు మింగేశాడని వ్రాస్తే-అది ప్రజల సొమ్ము, ప్లానింగు పేరుతో యింకా డబ్బు కావాలికావాలి అని ప్రజల రక్తం బిందువులతో సేకరించవంశాపూడ ఫలహారం పంచుకున్నట్లు పంచుకుంటున్నారు. అరకుమిల్లి మార్కెటింగుసొసైటీలో పదిలక్షలరూపాయలు నష్టంవచ్చిందని, దుర్వినియోగంఅయిందని ఆడిట్‌రిపోర్టులో వ్రాస్తే ఇంతవరకు చర్య తీసుకుంటున్నారా? విచారించారా? షుగర్ ఫ్యాక్టరీ సంగతి, సెంట్రల్ బ్యాంక్ సంగతి-నిన్న చర్చకు వచ్చిన మిల్క్ సొసైటీ సంగతి వుంది. ఈ ప్రశ్న వేపరోచూడగానే నాకు ఆశ్చర్యంవేసింది. అక్కడ మిల్కు లేదు, సొసైటీ లేదు. ప్లాను ప్రకారం ఇదంతా నడిచిపోతున్నది. ప్రజల దారిద్ర్యం అంతా యీ విధంగా పంచుకుంటూవుంటే, దుర్వినియోగం అవుతూవుంటే, వారి భక్తులని చూచీ చూడకుండా వూరుకుంటూవుంటే వారికి ఆపాపం వట్టదా? ఈనాడు అదనంగా కైతుమీద ఎందుకు పన్ను వేయాలి? ఈదుర్వినియోగాలన్నీ కప్పుకుంటే డబ్బు సరిపోదా? మేము నడిపి చూపిస్తామంటే మీకు ఆభారం ఎందుకు అంటారు? ఆభారం మీరే మోయగలం అనుకుంటున్నారు కాని ఇప్పటికే ఆభారంతో సగం కృంగిపోయారు, ఇంకా కొద్దిగా మిగిలింది, అదికూడ కృంగిపోక తప్పదు. ఈనాడు పంచవర్ష ప్రణాళిక వున్నదా? రాజాజీగారో, రంగాగారో, మసానీగారో ఏదో చెప్పారు-లీవ్, హాలిడే టు ప్లానింగ్-అంటే ఆది ఒప్పుకోరు. ఒప్పుకుంటే వారికి ప్రతిష్ఠ వస్తుంది. ఇప్పుడు మీరు చేస్తున్న పని ఏమిటి? వాస్తవ పంచవర్ష ప్రణాళికలో ఫస్ట్ వన్ యియర్ ప్లాన్, ప్లాను సెకండు యియరుకు ప్లాను పూర్తి చేస్తామన్నారు. ఇప్పుడు సెకండ్ యియర్ ప్లాను అంటున్నారు. ఒక సంవత్సరం ప్లానులు, రెండవ సంవత్సరం ప్లానులు ఎవరికి వుండవు? ఆడుక్కునే వారికికూడ ఆరణాల డబ్బు తెచ్చుకుంటే కాను, భార్య ఎంత తినాలి, ఎంత డబ్బుతో ఏమేమి కొనుక్కొవాలనే ప్లాను వుండదా? దానికి ఒక పెద్ద ప్లానింగు కమిషను అని పెట్టి నాలుగైదు కోట్ల రూపాయలు ఖర్చు-సిబ్బందిగురించి కోట్ల రూపాయలు తగలెట్టడం. దేశంలో అందరిని ఏడిపించుకుని తినడం. ప్రజల డబ్బును ప్లాను అని చూపించి, ఖర్చులు ఎక్కువ చూపించి, ప్రజలనుంచి డబ్బు కావాలి అంటారు. ఈ దాహం తీరదు. సోపలిజం, కోప, మంగళగిరి పావకాల రాయుడు వలె ఎంత పానకం పోసినా కనబడదు. దాహం తీరదు, ఇంకా కావాలి, ఇంకా కావాలి. నేను చెప్పిన కో ఆపరేటివ్ సొసైటీ వ్యవహారం-ఒకటి రెండు సంస్థలనుగురించి చెప్పాను. దానిని గురించి విచారణ పెట్టించండి. బుజువు మేము చేయక్కరలేదు, వారిదగ్గరే లెక్కలు వున్నాయి. అవి బల్లమీద పెట్టమంటే పెట్టరు. విచారణలో, పరిశీలనలో వున్నాయి అంటారు. రాజ్యాంగ చట్టములో వున్న అవకాశం ఉపయోగించుకుంటున్నారుతప్ప-కాన్ఫిడెన్షియల్ రికార్డు, పెట్టడానికి వీలులేదు అని-ఇష్టం లేనివి కాన్ఫిడెన్షియల్, ఇష్టం వచ్చినవి ఇష్టం వచ్చినట్లు చేసుకొనడం. ఇప్పుడు ఫిషరీస్ డిపార్టుమెంటు వుంది. అ ఫిషరీస్ డిపార్టుమెంటు ఉద్యోగస్థుల వ్యవహారం అటుంచి ఈనాడు లెక్కలు తీస్తే కోస్తా గ్రామాలలో మత్స్య పారిశ్రామికుల జనాభా పెరుగుతున్నదో, తరుగుతున్నదో లెక్కలు చెబుతారా? నిన్న మాస్టర్‌ప్లాను, బాగా జరుగుతోంది అని ఒక ముద్దు మాట చెప్పారు. ఏమి జరుగుతోంది? పెట్టిన ఖర్చు అంతా అక్కడ ఎవరు

ఉంటున్నారు? కుమ్మరి సొసైటీ అని పెట్టితే అక్కడ కుమ్మరి సొసైటీ వుండదు, నావంటి పొడుగుచేతులవాడు వస్తాడు. ఆ సొసైటీ—బల్లకూడ కనబడదు. ఈ విధమైన అరాచకం దేశంలో సాగిపోతున్నది, ప్రణాళికల పేరుతో. ఈనాడు హరిజనులు, గిరిజనులకంటె ఎక్కువ అన్యాయం, ద్రోహం ఎవరికి జరుగుతోంది అంటే మత్స్య పారిశ్రామికులకు అని చెబుతున్నాను. అస్సాం, ఖిలాయ్ ప్రాంతాలకే కాదు; నాకు తెలిసినంతవరకు ఆంధ్రదేశం సరిహద్దు నాటితే బరంపురంనుంచి మొఘల్‌పరాయ్ వరకు వెడితే ప్రతి పెద్ద రైల్వే స్టేషన్‌లోను విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని చేపలువాళ్లు అడుక్కునితినో, రిక్షాలు లాక్కునో అవస్థలు పడుతున్నారు. సముద్రపువొడ్డు గ్రామాలన్నీ దిబ్బలై పోతున్నాయి, ఆ గ్రామాలకు మంచినీళ్ళు లేవు. 21 వేలకోట్ల రూపాయిలు తాతగారి సొమ్ము మాదిరి పంచుకుని తిని గ్రామాలకు వెడితే మంచినీళ్ళు లేవు; వసతిగృహాలు లేవు; ఏమీ లేవు, ఇటువంటి ప్రజలు ఎంతమంది ఉన్నారో విచారిస్తారా? మనం బస్తీలలో ఉన్నాము. ఈ పాపం ఎవరికి పడుతుంది—వారు మీకు డబ్బు ఇవ్వడంలేదా? సేల్సుటాక్సులో ఎక్సైజు డ్యూటీలో యావన్మంది ప్రజలు డబ్బు ఇస్తూనే ఉన్నారు, అడుక్కునే వారివద్దనుంచికూడా రక్తం పిండుతున్నారే! వారు ఆకలిగతి లేకుండా బోతుంటే చూస్తున్నారా! మనం రాత్రిపూట విజయవాడ వెళ్ళినా తెనాలి వెళ్ళినా ఎక్కడకు వెళ్ళినా మురుగుకాలువల ప్రక్క పడుకునే వారి సంగతి చూస్తున్నారా? మనం శ్రీరంగనీతులు చెబుతున్నాము, పెద్ద ప్రణాళికలు అంటున్నాము, నేను చెప్పిన మాటలు కావు యివి. జవహర్‌లాల్ నెహ్రూగారు కలకత్తా వేదికపై చెప్పినమాటే—గత రెండు ప్రణాళికల సంగతి పరిశీలిస్తే ధనవంతులు మరింత ధనవంతులైనారు; పేదవారు మరింత పేదవారైనారు అని చెప్పారు. అయినప్పటికి ఆ ప్రణాళికా పద్ధతి మార్చడానికి ఎందుకు సిద్ధపడరు? మాటలు చెప్పినంతమాత్రంచేత ప్రజల కడుపు నింపుతుందా? మత్స్య పారిశ్రామికుల విషయంలో మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమం ఏమిటి? Experimental schemes ఏవో పెడతారు. విశాఖపట్నంలో ఏదో plant పెట్టారు పది సంవత్సరాలక్రితం. బోట్లు తెప్పించారు, అవి పని చేయడంలేదు. ప్లాంటు అట్లా పడివున్నది, ఎవరిసొమ్ము ఇది? ఎందుకు చేస్తారు ఇటువంటివి? అక్కడ ఉన్నవారికి అతి గతి లేదు, ఎక్కడకో అడుక్కుతినడానికి పోవాలి. మత్స్య పారిశ్రామికుల డిపార్టుమెంటు పూర్తిగా మరమ్మతు కావాలని మనవి చేస్తున్నాను. దీనిని సంపూర్ణంగా పునఃశోధనం చేయాలి. పది రూపాయలు ఖర్చు పెడితే అందులో మూడు రూపాయిలైనా ఎవరికై ఆపీమ్ము వేస్తున్నారో ఆ వ్యక్తికి అందేటట్లు ఉండాలి. ఏడు రూపాయలు డిపార్టుమెంటు ఉద్యోగులకు మీ మర్యాదలకు పోయినా మూడు రూపాయిలైనా దక్కేటట్లు చూస్తున్నారా అని అడుగుతున్నాను. సాంఘిక సంక్షేమం గురించి—ఇందాక గౌరవనీయులైన మంత్రిగారే చెలివిచ్చారు. కట్టిన ఇండ్లు వాసలకు పోయాయి నాయనా అన్నారు. అంత బందోబస్తుగా కట్టారన్నమాట. స్కీములు, ఎస్టిమేట్లు బందోబస్తుగానే ఉంటాయి. సోపల్ వెళ్ళేరుక్రింద హరిజనుల ఇండ్లకు ఇన్ని కోట్లు ఖర్చు చేశాము, చేపలకు భూములు ఇవ్వడానికి ఇన్ని కోట్లు ఖర్చు చేశాము అని లెక్కలు

చెబుతారు. పట్టా తీసుకున్న వేదవాడు ఎవరో తెలియదు. ఎవరి పేరనో పట్టా వస్తే ఎవరో దున్నుకుంటూంటారు. ప్లాన్ అంటే దేశంలో ప్రజలను మోసం చేసి బ్రతకడం ప్లాన్ క్రింద తయారైనది. దానిని ఎందుకు సరిదిద్దుకోరు? హైదరాబాదులోను, విజయవాడలోను, మరొకచోట ఎన్నో ఇండ్లు కట్టారు. మధ్యతరగతివారికి అని low income వారికి అని ఎన్నో కట్టారు. ప్రభుత్వం కట్టిన ఇండ్లు కాక కో ఆపరేటివ్ సొసైటీలద్వారా loans ఇస్తున్నారు, ఇవ్వండి; ఇవ్వవద్దు అని కాదు. వారికి ఇస్తే కడుపుమంట కాదు. 12 లక్షల జనాభా ఉన్న హైదరాబాదులో 12 కోట్లు రూపాయలు ఖర్చుచేస్తే మిగతా 8½ కోట్ల మందికి ఒక్క కోటి రూపాయలైనా ఖర్చు చేయడానికి యెందుకు వూనుకోరు? వారు ప్రజలు కాదా? వారికి మానవత్వం లేదా? వారికి ఇండ్లు అక్కర లేదా? మురుగు గుడిసెలలో, డొంకలలో క్రుమ్మగుతూ చస్తూండాలా? ఒక స్కీము వేస్తే proportionate గా అన్ని వర్గాలకు న్యాయం చేయండి, ఒక వర్గానికి రూ. 10 లు ఖర్చుచేస్తే వారు పందమంది ఉంటే పదివేలమంది ఉన్న వారికి రూ. 50 లు అయినా ఖర్చుచేయవద్దా? ఎవరి తాతగారి డబ్బు ఇది? మీకు ఆస్థిపరులనుంచి వచ్చే ఆదాయం ఎంత, క్రమపడి కష్టపడి జీవించేవారినుంచి వచ్చే డబ్బు ఎంత—మీరు చెప్పగలరా? నాలుగు వంతులలో మూడువంతుల మందినుంచి వచ్చిన డబ్బుకాదా అది. సేల్సుటాక్సులో రూ. 750 లకు లోబడిన turn over కు మీరు exemption ఇచ్చారు. నాలుగువేలు నికరలాభం లోపల ఉంటే income tax కు exemption ఇస్తున్నారు. వారికి ఇవ్వవద్దు అని నేను అనడంలేదు; ఇవ్వండి. వ్యాపారం చేసుకునే కుటుంబం నాలుగువేలు నికర లాభం లేకపోతే బ్రతుకలేరని మీరు అర్థం చేసుకున్నారన్నమాట. వ్యవసాయ దారుడు విషయంలో మీరు అది ఒప్పుకోలేదే! ఆస్థిపాస్తులు ఏమీలేకుండా కష్టం అమ్ముకుని రోజుకు 8 గంటలు పనిచేస్తే ఫ్యాక్టరీలో వారానికి ఒకరోజు సెలవు ఉండాలి. జీతం కనీసం రూ. 75 లు అయినా ఉండాలి, బోనస్ ఉండాలి, Gratuity ఉండాలి. అప్పటికి వారి బ్రతుకులు తెల్లవారడంలేదు. రైతుకు ఈ లెక్కలేమీ లేవు. అతను, భార్య, ఎద్దు, పశువులు—దానికేమీ లెక్క లేదు. మీ ఆర్థిక విధానంలో social justice ఉన్నదా అని అడుగుతున్నాను. లోపవద్దు. బలవంతులకు పెంచడం, బలహీనులను పీడించుకుతినడమేనా మీ ఆర్థిక విధానం? వారికి సంఘటితశక్తి లేదు; వారు అమాయకులు; విద్యా విహీనులు—అందుచేత రాజకీయంగా వారిలో ఉన్న అమాయకత్వం దోపిడీ చేసుకోవడమే జరుగుతోందితప్ప ఈరోజు ప్రజలకు తగిన న్యాయం ఇస్తున్నామని చెప్పగలరా? Social welfare Department నామకహా ఉన్నది. ఇష్టం లేకపోతే ఎత్తివేయండి, దానిపేరుచెప్పి ప్రజలను లోపమాత్రం పెట్టకండి పది సంవత్సరాలలో దేశంలో యావన్మందిని చదువుకున్నవారిని చేస్తాం అని రాజ్యాంగ చట్టంలో చెప్పారు. ఇరవై సంవత్సరాలైన తరువాత literate percentage ఎంతో చెప్పండి. రాజ్యాంగ చట్టంలోని హామీలన్నీ అమలుచేయ లేము అనడానికి ఇంతకంటె నిదర్శనాలు కావాలా? చదువుకోవాలంటే ఎలిమెంటరీ స్కూల్సులో స్థానం దొరుకదు. ఎలిమెంటరీ స్కూలు బిల్డింగు

గోడల వరకు లేచిన తరువాత ఆపివేయాలి అంటారు. ఇక్కడ అర్థంటుగా మూడు లంతస్థుల మేడ మూడు నెల్లో తయారుకావాలి అంటారు. పల్లెటూళ్లలో మూడు సంవత్సరాలనుంచి కట్టిన స్కూలు బిల్డింగు పూర్తికాదు, డబ్బులేదు, ఆపివేయాలి అంటారు. మరల కట్టవచ్చేసరికి పునాదులుకూడా కనపడవు. ప్రజలసొమ్ము దుర్వినియోగం కాదా ఇది. హరిజనులకు గిరిజనులకు మనం పెట్టిన స్కీములు ఏరూపంగా చూచినా ఎవరో మధ్యవర్తులకు దళారీలకు మీభక్తులకు తినడానికి ఉపయోగిస్తున్నాయికాని ఆ ప్రజలకు ఉపయోగపడడం లేదని మాకంటె మీకు బాగాతెలుసు, అందరికి కనబడే నగ్నసత్యం అది. దానిని సవరణ చేయవలసిన అవసరం ఉంది. పోలీసు డిపార్టుమెంటు వ్యవహారం చూడండి, అధికారంలో ఉన్నవారు ఏదికావాలంటే ఎవరు అధికారంలో ఉన్నా వారికి అనుకూలురుగా వారు చెప్పినమాట చేయాలి. చేయకపోతే ఆ ఆఫీసరు మూడురోజులలో transfer. మొన్న పత్రికలలో ఒక విచిత్రమైన వార్త చూశాను. నాగిరెడ్డిగారు adjournment motion ఇచ్చారు. ఇది కియుగమో, రాక్షసయుగమో నాకు తెలియదు. బబర్దస్తీగా లంబాడీల గ్రామాలపైబడి ఇండ్లు తగులబెట్టి, ఆస్థులు దోచుకుని, స్త్రీలను చెరచి, చావలలో మనుష్యులను చుట్టి నిప్పుపెట్టిన చరిత్ర, నిజమో అబద్ధమో చెప్పలేను కాని ఇటువంటి serious allegations వచ్చినపుడు బహిరంగంగా విచారణకు పెట్టవలసిన నేరారోపణ ఇది. శాసనసభలో డిపార్టుమెంటు రిపోర్టులపై ఆధారపడి చెప్పవలసిన సమాధానం కాకూడదని మనవిచేస్తున్నాను. ఇటువంటి serious నేరారోపణ అయినప్పుడు బహిరంగంగా విచారణ చేయండి. అబద్ధమని తేలితే ఇటువంటి అబద్ధ ప్రస్తావనలు తెచ్చిన శాసనసభ్యుల గౌరవం ఇదేనా అని మీరు గద్దించి అడుగవచ్చును. అబద్ధం అని తేలితే మేము తలవంచి తీరాలి. ఇటువంటి బహిరంగ విచారణకు మీరు పూనుకుంటారా. ఇది యీ నాడు జరగవలసినది. 20 సంవత్సరాల పరిపూర్ణమైన అడల్టు ఫ్రాంచైసు మీద జరుగుతున్న యీ ప్రజారాజ్యంలో మూడు ప్రణాళికల ముచ్చట పూర్తయిన తరువాత నాలుగవ ప్రణాళికలో యిటువంటి కిరాతక చర్యలు జరుగుతున్నాయంటే మన సాంఘిక వాయ్యం, సోషలు వెల్ఫేరు డిపార్టుమెంటు యొక్క చరిత్ర యిది మునకు తలవంపులకు కారణమని మనవిచేస్తున్నాను. దానిని మనం పూర్తిగా విచారణ చేయవలసి ఉన్నది. ఇప్పుడు మన మెంబర్సు చెప్పినది అబద్ధమా నిజమా అవే దానిమీద సవాలు చేస్తున్నారు. రుజువు చేస్తాను అంటున్నారు గౌరవ సభ్యులు వీర రాఘవరావుగారు. రామస్వామిగారు యెందుకు సందేహించాలి? విచారకు యెందుకు నిలబడకూడదు. అబద్ధాలు చెబితే మరొకమారు నిలబడి మాట్లాడడానికి అవకాశం ఉండదే. అధ్యక్షా, తమకు తెలుసును. ముఖ్యమంత్రిగారు కోడ్ ఆఫ్ కాండక్టు పెడతామని చెప్పారు. ఇప్పటికి దానికి రూపు, రేఖ లేదు. దానిని అమలు చేస్తున్నామంటారు. యెప్పుడు చేస్తారో తెలియదు. ప్రతిపక్షాలు సిద్ధముగా ఉన్నాయని ఆరోజు చెప్పాము. ఇప్పటికి సిద్ధమే. మంత్రికాదు. ప్రజాప్రతినిధే యెవరైనా సరే, శాసన సభ్యుడే కాదు. జిల్లా పరిషత్తులోగాని, పంచాయతి సమితిలో కాని పంచాయతిలో

కాని ప్రజాప్రతినిధులుగా ఉంటున్నవారు అన్యాయం చేశారని చెపితే వెంటనే విచారణ చేయండని చెప్పగలిగినప్పుడే ప్రజాస్వామ్యానికి గౌరవం ఉంది, విలువ ఉంది, మర్యాదఉంది అని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మరొక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. తమకు తెలుసునో తెలియదో నాకు తెలియదు, ముఖ్యమంత్రి గారికి తెలుసును. నేను ఆంధ్ర రాష్ట్రంలో మంత్రిగా ఉండి యిక్కడికి వచ్చిన తరువాత హైదరాబాదులో వచ్చిన యిల్లు మంత్రిగా లంచాలు సంపాదించిన యిల్లు అని స్వర్గానికి వెళ్లిన కళా వెంకటరావుగారు యీ నాడు బ్రతికి ఉన్న మంతెన వెంకటరాజు గారిచేత నామీద ఫిరియాదు చేయించాడు. ఆ రోజున వెంటనే యిచ్చాను సమాధానం. ఈ యిల్లు యెవరివల్ల వచ్చిందో యెన్ని చందాలు యిచ్చారో ఆంధ్రా బ్యాంకులో యెవరు అకౌంటు పెట్టారో యెవరు కమిటీ ఉన్నారో, విరాళాలు యెంత యిచ్చారో ఆంధ్రా బ్యాంకు అకౌంటు లెక్కలు జవహర్లాలు నెహ్రూగారికి పంపిస్తూ యీ విరాళాలు యిచ్చినవారు నేను అధికారంలో ఉన్నరోజులలో పరోక్షంగా యేమయినా మేము పొందిఉన్నట్లు చూపిస్తే ఇల్లు మీరు యివ్వమన్నవాళికి యివ్వడమే కాదు మీరు యిచ్చే క్రిమినలు చర్యకి కఠిన శిక్షకు సిద్ధంగా ఉంటాను బహిరంగంగా విచారణ కావాలనికోరాను. దాని గురించి ఒక పుస్తకం యేంటిక్స్ ఆఫ్ కాంగ్రెసు హైకమాండు అని వ్రాశాను. అది బ్రహ్మానందరెడ్డిగారికి తెలుసును. విచారణ కావాలన్నాను. పట్టుపట్టి పబ్లికు విచారణ పెట్టాలంటే మూడు నెలల ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగి నేను ప్రత్యేకంగా డెప్యూటేషను వెళ్ళాను జవహర్లాలు నెహ్రూ గారి దగ్గరకు. నేను ఒక ఆస్థిపాస్తులు లేని కుటుంబం నుంచి వచ్చాను. ఒక ఆస్థి ఉంది. అది నాపేర కాకపోతే, నా భార్య పేరట ఉంది, నేను అనుభవిస్తున్నాను. నా భార్యపేర కొని యిచ్చారు, నాది కాదని చెప్పదలచుకోలేదు. ఆ ఆస్థి యేవిధముగా వచ్చింది, దుర్మార్గంగా వచ్చిందని నేరారోపణ చేసినవారు బహిరంగంగా విచారణ చేయడానికి అవకాశం యివ్వండి అని ప్రాధేయపడ్డాను. జవహర్లాలు నెహ్రూగారు ఆర్డరైపేషనలు యెంక్వయిరీ అడుగుతున్నాను. ప్రయిమాఫేసి కేసు ఉంటే డిపార్టమెంటలు యెంక్వయిరీ పబ్లికు యెంక్వయిరీ మీరు అడిగినట్లుగా యిస్తానని నాకు వ్రాసిన ఉత్తరం ఆ రోజులలో ప్రకటించాను. యెవరో సామాన్యుడు వస్తే నేను ఒప్పుకోను అన్నాను. ఆ యెంక్వయిరీ జరుగుతున్న రోజులలో లోకసభ డెప్యూటీ స్పీకరుగా ఉన్న శ్రీ హుకుంసింగుగారు యెంక్వయిరీ వచ్చారు. వారి రిపోర్టును పబ్లిషు చేయలేదు. ఆ రిపోర్టును పబ్లిషు చేయాలన్నాను. చేయకపోతే నేను పబ్లిషు చేశాను. అందువల్ల నేను మనవిచేసేది తప్పులు యెవరి దగ్గర ఉన్నా—నేను చెప్పినదానికి రేపు ప్రొద్దున్న అనవచ్చు—అందుకని ముందుగా చెబుతున్నాను. యెవరైనాసరే నామీద యెంక్వయిరీ కోరుకున్నది అధికారంలో ఉన్నప్పుడు కాదు. నేను మంత్రివర్గం నుంచి తొలగించబడి సాధారణ కాంగ్రెసు సభ్యుడుగా ఉన్నప్పుడు నామీద బహిరంగ విచారణ పెట్టాలని కోరాను. అలాగే ప్రతివారు యెందుకు కోరుకోకూడదని అడుగుతున్నాను. అందువల్లనే మనవిచేస్తున్నాను.యీ ప్రజారంగంలో జరుగుతున్న వాటిపై వేరారోపణలు వచ్చినవాటిని

కడుపు మంటతో వచ్చినవి ఉంటాయి, ఉండవు అనను, కాని కడుపు మంటతో వచ్చిన వని రుజువు చేస్తే వారికి తగిన సమాధానం చెప్పినట్లు అవుతుంది. రెండవమారు నోరు యెత్తడానికి అవకాశం ఉండదు కదా? యెందువల్ల యీనాడు మంత్రుల మీద వస్తున్నటువంటి నేరారోపణల మీద బహిరంగంగా విచారణకు కార్యక్రమం రూపొందించడానికి జాగుచేస్తున్నారు? జాగు చేసినందువల్ల ప్రజలలో అపోహలు ఎక్కువ కావడానికి కారణం అవుతున్నారా లేదా అలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఆఖరుసారిగా మనవి చేస్తున్నాను. ఇప్పటికే మీరు స్రైము ఆయి పోయిందిఅంటారు. ముఖ్యంగా నేనుమాత్రం సవినయంగా మనవిచేస్తున్నాను. ఏ ఖర్చులనైనా తగ్గించండి. అవసరమైతే అధికారంలో ఉన్నవారు లేక మన శాసన సభ్యులకు మాలాంటివారికి 50 రూపాయలు జీతంలో తగ్గించినా నాకుసంతోషమే కాని బంట్రోతులు గుమస్తాలు దిక్కులేకుండా చేసిన పాపంమూడు జన్మలు ఎత్తినా చుట్టుతూనే ఉంటుంది. ఎంతోమంది గుమాస్తాలను రోడ్డు మీద తోసివేశారు. నలుగురైదుగురు పిల్లలతో లక్షలమంది ఉద్యోగం పోయినవారు బజారులో తిరుగుతున్నారు. వారిని వెంటనే భర్తీ చేయవలసినదని మనవి చేస్తున్నాను. ఏ ఖర్చులైనా తగ్గించి వీరిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఆహార సమస్య క్లిష్టపరిస్థితికి కారణం దేశంలో సరుకు లేక కాదు. యెవడు తిండిలేక బాధ పడుతున్నాడంటే ఆంధ్రదేశంలో డబ్బులేనివాడు బాధ పడుతున్నాడుగాని డబ్బు ఉన్నవాడు బాధపడడం లేదు. డబ్బులేని వారిని బాధ పెడుతున్న కంట్రోల్సును రద్దుచేయండి. తమకు జ్ఞాపకం ఉండాలి, ముఖ్యమంత్రిగారు ఎన్నికలైన వెంటనే ఢిల్లీ వెళ్ళి వచ్చి ఒక ప్రకటనచేసి ఉన్నారు. జోనలు సిస్టం ఆంధ్రదేశం యొత్తం మీద రెస్ట్రిక్షన్ను రద్దు చేయించడానికి ఒప్పించి వచ్చానని ప్రకటనచేసి ఉన్నారు. ఆ ప్రకటన యీనాటివరకు అమలు కాలేదు. ఈ రెస్ట్రిక్షన్సువల్ల చాలా అనర్థాలుకలుగుతున్నాయి. అవరాలకు యిప్పుడు ధరల కంట్రోలు కనపడదు. ఎగుమతులు దిగుమతులకు పరోక్షంగా పెట్టిన కంట్రోలువల్ల మార్కెటింగు సొసైటిలో అయితేనేం మీరు ఎవరికో ఒకరికో దిగుమతిచేయడానికి ఎవరికో ఒకరికి ఎగుమతి చేయడానికి గుత్త అధికారం యిస్తున్నారు. అతరాలు ఎగుమతులకు దిగుమతులకు అమ్ముకోనడానికి గుత్త అధికారం అయితున్నదానివల్ల బ్లాకుమార్కెట్టు అవుతున్నది. విపరీతంగా ధరలు పెరిగిపోతున్నాయి. చింతపండు ధర ఆలోచిస్తే లోకంలో కనివిని ఎరుగని పరిస్థితి ఉంది. మనదేశంలో ఎగుమతిచేసుకోగలిగిన సరుకు చానికి యిటువంటి పరిస్థితి కలిగిందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఆహార సమస్య పరిష్కారానికి ఒకటే ఒకమార్గం, యేకైక మార్గం, ముందు యీ కంట్రోల్సును సడలించండి.

(శ్రీ) వి. బి. రాజు:— చింతపండు మీద కంట్రోలు లేదు.

(శ్రీ) జి. లచ్చన్న:— లేకపోయినా యెగుమతి దిగుమతి మీద పరోక్షమైన కంట్రోల్సువల్ల వచ్చిన దుర్గతి అని మనవిచేశాను. అది మీరు కొంచెం గమనించలేదు. నేను చెప్పినప్పుడు ఎవరికోనో బాణాఖానీ చేస్తున్నారు. ఎగుమతి దిగుమతులలో భక్తులను పోషించుకొనడానికి పరోక్షపు కంట్రోలు పెట్టినందువల్ల ధరలు భగ్గుమని మండిపోతున్నాయని మనవిచేశాను. అది మీరు గమనించవలసిన

అగత్యం వుంది అని మనవిచేస్తున్నాను. అందువల్ల నేను మనవిచేసేది హృదయం విప్పి వ్యవహారం చేయండి. అధికారం శాశ్వతం కాదని బసవరాజుగారికి, నాకు అనుభవం ఉంది. అందువల్ల యిప్పటికైనా....

(శ్రీ వి. బి. రాజు:— మనం అందరం ఒకే కుటుంబానికి చెందినవాళ్ళము. వారు పొరపాటున అక్కడ ఉన్నారు.

(శ్రీ జి. లచ్చన్న:— కుటుంబం వారు కాబట్టే కొద్దో గొప్పో వారి నంగతి అర్థమవుతున్నది, లేకపోతే అర్థం కాదు నాయనా. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. అందుకని యీ విషయాలు దృష్టిలో ఉంచుకొని ఎప్పటికైనా ముందు తరాలవారు ఫలానావారు అధికారంలో ఉన్నప్పుడు గొప్ప ఘన కార్యాలు చేశారనే పేరు సాధించండి. దానికి మీరు తోవచూపించండి. నేను సెలెక్టుకమిటీలో ప్రాధేయపడి దణ్ణం పెట్టి ఉరయినా పోసుకుంటాను, అన్యాయం చేయకండి అని బతికి ఉన్న బ్రహ్మానంద రెడ్డిగారిని బతిమాలాను. కాని ఆయనకు హృదయము లేదు. హృదయము ఉంటే అయన యీ పని చేయడు. అంగుళం భూమి ఉన్న ప్రతిరైతు మీద శిస్తు వేశారు. 20 సంవత్సరాల స్వరాజ్యము వచ్చి నాగరిక ప్రపంచంలో మూడవ ప్రణాళిక వరకు 172 కోట్ల రూపాయలు భూమిశిస్తులేకుండా డబ్బు తెచ్చుకుని యిందాక మనవి చేశాను. 87 లో కాంపోజిటు మదరాసు రాష్ట్రంలో ఉన్న ఆదాయం 16 కోట్లు. ఈ రోజు భూమి శిస్తులకుండా అందులో ఆంధ్రప్రదేశకు 172 కోట్ల రూపాయలు. మన రాష్ట్రంలో జనాభా మూడున్నర కోట్ల ప్రజలమీద 172 కోట్లు శిస్తులు వసూలు చేస్తున్నాము, చాలదా? ఫలహారం పంచుకొనడానికి చాలదా! ఇంకా భూమి శిస్తులు పెరిగిపోతే ఎలా బ్రతుకుతారు? ప్రతి అంగుళంవున్న రైతు రూ 10 లు కట్టే మెట్టకు రిమిషనట. రూ.5 లు వల్లంమీద కట్టేవాడి తెత్తిమీద బ్రహ్మాండమైన హస్తం పడాలట. బ్రహ్మానంద రెడ్డిగారిది— ఇదేమి న్యాయము? మీ Arbitrary Act చెల్లుతుందా? మరొకసారి మనవి చేస్తున్నాము. వచ్చి Arbitration చేస్తున్నారు. అది చెల్లదు. చెల్లనివ్వమని చెబుతున్నాము—మీరు అనవచ్చు — చూశాములే ఆలాంటివారిని ఆని — మీలాంటివారిని మేము చూశాము— మన ఇద్దరిని ప్రజలు చూచివున్నారు. వస్తూ వుంటారు— పోతూ వుంటారు—అందువల్ల కీర్తి సంపాదించండి తండ్రి, నాయనా మీరు బాగా పడండి— మీరు అధికారములో వున్నప్పుడు— బ్రహ్మానంద రెడ్డిగారు మూతన విధానాన్ని సృష్టించారు. ఫలానా కాలములో అని కాబోయే తరాలవారు చెప్పుకునే వీలుకలిగే విధంగా ఒక మూతన ఆర్థిక సూత్రాన్ని, పద్ధతిని ఆచరణలో పెట్టండి. సుప్రీంకోర్టు తీర్పువల్ల దేముడు ఎందుకో యీ అవకాశం యిచ్చాడు. ఈనాడు దేశములో దమ్మిడి వసూలుచేసే అధికారము మీకు లేకుండాపోయే గతి ఎందుకు పట్టింది? ఆనాటి మీ దురాహంకారము కాదా! ఆ దురాహంకారమే కదా యీనాడు సుప్రీంకోర్టు తీర్పువల్ల పాతశిస్తుగాని, కొత్తశిస్తుగాని దమ్మిడి వసూలు చేయడానికి అవకాశము లేనటువంటి దుర్గతి పట్టడానికి ఇవ్వటికైనా ఎందుకు పాఠము నేర్చుకోరు? దీనిని ఎందుకు పునరాలోచనచేయరు? ఆలోచించండి. ఈరోజున మన పరిశ్రమలు చూస్తే దేశములో దిక్కుమొక్కు

లేకుండా వున్నాయి. కుటీర పరిశ్రమల పేరుతో జరిగే ఖర్చా! అది బ్రహ్మదేముడికే తెలియాలి. ఈనాడు ధరలు ఆకాశానికి ఎంత పెరిగాయో ఈ కుటీర పరిశ్రమలు, గ్రామ పరిశ్రమలు, ఖాదీ బోర్డు చరిత్ర కూడా అంత పెరిగింది. లక్షలు, కోట్లు ఖర్చు అయిపోయాయి. నేను మనవి చేసేది— కొంత ఆత్మ పరిశోధన చేయండి— ఆత్మపరిశీలన చేయండి. మీరు చేస్తున్న ప్రతి పని గురించి ప్రతిపక్షాలవారము మేము, మంచి చేసినా చెడ్డ అంటున్నామని, చెడ్డ చేసినా చెడ్డ అంటున్నామని మీరు అంటున్నారు— నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. మీరు ఏదైనా మంచి చేసినప్పుడు మేము ఆ మంచిని గుర్తించడానికి సిద్ధముగా వున్నాము. ఈనాడు భగవంతుడు ఎందుకో అప్రక్క మైసూరులో, మదరాసులో, ఈప్రక్క ఒరిస్సాలో చీపురుకట్టపెట్టి ఊడ్చినట్లు కాంగ్రెసును ఊడ్చివేస్తే, పొరపాటుననో గ్రహపాటుననో — మా యొక్క ప్రతిపక్షాల బలహీనత అని నేను అంటే మీకు కోపం వస్తుంది— మీ బలం అని ఒప్పుకుంటాను— మీకు వచ్చింది 188 సీట్లు. అది నిలబెట్టుకొమ్మని మనవి చేస్తున్నాను. మీరు యింకా వచ్చే ఎన్నికలలో కూడా అధికారములోకి వచ్చేట్లు పరిపాలనపాటు మీరు పరిపాలన చేయడానికి ప్రజలు మీకు అండదండలుగా వుండేట్లుగా, ఈనాడు ప్రజలను పీడిస్తున్నటువంటి ఈ దుర్మార్గమైన పద్ధతులను నడలించడానికి పూనుకొని ప్రజల విశ్వాసాన్ని చూరగొండని మనవి చేస్తూ మీ దగ్గర సెలవు తీసుకొంటాను.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా! ఈనాడు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. సర్వసాధారణంగా శాసన సభలో అనేక చర్చల సందర్భంలో ప్రతిపక్షాలవారికి ప్రభుత్వము యొక్క విధానాల గురించి విమర్శించడానికి, విమర్శించి పరిపాలనలో వున్నటువంటి లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అనేక అవకాశాలు దొరికాయి. ప్రభుత్వమువారు యిలాంటివాటిని సద్వినియోగము చేసుకొని పరిపాలనలో వున్న బలహీనతలను గమనించి, ప్రతిపక్షాలు, బయట ప్రజలు, ప్రజా సంస్థలు ప్రభుత్వ విధానాల గురించి చేసిన హేతుబద్ధమైన విమర్శలను గమనించి తమ విధానాలను మార్చుకోడానికి ప్రయత్నం చేసిందా? ప్రజలు యావద్భారత దేశములో— అలాగే ఆంధ్రదేశములో నాలుగు కోట్ల ప్రజలు— దేశములో వస్తున్న మార్పులను— వందల సంవత్సరాల నుండి, తరతరాల నుండి విదేశీ పాశివత్వంలో అణగిపోయి, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముందుకు వచ్చి మేల్కొని, ఆర్థిక పరిస్థితులను బాగుచేసుకోడానికి, సంస్కారము సంపాదించడానికి, ఆర్థికాభివృద్ధిలో తాము, తమ బిడ్డలు పురోగమిస్తారని ఆశలుపెట్టుకున్నారు— అయిదు సంవత్సరాలు అయింది. పది పదిహేను సంవత్సరాలు అయిపోయాయి— ఇక ముందు అయినా, బాగుపడతామనే ఆశలు పెట్టుకుంటే రోజు రోజుకు అటువంటి అశేష ప్రజానీకము యొక్క ఆశలు అడియాశలైపోయి, అడుగడుగున ప్రతిబంధకాలు, యిబ్బందులు ఏర్పడుతూ వుంటే తమ జీవితాన్ని న్యాయమైన కనీస పద్ధతులలో సాగించాలన్నా అనేక ప్రమాదాలు వుత్పన్నమౌతున్న యీ పరిస్థితులలో యీ ప్రభుత్వము ఈ సమస్యలను పరిష్కారము చేస్తుందా?

గమనిస్తుందా? ఈ ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకపోవడానికి దోహదం చేస్తుందా అనేది ప్రశ్న. ఈనాడు ప్రతి యింటా, ప్రతి కుటుంబంలో, ప్రతి మేధావిలో, ప్రతి విద్యార్థిలో, ప్రతి యువకుడిలో, ప్రతి కార్మికుడిలో యీ ప్రశ్న ఆవేదన కల్పిస్తుంది. ఇటువంటి పరిస్థితులలో ఎవరు కూడా దీనికి సమాధానము చెప్పేట్లుగా లేదు. ఈ ప్రభుత్వము యొక్క హయాంలో యీ సమస్యలు పరిష్కారం అవుతాయా? ప్రజాస్వామ్యం ముందుకు పోతుందా? సామ్యవాదం అటు పెట్టి సాంఘిక న్యాయం కొద్ది అయినా గొప్ప అయినా సాధించుకుందామనే ఆశలు వున్న సందర్భములో, వాటి పునాదుల, విధానాల వైఫల్యాలను ప్రభుత్వము గమనించాలి. ప్రభుత్వం గమనించనప్పుడు ప్రజలవట్ల మాకున్న విశ్వాసాన్ని పురస్కరించుకొని, మాపై ప్రజలకున్న నమ్మకాన్ని గమనించి మా విధ్యుక్తధర్మాన్ని పూర్తిగా నిర్వహించాలనే యీ అవిశ్వాస తీర్మానము ప్రవేశపెట్టవలసిన అవసరం వచ్చింది. 20 సంవత్సరాల తరువాత సమస్యలు యింత అధోగతిగా వుండడానికి, అవి పరిష్కారం కాకుండా వుండడానికి మూల కారణాలు ఏమిటీ? ఈ మూల కారణాలను అనేక సందర్భాలలో చెప్పాము. మా పార్టీ విధానాలలో ప్రభుత్వం యొక్క విధానాన్ని విమర్శించి చెప్పాము. మనము అనుసరిస్తున్న పంథా ఏమిటీ? గత 20 సంవత్సరాలలో ఒక ప్రణాళికా బద్ధమైన పంథాను, చిత్తశుద్ధితో కూడిన కార్యక్రమాన్ని పెట్టుకున్నామన్నప్పుడు ప్రజల అభివృద్ధి కావాలంటే ఏమి చేయాలి? ఏమి కావాలి? ప్రజల అభివృద్ధి కావాలంటే డబ్బు ఎక్కువగా సంపాదించుకోవాలిగదా! కోటీశ్వరులు యింకా కోటీశ్వరులు కావడానికి, ధనవంతులు, ధనవంతులు కావడానికి, భూస్వాములు పెద్దభూస్వాములు కావడానికి, బ్లాకు మార్కెట్టుదారులు, యింకా అభివృద్ధి కావడానికి అవకాశాలు ఇస్తూ, యీ సాంఘిక విద్రోహశక్తులను ఎవరిదారిన వారు పోవడానికి అవకాశాలు ఇస్తే కోట్లాది వేదప్రజలను పోషించడానికి, వారికి సౌకర్యాలు కల్పించడానికి వేరే ఒనరులు ఏమిటీ? 45 కోట్ల ప్రజల దేశ సంపద, ఆంధ్ర దేశములో 4 కోట్ల ప్రజల సంపద—ఈ సొత్తు, యీ ఉత్పత్తి, శ్రామిక శక్తి అంతాకూడా ప్రజాసామ్యముది-కాబట్టి దీనిద్వారా వచ్చిన కార్మికులు చేసిన ఉత్పత్తి, రైతాంగం చేసిన ఉత్పత్తి, పెద్ద మేదావులు, బుద్ధి జీవులు చేస్తున్నటువంటి సంపద—యిది అంతాకూడా ఎలా పంచకం అవుతుంది? ఏ వర్గాలకు ఏ విధంగా పోతుంది? ఏ విధంగా దానిని క్రమబద్ధము చేస్తున్నాము. అనేవి అర్థము చేసుకొని ఆచరణలో పెట్టడానికి ప్రణాళిక కావాలి. మా పార్టీవారలము యీ ప్రణాళికా మాత్రానికి ఎప్పుడూ విరుద్ధంగా లేము—ప్రణాళిక తప్పనిసరిగా అవసరము-అయితే దేనిమీద Base అయివుండాలి? ప్రజల ఆస్తులను, దేశ సంపదను సవ్యంగా, న్యాయబద్ధంగా, సాంఘిక పద్ధతుల ద్వారా పంపకం కావాలి. పెద్ద భూస్వాములు, కోటీశ్వరులు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా స్వార్థపూరితమైన పద్ధతులకు లోబడి దొంగచాటుగా ధనవంతులమవుతామనే ఆశలు పెట్టుకున్న వర్గాలు వందల సంవత్సరాల నుండి వున్నారు. వారిపైన చేతులుపెట్టి వారిని పైకి రానీయకుండా క్రమక్రమంగా వేద ప్రజలను పైకి తీసుకరావడానికి ప్రణాళికలు వేయాలి.

అటువంటి ప్రణాళికలు చేపట్టామా? అటువంటి ప్రణాళికలు చేపట్టాలని భారతదేశములో వున్న అనేకమంది ఆర్థిక వేత్తలు, పండితులు చెప్పినప్పటికి సోషలిస్టుదేశాల ఆర్థిక శాస్త్ర వేత్తలు చెప్పినప్పటికి సిద్ధాంతాలు ఒప్పుకున్నారు. నెహ్రూగారు-అనేక రచనలు వ్రాశారు-పార్లమెంటులో అనేక ఉపన్యాసాలు చేశారు-ఆచరణలో ఏమి జరిగింది? ఆచరణలో మనము యీ ప్రణాళికలకు ద్రోహం చేస్తూ, ప్రణాళికా సిద్ధాంతానికి ద్రోహం చేస్తూ దేశాభివృద్ధి కొరకు పెట్టుబడిదారీ విధానముపై ఆధారపడుతున్నాము- భూస్వామ్య విధానముపై ఆధారపడుతున్నాము. బ్లాకు మార్కెట్టు దారులను స్వార్థపర వర్గాలను ఏమీ అనకుండా వారిని ముట్టుకుండా వారికి కోపం రానీయకుండా, వారితో లావాదేవీలు పడుతూ, సంబంధాలు పెట్టుకుంటూ వారిదయా దాక్షిణ్యాలపైన ఆధారపడుతూ సోషలిజం అని ప్రజాస్వామ్య ప్రగతి అని ప్రచారం చేసుకుంటున్నాముగాని ఆచరణలో పెద్ద భూస్వాములను, పెట్టుబడుదారులను, బ్లాకు మార్కెటు దారులను పోషించే విషయాన్ని ఎవరు కాదనగలరు-అలా కాకపోతే 20 సంవత్సరాల తరువాత దరిద్రుడు మహాదరిద్రుడై పాతాళలోకానికి పోయి, భూస్వామి పెద్ద భూస్వామి. ధనవంతుడు మహా ధనవంతుడు ఎలాఅవుతారు? మంత్రులు ఏమి చేస్తున్నారు. ఒక Schematic పద్ధతి వచ్చింది, ఏమైనా అదంతా సాగిపోతుంది. మనము యీ పునాదులను మార్చడానికి వీలులేదు. మన ఆదర్శమువేమిటి? ఏనాడైనా మంత్రికావాలి. పదవులను అలంకరించాలి. ఎప్పుడైనా ఈ బ్రహ్మరథాన్ని అలంకరించి ఒక్కసారి నా కుటుంబంలో నా జీవితంలో యీ సౌఖ్యాన్ని అనుభవించి తరించి సాఖ్యాత్తు స్వర్గలోకాన్ని అలంకరించాలన్న ఆశ తప్ప, మంత్రిగాని, Cabinet గాని, Cabinet నడిపే పార్టీగానీ ఆ పార్టీ నాయకులుగాని Serious గా కూర్చుండి ఏమిచేస్తున్నాము అని ఆత్మ విమర్శ చేసుకొన్నారా? ఏ వర్గాలు పోషించబడుతున్నాయి-షషార్టీ ఏ నిష్ఠా రాలు యిస్తున్నది. మన పార్టీ ఏనినాధాలలో ఓడిపోతుంది. ఎక్కడ బలహీనం వుందని విమర్శ చేసుకొని పునాదులు మార్చడానికి కఠినమైన చర్యలు తీసుకోడానికి పూనుకున్నారా? అంటే అదీలేదు- పూనుకోవడం లేదు సరిగదా పూనుకోడానికి అవకాశాలు లేకుండా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలు-కాంగ్రెస్ పార్టీలో ఆమూలం న్యాయవిచారణ చేసి సాంఘిక సంక్షేమము Social Justice కావాలని కోరేవాళ్ళు 20 నుండి 50 సంవత్సరాలు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని ప్రజలంటే, ప్రజాసామ్యమంటే, దేశభక్తి అంటే, ఏమిటో తెలిసిన వృద్ధులు, కురువృద్ధులు, వయోవృద్ధులు, అనుభవశాలులు అందరుకూడా ఒకరి తరువాత ఒకరు విడిపోతున్నారు, వారిస్థానే ఒకరితరువాత ఒకరు-ఒకరుగాదు, పదులు, వందలు, వేలు యీనాడు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈనాడు గుణాత్మకమైనటువంటి క్రొత్త మార్పు వచ్చింది. ఈనాడు కాంగ్రెస్ పార్టీ బలవంతమైన ధనికుల పార్టీగా తయారైంది. మంత్రులుగా ఉన్నవాళ్ళు కొంతమంది. శాసన సభ్యులుగా ఉన్నవాళ్ళు మేము అంతా పోరాటంలో పాల్గొన్న వాళ్ళం, మేము అంతా ఘాతవాళ్ళం. మీరు మమ్ము లను వేయి చేసువ్వారని చెప్పుకోవచ్చు. ఈనాడు పార్టీ అనుసరిస్తున్న విధానం,

పార్టీ ఆచరణలో పెట్టిన పద్ధతిచూస్తే, గాంధిగారి నాయకత్వాన, నెహ్రూగారి నాయకత్వాన, అంతకుముందు కీర్తిశేషులైన అనేకమంది మహాపురుషులు యే సిద్ధాంతాలను, దేశభక్తిని- సోషలిజం అని పేరుపెట్టకపోవచ్చు. కమ్యూనిజం అని పేరు పెట్టకపోవచ్చు– కాని సామాన్య మానవుని పైకి తీసుకువస్తాం, నిజమైన ప్రజాస్వామ్యాన్ని స్థాపిస్తాం. అట్ట అడుగున ఉన్న 40 కోట్ల ప్రజలను హృదయపూర్వకంగా, మనస్ఫూర్తిగా పైకి తీసుకువస్తాం అని ఏ సిద్ధాంతాలను అయితే నిర్వచించారో, వాటన్నింటికి కూడా అపచారం చేస్తూ, అన్యాయం చేస్తూ– కాదు ద్రోహం చేస్తూ, తత్త్వవిరుద్ధమైన కార్యకలాపాలను, విరుద్ధమైన పద్ధతులను ఈనాడు కాంగ్రెస్ పార్టీలు చేస్తున్నాయి. ఇది ఇప్పుడు ప్రజలు గమనించారు. మేము చాలా గర్వంగా, సంతోషంగా చెప్పుకొంటున్నాం. ఆంధ్ర ప్రదేశ్ విషయం కాదు మేము గమనించేది. ఆంధ్ర ప్రదేశ్ ఒక భాగంగాఉంది. ఒక గడ్డగాఉంది. భారత దేశంలో ఒక నూతన వికాసం, వెలుగు వచ్చింది. భారత ప్రజలు ఒక నూతన పంథా త్రొక్కడానికి భుజాన జెండాలు పెట్టుకొని– అన్ని పార్టీల జండాలు కాకపోవచ్చు– కొన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ జండాలు పట్టుకురావచ్చు– ఈనాడు దేశం వెనుకకుపోయే పరిస్థితికి వీలులేదు. ఈ పరిపాలనను ప్రభుత్వాన్ని మార్చాలనే క్రొత్త పద్ధతులతో క్రొత్త నినాదాలతో, దేశ సమస్యలను, దేశ భక్తి పూర్వకంగా, స్వదేశీ సిద్ధాంతంమీద ఆధారపడి, ప్రజలయొక్క సమస్యలను గమనించి, వెంటనే పరిష్కారం చేసే ప్రభుత్వాన్ని స్థాపిస్తాం అనే, ఉత్సాహంతో, ఆదుర్దాతో, సంతోషంతో ముందుకు వస్తున్నారు. ఆ ప్రభావాన్ని అయినా ఆంధ్రదేశం గుర్తించిందా? ఇక్కడ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావచ్చు. తిరిగి బ్రహ్మానందరెడ్డిగారు వారి సహచరులు అధికారంలో ఉండవచ్చు. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి, 10 సంవత్సరాలనుంచి మేము నడచిన పంథా సరియైనది కాబట్టి, మేము అధికారంలోకి వచ్చాం కాబట్టి, మా మెదడు intellectual ద్వారాలను మూసివేసుకొని వెనుకటి పంథానే సాగిస్తాం. మాకు బలం ఉందనేది మీరు తెల్సుకోవలసిన పాఠం అనటం సరికాదు. ఈ క్రొత్త జనాన్ని, ఈ New Look ను, ఈ బలాన్ని ఈ గమనాన్ని అర్థం చేసుకొని మీ విధానాలలో మార్పు చేసుకొన్నారా? Select Committee లో లచ్చన్నగారు చెప్పినట్లు ఘోషించుకొన్నాం. అనేక సార్లు మనవి చేసుకొన్నాం. ఈ క్రొత్త పోకడలు పొండి, ఈ క్రొత్తదనాన్ని గమనించండి. వీటిలో మార్పు తీసుకురండి అంటే, మేము అంతా పాతవాళ్ళం. మా విధానాలుకూడా పాతగానే ఉంటాయి. మాకేమి ఫరవాలేదని గట్టిగా మొండిగా సమాధానాలు చెప్పారు.

కాబట్టి అధ్యక్షా! ఈ పరిస్థితులలో ఏ పద్ధతులు అనుసరిస్తున్నారు. దేశంయొక్క స్వదేశీ సిద్ధాంతం అన్నామే. స్వదేశీ విధానంమీద ఆధారపడి దేశాభివృద్ధి కావాలని నాయకులు అంతా చెప్పినారే. మేముకూడా అదే చెబుతున్నాం కానీ చేస్తున్నది ఏమిటి? ఈనాడు ఇతర దేశాలనుంచి డబ్బు సంపాదించాలని అలవాటుకు లోబడి, ఋణాలు ఎంత తెచ్చుకొంటున్నాం, తిరిగి మరది చెల్లించాతాం? వీటికి వడ్డీ ఊరటుందా? – ఇది ఎట్లా ఉందంటే, ఒకప్పుడు చెప్పినట్లు–

తెచ్చుకొందాం, అడిగితే లేదు అందాం అనే పద్ధతిలో అప్పులు తెచ్చుకొని-వచ్చిన వందల కోట్ల రూపాయలు ఎట్లా పంపకం చేస్తున్నాం. ఉత్పత్తిని మళ్ళీ సృష్టించి, మన కాళ్ళమీద నిలబడే పద్ధతిలో ఈ డబ్బు పంపకం చేస్తున్నామా? మంచి పద్ధతిలో ఈ డబ్బు పంపకంచేసి, ఏమి అయినా కీలక పరిశ్రమలను స్థాపిస్తున్నామా? అదిగాకుండా ధారావాహికంగా పైనుంచి క్రింది వరకు డబ్బు పంపకం చేస్తున్నాం. అన్నీ శాఖలలో, Public works గాని, Roads and Buildings గాని, Irrigation గాని, Electricity గాని, Social Welfare గాని, Industries గాని, కుటీర పరిశ్రమలుగాని, ఖాదీ బోర్డుగాని, ఇవన్నీ చాలా ఘోరంగా ఉన్నాయి. పిట్టన్నింటిలోకూడా ఏమి అలవాటు వచ్చిందంటే, ప్రభుత్వోద్యోగులు వీరు, కాంగ్రెస్ పార్టీకిసంబంధించిననాయకులు—committee లలో ప్రభుత్వోద్యోగులప్రక్కన కూర్చొండి. తమయొక్క అధికారాన్ని వలుకుబడిని మంత్రులలో ఉన్న సంబధాలను వినియోగించి, పోషణచేసుకొనే ఈ క్రొత్త నాయకత్వం ఉంటే, పైనుంచి క్రిందివరకు ఏమి వచ్చిందంటే—ఈ వచ్చే డబ్బును మన ఇష్టం వచ్చినట్లు వినియోగించుకోవచ్చు అనుకొంటున్నారు. ఒక subsidy బావికి 750 రూ. యిస్తాం అని చెప్పి ఏమి అంటాడంటే నీకు 750 రూ. యిస్తున్నాం, తిరిగి ఇవ్వవలసిన అవసరం లేకపోవచ్చు. ఈ బావి డబ్బు ప్రభుత్వం మరల అడుగదుగదా? అడగకుండా మేము చేస్తాం గదా? నాకు 50 రూ. లు ఈయనకు 50 రూ. లు, అతనికి 50 రూ. లు అని చెప్పి 750 రూ. లలో 250, 350 రూ. లు పంచుకొంటున్న ఘటనలు ప్రతి రోజు వింటున్నాం. ఆ రైతు ఏమీ అంటాడని మంత్రులు ప్రశ్నించవచ్చు. ఎందుకు రైతులో చైతన్యంలేదు. గట్టిగా ఎందుకు అడగటంలేదని అధికారులు ప్రశ్నించవచ్చు వానిలో లేని చైతన్యం వానిలో ఉన్నటువంటి స్వార్థం అవసరం, ఏదో ఒకటి ముందుకు పోవాలనే అవకాశాన్ని వినియోగించుకొని చేస్తున్నారు. వానికి దొంగతనాలు నేర్పుతూ, లంచగొండితనం నేర్పుతూ, వీలయితే ఇట్లు సంపాదించుకోవచ్చునని, అతనికి నేర్పుతూ, వీళ్లు ఈ విధంగా డబ్బు సంపాదిస్తున్నారు. అన్నీ Departments లోను విపరీతమైన లంచగొండి తనం బాగా సాగుతొంది. లంచగొండితనానికి మూల కారణం. విదేశాలనుంచి తెచ్చుకొనే కొటానుకోట్ల రూపాయలు Control లేకుండా, ఒక Plan లేకుండా అడిగేవారు లేకుండా ప్రవాహంలాగా వాడారు. ఈ డబ్బు ఒక ఆసామి దగ్గర తీసుకోవటం లేదు. ప్రభుత్వం డబ్బే మేము తీసుకొంటున్నాం అని contractor చెబితే దానితో ఉద్యోగస్థుడు 10 % ఉండేదానిని 20 % చేస్తాడు. నీవు నా Scheme 25 వేలదాన్ని 50 వేలకు చేయించావంటే—నిమ్మెంటు దొరకలేదని, Finance Department వాళ్ల ఆలశ్యం చేయటంవల్ల నిమ్మెంటు ధర రెట్టింపు అయిపోయిందని—అట్లాగే 10 లక్షలు ఉండేదానిని 20 లక్షలు చేయిస్తున్నారని Public Accounts Committee లో ఘోషించినా. మన ప్రభుత్వం వినిపించుకొందా? ఆలోచించిందా? ఆది సరిచేయడానికి చర్యలు తీసుకొందా అంటే ఎవరికి పట్టింది, ఈ వాడు ఆ డబ్బు ఇచ్చినవాడు గట్టిగానే డబ్బుకు లెక్కలు చూపించమని, నాకు వడ్డీ ఇవ్వనిదే డబ్బు ఇవ్వరల్చుకోలేదని చెబితే, భారతదేశం

మొత్తం మీద Finances గాని, World Bank వారికి గాని Recession వచ్చింది. ప్రపంచంలో Recession వచ్చింది, డబ్బులేదు డబ్బులేదని ఒకేసారి వందల కొద్దీ పట్టుకొన్నారు. ఈ డబ్బు లేకపోవడానికి కారణం ఏమిటి? ఇంత డబ్బు వచ్చిన తర్వాత దాన్ని ఆసరాగా తీసుకుని, ఆర్థికవిధానాన్ని Self-Generating గా చేసుకోవటంలో వైఫల్యం కలిగిన తర్వాత పిచ్చివాడిగా, బజారులో దుబారగా ఖర్చుచేసే కుర్రవాడిలాగా, మనప్రభుత్వం ఖర్చుపెట్టి,తమవర్గాన్ని పార్టీని group ని పెంచుకొనే విధంగా ఈడబ్బు ఖర్చు చేసిన తరువాత దేశానికి ఆర్థిక పునాది లేక భోషిస్తూ ఉంటే డబ్బులేదు కాబట్టి ఏమీ చేయలేం అంటున్నారు. దీనికి కారకులు ఎవరు? నేను అంటాను– ఈ దేశపు ఆర్థిక పునాదులను చెడగొట్టినందులకు డబ్బునుసరిగా వినియోగించక జారవిడిచినందులకు, ఈ డబ్బును స్వార్థపరులు group లు. ముఠాలను బలపర్చుకొనడానికి వినియోగించినందులకు– ఈ charge పైన నేను ఈనాడు నేను ఈ అవిశ్వాన తీర్మానాన్ని కాంగ్రెసు ప్రభుత్వం మీద ప్రకటించదల్చుకొన్నాను. ఇది నా మొదటి charge.

రెండవది ఆ పరిస్థితులలో మీరు ఏమి చేయాలి. భూ సమస్య వచ్చింది. మాకు డబ్బు కాదు కాబట్టి. అందుకు సర్వ కాల సర్వావస్థలయందు వారికి భూమి పన్ను ఒక్కటే కనబడుతుంది. డబ్బులేనిదే పరిపాలన చెయటం కష్టం అంటారు. భూమి మీద పన్ను వేసేవిధానం ఏమిటంటే ఇది చరిత్రాత్మకంగా, Traditionalగా వచ్చే ఈ భూమి మీద పన్ను వేసే విధానం ఎందుకు వదలిపెట్టాలని బసవరాజు గారు అంటారు. వందల, వేల రూపాయిలు విలువగల భూములు ఉండగా, మేము ఎందుకు పన్నులు వేయకుండా వదలిపెట్టాలని అంటారు. ప్రతి సమస్యకు సమాధానం ఆ విధంగా ఆలోచిస్తే అర్థం కాదు. సమస్యను అర్థం చేసుకొని పరిష్కారం చేయడానికి, సాంఘిక విలువలు, సాంఘిక అవసరాలు, రాజకీయ అవసరాలు కూడా గమనించాలి. డబ్బు ఎక్కడినుంచి ఏ వర్గాల దగ్గర నుంచి వస్తుంది. ఎన్నికోట్లు, ఏ విధంగా సంపాదించాలి అనే సమగ్రమైన ప్రణాళిక లేనట్లు సమగ్రమైన ఆలోచన లేనప్పుడు దానినిచేసే శక్తి సామర్థ్యాలు కొల్పోయినప్పుడు, గుడ్డిగా ఎక్కడ డబ్బు దొరికితే అక్కడ చేయి పెడదాం అనే ధోరణి సాగుతూఉంటే, ఎట్లా ధేశం బాగుపడుతుంది. భూమిశిస్తు విధానాన్ని ఏర్పాటు చేసినప్పుడు,మహారాష్ట్ర పద్ధతిలో imperical పద్ధతి పెట్టి తను ఇష్టంవచ్చినట్లు పన్ను వేశారు. ఒక ఎకరా భూమిపైన 2 అణాలు శిస్తు ఉన్నటువంటి రాయలసీమలోనో, మరొక డెల్టా ప్రాంతములోనో, కుప్పిక భూమి మీద 2 అణాలు, 4 అణాలు ఉంటే, ఇప్పుడు 2½, 3 రూపాయలు వరకు పన్ను ఉన్నటువంటి పరిస్థితి వారు గమనించారా? 1988-89 లో ఇక్కడ గవర్నమెంటు కాస్కర్ కమిటి వేసి హైదరాబాద్ ప్రభుత్వము అప్పుడు ఇక్కడ పన్నుల విధానాన్ని పరిశీలన చేయమంటే, ఆ కమిటీ వారు మొత్తం పరిశీలన చేసి హైదరాబాద్ కాష్ట్రంలో ఆంధ్ర దేశమే కాదు, మద్రాసు రాష్ట్రమే కాదు, యావద్భారత దేశంలో అన్ని రాష్ట్రములకంటే కూడా అనేక రేట్లు మనకు పన్ను ఉన్నది. కుమ్మల మీద, ధరల మీద పన్ను విపరీతంగా ఉన్నది. దీనిని తగ్గించడం కంటే వేరే మార్గము లేదు అని 1988-89 లో వేసిన కాస్కర్ కమిటి వారు పరిశీలన చేసి 1942 లో

report ఇచ్చారు, పన్నులు తగ్గించాలని ఏమైంది ఆ report ? కాలదోషము పట్టి library లో పడేసి ఉంచారు. అయితే ఇప్పుడు మళ్ళీ ఒక అవకాశం వచ్చింది కదా, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పన్నులు తగ్గించడానికి అవకాశం ఉన్నదా అంటే మంత్రిగారు ఏ మంటున్నారంటే, మేము తెచ్చిన బిల్లు ఇది కేవలం 1962 లో Supreme Court నిర్ణయంవల్ల చెల్లనేరదు అని చెప్పడం వల్ల ప్రాణము పోయిన చట్టానికి ఏదో విధంగా ప్రాణము పోసి డబ్బులు రాబట్టడానికి ప్రయత్నమే గాని దీనిలో కొత్తతనం లేదు. కొత్త సిద్ధాంతం లేదు. పునర్వ్యవస్థీకరణ అసలే లేదని చెప్పారు. మీరు చెప్పవచ్చు. వాస్తవమే కావచ్చు మీ దృష్టిలో కాని ఈనాడు ఈ పరిస్థితులలో మీరు అంతటి పనికిరాని విధానంతో అంతటి చాదస్తంతో అంతట reactionary పద్ధతులతో ఎందుకు మాట్లాడుతారు ? మీకేమి ఇబ్బంది వచ్చింది ? మీరు అనుకొన్న 5 కోట్లే కాదు, 8 కోట్లు సంపాదించి ఇస్తామని నేను నాగిరెడ్డిగారు, లచ్చన్నగారు కూడా అనేక సందర్భంలో ప్రభుత్వం వారికి, challenge ఇచ్చి challenge అంటే political challenge కాదు, practical గా ఆర్థిక సమస్యలు పరిష్కరించడానికి మనము కూర్చొన్నట్లయితే, 2, 3 మాసాలు time ఇచ్చినట్లయితే మనము కొంత sur-charge పెట్టి పేద వారికి సౌకర్యాలు ఇచ్చి wet lands పైన, dry lands పైన 20 రూపాయలు, 25 రూపాయలు లేకపోతే 4, 5 standard ఎకరాల వరకో మాఫీ ఇచ్చి ఆ పైన 2, 3 అంచలు వేసి క్రమాను గతమైన పన్ను విధానాన్ని రూపొందించి, మనము 4, 5 కోట్లు సంపాంచుకొందామని చెప్పాము. మేము చెప్పిన విధానంలో ఏమైనా అవకాశాలు ఉన్నాయా ! అవి practical విషయాలు కావా ? ప్రభుత్వానికి డబ్బు వచ్చే విషయాలు మేము గమనించలేదా ? శాసన సభలో బ్రహ్మానందరెడ్డిగారు గాని, Revenue Minister గారు కూడా తప్పకుండా ఆలోచిస్తాము sur charge పద్ధతి అని అన్నారు. కాని Select Committee stage లో ఆ arguments వచ్చినపుడు, చూస్తాము ఆ Act వచ్చినప్పుడు అని అన్నారు. ఇది ఇప్పుడు ప్రాణము పోయింది కదా, మళ్ళీ ఎప్పుడో అవకాశం వస్తే చూస్తాము అని చెప్పి ఆలాగే దాటివేసుకొంటూపోయారు. ఏమిటీ ఈ ధోరణి ! ఏ మాత్రం కూడా భూమి శిస్తు విధానంలో కొత్త పద్ధతిని, కొత్త పోకడలను, ప్రజానీకాన్ని ఆకర్షించడానికైనా, మధ్యతరగతులను ఆకర్షించడానికైనా దేశంలో ఒక కొత్త direction ను చూపించడానికైనా, political అవసరాలకొరకైనా మీరు చేయజాలకపోయినారంటే మీరు ఎంతటి చాందస్తులో, మీరు ఎంతటి conservatives అనాలో మీరు ఏ మాత్రపు మార్పుకు కూడా సిద్ధంగా లేనటువంటి జడత్వము కలిగినటువంటి, చలసని లేనటువంటి బండలో ఈనాడు స్పష్టంగా అర్థం అయింది. ఆంధ్రకు, తెలంగాణాకు comparison లో కూడా ఆంధ్రలో పన్నులు ఎక్కువ వేయాలి, తెలంగాణాలో తక్కువ వేయాల అనే పద్ధతిలో కాకుండా ఆంధ్ర తెలంగాణా ఆర్థిక సమస్యలకు పరిశీలన చేసేటప్పుడు ఒక రైతుపైన పన్ను భారము విచారించేటప్పుడు, ఈనాడు తెలంగాణా రైతుపైన 8 రూపాయలు పన్ను పడుతూ ఉంటే వారు చేసిన మొత్తము ఉత్పత్తిలో ఖర్చులు తీసివేయగా నికర

ఆదాయం లెక్క తీసి, మనము ఇది శాస్త్రీయమైన పద్ధతిగా భావించినట్లయితే ఆర్థిక శాస్త్ర వేత్తలందరూ దీనిని అంగీకరిస్తారు కదా. Net income భూమి పైన చూచినట్లయితే నూటికి 8 రూపాయలు net income మీద తెలంగాణాలో పన్ను వేస్తూ ఉంటే, నూటికి 4.5 రూపాయలు వరకే ఆంధ్రలో డెల్టా భూమిలో ఇస్తున్నారు. ఇది నగ్నసత్యము దీనిని challenge చేసే వాడు లేడు. ఇది వాస్తవికమైన విషయము, ఇటువంటి పరిణామం పరిస్థితి ఉన్నప్పుడు తెలంగాణాలో 80 రూపాయలు ఎకరానికి పంట పండుతూ ఉంటే, కాగా నీటి వనరులుగల ఆంధ్రలో 500 రూపాయలు, 400 రూపాయలు వరకు ఎకరాకు పంట వస్తున్నది. ఆంధ్రలో అంటే రాయలసీమలో కాదనుకోండి. రాయలసీమలో ఇబ్బంది ఉన్నది. ఈ వ్యత్యాసాలు ఉన్నప్పుడు ఈ inequalities విపరీతంగా ఉన్నాయి కాబట్టి ఈ inequalities ను తగ్గించడానికి ఒక చర్య అంటూ తీసుకోడానికి ఎందుకు ప్రారంభమైన చేయలేదు! Inequalities ను పెంచడమేనా! Inequalities పెరుగుతున్నాయని చెప్పేవారు రుజువుచేస్తున్నప్పుడు, మీరు inequalities తగ్గిస్తామని, వ్యత్యాసాలు తగ్గిస్తామని, న్యాయాన్ని చేకూరుస్తామని అన్నమాటకు మేము ఎలాగౌరవించాలి? మీకు ఆ పట్టింపులేదు. మీ హృదయంలో ఆవేదనలేదు. ఏదో పరిపాలనలో అనేక విమర్శలు, మంచి చెడ్డలు వస్తూనే వుటాయి. డబ్బు సంపాదించడమే మన వంతు. విమర్శకులకు తట్టుకొని ఏదో సమాధానాలు ఇచ్చుకొని బండిని ముందుకు సాగనివ్వడం మనయొక్క ధర్మం. ఆ విధంగా మన బలాన్ని చూపించుకొందాము అనేటటువంటి సహజమైన రాజకీయ విధానాన్ని మీరు అనుసరిస్తున్నారేగాని, ఒకసారి పునర్విమర్శ చేసుకొని దానిలో qualitative changes రావడానికి మీరు విచారిస్తున్నారా అంటే లేదు. అదే విధంగా రాయలసీమ పైన అన్యాయం జరుగుతున్నది. తెలంగాణాపైన అన్యాయం జరుగుతున్నది. యావదాంధ్ర దేశముయొక్క పన్ను విధానాన్ని పునర్వ్యవస్థీకరణచేసి ఏ వర్గాన్ని మినహాయించాలి. ఎవరిమీద పన్ను వేయాలి అనే పద్ధతి మీద ఒక scientific ఆలోచన మీరు చేయడంలేదు. మరి ఈ భూమి శిస్తు విధానంలో పూర్తిగా మొగలాటి tradition లో, సామ్రాజ్యవాదుల కాలములో వైజాము నవాబు కాలములో జాగీర్ల లో వాళ్లు ఆఫీసర్లను పెట్టుకొని బందోబస్తు ఆఫీసర్లను పెట్టుకొని భూస్వాములు, జాగీర్దార్లు డబ్బు ఎక్కువగా సంపాదించుకొందామని 1, 2 రూపాయలు పన్ను ఉన్నచోట్ల, 8 రూ. లు, 4 రూ. లు వేయించుకొన్నారు. లెక్కలు ఆ విధంగా వ్రాయించుకొన్నారు. మిగిలిన భూమి శిస్తు అంతాకూడా జాగీర్దారుకు పోయేది, మక్తాదారుకు పోయేది గాని ప్రభుత్వానికి వచ్చేదికాదు. కాబట్టి డబ్బు సంపాదించుకోవడానికి అంచుగొండి తనాన్ని ఉపయోగించి భూస్వాములు, జాగీర్దార్లు, మక్తాదారులు చేసే, దానిని కూడా అలాగే ఉంచివేసినారు. ఏమాత్రం మార్పులేదు. ఆ జాగీర్దార్లు వద్దని కూడా దుర్మార్గంతో కూడిన పద్ధతులలో వైశాంగాన్ని పెంచిపెట్టి రాళ్లుమోపి వసూలు చేస్తున్నటువంటి పద్ధతి. అంతటి నష్టములు విరిగే పన్ను భారాన్నికూడా ఇంకా కొనసాగిస్తున్నారు. దానికి ఇంకా 75 per cent, దీనికి 30 per cent

పెంచుతామని అంటున్నారు. ఆ పెంచడంలోకూడా విచక్షణ లేకుండా అన్యాయాలు తగ్గించే ప్రయత్నంలేకుండా అసమానత్వాన్ని దూరంచేసే ప్రయత్నం లేకుండా చేస్తున్నారే, అటువంటి మీ విధానాన్ని ఎమనాలి. ఇంకా ఏమైనా పేరు పెట్టాలా! ఇది కేవలం పెనుకటి fundal సాంరాజ్య పద్ధతిని కొనసాగించే పద్ధతితప్ప, democratic sense ఉన్న పద్ధతిలో రావడంలేదు తరువాత నిరుద్యోగము తీసుకొందాము. అనేక ప్రజలు ఆశ పడ్డారు. రైతు కుటుంబమునుంచి ప్రతి గ్రామములో, ప్రతి ఇంటిలో రైతు వ్యవసాయం మానుకొని, వ్యవసాయంలో గిట్టుబాటులేదని, ఉద్యోగాలు చేసుకొని బ్రతుకుదాము అనే అభిప్రాయం ఎక్కువ వచ్చి ఈ నాడు అనేక మంది, వందలమంది, వేలమంది High schools కు, Colleges కు వస్తున్నారు కదా, ఇంకొక విషయం మొన్న చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ కూడా లేనంత మంది Science graduates మన భారత దేశంలో వస్తున్నారు. ఇతర దేశాలలో Arts అంటే చాలా మోజు. కాని భారతదేశంలో Science subject తీసుకొంటున్నారు. ఎందుకంటే ఏదో Science చదువుకొంటె, B.Sc. ఇతర groups తీసుకొంటె, ఏదో డాక్టరు కావచ్చు. ఇంజనీరు కావచ్చు. ఆ విధంగా ఏదైనా ఉద్యోగము దొరుకుతుందేమో ఏదైనా పరిశ్రమలలో chance దొరుకుతుందేమో, ఆ విధంగా కుటుంబాలు పోషించుకోవచ్చు, గౌరవంగా నాగరికంగా బ్రతుకవచ్చు అనే ఆశతో వందలమంది, వేలమంది, లక్షలమంది ఈ నాడు విద్యార్థులు ముందుకువస్తున్నారు అయితే మనము మొత్తము ప్రణాళికలో ఆలోచించినట్లయితే, వాళ్లగురించి ఏమి opportunities లేకుండా చేయడం వలన ఈ నాడు వాళ్లు వంటగిగా మిగిలిపోయి, విద్యాభ్యాసం తప్ప, ఆ తరువాత వాళ్ళకు మార్గము దొరకకుండా పోతున్నది. అయితే మీరు విమర్శించవచ్చు.ఎందుకుమీరు యీ పనికిరానివిద్య చదువుచున్నారు. ఎందుకు మీరు వ్యవసాయంచేసి కష్టపడకూడదని. ఇది మీరు ప్రజలయొక్క మనస్తత్వాన్ని, యువకుల మనస్తత్వాన్ని, వాళ్ళ పురోగమన శక్తిని గమనించి మాట్లాడం కానేకాదు. వాళ్లు ముందుకు వస్తున్నప్పటికి, వాళ్ళకు opportunities కలుగజేయకుండా, పరిశ్రమలు ఎక్కువ చేయలేక వాళ్ళకు జీవన భృతిని కలిగించడంలో విఫలులైనందున వారు ఈ నాడు నిస్పృహతో, నిరాశతో మాట్లాడితే, వానికి మీరు యువకులు చెడిపోతున్నారు, దుర్మార్గపు మార్గాలకు ఆవలంభిస్తున్నారు అని యువకుల వర్గాన్ని నిందించే పద్ధతిలోపోతే, దానికి బాధ్యులు ఎవరు? తల్లితండ్రులుకాదు, పరిపాలకులైన ప్రభుత్వమే వహించాలి ఆ బాధ్యత. వాళ్ళకు opportunities లేవు. వాళ్లు జీవితములో ఈ మార్గములో మేము వెళ్లి దేశానికి సేవ చేస్తాము, ఉత్పత్తి చేస్తాము, ప్రపంచాన్ని బతికిస్తాము. మేము బ్రతుకుతాము అంటే నిజమైన ప్రకృతి సిద్ధమైన పద్ధతిని మనము మరచిపోయి బాధ్యతను విస్మరించడంవలన ఈ నాడు యువకులు విచ్చల విడిగా చెడిపోతున్నారు అంటె, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఒక్క P.W.D. శాఖలోనే 1400 మంది రిజిస్టర్ అయితారని చెప్పారు. తరువాత కూడ కొన్ని వేల మంది నిరుద్యోగులు అవుతున్నారు. ఈ నిరుద్యోగులను లెక్కవేస్తే Employment Exchange లో రిజిస్టరు అయినవారు 50 వేల మంది

కాకుండ కొత్తగా వచ్చినవారు దాదాపు యీ నాడు 1 లక్ష మంది రిజిస్టర్ అయి ఉన్నారు. వీరి సంగతి ఏమైనా పరిష్కారం ఉన్నదా? ప్రభుత్వం ముందు ఏమైనా ప్రణాళిక ఉన్నదా? డబ్బు లేదు; ప్రణాళిక లేదు. భవిష్యత్తు అంధకార బంధురమై సూన్యమై ముందుకు పోవడానికి నీలులేకుండ, వెనక్కు నడవడానికి సాధ్యంకాకుండ, వేళ్లాడుతోందిగాని భవిష్యత్తు ఏమీ కనబడుటలేదు. పరిష్కారమార్గం లేదు. ఎప్పుడో డబ్బు వస్తుందంటారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి బాగుపడితే అంతర్జాతీయ పరిస్థితులు బాగుపడితే వారు 500 కోట్లు యిస్తే అందులో 10 కోట్లు మనకు వస్తే మీరు అన్నీ చేస్తే యువకులకు ఉద్యోగాలు వస్తాయని చెప్పడం తప్ప ఏమీ కనబడుటలేదు. ఆ పద్ధతిలో ముందుకు పోతే యీ దేశానికి భవిష్యత్తు లేదు. ఈ లక్ష మంది నిరుద్యోగుల మీద ఆధారపడియున్న కుటుంబాలు, తల్లి దండ్రులు ముసలివారు 5 లక్షల మంది బాధ పడుతున్నారు. ఈ సమస్య గురించి యీ ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నదని మా రెండవ కంప్లెయింట్ ఇంకా అనేక సమస్యలున్నవి. కో-ఆపరేటివ్ సొసయిటీస్, పంచాయత్ రాజ్, జిల్లా పరిషత్తులు, సమితులు ఉన్నవి. వీటన్నింటి ద్వారా సమాజంలో వికాసం కలుగజేసి స్వయం పోషకత్వం కలుగుజేస్తామని, ఎవరి పరిపాలన వారు చేసుకొనేపద్ధతి ప్రవేశపెట్టుతామని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఉండే ప్రభుత్వం వైపు చూసేకంటే ఎవరి బాధ్యత వారి మీద ఉంటుందని మంచి ఉద్దేశంతో వికేంద్రీకరణ సిద్ధాంతం ప్రవేశపెట్టారు? అది ఏమయినది? ఆశ్రిత పక్షపాతంవల్ల, కాంగ్రెసు పార్టీగ్రూప్ కుట్రలవల్ల, గ్రామ పంచాయితీలు సమితులు, పరిషత్తులలో కాంగ్రెసు నాయకుల ముఠా పద్ధతులు, కొట్లాటలు తప్ప, వారిని ఆశ్రయించుకొన్న కొంతమందికి ఉద్యోగాలు దొరకడమో, ఉద్యోగాలు ఊడిపోవడమో దానివల్ల పర్వడే పరిణామాలు, గందరగోళాలు తప్ప రైతులకు, ప్రజలకు, సామాన్య మానవునకు ఉపయోగపడి పైకి వచ్చే పరిస్థితి లేదు. కో-ఆపరేటివ్ వ్యవస్థలలో కూడ అదే పరిస్థితి ఉన్నది. వేద రైతుకు పంటరాగానే, ధాన్యం కళ్ళంలో ఉండగానే ఆ ధాన్యాన్ని పాపం కారు కొల్పుకు పోతున్నాడు. రైతుయింటికి తెచ్చుకొని రెండు మూడు మాసాలు ఆగి ధర వచ్చినప్పుడు అమ్ముకునే స్థితిలేదు. అలాంటి అవకాశం లేకుండ పాపం కారు దోపిడికి గురి అవుతున్నాడు. వ్యవసాయ కార్మికుల విషయం కూడ అట్లానే ఉన్నది. వారిని గురించి పెద్ద ఉపన్యాసాలు చెబుతారు. వారిని గురించి ఒక కమిటీ రిపోర్టు వచ్చింది. మళ్లీ ఒక కమిటీ వేస్తామన్నారు. మంత్రిగారు చెప్పారు. కనీస వేతనాలు ఇంప్లిమెంటు చేయడానికి పూనుకుంటామన్నారు. వారికి ఏమి వేతనాలు యిస్తున్నారు? నెలకు రూ. 25 లు యివ్వాలని యిదివరకు చేసిన కమిటీ నిర్ణయం ఉన్నది. సంవత్సరానికి రూ. 300 యివ్వాలనేది కొన్ని వేల గ్రామాలలో ఆచరణలోలేదు. వారు ఎలా బ్రతుకుతున్నారు? దొంగతనాలు చేస్తున్నారని, సాంఘిక అన్యాయాలు అక్రమాలకు పూనుకుంటున్నారంటే సమాజంలో అట్టడుగున పడిఉన్న మానవుడు కనీసం గోచి అయినా పెట్టుకొని రెండు పూటలా గంజి అయినా త్రాగి బ్రతకాలి గదా? అలా బ్రతకడానికి అవకాశం లేనప్పుడు దొంగతనాలు చేయడం. అసాంఘిక కార్యక్రమాలు చేయడం జరు

గుతూ ఉంటాయి. కాని స్వతంత్రం వచ్చిన 20 సంవత్సరాల పరిపాలన తరువాత కూడ గ్రామాలలో అట్టడుగున పడియుండి దారిద్ర్యంతో ఉన్నవారు యీనాటికి పైకి రాలేకుండా ఉంచే వారికి కనీస వేతనాల చట్టం ఆచరణలో పెట్టడానికి తగిన యంత్రాంగం ఏర్పరచలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నదంటే వారికి వ్యవసాయ కార్మికులు అంటే ప్రత్యేకమైన వ్యతిరేకత ఉన్నదని స్పష్టంగా కనబడుతుంది. ఎందుకంటే అతడు పైకివస్తే అతని కొరకు ఉద్యోగులను ని.డి వోనో. తాసిల్దారునో గ్రామానికి పంపించి జీతం యిప్పించి తీరాలి. వారికి జీతాలు యివ్వని భూస్వాములపైన చర్యలు తీసుకుంటే మన వర్గం ఏమి కావాలి, వెనక ఉన్న కాంగ్రెసు నాయకులు, అన్యాయాయులు ఏమి కావాలి? ఆ పరిణామాలు కాగుండవని ప్రభుత్వం యీ కార్మికులకు వ్యతిరేకిస్తోంది. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానం కొనసాగించే యీ ప్రభుత్వం యింకా పరిపాలన చేయడానికి వీలులేదని అవిశ్వాస తీర్మానం తెచ్చాము. ఇదంతా చర్చించడానికి అవిశ్వాస తీర్మానం పెట్టుకొని 9 గంటలు మీరు ఏదో చెప్పుకోండి, మేము వింటాము అంతటితో అయిపోతుందనే ఆలోచన కూడ ప్రభుత్వానికి ఉంటుందని నా నమ్మకం అది వనికిరాదు. ఈ అవిశ్వాస తీర్మానం నెగ్గి యీ ప్రభుత్వం స్థానే కొత్త ప్రభుత్వం వస్తుందా రాదా అనే సమస్యతో నిమిత్తం లేకుండ యీ రోజున యీ అవిశ్వాస తీర్మానం మూలంగా ప్రతి పక్షాలు అంతా కూడా ఒక విధంగా కాంగ్రెసు పార్టీలో ఉన్నటువంటి చాలమంది హృదయాలలోని అభిప్రాయాలకు ప్రతిబింబంగా ఉన్నాము. ప్రాతినిధ్యం వహిస్తున్నాము. బయట ప్రజల హృదయాలలో ఉన్నటువంటిది యీ సమస్యలు మార్చే అవకాశం లేదా? మార్పు ఎప్పుడువస్తుంది ఎప్పుడు కొత్తవిధానం అనుసరిస్తారు అనే ప్రజలకోర్కెలనుకూడ ప్రతిబింబిస్తున్నామనేది గమనించి-ప్రభుత్వమువారు యీసారి తప్పనిసరిగా యీమార్పులు తీసుకు ముందుకుపోతాం ప్రతిపక్షాలు చేసిన challenges ని ప్రజలకోర్కెలను గమనించి కొత్తదనాన్ని చూపించేందుకు గుణపాఠంగా తీసుకొని అటువంటి సాహసంతో కూడిన కొత్తవిధానాలు అనుసరిస్తే మేము అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి ఓడిపోయినప్పటికీ సంతోషిస్తాము. ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజల సమస్యలను పరిష్కరించే దోరణిలో యీప్రభుత్వం నడచినట్లయితే మేము వ్యతిరేకించే సమస్యేలేదు. దానికి మేము అవకాశముకూడ యిస్తాము. కాని ఇదేవిధంగా కొనసాగిస్తాంటే మేము యిక్కడ కూర్చొని చేయగలిగింది ఏమిలేదు. మేము యిక్కడ నోరుమూసుకొని కళ్ళుమూసుకొని కూర్చొని యీపద్ధతులనే కొనసాగించేందుకు ప్రజలు మాకు లైసెన్సు యివ్వలేదు. కాబట్టి సాధ్యమైనన్ని విధాలుగా యీ ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమాలు నడిపించి యీవిధానాలు మార్పించి సాధ్యమైతే అవసరమైన సమయములో ప్రభుత్వాన్ని గద్దెదించి దానిస్థానాన్నే ప్రజల సమస్యలు అర్థంచేసుకునే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పూనుకొనుటకు ప్రకృతి సిద్ధంగా రాజకీయంగా సాంఘికంగా మాకువచ్చిన హక్కుకాబట్టి అందుకొరకు పోరాడి సాధిస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకోంటున్నాను.

డా॥ టి. వి. యస్. చలపతిరావు:—అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు లచ్చన్నగారు కైటు కమ్యూనిస్టు నాయకుడు రాజేశ్వరరావుగారు వారివారి దృక్పథాలగురించి యీ అవిశ్వాసతీర్మాణంమీద మాట్లాడారే గాని యిప్పటికైనా వారిద్దరుకలిసి—మేము యీ అవిశ్వాసతీర్మానముపెట్టాం. యీ తీర్మానం నెగ్గించండి నెగ్గిస్తే మేము పరిపాలనకువస్తాం—లచ్చన్నగారు ముఖ్యమంత్రిగా రాజేశ్వరరావుగారు రెవెన్యూ మంత్రిగా అయి గంటన్నర నుంచి చెప్పిన రోడు రోలరులా సరిచేసి ధర్మాన్ని వాలుగు పాదాల నడిపిస్తాం—అని చెబుతారేమోనని ఆశపెట్టుకొని వింటూంటే నాకళ్ళ ఆడియాస అయినది. వారిదోరణిలో వారు వీరిదోరణిలో వీరు మాట్లాడారు. నిన్న స్పీకరుగారు అవిశ్వాసతీర్మానం lapse అయినదంటే యీసెషన్‌కు బాధ తప్పిందని అనుకున్నాము. అసలు యిదంతా నాలుగయిదు వారాలనుంచి సాగుతోంది ఆంధ్రప్రదేశ్‌కూడ ఏ మధ్యప్రదేశ్ లేక ఉత్తరప్రదేశ్ అవుతుందని చెప్పారే—కాని ఏ ప్రదేశు కాకుండా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌గానే చెక్కు చెదరకుండా చేశారే—అవిశ్వాసతీర్మానం ఉపసంహరించు కున్నారేమిటని—విచారిస్తే ఎవరో స్నేహితుడు చెప్పాడు—స్వతంత్ర వారికి పీకికీ కలవలేదని. సరే ఏదో మొసలం పుట్టిందిగదా త్వరగా రెవెన్యూబిల్లు పాస్ చేసుకొని ఇంటికి పోదామనుకుంటే మళ్ళీ ఈవాళ ఉత్పన్నమైనదేమిటని విచారిస్తే ఏదో యీ ప్రొహిబిటరీ ఆర్డరు డిఫై చేయాలనుకోవడం వారూ వీరూ రావడం ఏదో పెట్టారనుకోండి ఇదంతా ఆలోచిస్తే ఏమి కనబడుతోదంటే—డాక్టర్సుము అంటూంటాం—పాత స్టాకు మిక్చరే! లచ్చన్నగారు వారి సహజ ఉపన్యాస దోరణిలోచెప్పారు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఏమన్నారంటే—స్వదేశ సిద్ధాంతాలప్రకారం పరిపాలనసాగించే ప్రభుత్వాలు కొన్నిరాష్ట్రాలలో వచ్చాయన్నారు—సంతోషం. పరదేశ సిద్ధాంతాలు వదిలిపెట్టి రాజేశ్వరరావు గారు స్వదేశ సిద్ధాంతాలలో విశ్వాసం కలిగినందుకు అభినందిస్తున్నాను. దానిని నిలబెట్టుకొని ఆసిద్ధాంతాల ప్రకారం కృషిచేస్తే యీసారికాకపోయిన ఓవ జనరల్ ఎలెక్షన్సులోనైనా ప్రజలు గుర్తిస్తారు. మన ప్రజలకు తెలుసు. ప్రజలు తెలివిగలవారు, విద్యావంతులు కాకపోవచ్చును, చెప్పగలిగేవారు కాకపోవచ్చును, పత్రికలు చదివేవారు కాకపోవచ్చును, రేడియో కమ్యూనిటీ సెట్సుద్వారా వినేవారు కాకపోవచ్చును కాని మనది భారతభూమి గనుక ఎందరో మహాపురుషులు జన్మించిన మహాస్థలం గనుక భగవంతుడు వారికి చక్కని విజ్ఞానం యిచ్చాడు. ఎంతటి మారుమూల గ్రామాలలోని వారైనాసరే—గాంధిగారి పేరు నెహ్రూగారిపేరు చెబుతారు. అది గుర్తించి కాబోలుబహుశా రాజేశ్వరరావు స్వదేశీ సిద్ధాంతాల ప్రకారమే స్తామంటున్నారు చాలా సంతోషం.

ఈ విశ్వాసరాహిత్య తీర్మానం మళ్ళీ తిరిగి వచ్చింది. పస్తే ఏమీ ఫరవా లేదు. వారి ఉపన్యాసాలు వింటే యీ నో కాన్‌ఫిడెన్స్ మోషన్ అసలు ఎవరి మీద అన్నది నేను తీవ్రంగా ఆలోచించాను. ఏ ప్రజలైతే మా పాలకులు ఉన్నారని, ఏ ప్రజలకోసమైతే మేము ప్రొహిబిటరీ ఆర్డర్ రేపు డిఫై చేయ

బోతున్నామని, ఏ ప్రజలకోసమైతే యీ ంటి పీపుల్స్ బిల్లు అని చెప్పి దిక్కులు మార్కోగేటట్లుగా ఘనమైన ఉపన్యాసాలు ఇస్తున్నారో,—ఒక విధంగా చూస్తే— యీ అవిశ్వాసం ఆ ప్రజల మీదనే అని నా అభిప్రాయము. ఎలాగ అని తమరు అడగవచ్చును. ఏడు మాసాల క్రిందటివరకు (ఇక్కడైతే మీరు గంటన్నరకంటె ఎక్కువ టైము లేదన్నారు) బహిరంగసభలో గంటన్నర టైమ్ ఏమి ఉన్నది, ఓపిక ఉన్నవారు తెల్లవార్లు మాట్లాడవచ్చును. బహిరంగసభలో మారుమోగే టట్లుగా యీ మాదిరి స్టయిల్ లోనే ఉపన్యాసాలు జరిగినవి. హైకోర్టు తీర్పు కూడ వచ్చింది. సుప్రీంకోర్టు అప్పీల్ కూడ ఓడిపోతుందని వారు చెబుతున్నారు. గెలుస్తుందని మేము చెబుతున్నాము. సుప్రీంకోర్టు తీర్పు రాలేదని ఏమీ ముఖ్యం కాలేదు. ఎలక్షన్స్ అయిన తరువాత 28 వ తేదీన తీర్పు వచ్చినందువల్లనే కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చిందని కాదు. తీర్పునే ప్రధాన ఇస్యూగా ప్రజలు తీసుకొన్నట్లయితే హైకోర్టు తీర్పును బట్టి పోవచ్చుగదా. అట్లా జరగలేదు. అందువల్లనే ప్రజలు విశ్వాసాన్ని ప్రకటించారు. 154 మంది ఇక్కడకు వచ్చారు. మంత్రివర్గం నిర్మాణం జరిగింది. మంత్రివర్గం నిర్మాణం గురించి వారుచెప్పారు. మొన్ననే ఒక పత్రికా రచయిత చక్కగా వ్రాశారు. కాంగ్రెస్‌లో ఇన్నాళ్లు ఉండే కంటే—కాంగ్రెస్‌ను వదలిపెడితే త్వరగా మంత్రి పదవులు వస్తాయి అని వ్రాశాడు. అది కనబడుతున్నది కూడ. బెంగాల్‌లోనేమి, మధ్యప్రదేశ్‌లో నేమి—శోషితదళిత, ఆ దళిత యీ దళిత—తెల్లారేటప్పటికి మంత్రి అయి పోతున్నారు.

ఇక్కడ ప్రజలు యీ విధంగా తమ విశ్వాసాన్ని ప్రకటించారు. ఆ ప్రకటించిన విశ్వాసం ఫలితంగా యీనాడు యీ ప్రభుత్వం వచ్చింది. వచ్చిన తర్వాత, ఇవాళ మళ్లీ అవిశ్వాస తీర్మానం పెడుతున్నారంటే యీ అవిశ్వాసం యీ విశ్వాసం ప్రకటించిన ప్రజల మీదనా? లేకపోతే వారి ప్రతినిధి అయిన ప్రభుత్వం మీదనా? పోనీ—యీ ఏడు మాసాలలో ఏమి జరగిందని చెప్పి ఆ విశ్వాసం పోయిందని అనుకోవచ్చాము. నిన్నటి ప్రొద్దునవరకు, ఇవాళ ప్రొద్దున వరకు వారిలో వారికే పరస్పర విశ్వాసం లేనట్లుగా మనకు కనబడుతున్నది. నిన్న 58 మంది నిలబడలేక పోయినారు. ఇవాళ 62 వరకు వచ్చారంటే మళ్లీ ఏదో వచ్చింది, చీఫ్ మినిస్టర్ గారికి ఉండే ధైర్యం చేత—ఇది ఇవాళ్టికి పూర్తి చేయండి, రేపే అసలు బిల్లు లోనికి పోదాము అన్నారు. అయితే ప్రతిపక్షం వారుచేస్తున్న ఉపన్యాసాలు చూస్తే హైడ్రోజన్. లచ్చన్నగారు ప్రీమార్కెట్ కావాలి అంటారు. రాజేశ్వరరావు గారు చెప్పకపోయినా, క్లవర్‌గా దానిని ఎవాయిడ్ చేశారు. అవి రెండు సెటిల్ చేసుకొన్న తరువాత బ్రహ్మానందరెడ్డి గారి మీద అవిశ్వాసం ప్రకటిస్తే అపుడు ఆలోచించుకోవచ్చును. అది లేకుండా అది మామూలుగా ఉన్నప్పుడు, ఇక్కడా మామూలే. అంతకన్నా ఎమీ వుండదు. లచ్చన్నగారు తమ ఉపన్యాసం ముగిస్తూ మీరు చక్కగా పరిపాలన చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనండి అన్నారు. వారు ఒక విధంగా ఆశీర్వదించారు. నేను దానికి తథాస్తు అంటున్నాను. 8 నెలల క్రిందటనే కదండి విశ్వాసం ప్రకటించారు. రోజూ రిజిగ్నేషన్ అంటే డబ్బు ఎక్కడ? ఒక్కొక్క

ఎన్నిక అంటే, కోట్ల రూపాయలతో పని. ప్రభుత్వం పన్ను వేసి డబ్బు తీసుకు వస్తారు. అభ్యర్థులకు ఎక్కడ నుండి డబ్బు వస్తుంది? కోయంబత్తూరు నోట్స్ లేవా అంటారు, అవి కూడ అందరికీ దొరుకుతాయా?

నేను మనవి చేసే దేమిటంటే—విశ్వాసం పూర్తిగా ప్రకటించారు. లచ్చన్నగారు ఇంకా చూరగొనండి అని ఆశీర్వదించారు. నేను తథాస్తు అంటున్నాను. ప్రతిపక్ష సభ్యులయొక్క రెండు ఉపన్యాసాలు చూస్తే నాకు ఒకటి అనిపిస్తోంది. ఇదివరకు హిందువుల పెళ్లిళ్ళలో బాకా పట్టే వాళ్ళు ఉండేవారు. ఇపుడు ఆధునిక పెళ్ళిళ్ళలో ఒక మేళం పెడితే పెడతారు. లేకపోతే దండలు వేసుకుంటారు. పాత పెళ్ళిళ్ళలో బాకా పట్టేవారు ఉండేవారు. ఒక బాకా పట్టేవాడు తొత్తడం, తొత్తడం అనిఅంటాడు. రెండవవాడు అంతా తొత్తడం అంతా తొత్తడం అంటాడు. వారి రెండు ఉపన్యాసాలు అంతా తొత్తడంగానే ఉంది. మన ఆంధ్రప్రదేశ్ వచ్చినపుడు గుంటూరులో జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ జనరల్ హాస్పిటల్ వున్నది. కర్నూలులో లేదు. విశాఖపట్నంలో చచ్చిపోయిన జార్జి చక్రవర్తి గారు హాస్పిటల్ పెట్టారు. ఇక్కడ నైజాం గారు ఉస్మానియా హాస్పిటల్ పెట్టారు. అనాడు మూడు టీచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నటువంటి వైద్యరంగంలో యీనాడు 18 టీచింగ్ హాస్పిటల్స్ వచ్చాయి. ఇదంతా వినాయకుడు ఉండ్రాళ్లు భోంచేస్తున్నట్లు ప్రజలసొమ్మును భోంచేయటమే అవుతుందా? ఉండ్రాళ్లు ఎక్కువ తింటే వినాయకుడు కూడ పొట్ట పగిలి ఇదైనాడు. వినాయకుడికే చప్పనటువంటి ప్రమాదం, మంత్రులకు, మంత్రులకు వెనకాల ఉండేవారికి తప్పుతుందా? "అభివృద్ధి జరగలేదు. ప్లాను అంటే—ప్లాను ప్రకారం పంచుకోవటమే"—అని లచ్చన్న గారు పదేపదే చెబుతున్నారు. మళ్లీ లచ్చన్నగారు ఏమి అంటున్నారంటే—స్వతంత్ర పార్టీ అంటే డబ్బు గల పార్టీ, పెద్దపెద్ద వ్యాపారస్తుల పార్టీ, మీరు ఎందుకు ఫ్రీమార్కెట్ పెట్టమంటున్నారంటే మళ్లీ వాళ్ళ లాభం కోసమే—అనే అలవాటు కాంగ్రెసుకు అయింది—అంటున్నారు. మరి లచ్చన్నగారికి ఒకటి చెప్పటం అలవాటు అయింది. ప్లానింగ్ అంటే ప్లాను ప్రకారం పంచుకోవటం అని. ఆ అలవాటు వాళ్ళకి నిజమైతే యీ అలవాటు వీరికీ నిజమే. ఆ అలవాటు కాదంటారా—ఇదీ లేదు. గత 15 సంవత్సరాలలో దేశం అభివృద్ధిచెందలేదు అని అనుకోవటం అది మనలను మనం మోసం చేసుకోవటమే గాని మనం చేసే ఆ ఉపన్యాసాలకు వచ్చే ప్రజలు మాత్రం ఆ మాటలు వినటం లేదు. ఒకవేళ వింటున్నా దానిని నమ్మటం లేదు. నమ్మితే ఇక్కడ 184, అక్కడ 62 మంది ఎందుకు ఉంటారు? నో కాన్‌ఫిడెన్స్ మోషన్‌కు నిలబడడానికి రెండుసార్లు ట్రయి చేయమనివచ్చింది. ఆ స్థితి ఎందుకు వస్తుంది? రాదు. నేను మనవి చేసేది—అభివృద్ధి జరిగింది. విద్యారంగంలో ఇదివరకు చదువుకొనే విద్యార్థులకు 2 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్ ఇస్తుంటే, యీ రోజున 15 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. దేశ భవిష్యత్ అంతా విద్యార్థుల మీద, విద్య నేర్చుకొన్న వారి మీద ఆధారపడి ఉంది. వచ్చే భవిష్యత్ బాగా వుండాలని ఇపుడు 15 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాను. ఇదివరకు మీద వాడుగా ఉండి,

చదువుకోవాలని తెలివి ఉన్నట్లయితే వాడు చదువుకోటానికి అవకాశం లేదు. కూలీ వాడుగానో, పాలేరుగానో, గుమస్తాగానో, లేక నిరుద్యోగిగానో—చివరకు చేతి డబ్బు కొట్టే వాడు గానో తయారు కావాలి. ఇపుడు చదువుకొందామని ఆసక్తి ఉంటే, చదువుకోటానికి తగిన తెలివి ఉంటే ఎన్ని రకాల సహాయం ప్రభుత్వం చేస్తున్నది? ఈ రోజున ఎం. బి. బి. ఎస్. చదువటానికి అప్పులు ఇస్తారు. ఈరోజున ఎంతో మంది హరిజనులు అట్లా చదువుకొంటున్నారు. నామటుకు నాకు పర్సనల్ నాలెడ్జి ఉంది. మా ఊళ్లో ఆకు తోటలలో పని చేసే కూలీవాళ్ళకొడుకు ఇవాళ ఎం. ఎస్. పాస్ సర్జన్ చేస్తున్నాడు. ముదునూరులో గోపరాజు రామచంద్రగారు గారి నాయకత్వం క్రింద జైలుకు వెళ్ళి వచ్చాడు ఒక ఆయన. వెంకట్రప్రగడలో అతను ఒక పాలేరుకొడుకు. ఆ పాలేరుకొడుకు ఇవాళ సీటా కంపెనీలో నెలకు 3,800 రూపాయలు జీతం డ్రా చేస్తున్నాడు. ఆయన పేరు రామస్వామి. ఇటీవల నన్ను పాత స్నేహితుడు కదా—అని కలవటానికి వచ్చారు. నేను గుర్తించలేక పోయాను. ఎందుకని? ఆయన ప్రపంచం అంతా పర్యటన చేసి వచ్చారు. కొంచెం రంగు మారి నాకన్నా జోరుగా ఉన్నాడు కనుక పాత రామస్వామిగారు అనుకోలేదు. నేను ఫలానా రామస్వామినండి—అన్నారు. ఏమి చేస్తున్నావు అంటే, సీటా కంపినీలో నాకు 3,800 రూపాయలు జీతం—అన్నాడు. ఆయనకు అంత అభివృద్ధి ఎట్లా వచ్చింది? వినాయకుడు ఉండ్రాళ్ళు తిన్నట్లు—అందరు ప్లాను ప్రకారంగా అంత ప్లాను ప్రకారంగా ప్రిమింగితే ఇట్లాంటి రామస్వాములు ఎట్లా తయారు కాగలరు? కార్మికుల సంగతి చెబుతున్నారు? ఇటీవల నేను ఎన్నికల పైములో గుమ్మం గూడ చేశాను. ఇంటి ఇంటికి వెళ్ళాను. లబ్బీపేటకు వెళ్ళి ఒకరి దగ్గరికి వెళ్ళి మాట్లాడుతుంటే, ఆ ఇంట్లో వున్న ఆమె నాకు పాలు తీసుకవచ్చి యిచ్చారు. వారిఇంట్లో కుట్టుమిషన్ ఉంది. పైన సీలింగ్ ఫేన్ తిరుగుతున్నది. ఇవాళ రేడియో ఉండటం పరిపాటి అయిపోయింది. రేడియోఉంది. ఒక మాదిరి సోఫాసెట్ ఉంది. మీభర్తగారు ఏమిపని చేస్తున్నారంటే ఆమె చెప్పారు—మీకు తెలుసండి. ఇది వరకు ఆయన డ్రయివర్. డ్రయివర్‌లో గిట్టుబాటు కావటం లేదని ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పని చేశారు. మోటర్ ట్రాన్స్‌పోర్టులో ఉండే కార్మికులకు కూడ ప్రభుత్వం యీ బస్సులు లారీలు ఇస్తుంటే, ఏదో ఒక లారీ, బస్సు సంపాదించుకొన్నారు. మీ దయవల్ల ఇలా ఉన్నాము—అన్నారు. అయితే యీ విషయాలు మీ దృష్టికి రావు. కాబట్టి యీ అవిశ్వాస తీర్మానాన్ని వదలుకొని, ఒకరి విశ్వాసాన్ని ఒకరు చూరగొనేటట్లుగా చేసుకొంటే తప్పకుండా ప్రజలు బాగు పడతారు. దేశం బాగుపడుతుంది. లచ్చన్నగారు చెప్పారు;—అబద్ధాలు చెప్పే వాడికి నుంచినీరుపుడుతున్నది బాగా లాభంవస్తున్నది; సత్యం చెప్పేవాడికి మంచి నీరు కూడ పుట్టటం లేదని. దానికి కాంగ్రెస్ ప్రభుత్వమా కారణం? ఇది కలియుగం అని వారికి బాగా తెలుసు. వారు పాపం, పుణ్యం గురించి ఎక్కువ స్ట్రెస్ చేసి మాట్లాడుతూ ఉంటారు కనుక వారికి దైవంలో, పురాణంలో విశ్వాసంఉన్నదని మనంఅనుకోవాలి. భారతంలో చెప్పబడింది. ఏనాడు కృష్ణుడు

అంతరించాడో ఆనాడే కలియుగం ఆరంభమైంది. ఐదు వేల సంవత్సరాలు అయింది. కృష్ణుడు తర్వాత, పాండవులతరపున వచ్చిన పరీక్షిత్ మహారాజుతో మళ్లీ రాజ్యం ప్రారంభమయింది. పరీక్షిత్ మహారాజు తన రాజధానీ నగరం వీధులలో రథం మీద వెడుతున్నాడు. ఒక చోటకు వెళ్ళేటప్పటికి ఆయనకు ఏమి కనబడిందంటే—ఒక మహానుభావుడు ఒక ఆవు దూడ మూడు కాళ్లు కట్టేసి 4 వ కాలును చచ్చేటట్లు కొరడాతో కొడుతున్నాడు. ఆ ప్రక్కన ఉన్నతల్లి గోమాత ఏడుస్తున్నది; అయ్యో నాబిడ్డను ఇట్లా నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపుతున్నాడే అని. అపుడు పరీక్షిత్ మహారాజు ఆ రథాన్ని ఆపి—ఎందుకు ఆ ఆవు దూడను చంపుతావు. ఆ గోమాత అట్లా ఘోష పెడుతున్నది, నీకేమీ బుద్ధి లేదా, నీవు మానవుడవు కాదా, నీవు గోమాతను బాధ పెడుతున్నావే—అని అడిగితే ఆయన చెప్పిన సమాధానం భాగవతంలో ఉన్నది చెబుతున్నాను. నేను కల్పించి చెప్పటం లేదు. అప్పుడు ఆయన ఏమి చెప్పాడు. నమస్కారం చేసి, అయ్యా, నేను ఎవరినో కాదు కలిపురుషుడిని. కృష్ణుడు వెళ్ళిపోతూ నన్ను యిక్కడికి పంపించి వెళ్ళాడు. కనుక నా రాజ్యం సాగినంతవరకు యిట్లా అధర్మం పాగుతూనే ఉండాలి. అబద్ధానికే స్థానం. సత్యానికి శిక్ష. అబద్ధానికే రాజ్యం అని ఆయన చెప్పాడు. అప్పుడు ఈయన భయపడి నేను రాజుగా ఉండగా నా రాజ్యంలో యిలా జరిగితే ఎలా అని కలిపురుషుడికి నమస్కారం చేసి నీవు కృష్ణుడు దగ్గరనుంచి వరం తెచ్చుకున్నావు నీ మీద నాకేమి control ఉన్నది. ఒక్కటి concession యివ్వమని అడిగాడట. పరీక్షన్మహారాజు భారతభూమిని పాలించినంతవరకు నీవు నా రాజ్యంలో ఉండవద్దు. నీకు కావాలంటే నేను నాలుగు మంచి భవనాలు కట్టించి యిస్తాను. నీవు అక్కడపోయి కూర్చోమంటే ఏమేమి కట్టిస్తావు అన్నాడట. ఆ వివరాలు చెపితే నన్ను object చేస్తారేమోనని భయపడుతున్నాను. అయినప్పటికి యిది భాగవత విషయం కనుక చెపుతున్నాను. ఒక యిల్లు జూదం—gambling; రెండవది—wine. Prohibition పోవాలి, పోవాలి అంటున్నారు; మూడవది—మన సమాజంలో రెండవ వారు. ఈ మూడు నాకు చాలవు. నాకు సంతానం చాల ఉన్నది, యింకో యిల్లు యిమ్మన్నాడు. నాలుగవది—gold. ఈ నాలుగు యివ్వాళ పరిపాలన చేస్తున్నాయి. కలియుగంలో భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ లో 20 జిల్లాలో బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం, కాంగ్రెసు పరిపాలన ఉన్నచోటనేకాదు, ప్రపంచం అంతా ఉన్నది. యిక్కడా ఉన్నది. భారతదేశంలో పుక్కిటిపురాణం చెప్పుకోవడం అలవాటు అయింది అనుకుంటే యిటీవల అమెరికానుంచి journals వస్తున్నాయి. ఆ journals చూశాను. మనకు స్వరాజ్యం వచ్చినది. దేశం ఎంతో ముందుకుపోవలసిందని ఆశపడ్డాము. పాలు బంగారం పరుగెత్తుతుందని ఆశపడితే ఎక్కడచూసినా రోదనగానే ఉన్నదని నేను ఆశ్చర్యపడుతూ బాధ పడుతున్నాను. అమెరికాలోకూడ city administration, Law and order position గురించి worry అవుతున్నారట. రోజుకు average వ 50 murders అవుతున్నాయి అని journals లో వ్రాశారు. ఇవ్వాళ యిక్కడ అవిశ్వాస తీర్మానం వస్తుంది, నేను మాట్లాడుతాను అని తెలియవలసిన్ల ఆ journals

తీసుకురాలేదు గాని రోజుకు average న 50 murders, 100 divorces. ఇక మూడవది 1966 వ సంవత్సరానికి వారి అల్కహాల్ బిల్లు 860 Billion dollars. ఇది 1965 సంవత్సరం కంటె 40 Billion dollars ఎక్కువ. అది అమెరికా వారి యొక్క అభివృద్ధి, అమెరికావారియొక్క నాగరికత, అమెరికాలో ఉన్న శాంతిభద్రతలు. ఒక్క భారతదేశమే అనుకుంటే ఎందుకు అట్లా వచ్చినది? లచ్చన్నగారు పాపం, పుణ్యం అని చెపుతున్నారు. ఇది కలి ప్రభావం. లేపు లచ్చన్నగారు ముఖ్యమంత్రి అయినప్పటికీ, యింకొకరు మంత్రులు అయినప్పటికీ ఈ కలిని ఎదుర్కొవాలి. పరీక్షన్మహారాజంతటివాడు ఎదుర్కొలేక నాలుగు తీసుకుపొమ్మన్నారు. మరి అస్మదాములు, మనబోటివారు, లచ్చన్నగారు, వారు ముఖ్యమంత్రులు అయినంతమాత్రాన కలియొక్క ప్రభావం ఎట్లా పోతుంది? వారు ఆందోళన చెందడం, తాపత్రయపడడం సహజమే. కాని దానినంతా తీసుకువచ్చి బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వానికి కాంగ్రెసు ప్రభుత్వానికి వారి వెనకాల ఉండేవారికి ఇమకట్టడం న్యాయమా అని పాపపుణ్యాలు పరిశీలనచేస్తున్న లచ్చన్నగారిని పరిశీలించమని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. మేము యిద్దరము స్నేహితులమే. ఒక గురుపీఠంలో కొంతకాలం పనిచేసిన వారమే. వారంటే నాకు గౌరవం ఉన్నది. నేను అంటే వారికి గౌరవం ఉన్నదని నేను నమ్ముతున్నాను. (interruption) పరీక్షన్మహారాజుగారికే లేక పోతే బ్రహ్మానందరెడ్డిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు రాజేశ్వరరావు గారు, వాగిరెడ్డిగారు లెక్క ఏమిటి? అది చెప్పండి. కాకపోతే అంతర్జాతీయ రాజకీయాలలోకి వెడుతున్నాము అనుకోకండి.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం).—నేను తోలేస్తాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:—అంతర్జాతీయ రాజకీయాలలోకి వెళ్ళే సాహసం నాకు లేదు. వెడుతున్నానని అనుకోకండి. ఇవ్వాళ చైనాకు, సోవియట్ రష్యాకు ఎందుకు తగాదా రావాలి. సరిహద్దులలో కాల్చుకొనే స్థితి వచ్చినది. అంటే ఎందుకు రావాలి. ఇది ఒక దేశం, అది ఒక దేశం అనుకుందాము. సూరి భగవంతంగారు చైనా అంతా పర్యటన చేసివచ్చారు. Now he is Defence Adviser to the Government of India on Scientific matters. వారు విజయలక్ష్మిపండిట్ నాయకత్వం క్రింద 1954 లో చైనాకు మావో రాజ్యం రాగానే మొదటి వార్షికోత్సవానికి మన భారత ప్రభుత్వం తరపున, అనాటికి తగాదాలు లేవు, delegation వెళ్ళింది. ఆయన తిరిగివచ్చారు. ఒకపార్టీలో వారు నేను కలవడంజరిగింది. మీరు కమ్యూనిస్టువారు కారుగదా! కమ్యూనిజానికి మీకు సంబంధమేలేదు చైనాలో ఏమిచూసివచ్చారో చెపుతారా అని నేను భగవంతంగారిని అడిగాను. అడితే ఆయన చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఎక్కడా కనబడడంలేదు. మేము ఒక గ్రామం వెళ్ళాము. ఆ గ్రామంలో ఒక ముసలమ్మవచ్చి నా ఒళ్ళు తాకడం మొదలుపెట్టింది. ఎందుకు ఈ ముసలమ్మ తాకుతుందని, మాకు భాషరాదు గదా interpreter ను అడిగాను. Interpreter ముసలమ్మను అడిగాడు ఎందుకు ఆయన ఒళ్ళు తాకుతున్నావుఅని ఏమీ లేదు మావోగారని ఈ దేశానికి వచ్చారట. ఆయన వచ్చిన తరువాత అడుగుట

పోయిన పొట్టకు కొంచెం అన్నంతిని బ్రతుకుతున్నాము. సుఖంగా ఉన్నాము ఆయనను చూసే అదృష్టం మాకు లేనే లేదు. వారిని మీరు చూచి ఉంటారు. కనుక మిమ్మల్ని తాకితే ఆ పుణ్యం నాకు వస్తుందని తాకాను అన్నది. అలాంటి అపరదేముడి క్రింద భావింపబడిన మావోరాజ్యంలో యివ్వాళ అంతర్యుద్ధాలు ఎందుకు ? అది కూడ పుక్కిటి పురాణమేనా ? అది కూడ కాంగ్రెసు ఇక్కడ నీతిని బాగా murder చేసి సత్యాన్ని వధ చేసినందువల్ల అక్కడ అంతర్యుద్ధాలు వచ్చినాయా ? అందువల్ల ఈ కలి ప్రభావమే. అవిశ్వాసం లేదనే దానికి ముందరే నేను చెప్పాను. ప్రజలు విశ్వాసం ప్రకటించారు. ప్రజలు విశ్వాసం ప్రకటించిన ప్రభుత్వం మీద అవిశ్వాసం ప్రకటించడం అంటే ఒక విధంగా ప్రజల మీద అవిశ్వాసం ప్రకటించడమే గాని మరొకటికాదు. అందువల్ల సాధారణంగా ఈ context లో ఉన్న పరిస్థితులు చూస్తే అంతేగాని కేవలం దుష్పరిపాలన, దుర్మార్గం అనేదికాదు. అయితే కాంగ్రెసు కూడ గాంధిగారు చెప్పిన బాటను ప్రయత్నం చేయడానికి అనేక పనులు చేస్తున్నది. సూరి భగవంతం గారే చెప్పారు. మావో ఏమి చేశాడుట అంటే—ఇంక వారం రోజులలో అధికారం లోకి వస్తాయని ఆయనకు indications ఉన్నాయి. Field Marshal కదా, తాను వస్తున్నానని తెలిసి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం రిజిస్టర్ తెమ్మన్నారు. ఆ తారీఖుకు ఎన్ని millions ఉన్నదో అక్కడే ఎగరసిరా చెట్టి ఆయన initial వేశారట. ఎప్పుడైతే అధికారంలోకి వచ్చారో అవకాశ వాదులంతా ఇందులో దొరబడతారు. ఆ పని యిక్కడ చేయలేదు. ఎందుకంటె యిది ప్రజా స్వామ్యం. చల్లపల్లి రాజాగారికి యిందులో స్థానం ఉన్నది. బరోడా మహారాజుగారికి స్థానం ఉన్నది. కాంగ్రెసు మంచిది కాదని వెళ్ళిపోయి మళ్ళీ వచ్చిన మాబోటి వారికి స్థానం ఉన్నది. ఇది democracy అని మన వాయకులు అది చేయలేదు. అందువల్ల అవకాశవాదులు కొంత దుర్వినియోగం చేయడం అదంతా జరుగుతున్నమాట యదార్థమే. ఏ రాజ్యంలో ఎక్కడే జరగలేదు. ఇవ్వాళ West Bengal తీసుకోండి. స్వదేశీ సిద్ధాంతాల విశ్వాసంలో పరిపాలన చేస్తున్నారు అని రాజారావుగారు అన్నారు. High Court ను కూడ ఘెరావ్ చేయడం స్వదేశీ సిద్ధాంతమా ? ఏ స్వదేశీ గ్రంథాలలో ఉన్నదో చెప్పండి. న్యాయమూర్తులను ఆంధ్ర ప్రదేశ్ ఘెరావ్ చేసి ఉంటే మనం ఏదైతే బల్లగుద్ది చెపుతున్నామో ఆ Supreme Court తీర్పువచ్చేదా మనకు ? చెప్పండి. దీనిని గురించి యింత కాపిటల్ చేయడానికి సావకాశం ఉండేదా ? ఇవ్వాళ వార్తా పత్రికలో ఉన్నది. కలకత్తాలో High Court కూడ ఘెరావో అట. ఇంక రేపు ప్రొద్దున ఏమి అవుతుంది ? ఘెరావ్ చేయమన్న వారికి కూడ ఘెరావ్ చేస్తారు. ఎందుకు చేస్తారు ? ఇవ్వాళ కాంగ్రెసును ఎందుకు విమర్శిస్తున్నారు. అధికారంలోకి రాక పూర్వం uneconomic holdings అన్ని వన్నులు రద్దు చేస్తాము అని చెప్పి చేయనందువల్ల యివ్వాళ అవిశ్వాసం ప్రకటిస్తున్నాము అన్నారు. ఇంతమందికి ఘెరావ్ చేయండి. మీకు బాగా తిండివస్తుంది. బాగా గోధుమలు వస్తాయి. బాగా రొట్టెవస్తుంది. యిల్లులేనివాడికి యిల్లువస్తుంది. ప్రాణం పోయిన వానికి ప్రాణం వస్తుందని చెప్పే ఘెరావో వాయకులు యింది

ఎట్లాగూ చేయలేరు. అందరికీ తెలుసు. కనుక వారి మీద ఘెరావ్ చేయడం జరిగి తీరుతుందని నా విశ్వాసం. ఇది ఒక పాసింగ్ బేస్. స్వరణ్ సింగ్‌గారివే తీసుకోండి. ఆయన చాల పెద్ద కాంగ్రెసు నాయకులు M. A. pass అయి వాడు. అనేకసార్లు మంత్రి చేశారు, కాకలు తీరిన కాంగ్రెసు నాయకుడు. ఆయన తిరుగుబాటు చేసివచ్చి కాంగ్రెసు గవర్నమెంటును పడగొట్టి పెట్టాడు. ఇప్పటికి మూడు సార్లు రాజీనామా యిచ్చాడు. అని చదువుకొన్నాము పేపర్‌లో కమ్యూనిస్టులు చాల తెలివిగలవారు. వారికి ఉండే బలం వారికి తెలుసు. వారికి ఉండే weakness వారికి తెలుసు. లేకపోతే నెహ్రూ జిందాబాద్ అని నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తున్నాము అంటారు. ఎక్కువ చేపలు దొరక లేదు. తరువాత అనేక విధాల అనేక ఉద్యమాలు నిర్మించారు. పని జరగ లేదు. స్వతంత్ర పార్టీ Reactionary Party అనివారు బహిరంగంగానే విమర్శిస్తారు. ఆది నేను కల్పించి చెప్పేది కాదు. స్వతంత్ర పార్టీ రద్దు కావాలన్నా భూమి శిస్తును వీరు ఎందుకు బలపరుస్తున్నారు. మనం నిర్మించిన ఉద్యమాల ద్వారా తెలంగాణలో తుపాకులు పేల్చాము. ఇంకోచోట ఘెరావ్‌లు చేశాము. ఏమి చేసినా గొట్టంతోక బెత్తెడే అన్నట్లు పెరగడంలేదు. ముందుకు పడవడంలేదు. అందుకని స్వతంత్ర పార్టీ ద్వారా భూమిశిస్తు రద్దు చేయించాలని ఆ పుస్తకం నేను తీసుకురాలేదు. British Jurists అంతా examine చేశారు. East India Company కాలం అయిన తరువాత ఎప్పుడైతే వస్తు రద్దు అవుతుందో అప్పుడు Community ownership of land వస్తుంది. ప్రభుత్వానికి రైతుకు మధ్య భూమిశిస్తు link. భూమిశిస్తు అనేది రైత్వారీ సెటిల్‌మెంటు యొక్క end product ఎప్పుడైతే ఆ end product ను రద్దు చేస్తారో అప్పుడు ఆ నిచ్చెన, ఆ means పోతుంది. Settlement undo కావాలి. Settlemnt undo అయింది అంటే తేచేది నాగిరెడ్డిగారి జండా గాని స్వతంత్ర పార్టీ జండాకాదు. అని నేను అనుకుంటున్నాను. అందుకని వారు ఈ స్వతంత్ర పార్టీ వెనకాలపడ్డారు. వెనకాల నెహ్రూ జిందాబాద్ అని, ఆయన నాయకుడుగా ఉండాలని చేస్తే ఏమి గిట్టలేదు. ఇప్పుడు రాజగోపాలాచారి గారు గాంధీగారి తరువాత అవరగాంధి అని వారికి వేయి అందరు పూజించి మాట్లే మేము కూడ ఆయనను పూజించే వాడిని. ఆయనవచ్చి భూమిశిస్తు రద్దు కావాలని ఎప్పుడైతే పెట్టారో అప్పుడు వీరు యిది చాల మంచి పాటంగా ఉన్నది. భూమిశిస్తు రద్దు చేద్దామని మనం కూడా మొదలు పెడతామో అప్పుడు ఎట్లాగో భూమిశిస్తు పోతుంది. రైత్వారీ settlement పోతుంది. అప్పుడు community ownership వచ్చి మన బాకా బాగా లేస్తుందనే plan తో వీరు మొదలు పెట్టారు. 'Communists are like jackals' అని వెనక కాకాకుముద్ ముఖర్జీగారు చెప్పేవారు. చూశ ఎత్తుల మారి వారు అందువల్ల దెబ్బ తీస్తున్నా రనినేను అభిప్రాయపడుతున్నాను. అందువల్లనే ఈఅవిశ్వాస తీర్మానం గురించి వారు వచ్చారు. కాని ఎన్నిసార్లు అవిశ్వాసంపోతుంది అనుకున్నా విశ్వాసం పోదు. ఎన్నిసార్లు విశ్వాసంవుంది. విశ్వాసంవుంది అనుకున్నా ఆ విశ్వాసం కాదు. ఈమధ్య ఆమెరికాలోఒక పెద్ద పైకియాట్రిస్టుతో నవ్వాడని

కాంటినెంటల్ పేపర్సులో ఆడ్వర్ టైజ్ చేశారు.నాబోటి డాక్టరువద్ద నయంగాని మొండి రోగాలు నయమవుతాయనే ఆశతో భార్యాభర్తలువిమానాలమీద ప్రయాణమైనారు. ఆయనొక పెద్దహోటల్లో బసచేశారు. ఆయనకొక సెక్రటరీ వున్నాడు. సెక్రటరీ వద్ద ఎన్నో డాలర్లు ఫీజు చెల్లించి వెంకటేశ్వరస్వామి దగ్గరకు వెడుతున్నట్లుగా క్యూలో నిలబడ్డారు జనమంతా. ఆయన ఆదీ యిదీ చూచి, బాగా పరీక్షించి కొత్తమందు ఏదో యిస్తాడనుకున్నారు. ఆయన ఏమీ చూడలేదు. ఏమీలేదు. వెళ్లగానే రెండు చెవుల్లోనూ వేళ్ళు పెట్టుకోమన్నాట్ట, ఆ తరువాత "Day by day I well get better; Day by day I well get better;" అని పదిసార్లు అనిపించడం, పంపించెయ్యడం, జనమంతా కొత్తమందుతోటో యిచ్చి పాత రోగాలను నయం చేస్తామన్నారు. అందువల్ల నేను మనవి చేసేదేమంటే—రోజూ అవిశ్వాసం, అవిశ్వాసం అని, మధ్యప్రదేశ్ లాగా అయిపోతుంది అనుకున్నంతమాత్రంచేత ఏమీ కాదు, గత శాసనసభ అయిపోయి, యీ శాసన సభ సమావేశం వచ్చేంతవరకూ ప్రతిరోజూ మధ్యప్రదేశ్ అయిపోతుందనే, నమ్మ ఎవరో భోవ్ చేసి ఆడగడం ఏమండీ ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ అయిపోతుందట గదా అని. చూస్తూవుండండి, సెప్టెంబర్ 11 ఎస్తుంది. ఎందుకు తొందరపడతారు, మధ్యప్రదేశ్ కాదూ, ఏమీ కాదు, అక్కడ పరిస్థితులు ఏమిటో మనకు తెలియదు; అప్ప ఐశ్వర్యం చూచి చెల్లెలు ఉబలాట పడినట్లుగా వుంటుంది యిటు నలుగురు కాంగ్రెసువాళ్లు అటువెళ్ళినంతమాత్రంచేత ఏదో అయిపోతుందని ఆనుకోవడం పగటికలలు కనడంవంటిది. ఏమి కాదు అనుకున్నాం, తమరు నిన్న చేసిన ప్రకటనతో అది రూఢి అయిపోయింది.

మనకు కొన్ని చిక్కులు వచ్చిన మాట నిజమే, మీరు ఏ దేశ చరిత్ర అయినా తీసుకోండి. మన నాయకుడు చాలా గొప్పవాడు, ఆయన ప్రపంచంలో అమలు జరపడానికి వీలులేని సిద్ధాంతాలన్నీ తీసుకొచ్చిపెట్టారు. ప్లానింగ్ ఎక్కడ జరగాలి ప్రప్రథమంగా ? కమ్యూనిస్టు, ప్రొలిటేరియట్ డిక్టేటర్ షిప్ క్రింద రష్యాలో ప్రారంభం అయింది. ఎకనామిక్ డెవలప్ మెంటు అన్నీ, అక్కడ అడ్మినిస్ట్రేషన్ ఎటువంటిది ? అయిదేళ్ళకొకసారి జనరల్ ఎలక్షన్సు లేవక్కడ. దానిని గురించి నేనేమి యిప్పుడు ఉపన్యాసం యివ్వదలచుకోలేదు, ఆ వివరాలలోకి నేను వెళ్ళనక్కరలేదు. అక్కడవే తలక్రిందులు అయింది యీ ప్లానింగ్ అంతా. చాలామంది దేశం వదిలివెళ్ళిపోయారు. చాలామంది చచ్చిపోయారు. వారెవరో వ్రాశారు—కలెక్టివ్ ఫారమ్స్ విషయంలో రైతులు ఎంతో రెసిస్టెన్స్ చూపించారని, రైతులు తమ గుర్రాలకు దాణా పెట్టకుండా చంపేశారట. ఎందుకు ? వాకు బలంలేనప్పుడు, నేను దున్ని నేను అనుభవించే పరిస్థితికి లేనప్పుడు యివి మాత్రం ఎందుకు బ్రతికివుండాలని వారు ఎంతో రెసిస్టెన్స్ చూపించారట. అస్త్రసన్యాసం చేసి కూర్చున్నారట. మొదటి రష్యన్ ప్రణాళిక చూస్తే, ఆ చరిత్ర అంతా చూస్తే మనకు తెలుస్తుంది. వారు మొదటి ప్రణాళికను ఎన్నోసార్లు రివైజ్ చేసుకున్నారు. మనం ఫిఫ్టీస్, రెండు మూడు ప్రణాళికలు అయిన తరువాత రివిజన్‌లో వచ్చాం. వారక్కడ అట్లాకాదు, మొదటి ప్రణాళికా కాలంలోనే ప్రతి సంవత్సరం కూడా—యిట్లా అనుకున్నాం, అట్లా

జరగలేదు కాబట్టి యిట్లా చేద్దాం, యిటు తిరగండి అని రివైజ్ చేసుకున్నారు. రెండవ ప్రణాళికకు వచ్చేటప్పటికి మనకు మళ్లేనే కొంచెం అనుభవం వచ్చింది. ఇంకొంచెం బాగా చేసుకున్నారు. కొంచెం అభివృద్ధి చెందేటప్పటికి—అటునుండి జపాన్, యిటునుండి హిట్లర్ వచ్చిపడ్డారు. యుద్ధం వచ్చేసింది. మనకు చైనా, పాకిస్తాన్ వచ్చినట్లుగా వారికి వచ్చింది. అంతటితో యీ ప్లాన్ మంచిదికాదు, ఈ ప్లాన్‌వల్ల మనకు యుద్ధం వచ్చింది, కాబడి దీనిని వదిలేద్దాం అని అస్త్రసన్యాసం చేసికూర్చున్నారా? ఊరుకున్నారా? లేదు — యీనాడు చంద్రమండలానికి మొదట పంపించింది సోవియటుయూనియన్, అమెరికాకాదు. ఆ శక్తిసామర్థ్యాలు వారికి ఎట్లా వచ్చాయి? "ఆత్మవిశ్వాసం, కరెజ్ కావాలి, యీ దేశానికి భవిష్యత్తు వుంది, ఏకమవచ్చినప్పటికి మన పనిని దీనిను వదలకూడదు" అనుకున్నారు. ఒక పార్టీ క్రింద, ఒక నాయకత్వం క్రింద దీనితో పనిచేయబట్టే ఈనాడు మొట్టమొదట ప్రపంచ చరిత్రలో వారు చంద్రమండలానికి పంపగాలిగారు. ఇక్కడో? రోజుకో ఆవిశ్వాస తీర్మానం; ఒకరు కాళీ అంటే మరొకరు గోదావరి అంటారు. ఇవ్వడే సమితులు, ప్రెసిడెంట్సు, డిసెంట్రలైషన్ గురించి చెప్పారు. ఎవరో బలహీనుడు ఎటోపోయినాడనుకోండి, ఒక సిమెంటుబస్తా రాలేదనో, ఫెర్రిలైజర్ కట్టరాలేదనో, లేకపోతే వారి అబ్బాయి పరీక్షవిషయమై హెడ్‌మాస్టర్‌తో చెప్పి పాస్ చేయించలేదనో, కాలేజీలో, యంబిబియస్‌లో, సీటురాదనో తెల్లవారేటప్పటికి నోకాన్ఫిడెన్స్ మోషన్. అవి జరిగితే నోకాన్ఫిడెన్స్ లెదూ, ఏమీలేదు. ప్రతిపక్షాలు రష్యాలో నున్నటువంటి దీనితో పని చేస్తున్నవా? అక్కడక్కడ పాచ్‌వర్క్‌లాగా కాంబొజిటు గవర్నమెంట్సు వచ్చినప్పటికి—నేను సామాన్యుడిని, నన్ను గురించి నేను చెప్పదలచుకోలేదు, నా దృఢమైన విశ్వాసమేమంటే-ఈ నాలుగవ సాధారణ ఎన్నికల తరువాత కాంగ్రెసులో కొంత ఆత్మవిమర్శకొరకు, జ్ఞానోదయం కొరకు ఈ పరిస్థితులు వచ్చాయని నేను అనుకుంటున్నాను. అది జరుగుతుంది, అవన్నీ పోతాయని నా నమ్మకం. లేకపోతే-ఈ వాళకేరళలో పరిస్థితి ఏమిటి? ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ వంటివారు ప్రజలను బందు చేయమన్నారంటే ఆయన మంత్రి పదవికి రిజైనుచేసి బందు చేయమనండి. దీనికి ఏమనుకోవాలి? మేము అది చెప్పవచ్చునో, చెప్పగూడదో నాకు తెలియదు. చెప్పకూడదు అంటే ఉపసంహరించుకుంటాను. మంత్రులే బంద్‌లు చేయమంటే కంచే మేస్తుంటే యింక పరిపాలన ఎట్లా జరుగుతుంది? గౌరవ సభ్యులు చెప్పారు. ఆ ఉద్యోగి ఆఫీసుకు వెడితే ఆయన భార్య వెళ్ళి క్యూలో చస్తున్నది అని. అంతా పానుభూతి కన్‌ఫ్యూమర్స్‌పై వున్నపుడు, మరొక ప్రక్కన ధరలు పెంచండి. ధరలు పెంచండి అని అంటారు. యింక ఎవరిపై సానుభూతి చూపిస్తున్నారు? బస్తీ ప్రజలు వేదిమందికోరకు 90 మందిగా వున్న రైతులకు గిట్టుబాటు ధర యివ్వకుండా చేయమంటారా? ఈ రోజున పిచ్చి ధియ్యం వస్తున్నాయని స్వతంత్ర పార్టీవాళ్ళు సానుభూతి చూపిస్తున్నారు. ఇవి ఎక్కడ నుండి వస్తున్నాయి? కొంతమంది మిల్లర్ నుండి వస్తున్నాయని అరటారు. కొంత మంది, రిటెయిలర్ నుండి వస్తున్నాయని అంటారు, కొంతమంది రైతే సగం గడ్డలు కలిపి యిస్తు

న్నాడు అంటారు. కొంతమంది యిట్లా చేసేవారంతా స్వతంత్రపార్టీ సానుభూతి పరులు అంటారు, ఏది నిజమని చెప్పాలి? అందుచేత నేను మనవి జేసేదేమంటే మనదేశం అభివృద్ధి చెందినదన్న విషయాన్ని యితర దేశాలవారు కూడా ఒప్పుకుంటున్నారు. రష్యన్ నాయకులు ఒప్పుకుంటున్నారు. అయితే యీ చిక్కులు రావడంవల్ల కొంత వెనకబడింది. కరువు. నిన్నటి దాకా వర్షపు చుక్క పడలేదు. యివాళ వరదవచ్చి కొట్టుకు పోతున్నాయి శవాలు. నాకు దీనికి కూడా కారణం కనబడుతున్నది. భగవద్గీత తొమ్మిదవ ఆధ్యాయంలో ఇరవై ఒకటవ శ్లోకంలో 'వర్షాన్ని' యిచ్చే వాడిని నేనే అపేవాడినీ నేనే అన్నారు భగవంతుడు. ఆయన కాంగ్రెసు వారికి, ఆంధ్ర ప్రజలకు జ్ఞానోదయం కలిగించడం కొరకు వర్షాలు ఆపి మన ఆత్మవిశ్వాసం పరీక్ష చేస్తున్నారని నేను అభిప్రాయపడవలసివస్తున్నది. నేను చాలా సామాన్యుడను అయినప్పటికి, నేను మనవి జేసేదేమంటే కొద్దోగొప్పో సాధించాము 'ఇరవై ఏళ్ళ తరువాత కూడా త్రాగడానికి మంచి నీళ్ళులేవు' అన్నారు. ఇంచాక నేను మనవిజేశాను. ఆగస్టు 15 న మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటిమి అక్టోబర్ తొమ్మిదికి జిన్నాగారు పైత్రిబల్స్ అందరినీ కాశ్మీర్ కి పంపించారు. అంతవరకూ ఆక్రైమనుపై సంతకంపెట్టని కరన్ సింగ్ మహారాజాగారు గయుడువచ్చి కాళ్లపై పడ్డట్లుగా సైన్యం పంపతేగాని పిల్లేదన్నారు. అదంతా అయిపోయి, పరిస్థితులు కాస్త చక్కబడ్డాయిగదా అని మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించడం అది బాగానే అమలుజరిగిందని అంతా అనడం జరిగింది. ఎప్పుడైతే మొదట ప్రణాళిక సక్సెస్ అన్నారో దానితో కాస్త యింటాక్సికేషన్ వచ్చి రెండవ ప్రణాళికలో పెంపు పరిమాణములు పెట్టుకోవడం జరిగింది. ఏక నాయకత్వం, ఏక పార్టీ క్రింద పరిపాలన జరుపుతూవున్నటువంటి రష్యాలోనే ప్రణాళికలకు సంబంధించినప్పుడు ఎప్పటికప్పుడు తప్పులు చేశామని వారు మార్చుకుంటూ వుంటే ప్రజాస్వామ్యం, అయిదేళ్ల కొకసారి జనరల్ ఎన్నికలు పెట్టుకుంటూవస్తున్న యీ దేశంలో యింకా ఏ విధంగా వుండాలి? ఇటీవల ఫ్రాన్స్‌లో కూడా యిటువంటి పరిస్థితి వచ్చింది. ఫ్రాన్స్‌లో డిగాలె నాయకత్వంపై ఎంతో విశ్వాసం చూపించిన ప్రజలు మొన్న జనరల్ ఎన్నికలలో డిగాలే ప్రభుత్వానికి మెజారిటీ లేకుండా చేశారు. దానిపై ఒక గ్రంథకర్త Democracy and planning are incompatable elements' అన్నాడు. ఎందుకంటే—అయిదేళ్లకొకసారి ప్రజలవద్దకు వెళ్లంగానే, వాళ్ళివుండే కష్టాలను ఎన్‌లార్జ్ చేసి ఉపన్యాసాలు దంచగానే, ప్రజల విశ్వాసం శాశ్వతికంగా పడగొట్టడం జరగవచ్చు. ఆ రకంగా తిరిగే కొత్తవాడువచ్చి క్లీన్‌స్లేట్ పై మళ్ళీ మొదలు పెడతాడు. ఈ పరిస్థితులలో—At the beginning of the Plan per capita income was Rs. 275. ఈ పరిస్థితులలో యిరవై ఏళ్లుకాదు, ముప్పయ్ ఏళ్లు అయినప్పటికి అన్ని పనులూ సాధించడానికి అవకాశం వున్నదా? విన్‌చెస్టర్‌గారి కూతురు ప్రవాసిన ఉత్తరాలు ప్రచురించబోతున్నట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేపర్ ప్రకటించింది. ఆమె తన నేటివ్ హోమ్, అక్కడక్కడినో మాట్లాతో వున్న అడవిని చక్కగా వర్ణిస్తూ ఒక చిన్న మాటను బయటపెట్టింది, ఇంచాక మన రాజేశ్వరరావుగారు స్వదేశీ విద్యాంశాల ప్రకారంగా చేయాలని చెప్పినట్లుగానే

'మన గుడిసెలు, మన పాకలు, ఆ పాకల్లోకి వచ్చే సూర్యుడు' అంటూ స్టాలిన్ గారి కూతురు వ్రాసింది. రష్యానుంచి బయలదేరి ఇండియా మీదుగా అమెరికాకు ఆమె చేరేవాటికి కూడా మాస్కోలో గుడిసెలు వున్నవన్నమాట. యాభై ఏళ్ల తరువాత కూడా గుడిసెలు పోకపోతే ఎట్లా? పోపీ వారేదో కమ్యూనిజం పెట్టుకుని వున్న డబ్బు అంతా స్పుట్నిక్స్‌కు పెట్టారు అనుకోవచ్చు; అమెరికా విషయం చూడండి. ఈ నాటికి ఆ దేశంలో సుమారుగా నాలుగు కోట్ల మంది బీదవారు వున్నారట. అంటే, మన ఆంధ్రప్రదేశంలోని జనాభా అంత అన్నమాట. మన ఆంధ్రులకు, అమెరికా బీదవారికి వున్న పర్ కాపిటా ఇన్‌కం కూడా చూడండి. వారి పర్ కాపిటా ఇన్‌కం 875 రూపాయలు, మనపర్ కాపిటా ఇన్‌కం ఆంధ్రప్రదేశ్ వచ్చిన ప్రారంభంలోనే 355 రూపాయలు. కెన్నెడీ రాంగానే యీ పరిస్థితి ఆయన్ని బాగా ఆశ్చర్యపరచింది. ఇదేమిటి? ఇంట్లో ఈగలమోత, బయటపల్ల కీలమోత, యింటగెలిచి రచ్చగెలవాలి, నాల్గుకోట్ల మంది బీదవారు వున్నారు. వారి పర్ కాపిటా ఇన్‌కం 875 వున్నది యింతకంటే లజ్జాకరమైన విషయం యింకొకటి వుంటుందా? అని ఆయన యీ పార్టీని వెళ్లగొట్టడానికి గాను ఒక కమిషన్‌ను నియమించారు. ఇది ఎలాంటి బీదరికం? రీడర్సు డైజెస్టులో వ్రాశారు. అమెరికాలోని బీదవారు-అంగళ్లదగ్గర, రోడ్లప్రక్కన ఆక్కడకువచ్చే వారు ఏమైనా వస్తువులు, డబ్బు పారేసుకుంటారేమోనని రోడ్డు మార్జిన్‌లో వెతుకుతూ వుంటారట. కెన్నెడీ నియమించిన కమిషన్ తన రిపోర్టులో అమెరికా నుండి బీదరికాన్ని పోగొట్టడం ఇంపాసిబుల్ అని చెప్పింది. ఇంత ఐశ్వర్యంవున్న దేశంలోనే పరిస్థితి యీ విధంగా వుంది. అడ్డుడ చుపై జనాభా చ. మైలకు 12 మంది; రష్యాలో చ. మైలకు 20 మంది. మన దేశంలోనో 875 కావచ్చు, 675 కావచ్చు, ఎందుకంటే-వారు సెన్సస్ వారికి చెప్పరుగదాచాలా మంది. 20 ఏళ్లు దాటిన తరువాత మంచినీళ్లు లేవని బాధ పడడం ధర్మమే. నేనూ బాధపడతాను యిక్కడ కూర్చుని, వారూబాధపడతారు, ఆ బాధ నివారించడానికి మార్గాలు అన్వేషించాలి. బ్రహ్మానందరెడ్డి గారు వారి సహనిర్ధారణలో తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నికకాగానే ప్రతివిషయం మీద ప్రతిపాదనలను సంప్రదిస్తాను అన్నారు. నిజానికి నాకు కూడ ఒక గ్రివన్స్ వుంది. చూతో సంప్రదింపు లేదని. ప్రతిపాదనలను సంప్రదించి, ఏదోవిధంగా వారిని సంతృప్తిపరచాలని వారు చేస్తుంటే మరి వాటిమీద అవిశ్వాసం అంటే మనం ఎట్లా బయటికి వెడతాము, నీరులేని గ్రామాలకు నీరు ఎట్లా యిస్తాము? వారు చెప్పినదానితో నేను ఒప్పుకుంటాను-కుమ్మరి అంటే కుమ్మరి పుండడు, పొదుగు చేతులవారు వస్తారు అన్నారు. ఏ అసంతృప్తికరమైన పరిస్థితులు వున్నాయని ఆందోళన చెందుతూ, వాటికి సరిచేయడానికి అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించారో అవి సరిచేయడానికి అరదరూకూడ సహకరించి వట్లయితే బాగుంటుంది. నాకు చాల సంతోషం, ఇది ఓడిపోతుంది, ఎం. పి. లోమళ్లె కాదని వారుకూడ ఒప్పుకుంటున్నారు. కాబట్టి వాళ్లు సంతోషం. అటువంటి పద్ధతులు విరమించుకొని ప్రతిపక్షాలవారు, బ్రహ్మానందరెడ్డి గారు కలిసి ఏమి చేసినా మేము కళ్లుమూసుకొని చేస్తాము ఎత్తి, ఆంధ్రప్రదేశ్‌ను అభద్రతమైన ప్రభుత్వంగా యాభయ్యారో

తంలో పర్ధిల్ల చేయడానికి మా బోటి వారమంతా వున్నామని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—By 12 Noon tomorrow the Chief Minister will begin his reply and somebody on the Opposition will be winding up the discussion. The Chief Minister may require about 1½ hours. Then, the Opposition has to reply. That means, the Chief Minister will have to begin by 11.30 A. m. and close by 1 P. M. The Opposition will have about 25 minutes to wind up.

Sri T. Nagi Reddy :—Tomorrow we will be closing this by 1.30 P. M.

Mr. Speaker :—Yes.

Sri T. Nagi Reddy :—What I was told by the Deputy Speaker was that I would be speaking tomorrow.

Mr. Speaker :—If you want to forego the right of reply, it is a different matter. If you want to have the right of reply, the Chief Minister will have to close it by 1 P. M. It is left to you.

Sri B. Ratnasabhapathi :—We want to have the right of reply.

Mr. Speaker :—Then, the Chief Minister's reply must be over by 1 P. M. The winding up by the Opposition will be over by 1.25 or 1.27 P. M. and the voting will be for 3 or 4 minutes. What is the time you require for your reply ?

Sri B. Ratnasabhapathi :—I would require atleast 45 minutes.

Mr. Speaker :—Impossible. I am not questioning the time. You adjust the time amongst yourselves. But I will have to distribute the time amongst other Members. The other Members may not get much time. అచ్చన్నగారు ఒకటిన్నర గంట తీసుకున్నారు. శాస్త్రీశ్వర రావు గారు అరగంట మాట్లాడారు.

Sri C. V. K. Rao :—The signatories must be permitted to speak.

Mr. Speaker :—There is no question of giving preferance to the people who signed the motion and not giving preference to those who have not signed. If we follow that, any notice will be signed by many Members. That cannot be a precedent.

Sri C. V. K. Rao :—Are we going to be shut out ?

Mr. Speaker :—There is no question of shutting out. I cannot give preference ; there is no question of giving preference or priority to Members who sign any notice, not only this notice. If that is made a practice or convention, then every notice will be signed by a number of Members. That would not be proper also. We will follow a fair method by which we would like to give representation to everybody.

(శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రం చేసుకుని [illegible] చేసిన వారు అంటున్నారు తమరు. అదే శర్మగారి.

Mr. Speaker :—That is what I am saying. It is unfair. What we do is this. Let the Members understand· ఉన్న సమయంలో సాధ్యమైనంతవరకు అందరికీ అవకాశం యివ్వడానికి ప్రయత్నంచేస్తాను. Now, other speakers will have to finish by 11.15 in the morning; That means, they will have in all 6 hours 15 minutes; we have to distribute that according to the names of Members given.

Sri G. Siviah :—Let there be limited number of speakers, each Member being given at least 15 minutes.

Mr. Speaker :—According to the strength of the parties, I will give time. You adjust it amongst yourselves. It is left to you to reduce the number of speakers. I try to be as liberal as possible to the Opposition. But I must give opportunity for Government side also to speak.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఈ నాడు యీ నో కాన్ఫిడెన్సు మోషను పెట్టడంవల్ల యీ గవర్నమెంటు టాపిల్ డౌన్ అవుతుందనే ఉద్దేశంతో మేము దీనిని తేలేదు. కాని, గవర్నమెంటు కొన్ని విషయాలు గుర్తించి తీరాలని, వాటిని తప్పకుండా ఆచరించాలని-వారి దృష్టికి తేవాలనే వుద్దేశంతోనే యీ నో కాన్ఫిడెన్సు మోషను పెట్టబడింది. మామూలుగా ప్రభుత్వం పరిపాలించేటప్పుడు పర్వే జసాఃసుఖినోభవంతు అనే దృష్టి వుండాలి. ఈ దృష్టి సమాజములో ఎంత వరకు అమలు చేయగలిగారు, ఎంతవరకు ఆలోచించగలిగారు అనేది దీనికి టచ్ స్టోన్. ఇదే కారణం. అటువంటి దృష్టి లోపించినంతకాలం సక్రమంగా పరిపాలించలేదనేది వ్యక్తమవుతుంది. ఇది వ్యక్తమయిందా, లేదా అనేది చూచినట్లయితే-వీరి పరిపాలనలో సమాజములో, ఎంతమందికి, ఎవరెవరికి లాభం ఏర్పడిందిగ పరిపాలనలో సమాజాన్ని సరిదిద్దగలిగారాఅనేది ఆలోచించాలి. నేను ఈ రోజున ఈ సభముందు ఒక విషయం ఉంచదలచాను. ఈ సమాజాన్ని ఒక వ్యక్తిగా చూస్తే, ఒక వ్యక్తికి ఏవిధంగా తలకాయ, చేతులు, కాళ్లు ఉంటాయో ఆవిధంగానే సమాజానికి తలకాయ చేతులు కాళ్లు ఉంటాయని అనుకుంటే, ఆ అవయవాలన్నీ సమానంగా సక్రమంగా పని చేస్తున్నాయా అంటే పని చేయడం లేదేమో అనిపిస్తుంది. దీనిని గురించి ఎలాంటి అనుమానం ఉండవక్కరలేదు. ప్రభుత్వం వారు కూడా హృదయం మీద చేతులు పెట్టుకుంటే ఒప్పుకోవలసి ఉంటుంది, వారు వేరే మాట ఎదైనా చెప్పవచ్చును. Law and order అనేది అసలు రాష్ట్రంలో లేదేమో అనిపిస్తున్నది. ఎవరేమి చెప్పినా, వర్గపోరాటమన్నా, కమ్యూనిస్టులు చెబుతున్న లేబర్ పోరాటమన్నా, ఏ ఇతర పోరాటమన్నా—ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడంవల్ల పోలీసు వారు సహాయం చేయడానికి లేనిదుస్థితిలో ఉన్నారని చెప్పగలను, అనేక దొంగతనాలు జరుగుతున్నాయి, ఒక్కటి కూడా పట్టుకోవడం జరగడంలేదు. పరిస్థితి అదుపు తప్పిపోతున్నది. ఈ రోజున సమాజంలో పోలీసు వారు ఎవరికి రక్షణ ఇస్తున్నారంటే ఎవరికి ఇవ్వడంలేదు. సమాజంలో ప్రతి ఒక్కరికి భయభ్రాంతులు కలుగుతున్నాయంటే ప్రభుత్వంకూడా దానిని ఒప్పుకోక తప్పదు. ఈ భయభ్రాంతులకు కారణం ఏమిటి? ఈ మధ్య నేను చూచిన కొన్ని ప్రాంతాలలో ప్రజలకు బైటకు

రావడానికి భయంగా ఉంది. నెల్లూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలోను ఇక్కడ ఇబ్రహింపట్నంలోను సమాజంలో ఎటువంటి కట్టుబాట్లు లేకుండా ఎంతభయ భ్రాంతంగా ఉంటున్నది తెలుస్తుంది. రాష్ట్రంలో law and order ను కూడా సరిగా maintain చేయని పరిస్థితులలో తప్పకుండా అవిశ్వాస తీర్మానం పెట్టి తీరాలి. సమాజంలో ప్రతి ఒక్కవ్యక్తికి జీవనోపాధికి కావలసిన అవకాశం ఇవ్వ గలుగుతున్నారా అంటే ఇవ్వడంలేదు. చదువు కుంటున్నారు, చదువుకున్న వారికి ఉద్యోగాలులేవు. ఈ మధ్య ఎంతమంది ఇంజనీర్లు ఉద్యోగాలు పోయి బైటకు వచ్చారో తెలిసిన విషయమే, వారు typewriting, shorthand నేర్చు కోవాలని గవర్నమెంటు వారు ఉత్తరువులు ఇచ్చారంటే మనకర్మ అనుకోవాలి. ఇటువంటి disgruntled and disheartened people తో సమాజం నిండి ఉన్నప్పుడు అది ఎక్కడికక్కడ ముక్కలు కాకుండా ఏ విధంగా చేయగలుగు తారు? ఇంగ్లండులోను ఇతర పాశ్చాత్యదేశాలలోను టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉన్నవారిని ఎక్కడైనా ఇముడ్చుకునే సావకాశాలు చేస్తున్నారు. దీనిని గురించి ఆలోచించలేదా? శాసన సభలో అప్పుడప్పుడు డాక్టర్లు లేదని చెబుతూంటారు. ఏమి అడిగినా లేదుఅనే మాట తప్ప మరొకటి వినబడడం లేదు. ధనాభావం కారణం చెబుతారు, Society disrupt అవుతున్నదని disintegrate అవుతున్నదని ఎవరైనా ఆలోచిస్తున్నారా అంటే లేదేమో అనిపిస్తున్నది. ప్రభుత్వం కూడా patching up చేస్తున్నారు తప్ప integrated whole గా ఆలోచించడం లేదేమో అనిపిస్తుంది, సమాజం మొత్తానికి దెబ్బతిన్నతరువాత సమాజం మార్పేభావాతు కూడా ఉండదేమో అనిపిస్తుంది. మా వద్ద డబ్బు లేదు, bankrupt అయినాము అనిచెబుతూనే ఉన్నారు. కోట్లు నుంచి 70, 80 వేలు వాకు రావలసి వస్తే ఆ మొత్తం ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారంటే ఏమి అనుకోవాలి, bankruptcy, insolvency వచ్చిన తరువాత ఎవరైనా ముందుకు తీసుకుపోగలరా? చాణక్యుడు పూర్వకాలంలో ఉన్నత్తుడై చెప్పాడు అన్నారు, ధనంలేకుండా బొక్కసము లేకుండా పరిపాలన నడుపలేదని ఆయన అన్నాడు, ఆనాడు చెప్పిన దానిని అర్థం చేసుకోకుండా పోయాము, గవర్నమెంటుకు ఇబ్బందులున్నాయి నిజమే, పెద్ద ప్రాజెక్టుల వల్ల వచ్చిన లాభం ఎంతో ఆలోచించారా? చలపతిరావుగారు మాట్లాడుతూ ముఖ్యమైన పనులు చేసాము అన్నారు, బ్రిటిషువారు కూడా చాలా పెద్ద పనులే చేసారు, అయినప్పటికి వారి పరిపాలనవల్ల లాభనష్టాలు చూచామా, లేదా? ఆట్లాగే మనం వెచ్చించిన డబ్బువల్ల లాభం ఎంత వచ్చింది, నష్టం ఎంత వచ్చింది అని చూచినపుడు నష్టమే ఎక్కువగా ఉందని స్పష్టంగా కనబడుతుంది. అంతేకాకుండా కంట్రాక్టర్లు అనే పేరుతో ఒక ప్రత్యేకమైన ధనిక వర్గాన్ని తయారు చేసారు. వారి చేతులలో కీలు బొమ్మగా ప్రభుత్వం ఆడుతోందంటే విచిత్రం ఉన్నదా? ముఖ్యమంత్రిగారు కాని వి. వి. రావుగారు కాని ప్రభుత్వం పేరుతో ఏమి చేసినా patch work క్రింద కాకుండా ఉండాలి; కోర్టులకు వెళ్లినా నిలబడాలి. ఇది అంతా paralysis patches క్రింద ఉంది. అక్కడక్కడ blood ooze అవుతోంది, ఎందుకు ఇటువంటివి చేస్తారు? కొంచెం ఆలస్యమైనా సమగ్రంగా ఆలోచించి చేయండి అని చెప్పాము. పరిపాలనా

విషయం చూస్తే, నేను మొదటనే చెప్పినట్లు, రాష్ట్రమంతను ఒక వ్యక్తిగా చూస్తే ఆ వ్యక్తికి ఉండేకాళ్లు, చేతులు, రాష్ట్రానికి ఉన్నాయనుకుంటే, ఆ కాళ్లకు చేతులకు paralysis వచ్చి blood ooze అవుతోందని చెప్పవలసి ఉన్నది. ఇపుడు heart వరకు వ్యాధి వచ్చింది, ఎప్పుడు heart కూడా దెబ్బ తింటుందో అపుడు కాంగ్రెసువాళే కాదు, మిగతావారుకూడా ఎవరూ సమాజాన్ని అదుపులో పెట్ట లేదనే భయం నాకు చాలా గట్టిగా ఉంది. విచ్చలవిడిగా సమాజాన్ని తోలినపుడు కళ్లెమును ఎవరు పట్టుకుంటారు. మీరేమైనా కృష్ణభగవానులా, సమాజం దెబ్బ తింటే సారథ్యం వహించడానికి? ఇదిముఖ్యమైన విషయంగా ఆలోచించండి. మిగతా విషయాలు రాజేశ్వరరావు గారు, ఇతరులు మాట్లాడారు, land revenue విషయంలో కాని మరొక విషయంలో కాని ఎందుకు ఇంత తొందరో ఎందుకు ఆలోచించరు? ఒక suggestion వచ్చినపుడు ఎందుకు పట్టుపట్టరు? కేవలం ఊహాగానాలతో మన జీవితాలు నడిచిపోతున్నాయా అనిపిస్తుంది. ఎందు వల్ల జిల్లా పరిషత్తులను సమగ్రంగా పవ్యంగా నడుపలేకుండా పోతున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం రాకముందు సమాజంలో ఇంతదైన్యం వచ్చిందా అంటే రాలేదని చెప్పవచ్చును. కాంగ్రెసు ప్రభుత్వం రాక ముందు కాంగ్రెసు వాదులు జైళ్లకు పోయే రోజులలో సమాజం పటిష్టంగా ఉన్నప్పుడు ప్రభుత్వం లోనికి వచ్చిన తరువాత ఎందుకు చేయలేక పోతున్నాము. మనిషి హృదయం భావాలతో కూడినది. దృఢమైన నిశ్చయం ఉంటే దానిని ఎవరూ మార్చలేరు. సమాజం రెండు వర్గాలు చీలితేనేకాని ఒక వర్గం వైకి రాలేదు. జిల్లా పరిషత్తులలో పరిస్థితి చూస్తున్నాము కదా. ధనంతో, ఆధిక్యతతో వారికి ఉండే పలుకుబడితో అన్నీ వినియోగించి ఒకముద్దగా తయారు చేసి గద్దె ఎక్కిన తరువాత ఎవరూ దింపలేకుండా ఉన్నారు. దింపడానికి ఇష్టంలేదు; దిగడానికి అంతకంటె ఇష్టంలేదు, ఏ గ్రామమునుంచి అయినా హైదరాబాదు వైలులో వస్తూంటే ఎండి పోయిన వృక్షాల మాదిరి మనుష్యులు తప్ప, ఎక్కడైనా హృదయంలో వికాసంతో ఉండే మనుష్యులను చూడగలుగుతామా? పెద్దప్రణాళికలు వేసాము, పైటనుంచి అప్పులు తెచ్చాము, వడ్డీలు కూడా ఇవ్వలేకుండా ఉన్నాము అని శాసన సభలో ఈ మధ్య ఒప్పుకున్నారు, 14 సంవత్సరాల క్రితం ఈ విషయం తెలియదా? తెలియడంచే అంత హ్రస్వదృష్టితో వరిపాలిస్తున్నామన్నమాట. దానిని గురించి ఆలోచించినట్లయితే ఒకటి తప్పకుండా అర్థమవుతుంది. మొట్ట మొదట చైనావారు యుద్ధానికి వచ్చినప్పుడు కాంగ్రెసు పెంచీలలోంచి మాట్లాడారు, పొజిషను కంపెు ప్రభ్మండంగా మాట్లాడారు. వారిని మించి చాక చక్యం గలవారు యెవరూ లేరు. వారు చేసే ప్రతిపనికూడా స్వలాభానికి దారితీసేదానికి ఉపయోగిస్తున్నారు గాని వీరు కాదని మనవి చేస్తున్నాను. అటు వంటి దృష్టి మాని యీ రోజు మిగతా పనులు చేస్తే యిబ్బంది లేదు. ఒక చిన్న ఉదాహరణ. లాండు రెవిన్యూ బిల్లు పెట్టారు. రెవిన్యూ మినిష్టర్ను అడుగుతున్నాను. ఏ సందర్భంతో నైనా నిలుస్తుందా అనే దృష్టి ఉన్నదా? దానిని ఆలోచించినారా అంటే ఆలోచించలేదు. యెప్పుడైనా వారికి కావలసినది డబ్బు. నేను ఆడిగేది ప్రొడక్షను సెంటర్సు తయారు చేయకుండా యెంత

కాలం డబ్బు వసూలు చేస్తారు? మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రొడక్షను సెంటర్సు యెన్ని ఉన్నాయి గూడూరు గ్లాసు ఫ్యాక్టరీ మూసి వేశారు, అదేమిటంటే డెవలపు చేస్తున్నామంటారు. మూసివేసేదానికి యిండస్ట్రీసు పెట్టడం యెందుకు? పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టామన్నారు. అన్ని ఈ రోజు చూస్తే we have got only poles and nothing else. నేను చెప్పిన దానిలో ఉండుకున్న విషయం చూస్తే వెచ్చించిన డబ్బు సమాజాన్ని పటిష్టంగా ఉంచగలిగేటట్లు ఉండాలి. ఆ విధముగా ఉంటే మాకు సంబంధించినంతవరకు టాలెంటు చేస్తాము. We have no objection for the Government being tolerated for all these things, but we can't tolerate under any circumstances, so far as the Samaj is concerned, this Government playing all this havoc because it is going to stagnate the whole thing, and once the body is dead, we will have only corpse and however much sense we may use it will only lead to a catastrophe. Now, it is rigid: we are not in a position to raise our own voice. Please understand. Do the needful in the matter and see the Samaj is an organic growth so that we will have a good society, t decent society, to live upon, each individual in his best form contributing as a whole.

(శ్రీ) బి. నరసింహారెడ్డి (కొల్లాపూరు) :—అధ్యక్షా, నిన్న మన ముఖ్య మంత్రిగారు బ్రహ్మానందరెడ్డిగారు తమ పరిపాలన ప్రజలయొక్క ప్రజాస్వామ్య నిర్ణయం పైననే నిలబడి ఉందని, మళ్లా యెప్పుడు అవరమైతే అప్పుడు ప్రజలు తమయొక్క పరిపాలనను ధృవీకరించగలరని చెప్పారు. నిజానికి యీ ప్రజాస్వామ్య నిర్ణయం పైన యేపాటి ఆధారపడి ఉందో వారు చెప్పిన మాటలు ఆంధ్ర దేశాన్ని మోసగించలేవు. తమను తాము మంచిని చేసుకోవడం మాత్రమేనని మనవిచేయదలచాను. ఎందుకంటే యీ రోజు వారి పరిపాలన యొక్క మనగడ దేనిపైన ఆధారపడి ఉంది అంటే 144 సెక్షను పైన, పోలీసు బీభత్సం, అరెస్టులు, లాటీ చార్జీలపైన కాంగ్రెసు పార్టీ నాయకులు భూస్వాములు జరిపే బందిపోటు దొమ్మీలపైన దౌర్జన్యాలపైన, అక్రిత పక్షపాతముపైన, బంధు పక్షపాతంపైన మాత్రమే వారి పరిపాలన ఆధారబడి ఉంది. వెనుకటి విజయరాజు తన మాకలతో ఒకవైపు గ్రామాలను కొల్లగొడుతూ ఉంటే మరొకవైపు జమిందారులు గుంపులచేత గ్రామాలను చిత్తడిచేశారు. అలాగే యీవాడు కాంగ్రెసు ప్రభుత్వ రాజ్యాంగబద్ధమని చెప్పుకుంటున్నా కాంగ్రెసు ప్రభుత్వం పోలీసు అక్రమానికి ఆసేకచోట్ల పోలీసు రాజ్యానికి గురిచేసి వందలకొలది వ్యవసాయకార్మికులను రైతు కూలీలను అరెస్టుచేసి బీభత్సం చేసి కాంగ్రెసు నాయకులు భూస్వాములు గుంపులు గ్రామాలను ధగ్ధంచేస్తున్నారు. అరాచకం, బందిపోటు తనాన్ని చెలరేగేటట్లు చేస్తున్నారు. ఉదాహరణకు కొన్ని మాత్రమే యీ సందర్భంలో మనవిచేయదలచుకొన్నాను. ఇల్లందు తాలూకా చేకులపల్లి గ్రామంలో పి. సి. సభ్యుడు కాంగ్రెసు నాయకుడు లక్కినేని వెంకటేశ్వరరావు గారు ఆగస్టు 27 నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు 36 గుంటలు 400 మందికి తన ఆయకట్టు యుంచేత చేకులపల్లి అనే గ్రామాన్ని స్వాధీనంలో ఉంచుకొన్నారు. ఈ గ్రామంలో దాదాపు మూడు నాలుగు వేల నగదు, 25 పుట్ల జొన్నలు, 30 పుట్ల

చెసలు, లక్షల విలువ చేసే ఆస్థిని కొల్లగొట్టారు. గ్రామాన్ని బీభత్సం చేశారు. 12 మంది స్త్రీలను చెరిచారు. ఆ మాటవేను చెప్పకుండా ఉంటే, యెంత సిగ్గు చేటయిన అవమానకరమైన, బాధకరమైన ఘటనయినాసరే చెప్పకుండా ఉంటే ఆంధ్రదేశానికి అన్యాయం చేసినవాడను అవుతాను. 12 మంది స్త్రీలను చెరిచారు. అందులో ఒక స్త్రీ భాంలెంతయి ప్రక్కన పడుకుని ఉండగా 5 గురిని స్వయముగా అక్కడ ఉన్న కాంగ్రెసు నాయకులు చెరిపించారు. ఈ మాటచెప్పడానికి సిగ్గు పడుతున్నాను. అయినా ఆంధ్రదేశపు నీతి నియమాల నిమిత్తం, ప్రజా సామ్యం నిమిత్తం చెప్పక తప్పడం లేదు. యెందుకోసం యీ దౌర్జన్యం జరిగినది? ఈ గ్రామం తిరుగుబాటు చేసినదా? లేక పోలీసు చట్టాన్ని ప్రభుత్వ చట్టాన్ని ఉల్లంఘించినదా? లేదు. కేవలం కొంతమంది లంబాడీలు అక్కడ తరతరాలనుంచి భూముల మధ్య ఉంటూ రాకట్టుకట్టుకొని ఖబ్జాదారులుగా ఉన్నంతమాత్రాన ఆ భూమి తమకు కావాలని ట్టుపట్టి. యిప్పటికి దాదాపు లక్షరూపాయలు విలువచేసే భూమిని వెంకటేశ్వరరావుగారు 48 వేలకు కొట్టేసి మిగిలిన లంబాడీల భూమిని కొట్టి వేయడానికి యీ బ్రహ్మాండమైన దుర్మార్గం, జరిగింది. వారు చేసినటువంటి ఒత్తిడిలకు లొంగక నిలబడినందుకు మాత్రమే యీ బందిపోటుతనం, 36 గంటలు యీ గ్రామంపైన యిటీవలనే ఆగస్టు 27 నుంచి 29 తారీఖువరకు జరిగిన ఘటన. దానిని కాదనగలరా? నల్లగొండ జిల్లాలో ముకుంగాపురం అనే గ్రామంలో 32 గొర్రెలను కొక్కిరేని గ్రామస్థులైన కాంగ్రెసు నాయకుల ఆధ్వర్యాన 32 గొర్రెలను 2 వేల విలువగలవాటిపై దాడి చేసి యెత్తుకుపోయారు. ఉప్పలమట్టయ్యఅనేవాడు. ఇంత దుర్మార్గంగా నగ్నంగా ప్రవర్తించి యెత్తుకుపోయిన లారీ పట్టుబడినది. డ్రయివరు పట్టుబడ్డాడు. ఆ గొర్రెలను హైదరాబాదు మార్కెట్టుకు తీసుకు వచ్చిన రికార్డు ఉంది. యెక్కడ కొనినారో ఆ దుకాణంలో రికార్డు దొరికింది. నెలరోజులక్రితం కన్నంలో పట్టుబడిన గజదొంగలను వదిలేసినది యీ ప్రభుత్వం. యీ నాటికి అతడా పత్తాలేదు. సర్కిలినస్పక్టరును అడిగితే చేతులు వెనుకవేస్తాడు. నాచేతిలో లేదు, యస్పీ చేతులో ఉంది అంటాడు. యస్పీ పోయి అడిగితే జరిగిందా లేదా అంటే జరిగింది అంటారు. యేమిటి సంగతని అడిగితే సి. ఐ. డి. వారికి అప్పచెప్పారని చెబుతారు. ఈ మాదిరిగా నాటకం ఆడుతున్నారు. అదీ యీ నాడు వారు చేస్తున్నటువంటిది. అలాగే మరొక ఘటన చెబుతాను. నెల్లూరు జిల్లాలో చామరమడుగు వ్యవసాయకార్మిక పోరాటంకాదు, తిరుగు బాటు కాదు. వ్యవసాయకార్మికులు ఆరు శేర్లు కూలీ కోరారు. డిప్యూటీ కలెక్టరు జోక్యం చేసుకొని 2 రూపాయలు 25 పైసలు నిత్యము యివ్వాలని తీర్పు యిచ్చారు. చాలమంది ఆ తీర్పు న్యాయం అని ఆమలుజరుపుతామని అన్నారు. కాంగ్రెసు భూస్వాములు సుతరామూ అంగీకరించకుండా పోలీసులను పిలిపించి గ్రామాన్ని భీభత్సానికి గురిచేశారు. ఇవ్వటికి 150 మందిని అరెస్టు చేశారు. పోలీసులు లాటీ చార్జీ చేశారు. వ్యవసాయకార్మికులు 6 శేర్లు కూలికోరినందుకు పోలీసులు దిగి గ్రామాన్ని సావా భీభత్సమునకు గురిచేసి గ్రామాన్ని చిత్తడిచేశారు. వరంగల్లు జిల్లా ఉప్పలపల్లి అనే గ్రామం సంగతి చూడండి, నిందితులైనవారు

చాలమంది జైలులో ఉన్నారు. కొంత మంది కమ్యూనిస్టు అనుయాయులు న్నారు. ఇది అవకాశం తీసుకొని ప్రతీకారం చేయడానికి కాంగ్రెసువారు 20 యిండ్లను నేలమట్టం చేశారు. నేలమట్టం జరిగించాలేదా? పిల్లలతో కళకళ లాడవలసిన యిండ్లు స్మశానవాటికగా ఉన్నటువంటి ఆ దృశ్యం ప్రత్యక్షంగా చూసినవారు యెవరైనా కాదనగలరా? ఈ నాడు సవాలుచేస్తున్నాను. యెవరివల్ల యిళ్లు కొల్లగొట్టబడ్డాయి. అక్కడ సర్పంచి కాంగ్రెసునాయకులు ఆయలయ్య అనే అతను, చింతకింది వీరమల్లు అనే అతను వీరివల్ల వీరి న్యాయ కత్వాన అ యిళ్లు కొల్లగొట్టబడ్డాయి. ఆలాగే మరొక ఘటన ఉంది. హత్యలు జరిగాయి. యెన్నికలకాలంలో హత్యలు చేసినవారిని 7 మాసాలయినప్పటికి పట్టుకొనలేదు. కేవలం ప్రతిపక్షం అక్కడికి వెళ్లినారని నల్లగొండ జిల్లాలోను గుంటూరుజిల్లాలోను, వరంగల్లుజిల్లాలోను. కేవలం యెన్నికలవోటు హక్కును ఖూనీ చేయడానికి ఆరుగురిని హత్య చేశారు. యెన్నికలతో సంబంధం లేదని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పుకుంటే చెప్పవచ్చు, కాని హత్యలతో రక్తసిక్తమయిన దృశ్యాలతో గెలిచారు. ఆ హత్యలు చేసినటువంటి పెద్దపెద్ద హంతకులను 7 మాసాల తరువాత కూడా అరెస్టుచేయలేదు. హత్యచేసిన హంతకులు కాంగ్రెసు నాయకుల యిండ్లలో దాగుకొని ఉన్నారు. సాక్ష్యము చెప్పమంటే స్పీకరుగారు అనుమతిస్తే చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను. ఎవరి ఇంటిలో దాగివున్నారో చెప్పడానికి సిద్ధముగా వున్నాను. మంత్రిగారి అనుయాయుల ఇంటిలో దాగివున్నారు. వారిని వదలివేస్తారు. హంతకులు, గజదొంగలు ఈ విధంగా వదిలివేయబడ్డ తరువాత న్యాయముగా పరిపాలన చేస్తున్నామని బ్రహ్మానందరెడ్డిగారు చెబితే దోపిడీ విధానము మీద సెక్షను 144 cur. P. C. పైన ఆధారపడివుందనేది ప్రజానీకము చూడకుండా పోదు. సెక్షను 144 అసెంబ్లీ ఆవరణ చుట్టూ వున్న సంగతి తెలియకుండాపోదు. ప్రజాస్వామ్య నిర్ణయము మీద ఆధారపడి వున్న బ్రహ్మానందరెడ్డిగారు నుహోళీకు, ప్రదర్శనానికి వచ్చే జనమును చూసి ఎందుకు బెదురుతున్నారు. ప్రజల బలము వున్న బ్రహ్మానందరెడ్డిగారు అసెంబ్లీ చుట్టూ సెక్షను 144 cur. P. C. ఎందుకు పెట్టవలసివచ్చింది. వారి ప్రభుత్వము సుస్థిరమవుతుందని బ్రహ్మానందరెడ్డిగారు ఒకమాట చెప్పవచ్చు. నిజానికి ఆ మాట చెబుతున్నారు అంటే ఆ రహస్యం ఆంధ్రదేశము గమనించకుండాపోదు. వీరి చోటులోకి నీరు వచ్చినవి, ఏ బ్రహ్మాస్త్రమైనా, ఏ బస్మాసురుని అస్త్రమైనా వీరి నెత్తిమీదకు రావచ్చుననే సందేహముతో చాలమంది మరొక చోటు కోసం ఎదురుచూస్తున్న సంగతి ఎవరు కాదనగలరు. ఇది ఎవరికి తెలియనిది. ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారు కాబినెట్ కల్పించుకొని నేను బాగానే వున్నాను అని చెప్పకపోతే ఆ గాంభీర్యము వెనుక ఏమివున్నదో వారి చోటులోకి నీరు వచ్చిన సంగతి జనానికి తెలియను. వీరి యొక్క పరిపాలన కలుషితమైనదని చెప్పే ప్రతిపక్షాల శాతవలు కొట్టివేయవచ్చు. ఎక్కడికి వెళ్ళినప్పటికి వారి పక్షమువారే ఈ పరిపాలన కలుషితమైనదని, బంధు పక్షపాతముతో కూడుకొని వుందని, అశ్రిత పక్షపాతముతో కూడుకొని వుందని వారి పార్టీవారే కలవిస్తున్నారు.

మొత్తము భారతదేశములో బెంగాలులోని కాంగ్రెసు ప్రభుత్వాన్ని బంగాళాఖాతములోకి త్రోసివేస్తూ కేరళ కాంగ్రెసు ప్రభుత్వము హిందూమహాసముద్రములోకి, అటు హిమాలయ పర్వతాలలోకి హర్యానా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రజల చేత త్రోసివేయబడిన సందర్భములో ఈ ప్రవాహములో కాస్త అటు ఇటు తమ ప్రభుత్వము కూడ కదిలేసరికి ముఖ్యమంత్రి రెడ్డిగారు వదో బుకాయించడానికి ప్రయత్నము చేస్తున్నారు. 80, 40 ఓట్లు మెజారిటీతో, అనేక అక్రమాలతో, కుల తత్వాలతో, మతోన్మాదముతో, డబ్బుతో, లంచాలతో గెలిచిన ఈ కాంగ్రెసుప్రభుత్వము, సెక్షను 144 sec. P. C. పైన ఆధారపడిన ఈ ప్రభుత్వము ప్రజాస్వామిక పరిపాలన చేస్తున్నది అనుకోంటే అది పొరపాటు అని మనవి చేస్తున్నాను.

కంట్రోల్ని ఏర్పాటు చేశారు. దానిని అమలు జరపడానికి ప్రజల చొరవ తీసుకోంటే ప్రభుత్వ సహకారము వుంటుందా అని ఒక గౌరవ సభ్యుడు అడిగితే వీలో శీఘ్రముగా ఆలోచించాలని రెవెన్యూ మినిష్టరుగారు అంటారు. Black-market ను వారి అధికారులు ఆపలేనప్పుడు ప్రజలు చొరవ తీసుకొని ఒక ఊళ్ళో ఈ blackmarket ను ఆపినందుకు ఆ ప్రజలపైన దొమ్మి కేసులు పెట్టారు. అది అక్రమమని, కేవలం రాజకీయ కక్షలతో కూడుకొని వున్నవని కోర్టు కోట్టివేసిన సందర్భాలు దాచివేయలేరని మనవి చేస్తున్నాను. ప్రతి జిల్లాలో 15, 16 వందలు కార్యకర్తలు వుండడము, సెక్షను 144 గ్రామాలలో, పట్టణాలలో, శాసనసభ చుట్టూ వ్యాపించివుండడం ఇది పీరి పరిపాలన జరుగుతున్న విధానము అని మనవి చేస్తున్నాను. పోలీసుల చ్వారా, వారి పార్టీ అనుయాయుల చ్వారా సాగుతున్న ఈ రాజ్యపాలన నుంచి గద్దె దిగాలని ప్రజలు కోరుతున్నారు. ఆ జనవాక్యమును పాటించడము నాగరికత అయిన లక్షణము. వారు దానిని ఖాతరుచేయకుండా ప్రతిపక్షాల ప్రదర్శనకు అవకాశము ఇవ్వకుండా చేస్తే ప్రజలే తీర్పు చెపుతారు. అంతకంటే నేను చెప్పే విషయము ఏమీలేదు.

(శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా! ప్రతిపక్షాల నాయకులు ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానము వీళాకాణాలవల్ల వచ్చినదో మనముమూలముగా పరిశీలించవలసివుంది. వీరైన ఒక ప్రభుత్వము మీద అవిశ్వాస తీర్మానమును తీసుకొనిరావడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు వుండి తీరాలి. కాని ప్రతిపక్ష నాయకులు వల్లించిన ఉపన్యాసములో ఇదమిత్థమని తిరిగి రాబడుతున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వము మీద అవిశ్వాస తీర్మానమును తీసుకొనిరావడానికి ప్రధాన కారణమని చెప్పడం సంభవించినది. ప్రభుత్వాల తొలుక్క మనుగడ ప్రధానము అనుకొనే అభిప్రాయము ప్రతిపక్షాలకు వున్నదా లేదా అనే సందేహము కలుగుతున్నది. వీళాతులో పరిశీలనము సుస్థిరముగా జరగాలి ప్రజాస్వామ్యయుతముగా వుండాలి. ప్రజాప్రతినిధుల చేత పరిపాలించబడాలి. ప్రజాప్రతినిధులు ప్రజల తగ్గర వున్న శక్తిని కొంత ఊతగా తీసుకొని ప్రజలకు కావలసిన సర్వసౌకర్యాలు చేకూర్చాలని ఏ మూల విధానమైతే వున్నదో ఆ మూల విధానానికి సరిపడినంత మేరకు ఆ ప్రభుత్వానికి ఆర్థిక వనరులు చేకూర్చుకోవలసిన ధర్మము వున్నదా లేదా

ఆనేది అర్థము చేసుకొన్నప్పుడు కేవలము వదో వన్ను విధించబోతున్నారు కాబట్టి ఈ ప్రభుత్వము మీద అవిశ్వాసము ప్రకటించడం ఎంతవరకు సమంజసమేది జాగ్రత్తగా ఆలోచించాలని కోరుచున్నాను. సుప్రీమ్‌కోర్టు కొట్టివేసినది కాబట్టి మరల ఈ శిస్తు వేయడానికి వీలులేదనే వాదన కేవడం జరిగింది. మన రాజ్యాంగములో ఏ కోర్టు కూడ ప్రజాస్వామ్యయుతముగా ఏర్పడిన ప్రభుత్వము పన్నులు విధించే హక్కు లేదని చెప్పివుండలేదని నాకు తెలిసిన ఇంగిత జ్ఞానాన్ని బట్టి అర్థము చేసుకొంటున్నాను. కొట్టివేయబడిన చట్టములో శిస్తు విధానముతో కొన్ని వ్యాఖ్యానాలున్నవని, కాబట్టి అది చెల్లదేరదని ఇమ్మది తప్ప ప్రభుత్వానికి పన్ను వేసే అధికారము లేదని చెప్పలేదు. ఈ దేశములో న్యాయస్థానాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడింది. న్యాయస్థానాల తీర్పును అనుసరించి అవసరమైన సవరణలు చేసుకొని. సవరణతో మేరకు పన్నులు వసూలు చేసుకొని ప్రజలకు సౌకర్యాలు కల్పుగజేసే అవకాశము వుంది. ఎక్కడ వ్యాఖ్యానాలున్నవని సుప్రీమ్‌కోర్టు చెప్పినదో వాటిని తగ్గించి పూర్వమునుంచివస్తున్న పన్నులు వసూలు చేసుకొంటూ ప్రభుత్వమును నడిపే స్థితిని, మనుగడను కల్పించినదానిని పునరుద్ధరించడానికి వీలుకొన్న దేతప్ప అంతకంటె ఏమీలేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు తీసుకుని వస్తున్న బిల్లులో కొన్ని మినహాయింపులున్నవి. ఆ మినహాయింపులను ప్రతిపక్ష సభ్యులు గమనించినట్లుగా కన్పించడములేదు. అనగా భూమిశిస్తు వేయడానికి వీలులేదని లచ్చన్నగారు చెప్పినట్లుగా కన్పిస్తున్నది. ప్రతిపక్షములోని మరొక సభ్యులు మాట్లాడుతూ "మేము సెలక్టు కమిటీలో ఏవోకొన్ని సూచనలు చేశాము. 5 కోట్లు ఆదాయము రావడానికి మార్గాలు సూచించాము. దానిని సక్రమముగా ప్రభుత్వము ఆలోచించలేదని రాజేశ్వరరావుగారుకొంటాను చెప్పారు. సెలక్టు కమిటీలో చెప్పినది ఏదో స్పష్టముగా వివరించకపోయినప్పటికి. అంతకు పూర్వము భూమి శిస్తు విధానముమీద తెవెన్యూ మినిష్టరుగారుచేసిన స్టేటు మెంటుపైన వివరణ సందర్భములో వారు ఆదాయమునుబట్టి భూమిశిస్తును విధించటానికి అభ్యంతరంలేదని వ్యక్తము చేయడము జరిగింది. రాష్ట్రములో వున్న భూమి వివరాలను సేకరించినట్లయితే ఏ రాతము మేరకు 5 ఎకరాలలోపు వారు వున్నారు. ఏ మేరకు 10 ఎకరాల లోపువారున్నారు. ఏ మేరకు10-30 ఎకరాల మధ్యవారున్నారు. ధనవంతులు అనుకొనేవాడు ఏ రాతములోవున్నాడు అని పరిశీలిస్తే వారి ఆదాయాన్నిబట్టి పన్ను వేయాలని అనుకొన్నప్పుడు ధనిక వర్గముగావున్న కొద్దిశాతంపైన పన్నులువేసి వారి దగ్గరనుంచి వచ్చిన రాబడితో ఈ ప్రభుత్వాన్ని నడపగల మా మిత్రులకు అవసరమైన సౌకర్యాలు ఇవ్వగలమా అనేది జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయము భూమి శిస్తు బిల్లుమీదజరిగిన చర్చలలో అనేక అంశాలు బహిర్గతం కాగలవు. మరి వివరాలు తెలుసుకోవలసిన అవసరము వుంది. ఎవరైతే పన్నులు ఎక్కువతేవని అంటారో వారివెనుక ప్రజలు ఎక్కువగా వుంటారనే అభిప్రాయాన్ని పురస్కరించుకొని. వారిని అనగా తీసుకుని ఈ ప్రభుత్వాన్ని నడిపించే దానికంటె ప్రజాజనముతో వున్న తక్కిన మిత్రులకు ఏ రకముగా ప్రభుత్వమును నడిపించాలని వుంటుంది.

సాంఘిక న్యాయమును కలుగచేయవలసి వుంటుంది అనేది ప్రాతిపదిక తీసుకొన్న ట్లయితే ప్రభుత్వము చేస్తున్నది ఏ మాత్రము అన్యాయముకాదని స్పష్టముచేయ దలచుకొన్నాను కాబట్టి కేవలం ఆ విధానముమీద మాత్రము ప్రభుత్వంయొక్క అసమర్థత వుందని, దానిపై అవిశ్వాసం పెట్టాలని చెప్పడం ఏమాత్రం మంచిది కాదని మనవిచేస్తున్నాను. కొంచము తీవ్రంగా ఆలోచించవలసిన విషయము— ఈ నాడు కాంగ్రెసు ప్రభుత్వం కావచ్చు- రేపు మరొక ప్రభుత్వం కావచ్చు- ఏ ప్రభుత్వము అయినా ప్రజలను సేవించడానికి, అభివృద్ధి కాంక్షించడానికి యీ దేశంలోవున్న సాంఘిక అసమానతలను క్రమక్రమంగా తొలగించడానికి ప్రభుత్వా నికి తగిన మద్దతు యివ్వవలసిన అవసరం వుందా లేదా అనేదే ప్రమాణముగా తీసుకోవాలి. అయితే దానికి ఎవరి దగ్గరనుండి ఎటువంటి శక్తి రాబట్టవలసి వుందనేది ఆలోచించాలి. 1980 నాటి లెక్కలు తీసుకుంటే బస్తా రు. 2-50 లు వుండేది— ఆనాడు రెండున్నర రూపాయలు, పది రూపాయలుకూడా శిస్తు చెల్లించినట్లు పెద్దలు చెబుతున్నారు. రు. 5/— లు బస్తా ధాన్యం వున్నప్పుడు కూడా రు. 10/— లు శిస్తు చెల్లించిన ఘటనలు వున్నాయి. ఆ రకంగా తీసుకుంటే ఆనాడు రైతు తనకు పండిన పంటలో ఒక్కొక్కసారి నాలుగు బస్తాలు పూర్తిగా వెచ్చించవలసి వచ్చేది. కాని ఆ పరిస్థితులు యీనాడు లేవని గమనించాలి. ఈనాడు ఒక బస్తా సీలింగు రేటు రు. 32/— లు కన్పిస్తున్నది— ఇవ్వాళ మనము యిచ్చే పన్నుకూడా— 62 లో చెల్లదనుకున్న తీర్పు ప్రకారం చూచినట్లయితే— రు. 30/- రు. 35/- ల మధ్య వుంటుంది. రైతుల క్షేమము కోరే మనము, రైతులకు అదనపు హక్కులు కావాలని, రైతుల పరిస్థితిని అభి వృద్ధి చేయాలని, భూమిలోవున్న జలాన్ని పైకితీసుకరావడానికి ప్రభుత్వం ప్రయ త్నం చేయాలని చెప్పవచ్చు- ఎరువుల కర్మాగారాలను స్థాపించి అదనంగా ఎరు వులను సప్లయి చేయమని అడుగవచ్చు- సకాలంలో నాట్లు వేయడానికి శక్తిలేని రైతులకు long terms loans యిచ్చి వారి శక్తికి దోహదం యిచ్చి దేశాభివృద్ధి సాధించడానికి ప్రయత్నం చేయమని అడుగవచ్చు- ఈ అనేక రకాల సౌకర్యాలు రైతులకు కల్పించాలని చెప్పడంలో కాంగ్రెస్ సభ్యులు ఎవరికి తీసిపోలేదు— రైతు వెన్నెముక అని అతనికి అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పడంలో కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులకు ఏ మాత్రం తీసిపోరు- అదనపు సౌకర్యాలు ఎక్కడనుండి వస్తాయి? ఈ నాడు ప్రతి విషయములోకూడా ప్రజల మనస్తత్వం ప్రభుత్వం మీద ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భములో కరాచీ కాంగ్రెస్ తీర్మానాన్ని గురించి ప్రస్తావించడం జరిగింది. కరాచీ కాంగ్రెస్ తీర్మానములో భూమి శిస్తు అక్కర లేదనే వాదనలు ఒక వేళ ఆనాటి పరిస్థితుల కనుగుణ్యమైనవే అయినప్పటికి, కరాచీ కాంగ్రెస్ తీర్మానములో యింకా అనేక సంఘటనలు—దేశములో వున్న అసమానత్వాన్ని తొలగించడానికి సాంఘిక న్యాయాన్ని కలుగజేయడానికి అనేక పద్ధతులు అవలంభించబడ్డాయి. ఈ సందర్భములో కాంగ్రెస్ విధానాలను, ప్రతిపక్ష సభ్యులు, వరుస క్రమములో మూచి యీ సంఘములో ఏ ఏ వర్గాలు ఏ రకంగా అభివృద్ధిలోకి రావడానికి ప్రభుత్వము దోహదం చేయవలసి వుంటుందో అనే ఒక మూల విధానాన్ని

పరిశీలించాలి. మొదట రైతు వర్గాన్ని తీసుకుంటాము. ఈ 18 సంవత్సరాల కాంగ్రెస్ హయాంలో రైతులకు సౌకర్యాలు కలిగాయా లేవా అనేది ఆలోచించుకుంటే—చేయవలసినది చాలా వున్నప్పటికి—కలిగాయని చెప్పడానికి ఏ మాత్రం సందేహించవలసిన అవసరం లేదు. ధాన్యం మార్కెట్టులోకి వెళ్లినప్పుడు, కొంతమంది exploiters స్వలాభం కొరకు ప్రయత్నం చేస్తున్న సందర్భాలలో ధాన్యం ధర పడిపోతున్నప్పుడు, యీ ప్రభుత్వం ధాన్యం ధరను నిలబెట్టి రైతు స్తోమతను పెంచడానికి ప్రయత్నం చేసింది. అలాగే చెఱుకు ధర పడిపోయి, నష్టము వస్తుందేమోనని ఇక చెఱుకు వండించే పరిస్థితులు లేవని భయపడుతున్న సందర్భములో నిన్నగాక మొన్న రాష్ట్ర ప్రభుత్వము అయితేనేమి కేంద్ర ప్రభుత్వమైతేనేమి చెఱుకు ధరను ఎక్కువ చేసి రైతులకు దోహదం యిచ్చింది. అలాగే long term loans యిస్తున్నారు. short term loans యిస్తున్నారు. ఇంకా అనేక రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టుల విషయం తీసుకోండి—నాగార్జున సాగర్ ప్రాజెక్టు మన కళ్ల ఎదుట కనబడుతున్న ప్రధానమైన విషయము. దానిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆదుర్ద పడుతున్నదో, ఎంత ఆందోళన పడుతున్నదో, కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ని రకాల అర్థిస్తున్నదో తమకు తెలియనటువంటి విషయం కాదు. ఇవన్నీ చూచినప్పుడు బాగా అభివృద్ధి ఔనా కాదా అనేది ఆలోచించ వలసి వుంటుంది. అట్టడుగున వున్నటువంటి హరిజనుల విషయము తీసుకుందాము. హరిజనులకు Scholarships యివ్వడంలోనేమి, Grants యివ్వడంలోనేమి, ఇండ్ల స్థలాలు సేకరించడంలోనేమి, వారికి కాలనీలు ఏర్పాటు చేయడంలోనేమి మనకు, Table మీద పెట్టిన ఒక పత్రం రుజువుగా కన్పిస్తున్నది. ఇంకా కొన్ని జిల్లాలలో యీ సౌకర్యాలు కలుగ లేదని గౌరవ సభ్యులు వ్యక్తము చేసిన అభిప్రాయాలు న్యాయమైనవే. ఇంకా అదనంగా Services యివ్వవలసిన అవసరం వుంది. అదే విధంగా గిరిజనులకు Co-operative Societies ఏర్పాటు చేసి, వృత్తులు కల్పించి, అడవులలో వ్యవసాయం సాగు చేయడానికి జరిపిన ప్రయత్నాలు వున్నాయి. వారికి పాఠశాలలు పెట్టి విద్య చెబుతున్న సందర్భాలు వున్నాయి. ఈ 18 సంవత్సరాల చరిత్రలో మన విద్యా విధానము చూసుకున్నట్లయితే ఒక రకంగా ఉచ్ఛస్థాయిలోకి వచ్చినట్లు కన్పిస్తుంది. మనకు ఎన్నో High Schools వున్నాయి. దాదాపు 80 వేల చిల్లర ప్రాథమిక పాఠశాలలున్నాయి. ప్రాథమిక పాఠశాల లేదనే గ్రామం మనకు కన్పించదు. అయితే దానికి standard వుందా లేదా అనేది చూచుకున్నప్పుడు ఏదైనా తక్కువగా వుంటే—దానిని వుంజుకోవడానికి ప్రయత్నం చేయాలి—మనకు అయిదు ప్రాథమిక సోపానాలు కన్పిస్తున్నాయి. ఒకటి, తినడానికి తిండి అందుకోసం దేశములో వున్న పాడు పడిన, బీడు పడిన బంజరు భూములను పెద్ద scale లో—అవసరమైన మేరకు రైతుకు ప్రోత్సాహం యిచ్చి ప్రాజెక్టులు కట్టి, పాఠశాల జలాన్ని వైకి తీసుకరావడానికి ప్రయత్నించి, లక్షలాది కోట్లాది ఎకరాలను సాగులోకి తీసుకువచ్చి ఆహార కొరతను తీర్చడం. రెండవ పద్ధతి, ఏమంటే దేశము యొక్క పరిపాలనా వ్యవస్థ ఏ రకంగా వుండాలనేది మనము

ఆలోచించినప్పుడు సహకార వ్యవస్థ మీద ఆధారపడినాము. Marketing అనండి, వేకరణ అనండి, తదితర వాటిని సహకార సంఘాలపరం చేసి, దేశములో వున్నటువంటి మానవ శక్తికి ఒక రకమైన వైపుణ్యం కల్పించి, క్రమశిక్షణ యిచ్చి, వారిలో వున్న talent ను యీ పరిపాలనలోకి దింపాలనే ఉద్దేశముతో సహకార వ్యవస్థను ఏర్పరచుకున్నాము — అదేవిధంగా పంచాయతీరాజ్ వ్యవస్థ — సమితులలో దుర్వినియోగం అవుతుందని లేక మరోచోట ఏమైన జరుగుతుందని చెప్పినప్పుడు-పరిపాలనలో దుర్వినియోగం జరుగుతూవుంటే చూసుకోడానికే గదా మనలను ప్రజాప్రతినిధులుగా పంపించింది. ఎక్కడైనా ఏమైన లోటువుంటే చెప్పవయ్యా, ఆలోటును బర్తీ చేయడానికి ప్రయత్నం చేయండయ్యా అనే పంపించారు కదా. ప్రభుత్వం ఎప్పుడూకూడా నత్యంగా నడువవలసిన అవసరం వుంది. సుపరిపాలన సాగించవలసిన అవసర ముంది. అయితే అనేక దౌర్బల్యాలవల్ల సంఘములో వున్నటువంటి కల్మషాలవల్ల, అనేక రకాల వ్యక్తిస్వార్థాలవల్ల, ప్రభుత్వములో ఏదైన కల్మషం, ప్రభుత్వ అధికారులలో కల్మషం లేక పరిపాలనా వ్యవహారాలలో కల్మషం పెరిగినట్లయితే దానిని సరిదిద్దడానికే గదా మన శాసన సభ్యులను ఎన్నుకున్నది. జిల్లా పరిషత్తులు, సమితులు ఎన్నో వున్నాయి. ఏవైన లోటుపాట్లు వుంటే—లేవని చెప్పము—వున్నాయి లోపాలు—ఈ లోపాలు తీర్చడానికి ఏకైక మార్గం ఏది అనుకున్నామంటే ప్రజలు ప్రజాప్రతినిధులను పంపిస్తే, వారి శక్తి మేరకు ఆయా పరిమితులలో పరిపాలనలో వుండే సమస్యలను పరిష్కరించడానికి, సక్రమంగా ప్రజలకు అందుబాటులలో వుండే పరిస్థితులను కల్పించడానికి గదా ఈ ఏర్పాట్లు అన్ని జరిగాయి. వికేంద్రీకరణ సిద్ధాంతం తప్పు అని మీరు అనడంలేదు. మీరు మంచిదే అంటున్నారు. ప్రభుత్వాన్ని యింకా పెంచు service చేయమంటున్నారు. దానికి ఆర్థిక వనరులు చూపించడానికి ప్రయత్నం చేయడం లేదు. ఈ నాడు భూమి శిస్తును ఏ source నుండి తీసుకరావాలని చెబుతున్నారు, బహుశః అది ఉపన్యాసములో చెప్పకపోయినా ఆఖరుకు కల్లు అంగళ్లు పెట్టి దానినుండి రాబట్టాలని చెబుతున్నట్లు కన్పిస్తున్నది. ఆదాయాన్ని బట్టి పన్ను వేస్తే, an income రావడానికి source రైతు వర్గాలకు లేదని మనవిచేస్తున్నాను. పై పెచ్చు యింకొకటి వుంది. రైతులకు ఒక హామీ వుండాలి. ఈ భూమి వాది. దీనిమీద నా తండ్రి నేద్యం చేశాడు. నేను నేద్యం చేస్తున్నాను. నా తరువాత నా కుమారుడు నేద్యం చేస్తాడు. ఈ భూమి నాది అనిపించు కోడానికి records లో స్థానం ఉండాలని కోరుతున్నాము. ఆ స్థానం నిలబెట్ట వలసిన అవసరం ప్రజాస్వామ్యాలమీద వుంది. ఈ శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు ఉద్రేకాలను రెచ్చగొట్టడం నేను చూశాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారి సమాధానాలు విన్నాము. మన అందరికి తెలిసిన విషయము. ముఖ్యమంత్రిగారు అతి ఉద్రేకమైన పరిస్థితులలో కూడా సౌమ్యంగా సమాధానం చెప్పి, విషయానికి సూటిగా సమాధానం చెప్పి, నెమ్మదిగా సమాధానం చెప్పి, శాంతపరిచి, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను క్రమక్రమంగా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్న రథసారథిగా మన ఆంధ్ర ప్రదేశ్ కు అదృష్టవశాత్తు లభించిన వరదేవత

అని చెప్పడానికి జంకడం లేదు. మూల కారణాలలో కొన్ని వ్యత్యాసాలున్నప్పటికి పరిపాలనలో లోటుపాట్లు వున్నప్పటికి, పరిపాలనలో ఏ ఏ అంగాలు వుండాలో, ఆయా అంగాలను ఏర్పాటుచేసి, తప్పులు జరిగితే సరిదిద్దడానికి ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటుచేసిన యీ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ, యీ అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపక్షాలు సహనముతో ఆలోచించి దానిని కోరారాదని చెబుతూ సెలవు తీసుకుంటాను. జై హింద్.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా ! ఈ రోజున ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ నా ఉద్దేశాలను మనవిచేస్తాను. కాలేజి చదువు ముగించుకొని కొద్ది సంవత్సరాల క్రితమే రాజకీయాలలో ప్రవేశించాను. నా అనుభవములో తెలుసుకున్న విషయాలనుబట్టి చెప్పదలచుకున్న దేమంటే, దేశములోవున్న పరిపాలన చూస్తే చాల బాధగా వుంది. అటువంటి పరిస్థితులలో యీ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించబట్టే రాజకీయాలలోకి రావడం జరిగింది. ఈ నాడు ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానముపై సంతకం చేయడమే ఆ ఉద్దేశము. ఈ నాడు దేశములో ఏ పార్టీ పరిపాలిస్తున్నదనేది కాదు మనము చూడవలసినది. ఏ సిద్ధాంతాలపై పరిపాలన జరుగుతుందనేది కాదు. ప్రతివారు మంచి పరిపాలన కావాలని కోరుకుంటారు. అన్ని రకాల సుఖాలనుభవించడానికి సరైన వంథా వుండాలని ప్రజలు కోరుతున్నారు. ఏ సిద్ధాంతాలు అయినా కానివ్వండి. ఈ సిద్ధాంతాల మీద నమ్మకం పోయింది. ఎందుచేతనంటే కాంగ్రెస్ వారు చెప్పారు మేము Socialistic pattern of Society తెస్తాము. బీదసాదలు లేకుండా చేస్తాము, దేశాన్ని సామ్యవాదంవైపు తీసుకపోతామని చెప్పారు—కాని 20 సంవత్సరాల ఆ కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశములో వర్గ తారతమ్యం, కులతత్వం, నిరుద్యోగం మొదలైనవి రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఈ 20 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనవల్ల, దేశములో ఏ ఒక్కవర్గం సంతృప్తి పడలేదు. పైగా నిస్సాహాయతతో బ్రతుకుతున్నారు. రేపు ఏమి అవుతుందో ఎట్లా గడపాలి అనే నిస్పృహతో బ్రతుకుతున్నారు. తెల్లవారితే తింటానికి తిండిఉందని, ఉండడానికిఇల్లు వుందనిధీమాతోగాని ధైర్యంతోగాని ప్రజలులేరనిమనవిచేస్తున్నాను. 20సంవత్సరాల తర్వాత ఈకాంగ్రెస్ పరిపాలనలో పురోభివృద్ధి యిట్లాఉందని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్‌నభ్యులుచెప్పవచ్చు అభివృద్ధి జరగలేదాఅని కొన్ని ప్రాజెక్టులు. Schools కట్టవచ్చు, పట్టణాలలో గృహాలు కట్టవచ్చు దెశములో ప్రజలనైతిక విలువఎంత పెరిగింది? దేశములో సాంఘిక పురోభివృద్ధి జరిగిందా అనేది చూచుకోవాలిగాని ఎక్కడోరెండు ప్రాజుక్టులు కట్టితే; రెండు Schools కట్టితే, Buildings కట్టితే దేశముయొక్క అభివృద్ధి కాదని మనవి చేస్తున్నాను-ఒకటి చూడండి. అమెరికా గొప్పదేశమని ఎందుకు అంటున్నారు? అక్కడి ప్రజలలో ఎక్కువభాగం సుఖ జీవనం గడుపుతున్నారు. అదేవిధంగా రష్యాకూడా; మన దేశంలో కూడా ధనవంతులు లేకపోలేదు—గొప్పవారులేక పోలేదు-కాని మనదేశాన్ని యీనాడు Backward Country అని ఎందుకు అంటున్నారంటే-బాధపడేజనం ఎక్కువగా వున్నారు. తిండిలేనివారినంఖ్య, నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా వుంది. మన దేశాన్ని పేదదేశమంటున్నారు. Cars లో వెళ్లేవారు, సుఖంగా బ్రతికేవారు

కొద్దిమంది లేకపోలేదు. దానివల్ల దేశము పురోభివృద్ధికి చెందింది అనగలమా? అనలేముకాబట్టి ఈనాడు ఒక దేశం యొక్కగాని, ఒక రాష్ట్రం యొక్కగాని పురోభివృద్ధి చూచినట్లయితే-కేవలం ప్రజలు సుఖంగా బ్రతుకుతున్నారా! లేదా? వారి సుఖజీవితానికి ఎన్ని అవకాశాలు కల్పిస్తున్నామా, లేదా ఆన్నది చూడాలి గాని, రాష్ట్ర పురోభివృద్ధికిగాని ఏదో ఒక వ్యక్తికి ఈ ఉపకారం జరగలేదా? ఫలానా ఆయన కొడుకు ఈనాడు పెద్ద post లో ఉన్నడా లేదా? ఫలానాఆయన అబ్బాయి I.C.S. Officer అయినా ఉంటే, అవన్నీ initials అవుతాయిగాని, దేశపురోభివృద్ధికి గాని తీర్మానంకాదని మనవిచేస్తున్నాను. ఈనాడు గ్రామాల్లో చూచినట్లయితే నా చిన్నతనంలో ఒక పెద్ద ఇల్లు కట్టుకొన్నాం అనాడు గ్రామప్రజలంతా ఒక బండి తడకొక మనిషినీ పంపి, ఆ ఇల్లు కట్టేంతవరకుకూడా శంఖీభావంగా సహకారం చేయడానికి ముందుకు వచ్చారు. కాని ఈనాడు పల్లెటూరిలో వాతావరణం ఏమిటంటే-భార్యమీద భర్తకు నమ్మకంలేదు. తండ్రి మీద కొడుకుకు నమ్మకంలేదు. అన్నగారిమీద తమ్మునికి నమ్మకంలేదు. అవిధంగా సంఘం కలుషితం అయిపోయి, అనేకరకాల వైషమ్యాలకు ఈనాడు తీర్మాణంగా ఉంది. కులతత్వాలకు తీర్మాణం అవుతోందిగాని, ఈనాడు గ్రామాల్లో ఎక్కడ మంచికి స్థానంలేదని మనవిచేస్తున్నాను. దీనికికారణం ఎవరంటే-సాధ్యమైనంత వరకు ఎవరైతే దేశాన్ని పరిపాలిస్తున్నారో వారే బాధ్యత వహించక తప్పదని మనవిచేస్తున్నాను. అంతేగాకుండా ఈనాడు మనదేశంలోగాని, రాష్ట్రంలోగాని మనసంఘంయొక్క చెడును తీర్మాణం ఏమిటంటే, పునాది లేని ఈపంచాయితి రాజ్ వ్యవస్థ తర్వాత Prohibition Bill అనేది రెండు, సంఘాన్ని కలుషితం చేయడానికి ఇవి రెండూ స్థంబాలుగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఎందు చేత నంటే పంచాయితీరాజ్ అనేది ఏసద్దుద్దేశ్యంతో పెట్టాలో, దానిని నూటికి నూరు పాళు వ్యతిరేకంగా, అన్యాయంగా జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈనాడు ఒక M. L. A. ఉన్నాడంటే, ఆయన శాసన సభకు వెళ్లి తన రాష్ట్రం యొక్కగాని, తన Constituency యొక్క మంచిచెడ్డల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుక వచ్చాడా లేదా అనేది ప్రజలు చూడటం లేదు. ఈనాడు ప్రజలు ఏమి చూస్తున్నారు అంటే ఫలానా Teacher ని ఫలానా నాడు Transfer చేశాడు కాబట్టి ఆ M. L. A. ఆ Transfer ని cancel చేయలేదు. కాబట్టి, అతను అనర్హుడు, అతను సభ్యుడిగా ఉండడానికి వీలుకేదనేది ఒక basement గా తీసుకొంటున్నారు గాని, ఆ M. L. A. ఏమి చేస్తున్నాడు, నియోజకవర్గంలోని సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నడా? లేదా? అనేది తీసుకోవటం లేదంటే కారణం—పంచాయితీ రాజ్ యొక్క ప్రతి ఫలం అని మనవి చేస్తున్నాను.

అదే విధంగా పంచాయితీ రాజ్‌లో వికేంద్రీకరణ పేరు పెట్టుకొని గ్రామ పెత్తందార్లుగా, గ్రామాన్ని పాలించడాన్కి ప్రయత్నిస్తున్నారు గాని, గ్రామాల్లో మాత్రం ఎక్కడా ఐక్యత కన్పించటం లేదు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నా గ్రామంలో పంచాయితీ బోర్డు వచ్చిన తర్వాత ఎవరు President గా ఉన్నారో, మరల ఆయన చచ్చిపోయే, వరకు మరల ఎన్నికలు

జరుగలేదు. ఈ పంచాయితీ రాజ్ పుణ్యమా అంటూ, మొన్న ఎన్నికలలో పోటీ చేశాను. నాకు వ్యతిరేకంగా తీవ్రమైన పోటీ జరిగింది. ఈ పంచాయితీ రాజ్ పుణ్యమా అంటూ, పదవీ వ్యామోహం, పదవీ దాహం మాత్రమే వచ్చాయని మరొక రకంగా మనవి చేస్తున్నాను. Society ఈనాడు ఇట్లా కలుషితం కావడానికి కారణం పంచాయితీ రాజ్ అని మనవి చేస్తున్నాను. ఈనాడు మా జిల్లాలో 2 కుటుంబాలు 5 పంచాతీలను పరిపాలిస్తున్నాయి. 3 M. L. A. సీట్లు వారు సంపాదించారు జిల్లా పరిషత్తును పరిపాలించారు. ఒకే కుటుంబం ఈనాడు మా జిల్లాలో రాజకీయాలు చేతిలో పెట్టుకొని పరిపాలించిన సంగతి, ప్రభుత్వానికి తెలుసు, మన కాంగ్రెస్ నాయకులుకు కూడా తెలుసునని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పంచాయితీ రాజ్ వచ్చిన తర్వాత ఈ దేశ పరిపాలన, రాష్ట్ర పరిపాలన, జిల్లా పరిపాలన కొద్ది మంది చేతుల్లోకి కేంద్రీకరించబడిందిగాని, వికేంద్రీకరణ మాత్రం ఎక్కడా జరగటంలేదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

Prohibition బిల్లు వల్ల ప్రతి Department, ప్రతి శాఖ కూడా. ఈనాడు కలుషితం కావడానికి కారణం ఏమిటంటే దీనివల్లనే అని మనవి చేస్తున్నాను. ఏ Prohibition Constable కు case దొరకలేదని, ఎవరో ఒకరి మీద లేనిపోని case బనాయించటం, అతనిని Police Station కు అప్పగించటం, అతను Court కి వెళ్లటం, దానిపైన influence చేసి ఏ M. L. A. నో పట్టుకోవటం—ఈ విధంగా prohibition వల్ల, ఈ సంఘం అనేక రకాలుగా పాడైపోవటం జరిగిందని చెబుతున్నాను. గాంధిగారి సిద్ధాంతం ప్రకారం త్యాగడానికి వీలు లేదని అంటే, త్యాగమని ఎవ్వరూ చెప్పటం లేదు. త్యాగకపోవటం మంచిదే, అమలు పరిచితే రాష్ట్రం అంతటా అమలు పర్చండి. ప్రజల్లో ఈనాడు ఒక దురభిప్రాయం ఉంది. ప్రభుత్వానికి లాభం ఉండటంవల్లనే ఈ prohibition తీయటంలేదని—ఉందని నేను అనటంలేదు. కాబట్టి ఇవన్నీ పోవాలంటే. Prohibition పెట్టితే, రాష్ట్రం మొత్తం మీద పెట్టండి, తీసివేస్తే రాష్ట్రం మొత్తం మీద తీసివేయండని మనవి చేస్తున్నాను. పంచాయితీ రాజ్, మద్య నిషేధ చట్టాలు గ్రామవాతావరణాన్ని, రాష్ట్ర వాతావరణాన్ని పూర్తిగా నాశనం చేసి కలుషితం చేస్తున్నాయని మనవి చేస్తున్నాను.

విద్యా విధానం చూచినట్లయితే—వారంతా ఈ చదువు ఎందుకు చదువుకున్నాం ఈ చదువు మన దేశానికి గాని, రాష్ట్రానికి గాని ఏమి అయినా ఉపయోగపడుతుందా అని ఆలోచిస్తే ఏమీ ఉపయోగంలేదని మనవి చేస్తున్నాను. ఈనాడు B. A., M. A. లు చదివిన తర్వాత రోడ్ల మీద పడి ఉద్యోగాల కోసం తిరగవలసివస్తోంది. ముందు వచ్చే వాళ్ల సంగతి దేవుడెరుగు—ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వాళ్లను ఉద్యోగాలు పోయి వీధులవెంట పడి బాధపడవలసి వస్తోందంటే—ఇది ఎవరి లోపంవల్ల జరుగతోందని ప్రశ్నిస్తున్నాను ఈ నిరుద్యోగ సమస్య పోవాలంటే—సరి అయిన విద్యా విధానం ఉండాలి. సంవత్సరానికి ఒక విద్యా విధానం—నిరుడు P. U. C. పెట్టారు. ఇప్పుడు P. U. C. cancel చేస్తాం అంటున్నారు. ఒకసారి 3 years Degree Course అన్నారు. మరల

2 years Degree Course అంటున్నారు. M. A. చదువు ఇప్పుడు పని చేయదు అంటున్నారు. అట్లాగే ఒక మంత్రి వస్తే ఒక Policy—ఇంకో మంత్రి వస్తే మరొక policy వస్తోంది. క్రిందటి Cabinet లో ఒక Minister గారు 3rd class నుంచి ఇంగ్లీషు పెట్టాలని అన్నారు. All India Policy లో ఇంగ్లీషు తీసి వేయాలని చెబుతూ ఉంటే 3rd class నుంచి ఇంగ్లీషు పెట్టాలని ఒక మంత్రిగారు చెబుతున్నారు. ఎవరి ఇష్టానుసారంగా వారు పథకాలు వెస్తున్నారేగాని, దేశ పురోభివృద్ధి ఆలోచించి, రాష్ట్ర పురోభివృద్ధి ఆలోచించి పరిపాలనం చేయటం లేదని మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా ఇంకో చిన్న విషయం అధ్యక్షా! ఈనాడు డబ్బు ఎక్కువగా పోవడానికి కారణం—ఈ Contractors. ఈ Contractors దేశాన్ని దోచుకోవటంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారు. Engineering Pass అయి, ఉద్యోగాలు చేస్తూ కూడా, ఉద్యోగానికి Resign చేసి, Contract చేస్తున్న వాళ్లని అనేక మందిని ఎరుగుదును. అదే విధంగా ఉద్యోగం చేస్తూ కూడా, Contract side business గా పెట్టుకొని చేస్తున్న Engineers ఎంతో మంది ఉన్నారు. ఈ విధంగా మన రాష్ట్రం పాడైపోవడానికి ఇవన్నీ ముఖ్య కారణాలని చెబుతూ, వీటన్నింటికి వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ—ఈ అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

(The House then adjourned for Lunch till Four of the Clock)
The House reassembled after Lunch at Four of the Clock
(Mr. Deputy Speaker in the Chair)

MOTION

re: NO-CONFIDENCE IN THE COUNCIL OF MINISTERS.

శ్రీ టి. పురుషోత్తమరావు:— అధ్యక్షా, నేను ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టడానికి కారణం, ముఖ్యంగా ప్రభుత్వము చేయుచున్న శాసనాలవల్ల అయితే నేమి, ప్రభుత్వము అను నిత్యమూ అవలంబిస్తున్న కార్యక్రమాలవల్ల అయితే నేమి, విధానాలవల్ల అయితేనేమి, ప్రజలకు ఏ విధంగా వ్యతిరేకంగా చేస్తూ ప్రభుత్వ యంత్రంగాన్ని పూర్తిగా వారి స్వార్థం కొరకు ఉపయోగించుకొంటున్నారు అనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడానికి దాన్ని గురించి వివరంగా చెప్పడానికిగాను ముఖ్యంగా ఇది తీసుకురావడం జరిగింది. పోయిన general elections ముందు ప్రభుత్వము ఏమి చెప్పింది, ఏ కార్యక్రమాలను, ఏ manifesto ను ప్రజల ముందు చెప్పారు. Election అయిన తరువాత కేవలం 4 నెలల తరువాత వారి యొక్క నిజస్వరూపాన్ని ప్రజలముందు పెట్టి ఏవిధంగా వారు ఆలోచిస్తూన్నారు అనే విషయాన్ని గమనించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. Election ముందు భూమిశిస్తు తీసివేస్తామని కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌నాడార్ కూడా statement ఇచ్చారు. అంతేకాదు, ఇతర నాయకులు, elections లో నిలుచుకొన్నటువంటి candidates దగ్గర నుంచి, క్రింది నుంచి పైవరకు కూడా అదే విధంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా భూమిశిస్తు విషయం ఎన్నికలు తరువాత ఆలోచించి తప్పకుండా దీన్ని గురించి పైకి తీసుకు

నష్టం లేకుండా చేస్తామని అన్నారు. ఇక ఎన్నికలలో నిలబడిన candidates అయితే అసలు భూమిశిస్తు ఉండనే ఉండదనివారు హామీఇచ్చిన మాట ఇప్పుడు తలచుకొంటె, ఇప్పుడు వాళ్ళు తమ నియోజక వర్గములలోకి పోలేని పరిస్థితులలో ఉన్నారనే విషయం కూడా మనవిచేస్తున్నాను. ఇటువంటి సందర్భంలో, ముఖ్యంగా ఈ ప్రభుత్వము తీసుకువచ్చే ప్రతి శాసనము, ప్రతి ఆచరణ, ఈ విధంగా ప్రజలకు వ్యతిరేకంగా, ఏ మాత్రం జాతీయమైనటువంటి విధానం కూడా లేకుండా చేయడం వలన వాళ్ళు ఏ విధంగా ఇకముందు నడుస్తారు అనేది ప్రభుత్వ పరిపాలనలో ఉన్నవాళ్ళు ఒకసారి గుర్తించుకొని ఆలోచించుకోవాలి. అయితే భూమిశిస్తు విషయాన్ని తీసుకొన్నప్పుడు, మనకు ప్రజాస్వామ్యం వచ్చి 20 సంవత్సరాలు అయిన కూడా, ఈ నాటి వరకూ మనకు ఈ భూమిశిస్తు విషయంలో ఒక నిర్దుష్టమైన విధానం, మొత్తం దేశంలో ఒక జాతీయమైన విధానం లేకుండా ఉన్నది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాలుగా ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఒక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంకొక ప్రభుత్వము చేసుకొంటూ భూమిశిస్తు అనేది ఒక ముఖ్యమైనటువంటి జాతీయమైనటువంటి సమస్య అయినప్పటికీ, ఇది అవసర సమస్యతో ముడిపెట్టబడినటువంటి సమస్య అయినప్పటికినీ, దీనిని వారు ఆలోచించకుండా, ఇష్టం వచ్చినట్లు కేవలం arbitrary గా, పెద్ద మనష్యులుగా కూర్చొని మా ఇష్టం వచ్చిన విధానాన్ని అవలంబిస్తామని చెప్పడం ఇది ఏ మాత్రం శాస్త్రీయమైన పద్ధతికాదు, ఇది అక్రమమైన విధానం, అన్యాయమైన విధానం. దీనిని ఇప్పటికైనా వాళ్లు ఆలోచించకుండా ఉన్నందు వలన మేమందరము ఈ తీవ్రమైనటువంటి అసమ్మతిని చెప్పుతున్నాము. యీ సందర్భంలో elections కు పూర్వము, కాంగ్రెసు ప్రభుత్వాన్ని గెలిపించడం కోసం అప్పుడూ ఇప్పుడూ ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు అధికారాన్ని ఏ విధంగా వినియోగించినారు అనే విషయాన్ని ఒకసారి చూడండి. వారు జిల్లా అధికారుల నుంచి రాష్ట్ర level లో ఉన్నటువంటి పెద్ద అధికారుల వరకు, విభిన్నమైన Departments నుంచి, Engineering, P. W. D., Excise, Forest, Commercial Taxes మొదలైన Departments ద్వారా ఎన్నో వేల రూపాయలు వసూలు చేశారు.....దానికి వారి పార్టీ ఫండు అనో. Chief Minister's Fund అనో పేరుపెట్టి, అధికారులకు అందులో quotas ఇచ్చి ఆ విధంగా ఎన్నికలలో గెలవడానికోరకు జమచేసినటువంటి విధానం అందరికి తెలిసినటువంటిదే. ఆ విధంగా వసూలు చేసిన డబ్బును ఆ అధికార్లు ఎంత వాళ్లకు ముట్టచెప్పారో, తాము ఎంత మింగిలించు కొన్నారో చెప్పలేము.

Smt. Sarojini Pulla Reddy :— I do not know whether there is any Chief Minister's Fund. Is there any fund like that ?

Mr. Deputy Speaker :— So far as I know there is the Prime Minister's Fund.

Sri P. Subbaiah :— In the last general election, there was the Chief Minister's Election Fund.

(శ్రీ) టి. పురుషోత్తమరావు :— అది Chief Minister గారి Election Fund అయితే నేమి, మరొక పేరుతో అయితేనేమి, direct గా contractors ను

పిలిపించి ఇది Chief Minister గారి Election ఫండా లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఫండా అని అడిగినటువంటి ఉదాహరణలు ఉన్నాయని నివేదిస్తున్నాను. వాటన్నింటిని తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా అధికారులు మంత్రులకు, ప్రభుత్వములో ఉన్నటువంటి పెద్దలకు సహాయంచేయడంవల్ల, వారు పని చేయకపోయిన, వారికి ఏ విధంగా లాభము అవుతుందో దాన్ని గురించి మచ్చుకు ఒక ఉదాహరణం చెప్పుతాను. G. A. నరసింహం, Additional Secretary P. W. D. వారికి పూర్తి terms అయిపోయినప్పటికి కూడా ఆయనకు మూడు సంవత్సరాలు additional extension of time ఇచ్చారు. మరి ఇదివరకు ఏ అధికారికి కూడా 3 సంవత్సరాలు extension ఇవ్వలేదు. అటు వంటిది వారికి ఇవ్వడమే కాకుండా వారికి scale కూడా ఎక్కువ చేశారు. దీని ఆంతర్యం ఏమిటి? ఆయన మీకు ఎంత ముట్టచెప్పాడు. ఆయన మీకు ఎంత వరకు Elections లో అవసరం వచ్చాడు? అతనిని ఏ విధంగా ఉపయోగించుకొన్నారు? అందరికి తెలిసినటువంటి ఈ విషయాన్ని మీరు కాదంటారా? ఏ విధంగా కాదంటారని నేను అడుగుతున్నాను.

Sri V. B. Raju :— I would like to bring to the notice of the Chair that the hon. Member is making an allegation against senior Officer who is not here to defend himself. I do not think it will be correct to drag the offices's name here and make an allegation on the floor of the House without levelling any particular charges against him and informing the Government.

Mr. Deputy Speaker :— It is better to avoid names and allegations దానిని గురించి పేర్లు చెప్పకుండా, general గా చెప్పవచ్చు కదా!

(శ్రీ) టి. పురుషోత్తమరావు :— నాకు ఆ అధికారి మీద వ్యక్తిగతంగా ఏదో ఉన్నదనిగాని లేక యితర కారణాలవల్ల గాని నేను అతని పేరు చెప్పాలని చెప్పడంలేదు. విషయం కోసం చెప్పుతున్నాను. నేను కావలసివస్తే వ్రాత పూర్వకంగా ఆ allegations అన్నీ వ్రాసి ఇస్తాను. దానిమీద enquairy చేసుకోవచ్చు.

Sri V. B. Raju :— My submission is that the Member has no right to drag names and make allegations on the floor of the House.

Sri K. Brahmananda Reddy :— Instead of my friend taking this trouble, it is better to ignore such things. I want to say on the floor of the House that he is one of the most capable Officers.

(శ్రీ) టి. పురుషోత్తమరావు :— మా యొక్క అభిప్రాయాలు చెప్పాము సరే, మీరు ignore చేసే చేయండి లేకపోతే మా మాటలలో ఉన్న వాస్తవాన్ని గమనించండి. మీకు ఏ విధంగా న్యాయమనితోస్తే ఆ విధంగా చేయండి. ముఖ్యంగా 1, 2 మీకు నచ్చినటువంటి మాటలలో వాస్తవము ఉన్నదని మీకు తోస్తే దానిని ఆచరించి అవలంబిస్తే సంతోషించే వాళ్లలో నేను ఒకడిని అని మనవిచేస్తున్నాను. నేను కొన్ని ప్రభుత్వము interfere అయిన ఉదాంతాలను

మనవిచేస్తాను అను నిత్యము ప్రభుత్వము పరిపాలనలో ఏ విధంగా interfere అయి దేని వలన ఏ విధంగా ప్రజా ఇబ్బందులకు గురికావలసి వస్తుందో పరిపాలన ఎంత క్లిష్టతరము అవుతుందో, దాన్ని గురించి కొన్ని విషయాలు మాత్రం మనవిచేస్తున్నాను. దాని వలన ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు ఏ విధంగా నష్టం వస్తున్నది అనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో ఫారెస్టు డిపార్టుమెంటులో జరిగిన సంఘటన చెబుతాను. గూడెం ఏరియా ఎర్రగుంట వగ్గర అడ్డతీగెల రేంజిలోవల షుమారు 800 ఎకరాలు free of cost పెద్ద కంట్రాక్టరుకు యిచ్చారు—టింబర్—800 ఎకరాలలో కర్ర యిచ్చారు. Free గా యివ్వడానికి కారణం ఏమిటి? ఆ జంగిల్ క్లియర్ చేసిన తరువాత ఆ భూమి అక్కడవున్న వీర రైతాంగానికి assignment చేస్తామని చెప్పారు. వీర రైతాంగానికి యిస్తే సంతోషమే. కాని 800 ఎకరాలలో free of cost షుమారు పదిలక్షల రూపాయల కర్ర ఉచితంగా యివ్వడం న్యాయమా? ప్రభుత్వానికి ఎంత నష్టమో గమనించాలని కోరుతున్నాను. అదేవిధంగా మహాదేవపురంలో స్కూలు విషయం చూస్తే క్లాసులకోసం హైకోర్టుకుపోయి డైరెక్షన్ తీసుకురావడం శోచనీయం. ఇటు వంటి విషయాల్లోకూడ హైకోర్టుకు వెళ్ళవలసి వస్తోందంటే ప్రభుత్వంలో ఏవిధంగా జరుగుతోందో ఆలోచించండని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఈ మంత్రివర్గంపైన యీ అసెంబ్లీకి విశ్వాసం లేదని చెబితే అది సత్యదూరం కాదు. అతకరాల నిజమైన విషయం. మంత్రివర్గంలో ఉండే మంత్రుల చరిత్రను కొద్దిగా తీసుకుంటే అసలు వారు మంత్రిపదవులకు అర్హులా అనే సందేహం రాకమానదు. వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారున్నారు. ఇంతకుముందు వారు ఖాదీబోర్డు చైర్మన్‌గా ఉండినారు. దాదాపు 10 లక్షల రూపాయలు ఖాదీబోర్డులో గల్లంతు అయినవి—దానిపైన P. A. C. రిమార్క్సు పాస్‌చేస్తే enquiry కూడ చేయకుండ బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో వ్యవసాయశాఖ మంత్రిగా వారికి రెండవ స్థానం యిచ్చారు. (2) పబ్లిక్ ఇన్‌ఫర్‌మేషన్ మంత్రివర్యులు కె. లక్ష్మణ్ బాపూజీగారి విషయం గురించి — అందరికి తెలిసినవిషయమే. దాదాపు స్పిన్నింగ్ మిల్సు వ్యవహారంలో 8 లక్షలు గల్లంతు అయి చార్జెస్, కౌంటర్ చార్జెస్—అన్నీ జరిగినటువంటి సందర్భంలో వారు ఇక్కడ మంత్రులు. (3) జె వి. నరసింగరావుగారు: ఆయన ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉండి favouritism చేశాడని, అదంగా గల్లంతు అయి—అక్కడ favouritism, corruption విలయతాండవం జరిగినటువంటి సందర్భంలో ఆయనకు యిక్కడ మంత్రిస్థానం. (నవ్వు) ఈ విధంగా ఒక్కొక్క మంత్రిని తీసుకుంటే వారి చరిత్ర ఏవిధంగా ఉన్నది అంటే అసలు వారిని ఏమాత్రం మంత్రివర్గంలోకి తీసుకొనుటకు వీలులేని పరిస్థితి. మా జిల్లా మంత్రివర్యులు విజయభాస్కరరెడ్డిగారు కో ఆపరేటివ్ మిల్సులో చాల పెద్ద గందరగోళం జరిగిందని ఆయనపైన పెద్ద బోగట్టా. అట్లాంటివారికి మంత్రివర్గంలో పెట్టారు. గత ఎలెక్షన్సు ఎన్నికయి 48%

ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించే యీ ప్రతిపక్షాలకు అటువంటి మంత్రులతో కూడిన యీ మంత్రివర్గంమీద ఎలాంటి విశ్వాసం ఉంటుంది? Series of charges ఉన్నాయి. ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించాలని కాదు. వా స్తవం తెలుసుకోవడం మంచిది. కర్నూలులో పూలకల్లులో అక్కడ backward classes వారు గృహ వసతికిగాను ఇళ్ళ స్థలాలు యివ్వమని 58 నుంచి అర్జీలు పెట్టుకొని 10 వేలు డిపాజిటు చేస్తే ఆ స్థలం వారికి దక్కకుండా పోతోంది ఎవరి వల్ల? ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికికూడ తెచ్చాము వారు తలకాయ ఊపారేకాని చర్య తీసుకోలేదు. ఆ బీదలకు నివేశ స్థలాలు రాకుండా చేసినది ఎవరు అంటే—ఇక్కడవుండే సహకారమంత్రి దానికి వ్యతిరేకిస్తున్నారు. వారి గొప్ప మనుషులకు మేలుచేయడానికి పూలకల్లులో బీదప్రజలకు గృహవసతి రాకుండా చేస్తున్నారు. ఈ విషయంలో గ్వాన్ గారుకూడ పోయి చూసి వారికి యివ్వాలని రికమెండ్ చేశారు. If I remember right గౌ. రాఘవులుగారు కూడ అక్కడకు పోయివచ్చారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, బ్రహ్మానందరెడ్డిగారువచ్చి అచ్చన్నగారితో మాట్లాడుతున్నారు. అది కాంగ్రెసు పార్టీవారు చూసి—మన Leader, Floor cross చేసినట్లున్నారు, మనపని ఏమిటని ఆలోచిస్తున్నారండి. (నవ్వులు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— అయితే యిది withdraw చేస్తారా?

(శ్రీ) వి. బి. రాజు:— వారికి ఆ అనుమానం ఎందుకు? వారిద్దరూ రహస్యంగా వీరో చేయబోతున్నారని ఎందుకు అనుకోకూడదు? (నవ్వు)

(శ్రీ) పి. సుబ్బయ్య:— ఇంకొక విషయం—హనుమాన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు డబ్బు గల్లంతుచేస్తే అది ప్రూవ్ అయితే దానిపైన మంత్రివర్గం పై యివ్వడం, దానిపైన హైకోర్టువారు గతమాసం 19న డిస్పోజ్ చేయమని చెబితే చేయకుండా మంత్రివర్యులు కాలయాపన చేయడం—ఇది సహకార మంత్రిగారికి తగునా? ఇట్టువంటి మంత్రివర్గంమీద ఎట్లా confidence ఉంటుంది? ఈ విశ్వాసంపోయే ఘట్టాలుకావా? వారి సోదరుడు ధోన్ సమితికి అధ్యక్షుడు. [illegible] తెలుసుమాకు ఫానీలు అరిగాయి, అయనపాత్ర ఉందని బహిరంగంగా చెప్పుకొంటున్నాము. F. I. R. లో ఉండే పేర్లు గల్లంతు అయ్యాయి. ఇక యీ మంత్రివర్గంలో ఫారెస్టు మంత్రివర్యుల గురించి చెప్పాలి: అదిలాబాద్, విజయనగరం, కరీంనగర్ యిట్లాంటిచోట్ల 50 లక్షల రూపాయలు విలువచేసే భూములు పట్టేదార్లకు యిప్పించారు. అవి అక్కడ ఉండే బీదలకు tribals కు యిస్తే సంతోషిస్తాము. అట్లాకాకుండా పట్టేవార్లు—దానిలో మాకు హక్కు ఉన్నదని అర్జీలు పెట్టుకుంటే అవి పోయిన ముఖ్యమంత్రులు యిద్దరూ negative చేస్తే వీరు అనుకూలం చేశారని వింటున్నాను. అది శోచనీయమైన విషయం దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— కాస్త ఆధారం సంగతి చెప్పండి. ఇప్పుడు చెప్పకపోయినా చీటీయిస్తే తరువాత information తెప్పించుకొంటాను.

Sri P. Subbaiah:— I am ready to furnish, Sir, I am speaking with facts and figures, and not vague allegations. ఇక్కడ హైదరాబాదులో హుస్సేన్‌సాగర్ పోలీస్‌స్టేషన్, పార్కు, బ్రహ్మాన ఏరు ఉన్నది—అక్కడ 10 ఎకరాలు—పర్మిషన్ ఎవరికి యిచ్చారు? చెన్నారెడ్డిగారి కుమారుడు రవీంద్రరెడ్డిగారికేకదా! కాదంటారా? అదేవిధంగా వికర్ పర్మిట్స్ ఉన్నవి. అవి ఇదివరకు ఉన్న పర్మిట్‌దార్లకు యిస్తే సంతోషించేవారు—వారు పూర్వంనుంచీ ఉన్నవారు కాబట్టి. అట్లాంటి వారికి కాకుండ అప్పిరెడ్డిగారికి యివ్వడం, జి. యస్. రాజుగారికి వీరు డిస్టిలరీస్ లైసెన్సుకు పెట్టడం, మంజూరు చేయడం, యిది favouritism మా కాదా? పరిపాలనలో జరిగే వ్యవహారం యిదేనా?

Political sufferers అనేది చూస్తే—ఇదివరకు బంజరుభూములు చేసుకునే బీదవారి నోరుకొట్టి political sufferers పేర ఆభూములు కాజేశారు. ఆ పీడ పోయింది, కాలపరిమితి ముగిసింది—అనుకుంటే మళ్ళీ extend చేశారు—కారణం, తమ అనుయాయులను గుప్పెట్లో పెట్టుకొనుటకేనా లేక మంత్రివర్గానికి అపాయం వచ్చిందని ఏదైనా అపాయంలో ఉపాయం ఆలోచిస్తున్నారా—అవి చెప్పకతప్పదు.

నాగార్జునసాగర్ నీరు విడుదలలో యామినెస్టీ అంటే నాకు అర్థం కాలేదు. స్వతంత్రం వచ్చినరోజున, రిపబ్లిక్ డే నాడు యామినెస్టీ ఇస్తే సంతోషించేవాళ్లం. కాని నీళ్లు విడుదల చేస్తుంటే—ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న పేదరైతులకు బంజరు భూములు పంచండి, లేదా, అక్కడ వున్న రైతులకు ఎరువులు వగైరాలిచ్చి, అధికాహారోత్పత్తికి సహాయంచేసే పద్ధతులు మీరు అవలంబిస్తే సంతోషించే వారము. కాని 400 వందల మంది ఖైదీలను అక్కడ విడుదల చేశామని చెప్పటంలో అంతరార్థం ఏమిటో నాకు కనబడటంలేదు. నాకు వచ్చిన వార్త లనుబట్టి పల్నాడు తాలూకాలో, నర్సరావుపేట తాలూకాలో ముఖ్యమంత్రి గారికి సంబంధించినవారు ఖూనీ కేసులలో ఉండి 60 సం. లకు మించిన వృద్ధాప్యంలో ఉన్నవారు కొంతమంది ఉన్నారని, వాళ్లకు—ఇంకా ఆయా జిల్లాలలో ఉన్నవారికి అనుకూలంగా చేయటానికి యీ యామినెస్టీ వచ్చిపడిందా అపి అనిపిస్తున్నది. నీరు విడుదల చేసినపుడు యామినెస్టీలు ఇంకోరకంగా ఉండాలి. ఇట్లాంటి యామినెస్టీలు ఇవ్వటం అన్నది చాలా శోచనీయంగా ఉంది.

అనంతపురంలో తిమ్మారెడ్డిగారు సమితి ప్రెసిడెంట్. బ్రహ్మానందరెడ్డిగారి వర్గీయులు. అక్కడ మూడు మర్డర్స్ జరిగినవి. రెండు నెలలు అయినవి. అయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి ఆకల్ప్రిట్స్‌ను పట్టుకోవటం జరగలేదు. ఎఫ్. ఐ. ఆర్. లో ఉన్నటువంటివారు అమాంతంగా తెల్లవారేపరికి గల్లంతు అవుతున్నారు. అదేమిటో వారికి ఏదైనా మేజిక్ వెండ్ ఏదైనా ఉన్నదేమో

అర్థం కావటంలేదు. ప్రభుత్వం సమర్థవంతంగా క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ చేస్తామని చెప్పినపుడు ఎవరైనా తప్పుచేస్తే— ఖూనీలు జరిగితే—దానికి మనం మద్దతు ఇవ్వటం—మద్దతు నేరుగా కాకపోయినా తమ వర్గీయులద్వారా జరగటం అంటే అది ఏ మాత్రం సహించరాదని విషయమని నేను మనవిచేస్తున్నాను.

మా కర్నూలుకు చెందిన మంత్రివర్యులు విజయభాస్కర రెడ్డిగారు మంత్రి కాకపూర్వం వారు ఎం. ఎల్. ఏ. కాదు; ఎం. ఎల్. సి. కాదు. అయితే ఆయన ఎట్లా మంత్రి అయినాడంటే—ఇది ఒక మాటలో చెప్పాలంటే— of course, it is a hired assasin's award అని చెప్పక తప్పదు. ఎందుకంటె అక్కడ సంజీవయ్యగారిని హతం. ఇక్కడ కాంగ్రెస్ వర్గీయులందరిని హతం. వీరందరిని హతమార్చినాడు కాబట్టి, ఆయనకు తప్పకుండా యీ ఎవర్డ్ ఇవ్వక తప్పిందికాదు. అందువల్ల ఆ ఎవార్డ్ ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది,

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీకు ఏమైనా దక్కిందా ?

శ్రీ పి. సుబ్బయ్య :—నేను కాంగ్రెస్ వాడిని కాదు కదండీ—దక్కటానికి. నేను కమ్యూనిస్టు పార్టీవాడిని. నేను ఫైరింగు అపుడు ఛాలెంజ్ చేశాను. లూట్ చేసినారని మామీద కేస్ పెట్టారు. "జనరల్ ఎలక్షన్స్ వస్తున్నాయి; మీకు సమాధానం చెబుతారు" అన్నారు. నా నియోకవర్గంలో నేను ఇదివరకు కంటె ఎక్కువ మెజారిటీతో గెల్చాను. కందుల ఓబుల రెడ్డిగారిని—ఆయన ఎంత గొప్పవారని చెప్పుకున్నా—మార్కాపురంలో దాదాపు 4 వేలతో ఓడించటం జరిగింది. అదంతా మా గొప్పతనం అని చెప్పుకోవటంలేదు. ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు విసుగెత్తి ఇచ్చినటువంటి తీర్పేగాని అది మా గొప్ప విషయం కాదని చెబుతున్నాను.

సివిల్ సప్లయీస్—ప్రభుత్వం ఏదైనా—రైతులకు ఇచ్చేటటువంటి ధరలు దక్కితే చాలా సంతోషిస్తాము. కాని ప్రభుత్వ ఉద్దేశ్యం ఆ ధరలు మిల్లర్స్‌కు దక్కాలి. పంట పండేటప్పుడు—రైతులకు ఈ ధర యిస్తాము, ఈ గిట్టుబాటు ధర వుంటుంది అని చెప్పి, వారి దగ్గరనుండి ఆ ధరకు ధాన్యం తీసుకోవటం పిదపగానే— అదంతా అయిపోయిన తర్వాత పెంచటంవల్ల మిల్లర్స్‌కు, ప్రయివేట్ మర్చంట్స్‌కు లాభం. గోడవున్స్‌లో స్టాక్ చేసే ధాన్యానికి నాలుగైదు రూ.లు యిట్లా అప్పటికప్పుడు పెంచుకొనిరావటం అన్నది— యీ మిల్లర్స్‌కు, యీ మంత్రివర్గానికి ఏదైనా సంబంధం ఉన్నదా ? అనే అనుమానం కలుగుతున్నది.

శ్రీ వి. బి. రాజు:—ఈ గవర్నమెంటు ఏర్పాటు కాగానే, సెకండ్ క్రాప్ కాకపూర్వమే ఆ రేట్స్ 4 రు; 8 రు; ఎన్‌హాన్స్ చేసి చేయటం జరిగింది. మొన్న స్కీము ఇది బోనస్ స్కీము. మనమంతా తీసుకొన్నతర్వాత—కేరళకు కావాలని ప్రైమ్‌మినిస్టర్ గారు కోరిన తర్వాత—అది ఒకటిన్నర నెలలకోసం ఆ స్కీము పెట్టారు. అది ఎవరు ఇచ్చినా తీసుకొంటాము; మిల్లర్స్‌యే కాదు.

(శ్రీ ఎ. మాధవరావు :—నెల్లూరు జిల్లాలో యిస్తామంటే తీసుకోకుండా వున్నారు. నెల్లూరులో సప్లయి ఆఫీసర్‌ను అడగండి. నేను రిప్రజెంటేషన్ చేశానుకూడ.

(శ్రీ వి. బి. రాజు :— మీరు తీసుకురండి. రేపే మీరు నేను కలిసి మాట్లాడదాము.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రేపటిదాకా ఎందుకు ? ఇపుడు ఇప్పించండి తప్పకుండా తీసుకొంటాము.

(శ్రీ పి. సుబ్బయ్య :—మేము ఇదివరకు చెప్పాము. కె. సి. కెనాల్ క్రింద వందల లారీల ధాన్యం ఉంది. దానిని ఫుడ్-కార్పొరేషన్‌వారు కొనటంలేదు. కలెక్టరుగారికి చెబితే డబ్బులేదనే మిషతో కొనకుండా ఉన్నారని నేను ఇక్కడ ఒకటి రెండు పర్యాయాలు చెప్పటం జరిగింది. అక్కడ కొనకుండా ఉండటం మనకు తెలియందికాదు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— చీఫ్ మినిస్టర్‌గారు ఎక్కడైనా ధాన్యం యిస్తే తీసుకొంటాము అంటున్నారు. రాజోలబండక్రింద 25 వేల టన్నుల ధాన్యం ఇవాళ మీరు లారీలు తీసుకువస్తే తీసుకుపోయే హేండోవర్ చేసే బాధ్యత నేను తీసుకొంటాను. గవర్నమెంటు తీసుకొంటారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎస్ సర్. 25 వేల టన్నులు ఇవ్వండి ; 50 వేల టన్నులు ఇవ్వండి ; ఎంత అయితే అంత తీసుకొంటాము.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—25 వేల టన్నులు. వారు తీసుకోకుండా ఉన్నారు. కలెక్టర్ నాకు తెలియదు, తహశీల్‌దార్ నాకు తెలియదు అంటున్నారు. నెల రోజులనుండి బాధపడుతున్నారు.

(శ్రీ పి. సుబ్బయ్య :— ఫిషరీస్ కోఆపరేటివ్స్ ఉన్నవి. అవి చాలా ఉపయోగకరమైన వ్యవహారాలు. వాకు వెంకట్రామయ్యగారు యిపుడు ఎం. ఎల్. ఏ. గా లేరు. వారు ఇదివరకు ఎం. ఎల్. ఏ. యిపుడు మన విజయరామరాజుగారి నియోజకవర్గం అనుకోంటాను—నడిగూడ అనేచోట దాదాపు 10 సంవత్సరాలుగా ఫిషర్‌మెన్ మిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీల ద్వారా చేపలను పట్టుకొంటూంటే అక్కడవున్నకాపులకు (వారు ఫిషర్‌మెన్‌కాదు) పర్మిషన్ ఇవ్వటం, దానికి డైరక్టర్ ఆఫ్ ఫిషరీస్ మద్దతు ఇవ్వటం యిప్పటికీ ఆ వ్యవహారం జరుగుతున్నది. ఈ విషయం గత అసెంబ్లీలో వరకా సత్యనారాయణగారు ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. అది యిప్పటికీ అన్యాయంగా వుంది. అది పరిష్కారం జరగలేదు. కాంక్రీట్‌గా పదినావుంటే తీసుకురండి అంటారు; తీసుకువస్తే పరిష్కారం చేయరు. ఇట్లాంటి వ్యవహారాలు కోనసీమలో ఉన్నవి. ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీల విషయాలు యిట్లాంటివి ఎన్నో వున్నవి.

ఇటీవల లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ఎలక్షన్స్ జరిగినవి. ఈ ఎలక్షన్స్‌లో అదేమీ విచిత్రమోగాని, వాళ్ల గ్రూపుకు సంబంధించిన మనుష్యులకు మెజారిటీ లేకుండాపోతే ఆఫీసర్స్ లేకుండాపోతారు. నందికొట్కూరు లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ ఎలక్షన్స్ జరుగుతుంటే విజయభాస్కర రెడ్డిగారు కర్నూల్‌లో వుండి డిప్యూటీ రిజిస్ట్రార్‌ను అక్కడ లేకుండా చేయటం జరిగింది. వెంగళ రెడ్డిగారు కాంగ్రెస్‌కు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి తర్వాత ఓడిపోయారు అనుకోండి. అట్లాంటి ఆయనకు కర్నూలునుండి నందికొట్కూరుకు వది సింగిల్ ట్రిప్స్ ఎలక్షన్స్ అయిన తర్వాతనేకదా యిచ్చింది ? కాంగ్రెస్‌లో ఒక వర్గం పరిపాలన సుస్థిరంగా చేసుకొనటానికి ఏ ఏ పద్ధతులు అవలంబించాలో ఆ-నుండి-ఱ వరకు మీరు అవలంబిస్తున్నారు. నాకు పైత్యం లేదుగాని ఎన్నో విషయాలుచెప్పి రుజువు చేయటానికి సిద్ధంగా వున్నాను. గ్రామసీమలలో ఉన్న ప్రజానీకానికి వీరు చేస్తున్నటువంటి అక్రమాలు, అక్షితపక్షపాతం, కరప్షన్‌వల్ల అక్కడి ప్రజానీకానికి, వారిద్వారా వారి ప్రతినిధులైన మాకు యీ ప్రభుత్వంమీద అవిశ్వాసం ఏర్పడటంలో వింత ఏమీకాదు. ఆ అవిశ్వాసం యీ ప్రభుత్వం పడిపోయేంత వరకు ఉంటుందని నేను మనవిచేస్తూ సెలవు తీసుకొంటాను.

(శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, ఇవాళ పత్రికలలో చూశాను. ఈ నో కాన్‌ఫిడెన్స్‌మోషన్ గురించి మొట్టమొదటి పేజీలో పురిట్లోనే సంధి కొట్టింది అని పత్రికలలో వ్రాశారు. పురిట్లోనే సంది కొట్టటం ఏమిటా అని చాలా విచారించాను. కాని, పాపం-మనవాళ్లు ఎవరో కొంత మంది రాలేదు. అయినా రెండవరోజునకూడ యిది తీసుకువచ్చే సావకాశాలు వున్నవి. మొత్తంమీద యీ నో కాన్‌ఫిడెన్స్ అనే పురిట్లో బిడ్డనుమాత్రం చావకుండా వదలిపెట్టుమనిచెప్పి మళ్ళీ ఇవాళ తీసుకువచ్చారు. మొత్తం మీద వాడికి యీ శిక్షవు చస్తుందని తెలుసు. ఓడిపోతామని వారే అనుకొంటున్నారు. వారు చెప్పారు—మేము గెలుస్తామనికాదు ; అయినప్పటికీ ఇపుడు ప్రభుత్వంచేసే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఏమిటో యిక్కడ ఏకరువు పెట్టాలనే ఉద్దేశ్యంతో తీసుకువస్తున్నామని. మనం 10 వ తేదీన వచ్చాము. గత రెండుమూడు రోజులుగా లాబీలలో, న్యూ ఎం. ఎల్. ఏ. క్వార్టర్స్ సమావేశాలలో చెప్పుకొనేదేమిటంటే—అసలు వీరు చాలా బ్రహ్మాండమైన పట్టి కొట్టేశారు. ఆ పట్టి ఎట్లాగంటే—మాలోనే పొరపాటునో, గ్రహపాటులో ఒక వర్గంవారు యీ మధ్య యితర జిల్లాలకు పదో పర్యటనకు వెళ్లారు. మరి, వారి దగ్గరకు వీరు వెళ్లారు. వీరు వెడితే ఏమి చెప్పారో మాకు తెలియదు. మధ్యప్రదేశ్‌లోలాగా వారు వచ్చి, వీరితో కలుస్తామని చెప్పారో ఏమిటో తెలియదుగాని—మొత్తంమీద మధ్యప్రదేశ్‌లోలాగా బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వం కూడ పడిపోతుందని ; ఆ పడిపోయినపుడు — మంత్రివర్గంలో ఎవరెవరని, ముఖ్యమంత్రి ఎవరు అని వీళ్ళలో వీళ్లు—అపుడే ఆలూలేదు, చూలులేదు కొడుకు పేరు పద్మ అని పెట్టడమని దొమ్మలాట, గుద్దులాట ప్రారంభించారని లాబీలలో అనుకొంటున్నారు. నిజమేమో తెలియదు.

(శ్రీ జి. లచ్చన్న :— వారిదగ్గరకే మీరు వెళ్లారు అన్నారు, ఎప్పుడు? సాయంత్రమా, పగలా? తమరు అప్పుడు ఎక్కడ ఉన్నారో కొంచెం ఆ తేది ఆ స్థలం వివరాలతో చెపితే బాగా వుంటుంది. మేము ప్రకటించిననాడే ఈ dissendent group యొక్క ప్రమేయం లేకుండా ఈ no-confidence motion ప్రవేశ పెట్టదలచుకొన్నాము, పెడతాము అని చెప్పిన విషయం సభ్యులు గమనించ లేదు అనుకొంటాను. అదికూడ పరిశీలించమని ప్రార్థన.

(శ్రీ ఎం. వెంకటనారాయణ :— ఏది ఏమైనప్పటికి పత్రికలలో వచ్చిన వార్తలనాధారంగా, లాబీలలో old M. L. A. Quarters, new M. L. A. Quarters లలో వచ్చిన వార్తలనాధారంగా నేను చెపుతున్నాను తప్ప మీ మాదిరిగా బ్లాక్ మార్కెట్ అక్కడ, లంచగొండితనం ఇక్కడ అని చెప్పడం లేదు. మాలో పర్యటన చేసేటటువంటివారు, మీరు వెళ్ళకపోతే వారు ఎందుకు చెపుతారు. No-confidence అనే మాట మేము ఆమోదించడంలేదు, దానిని బలపరచ దలచుకోలేదు అని చెప్పారు. బహిరంగంగా మీరు అడగకపోతే ఆయాచితంగా ఈ విధంగా వారు ఏమైనా చెప్పారా? దానినిబట్టి ప్రజలు అనుకుంటున్నారు, నేను అనుకుంటున్నాను తప్పేమీ లేదు. ఏది ఏమైనప్పటికి కాంగ్రెసువాళ్ళు, వాళ్లలో వాళ్ళు దెబ్బలాడుకుంటున్నారు అని మధ్యలో మీరు వస్తేమాత్రం నల్లేరుమీద బండిలాగా నలిగిపోతారు. మాలో మేము, మా గృహ తగాదాలు అనేకం పడవచ్చు. మేము నాలుగు గోడలమధ్య అనేక కుస్తీపట్లు పడతాము, మాయొక్క వ్యవహారాలు మేము చూచుకుంటాము, దానిలో మీరు ప్రవేశించారంటే మధ్య ఖూనీ అయిపోతారు. అందుచేత యిట్లాంటి వ్యవహారాలలో మమ్మల్ని నమ్ముకొని లేకపోతే మాలో ఎవరినైనా నమ్ముకొని దిగితే, అదికేవలం మా ఎమ్మెల్యేలుకరదవస్తే.....

(శ్రీ జి లచ్చన్న :— మిమ్మల్ని నమ్ముకొని ఎవరూ దిగడంలేదు. మీమీద ఎవరికీ నమ్మకం లేదనే చెప్పడం.

(శ్రీ ఎం. వెంకటనారాయణ :— ఓడిపోతారని తెలిసివుండికూడ కర్మండి. ఓడిపోతారని చెప్పుకుంటూ దేనికోసం పెట్టారు?

(శ్రీ జి. లచ్చన్న :— మీరు తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చెప్పిన మాటలు కొంచెం అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం గెలుపు నిలుపు అనేది ప్రతిపక్ష తీర్మానంతో కాదు. ఇప్పుడు ఆరు నెలలు అయింది. మీ జాతకచక్రం ఇకసారి ప్రజలకు చూపించాలని.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :—Personal discussions చేసుకోవద్దు. ఏదో ఒక ఉపన్యాసం యివ్వవద్దు.

(శ్రీ ఎం. వెంకటనారాయణ :—ఎప్పుడూకూడ ఒకరు మాట్లాడుతూ ఉంటే యింకొకరు మాట్లాడడం చాల అసభ్యత, ఎంత పెద్ద మనో నాయకుడైనాసరే అని చెపుతున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న :—సభ్యత ఎరిగి విమర్శనలు చేయాలని మనవి చేస్తున్నాను. సభ్యతలు అనే పదప్రయోగం చేసేటప్పుడు బాధ్యత ఎఱిగి ప్రసంగం చేస్తూండాలి. ఒక మనిషి ఏదైన అసభ్యంగా ప్రసంగిస్తే వెంటనే సభ్యతతో సమాధానం చెప్పే సాధారణ సాంప్రదాయం మన శాసనసభకు ఉన్నదనే సంగతి రి నెలలు ఉండికూడ అర్థం కాకపోతే సభ్యత ఎక్కడ ఉన్నది?

(శ్రీ) ఎం. వెంకటనారాయణ :— మీరు మాట్లాడిన మాటలనే నేనుకూడ మాట్లాడుతున్నాను. మీరు మాట్లాడినదానికంటె నేను ఎక్కువ ఏమైనా మాట్లాడినానా?

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి :—అసభ్యత ఎక్కడ ఉన్నది?

(శ్రీ) జి. లచ్చన్న :— అసభ్యత ఎక్కడ ఉన్నదని రాజగోపాలరెడ్డిగారు అడుగుతున్నారు సమాధానం చెప్పడం సభ్యత కాదని చెప్పడంలోనే అసభ్యత ఉన్నది. మధ్యలో జోక్యం కలుగజేసుకోవడం సభ్యత కాదని చెప్పడంలో అసభ్యత ఉన్నది. అది మనకు సంప్రదాయం అనే మర్యాద జ్ఞాపకం తెచ్చుకోమని నామనవి.

(శ్రీ) ఎం. వెంకటనారాయణ :—అదే సభ్యత అయితే నేనుకూడ యికనుంచి చేస్తాను. ఇంచాక మీరు మాట్లాడిన మాటలు ఒక్కొక్కటి జ్ఞాపకం చేస్తే దానిని సభ్యత అంటారో మరేమంటారో? దురహంకారము అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వానికి దురహంకారము, కాంగ్రెసు మంత్రులకు దురహంకారం, ఎన్ని మాటలు అనాలో అన్ని మాటలు అంటూ ఎదటివాళ్లు మాట్లాడితే అలా చెన్నిస్ బంతిలాగా ఎగిరిపోతారేమిటి? నేను మాట్లాడేటప్పుడుకూడ మీరు సహనం చూపించాలి. ఆంధ్రరాష్ట్రంలో 144 సెక్షన్ పెడితే యిక్కడ ప్రజాస్వామ్యమే లేదని నిన్న గంగవెఱ్ఱులెత్తి బ్రహ్మాండమయిన ఉపన్యాసాలు యిచ్చారుగదా! 144 వ Section లేకపోయేటట్లయితే, ప్రజాస్వామ్యమే ఆంధ్రదేశంలో లేకపోయేటట్లయితే మీరు యిక్కడికి వస్తారా, ఇక్కడికి వచ్చి కూర్చుంటారా అని నేను అడుగుతున్నాను. యథార్థంగా మా దయవల్లనే మీరు యిక్కడ కూర్చున్నారు లేకపోతే.....

(శ్రీ) సి. వి. కె. రావు :—ఇది విన్నారా, ఎంత సబబుగా మాట్లాడుతున్నారో ఆయన దయవల్ల మేము యిక్కడికి వచ్చి కూర్చున్నామట.

Mr. Deputy Speaker :-I am hot following. He cannot interrupt him.. ...

Sri C. V. K. Rao :—I take serious objection to what he has aid.

Mr. Deputy Speaker :—Why do you interrupt him?

Sri G. Lachanna :—It is not interruption .....

Mr. Deputy Speaker :—We can reply to him later.....

(శ్రీ) జి. లచ్చన్న :— గౌరవ సభ్యులు చెబుతున్నది—మేము నిరంకుశంగా ఉంటే మీరు రాగలరా అంటున్నాము. నిరంకుశంగా ఓట్లకు వెళ్ళడానికి సిద్ధంగా

ఉన్నారా, ఎవరు వస్తారో తెలియజేస్తారా? మనం నిరంకుశంగా ఓట్లకు పెడదాము వస్తారా? దానికి సిద్ధంగా ఉన్నారా సభ్యులు?

(శ్రీ ఎం. వెంకటనారాయణ :—దేనికి సిద్ధంగా ఉన్నారు అంటున్నారు?

(శ్రీ జి. లచ్చన్న :— ప్రజాస్వామికం లేకపోతే మాకు వచ్చే అవకాశం లేదు అంటున్నారు. మీరు లేదనుకొన్న ప్రజాసాయ్యే వర్ధతులలో ఎలక్షన్ పెట్ట డానికి సిద్ధంగా ఉన్నారా? ఎవరు యిక్కడికి వస్తారో ఋజువు చేస్తాము.

(శ్రీ ఎం. వెంకటనారాయణ :—వెనకటికి మాఊళ్లో ఒకఆయన ఉండేవాడు. (interruption) పేరు ఏదో ఉందిలెండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఏదో ఒకటి మీకుకూడ ఉపన్యాసం ఇవ్వడానికి జవాబు చెప్పడానికి సభ్యులు ఉన్నారుగదా! ఇంకా మాట్లాడుతున్నారు. Concluding చెప్పడానికి ఉన్నది. వాళ్ళు మాట్లాడుతూఉంటే వాళ్ళదానిలో interruption చేసి interpretation కు అక్కడనుంచి జవాబు, యీ వైపునుంచి జవాబులు యిస్తే, అది బాగా ఉంటుందా? అది ప్రసంగమేనా?

(శ్రీ జి. లచ్చన్న :—ఇందాక పూల సుబ్బయ్యగారు మాట్లాడుతూవుంటే గౌరవ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అడిగారు. అది మేము interruption అనగలమా? ఒక point చెపుతారు. దానిని clarify చేయమన్నారు. దానిని interruption అని ఎలాగ అంటాము. అందువల్ల సభ్యతగా ఉంటే interruption కూడ అసభ్యతగా ఉంటుంది. అసభ్యత ప్రసంగం వచ్చినప్పుడు అసభ్యత interruption తెచ్చుకొనే అవకాశం రాకూడదుగదా!

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—అసభ్యత్వం వస్తే మీరు Chair కు చెపితే Chair నుంచి-అసభ్యత ఉంటే-తీసివేయవచ్చును.

(శ్రీ ఎం. వెంకటనారాయణ:—వెనకటికి మా జిల్లాలో ఒక ఆయన ఉండే వాడు. ఆయన ఎక్కువగా తలభిరుసుతనంగా మాట్లాడుతూవుంటే, అది తప్పు నాయనా అని చెపుతూఉన్నా యింకా ఎక్కువగా మాట్లాడుతూ ఉంటే లాగి రెండు తెంపకాయలు యిచ్చేవారు. ఈ దఫా కొట్టమని మళ్ళీ చేతులెత్తేవారు. మళ్ళీ ఒకటి యిచ్చేవారు. మళ్ళీ చేతులెత్తేవాడు, మళ్ళీ ఒకటి యిచ్చేవారు-ఆలా ఉన్నది మనవాళ్ళ వ్యవహారం. మళ్ళీ ప్రజలదగ్గరకు అంటున్నారు. ఫిబ్రవరిలో నేకదా వెళ్ళాము. తడికూడ ఆరలేదు, 6 మాసాలుకూడ కాలేదు. ఫిబ్రవరి 21 వ తారీఖు మన జాతకచక్రాలు తేల్చుకున్నాముగదా: ప్రజలు తేల్చి బుద్ధిచెప్పారుగదా? ఎవరికి ఎలా బుద్ధిచెప్పాలో అలా చెప్పారు. మిమ్మల్ని అక్కడ కూర్చోమన్నారు. మమ్మల్ని యిక్కడ కూర్చోమన్నారు. మమ్మల్ని రాజ్యం చేయమన్నారు. మేము ఏమైన తప్పులు చేస్తూఉంటే మిమ్మల్ని వేలెత్తి చూపించమన్నారు. ఇదంతా ప్రజలు చెప్పినది, అవునంటారా, కాదంటారా? నేను మొట్టమొదటినుంచి చెపుతున్నాను. మీరు మేము ఎవరమూ కాదు. మా జాతకచక్రాలు మీకు తెలుసునో లేదోగాని మీ గోత్రాలన్నీ మాకు తెలుసు, మన

యిద్దరి గోత్రాలు ప్రజలకు తెలుసు అని చెపుతున్నాను. ప్రజలు, ప్రజలు అని చెప్పడంలో అర్థం ఏమైన ఉన్నదా ? ప్రజలు ఫిబ్రవరి 21 వ తారీఖున మన కందరికి బాగా చెప్పారు. చెప్పిన తడువాత బుద్ధిమంతుల నందరిని పంపించారు. మెజారిటీ సంఖ్యలో కాంగ్రెసును ఎన్నుకొన్నారు. ప్రభుత్వం చేయమన్నారు. బ్రహ్మానందరెడ్డిగారిని ముఖ్యమంత్రి అవమన్నారు. అయ్యారు, చేస్తున్నాము. చేసేటప్పుడు 6 మాసాలు నిండలేదు. మీరే తుమ్ముకొని మీరే చిరంజీవి అను కొన్నట్లుగా ప్రొద్దున అవిశ్వాసతీర్మానం పెడుతూనే యిది ఓడిపోతుందని మీరే అనుకోవడం. అది ఓడిపోవడం ఖాయం అందులో సందేహం ఏమిలేదు. ఎక్కడ దెబ్బతిన్నారు అంటే-యితరులను ఎవరినో నమ్ముకొన్నారు. వాళ్ళు ఇవ్వాళ ఎక్కడా పత్తాలేరు. కనబడడంలేదు మనుష్యులు. గాలి ప్రోగుచేసి ఈ ప్రభుత్వం మీద ఏదో చేయాలంటే అది చాల అసమంజసమైన విషయం. ఇకపోతే లచ్చన్న గారు ఒక్కొక్కమంత్రి గురించి చెప్పాలంటే ఒక్కొక్కరోజు కావాలి అన్నారు. నేను మాజీ మంత్రిగారినిగురించి చెప్పాలంటే రెండురోజులు కావాలి. కనీసం ఇటువంటివన్నీ చెప్పాలంటే సమయంలేదు. సమయం కాదుకూడా. ఈ ఇరవై ఏళ్లలో దేశం అభివృద్ధికొరకు కాంగ్రెసు ఏమిచేసినది ? ప్రజల సౌకర్యాల కొరకు ఏమి చేసివది ? అందులో ఆంధ్ర కాంగ్రెసు ప్రభుత్వం ఏమి చేసినదో చెప్పాలంటే క్లుప్తంగా చెప్పాలంటే నాలుగు గంటలు పడుతుంది. ఆ విషయాలు చెప్పాలా; లేక మనవారు చేసిన అభాండాలకు సమాధానం చెప్పాలా, ఏమి చెప్పాలి యీ సమయంలో అని నేను ఆలోచిస్తున్నాను. ఎందుకంటే—మేము చేసిన అభివృద్ధికరమైన కార్యక్రమాలేమిటో బుద్ధిమంతులైన, విజ్ఞానవంతులైన ప్రజలు గుర్తిస్తున్నారు. నాగార్జునసాగర్ నుండి తమ్మిలేరు వరదగట్లవరకు, చివ్వచిన్న ప్రాజెక్టువరకు, విశ్వవిద్యాలయాలనుండి ఎలిమెంటరీ స్కూల్సువరకు మన ప్రభుత్వం చేసిన అభ్యుదయకరమైన, అభివృద్ధిదాయకమైన పనులు ఎన్నో వున్నాయి. కోకొల్లలుగా వున్నాయి. వాటన్నింటిగూర్చి చెప్పాలంటే పది నిముషాలు, ఇరవై నిమిషాలూ చాలవు. కేవలం భూతద్దంతో తప్పులు వెతకడమే తమపనిగా పెట్టుకుంటున్నారు మన మిత్రులు. 144 సెక్షన్ అనేది చాలా సదుద్దేశంతో అమలుజరపడం జరిగింది. కేవలం ప్రభుత్వాన్ని భద్రపరచు కొనడానికి మాత్రమే యీ సెక్షన్ అమలుజరపడానికి ప్రయత్నించినట్లుగా వారు మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యం మృగ్యం అయిపోయింది అన్నారు. ప్రజాస్వామ్యమే గనుక మృగ్యమైపోయినట్లయితే వారు ఆ స్థానాలలో కూర్చుని వుండేవారుకాదని మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యం నాలుగు పాదాలుగా కాంగ్రెసు ప్రభుత్వం నడిపిస్తున్నది కాబట్టే అయిదు సంవత్సరాలకొకసారి ప్రజల వద్దకు వెళ్లడలుగుతున్నాం. నిజాలూ, అబద్ధాలూ అన్నీ కలగాపులగంగా కలిపి కేవలం విమర్శకోసమే విమర్శ అన్నట్లుగా తమ భావాలన్నీ చెప్పడానికి అవకాశం వారికి కలుగుతున్నది. వారు మా ముఖ్యతగాదాలవరకూ వెళ్ళారు. మా గ్రూపు తగాదాలు వారికి ఎందుకు ? వారిలో వున్న తగాదాలగూర్చి గాని, చీలికలగూర్చిగాని మేము చెప్పడం మొదలుపెడితే వారు నిలవగలరా ? అని అడుగుతున్నాను. మేము అవన్నీ చెబితే వారేమి కావాలి ? రైటు గురించిగాని,

లెఫ్ట్‌గురించి, నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేయడంలోగాని, యితర విషయాలుగాని చెబితే వారేమి అవాలి? కుళ్లి కుళ్లి ఏమికావాలి? అందు చేత మా గ్రూపు తత్వాలలోకి మీరు రావద్దు. ఉదయంనుండి ఒకేవిధంగా మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించి, హిందూమహాసముద్రంలో కలిసిపోతున్నది కాంగ్రెసు అన్నారు. నిజమే, కలిసిపోతున్నది. ఎందుకు కలిసి పోతున్నది? మీకూ తెలుసు, మాకూ తెలుసు. కలిసిన వారు తరువాత పశ్చాత్తాపపడుతున్నారనికూడా మీకూ తెలుసు, మాకూ తెలుసు. నిన్నటి పేపర్సులో మీరు చూసేవుంటారు కేరళ బంద్ అని ఏర్పాటుచేసి ప్రజలకు ఆహార ధాన్యాలుకూడా లేకుండా చేశారు. పదిమందిని పొట్టనుపెట్టుకున్నారు. బహిరంగంగా వీధుల్లో రక్తం ప్రవహింపజేశారు—కాల్పులద్వారా. ఇదేమిటి? అట్లాగే బెంగాల్ బంద్ అన్నారు. అక్కడ చేసినది ఏమిటి? అక్కడకూడా ప్రజలకు ఆహారధాన్యాలు లేకుండా చేశారు. లూటీలు జరిగినవి, శాంతిభద్రతలు లేవు? ప్రజలకు రక్షణ లేదు. పత్రికలద్వారా అక్కడజీవితం ఏవిధంగా వున్నదో మనకు తెలుస్తున్నది. కేరళ కాబినెట్‌లో శిఖపట్లగోత్రాలు జరుగు తున్నాయనికూడా తెలుస్తున్నది. నిన్న యిక్కడకూడా అటువంటిది జరిగిందట. లచ్చన్నగారు ముఖ్యమంత్రా? నాగిరెడ్డిగారు హోమ్‌మంత్రి? ఆహారమంత్రి ఎవరు? తక్కినవాటికి ఎవరు? లేక నాగిరెడ్డిగారిని ఆహారమంత్రిగా తీసుకోవాలా? మరి, అది రాజేశ్వరరావుగారికే యిస్తారో, ఈశ్వరీబాయ్‌గారికే యిస్తారో నాకు తెలియదు. కేరళలో గౌరిగారు వున్నారు కాబట్టి, యిక్కడ వీరు వుండడం మంచిదే. అడ్జస్టుమెంటు జరగలేదని, అందుచేతనే ఫెయిల్యూర్ అయిందని నిన్న యం.యల్.ఏస్ క్వార్టర్సులోకి వచ్చిన వార్తలు. అందుచేత కాంగ్రెసుప్రభుత్వాలను విమర్శించేముందు వారు ఆత్మవిమర్శచేసుకోవడం చాలా అవసరం. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు తీసుకోమనండి, నిర్మాణాత్మక మైన విమర్శలు చేయమనండి. సూచనలు యివ్వమనండి, వాటన్నింటినీ విని. అర్థంచేసుకునే ధీశక్తి మా వద్ద వున్నాయి. కాబట్టే యిటువంటి ప్రజాస్వామ్యం, వారు ఏమి చెప్పినా ఎంతో సహనంతో వింటున్నారు. ఓపికతో కూర్చున్నారు. వారు ఎన్ని అబద్ధాలు నిజాలూ అన్నీ కలగాపులగంగా కలిపి మాట్లాడినా, ఏ విధంగా మాట్లాడినా వారు వింటున్నారు. ఇంకా వారి సహనశక్తి పరీక్ష చేయవద్దు. ఇప్పటికైనా కొంచెం తెలివితెచ్చుకుని యీ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోమని మరిమరీ చెబుతున్నాను. లేచా దెబ్బ తింటారని హెచ్చరిస్తున్నాను.

శ్రీమతి కె. రాజేశ్వరిబాయ్:—అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టబడిన నో కాన్ఫిడెన్స్ మోషన్‌పై యింతకుముందు మాట్లాడిన కాంగ్రెసు సభ్యులు పూర్తిగా అపార్థం చేసుకున్నారని నేను భావిస్తున్నాను. మాకు కాంగ్రెసు ప్రభుత్వం యొక్క పరిస్థితి పూర్తిగా తెలుసు, మా స్ట్రెంత్ ఏమిటోకూడా మాకు తెలుసు. అయితే ప్రజలకు, సభ్యులకుకూడా ఆ విషయం తెలియాలి, అందుకే మేము యీనాడు యీ నో కాన్ఫిడెన్స్ మోషన్ తీసుకురావడం జరి గిందని మనవి చేస్తున్నాను. చీఫ్ మినిస్టర్ షేమ్ అనీ, రెవిన్యూ మినిస్టర్ షేమ్ అనీ, హోమ్ మినిస్టర్ షేమ్ అనీ ఒక గౌరవ సభ్యులు ఏమో చెప్పారు. అటువంటి

పరిస్థితులే యిక్కడకూడా రావాలంటే, కాంగ్రెసు ప్రభుత్వం సమూలంగా తుడిచిపెట్టుకుని పోవాలంటే యిక్కడకూడా ఒక రాజమాత బయటకు రావాలి. లేకపోతే కాంగ్రెసు ప్రభుత్వం యింకా కుళ్లి పోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్):—వారు వున్నారుగదా, ఈశ్వరీమాత.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—నేను దానికి యింకా పూనుకోలేదు. మేము యింకా అటువంటి పనికి పూనుకోలేదు. పూనుకుంటే యీనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో యీ కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎటువంటి రూపములేకుండా ఊడ బెరికేవాళ్లము. అటువంటి పరిస్థితులు యీనాడు మన ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి. ఉదాహరణకు రెవిన్యూ బిల్లు విషయమే తీసుకోండి. దీనిపై ఎన్నో రోజులు చర్చ చేశాము. ఈ ప్రభుత్వం వున్నా, యింకొక ప్రభుత్వం వున్నా ఏ ప్రభుత్వం వున్నా ప్రభుత్వం నడపడానికి డబ్బు కావాలి. ఆ విషయం మాకు తెలుసు. డబ్బు సంపాదించడానికి మేము ఎన్నో మార్గాలు చెప్పాము. కాని; మళ్లీ డబ్బుకోరకు రైతులమీదకు వెళ్లడంమాత్రం న్యాయంకాదు. అది తప్పనిసరి అయితే దానిపై పబ్లిక్ ఓపినియన్ తీసుకోండి. ఈ రాజ్యం నడవాలంటే, ప్రభుత్వం కొనసాగాలంటే డబ్బు కావాలి, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రజలను అడగండి, వారి అభిప్రాయంకూడా ఏమిటో తెలుసుకొనండి, ఎలక్షన్లు అయి ఆరునెలలు కాలేదు. ఎలక్షన్లకు ముందు ప్రజలకు ఏమి చెప్పారు? శాసన సభ్యులుగా వచ్చాం, మంత్రి పదవులు అలంకరించారు ఆరునెలలకుముందు ప్రజలకు ఏమి చెప్పి యిక్కడకు వచ్చారో మాత్రం మరచిపోయారు. ఇది చూస్తే నాకు ఒక గాథ గుర్తుకు వస్తున్నది. దుష్యంతుడు-శకుంతల కథ గుర్తుకు వస్తున్నది. దుష్యంతుడు శకుంతలను ప్రేమించానన్నాడు, గాంధర్వ వివాహం చేసుకున్నాడు, నిన్ను యిట్లాగాదు, వైభవోపేతంగా, గంభీరంగా నా రాజ్యానికి నిన్ను సకల లాంఛనాలతో తీసుకు వెడతాను అని వాగ్దానం చేసి నగరానికి వెడతాడు, తరువాత, శకుంతలను మరచిపోతాడు. శకుంతల గర్భవతి అవుతుంది. చాలా కష్టాలు పడుతుంది. దుష్యంతుడు మాత్రం యీ విషయాలన్నీ మరచిపోయాడు. మన ప్రభుత్వంకూడా అలాగే ప్రవర్తిస్తున్నది. ఎలక్షన్లకుముందు ప్రజలకు ఏమి చెప్పి వచ్చారో అవన్నీ పూర్తిగా మరచిపోయారు. వచ్చిన నాలుగు నెలలకే భూమి శిస్తు పెంచడానికి ప్రారంభించారు. సరే, డబ్బు కావాలి, స్టాంపు డ్యూటీ పెంచారు. మేము ఒప్పుకున్నాం, మోటార్ వెహికిల్స్‌పై టాక్సు పెంచారు, దానికీ ఒప్పుకున్నాం. ఇప్పుడు రైతులను బాధ పెట్టడానికి పూనుకున్నారు. వారిని మసిబూసి, బుజ్జగించి, వాగ్దానాలుచేసి అన్నీ చెప్పి వారి ఓట్లు తీసుకుని యిక్కడకు వచ్చిన తరువాత వారి మీదకే యిదంతా ప్రయోగించడం మొదలు పెట్టారు. ఇది చాలా అన్యాయం, ఇది ద్రోహం చేయడం అవుతుంది. అందుకే మేము వారికి కబురుపెట్టాము. 15వ తేదీన ప్రతి పల్లెటూరునుండి, ప్రతిగ్రామం నుండి, ప్రతి తాలూకానుండి రైతులు యిక్కడకు వస్తారు. వారు యిక్కడకు

అంతా కలిసివస్తే ప్రభుత్వానికి ఏమిటి భయం? వారి ఓట్లు కావలసి వచ్చిన ప్పుడు వారి వద్దకు వెళ్లలేదా? వారి కష్టనష్టాలు చెప్పుకొనడానికి వస్తే వారు మాత్రం ఒక మైలు దూరంగా వుండాలా? ఎందుకు యీ ప్రభుత్వానికి యింత భయం వారేమైన చంపేస్తారా? వారి దగ్గర ఒక కర తప్ప ఏమీ వుండదు. ఆ కర్రతో బుర్ర బద్దలు కొడతారని భయమా? ఎందుకని రానివ్వరు వారిని?

అనెంప్లాయిమెంటు వుంది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలలో లక్షకు మించి మనుషులు వున్నారు. పనులు కావాలంటున్నాడు. 20 సంవత్సరాల నుంచి యీ ప్రభుత్వం వుంది. ఏమి పనులు చేసింది? బ్లాకుమార్కెటింగు పెంచడం, డబ్బు వున్నవారికే యింకా డబ్బు పెంచడం, ఆస్థిపరులకే ఇంకా ఆస్థి పెంచడం ఇంతకు మించి వీరు చేసిన పనులు—ఒక చిన్నగ్లాసైనా వుంటే చెప్పమనండి. పేదరైతు కష్టపడి రక్తం ధారపోసి భూమిదున్నితే ఆతనికి తినడానికి తిండిలేదు, కట్టడానికి గుడ్డ లేదు. ఇది అందరికీ తెలుసు, పల్లెటూళ్లలో పేదవారికి ధోతీ, అంగీకూడ లేదు. తినడానికి చింతపండు పచ్చిపులుసు తప్ప అదృష్టం లేదు. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి 20 సం. లు అయినతరువాత ఎన్ని పల్లెటూళ్ళు బాగుపడ్డాయి? ఇది ప్రజలకు కావలసిన కరెంటు యివ్వలేని ప్రభుత్వం ఇంతకంటె నేను ఏమి చెప్పాలి? 20 సం. ల నుంచి రాజ్యం ఏలుతున్నారు. పల్లెటూళ్ళకు కరెంటు యివ్వరు. నా తాలూకాలో 140 గ్రామాలుంటే 4 గ్రామాలకు మాత్రం యిచ్చారు. ఇన్ని సంవత్సరాలు పట్టినా ఇంకా అంధకారంలోనే వున్నారు. ఇప్పటికైనా, వారి పిల్లలు చదువుకోడానికి లైట్లు పెట్టుటనే అదృష్టం లేకపోయిందా? లైటులు ఏమిటో చూచే అదృష్టంకూడ లేదు. పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు ఇవన్నీ కూడ పొలిటికర్ పార్టీలకు చెందినవి. ఎలక్షనులు రాగానే ప్రతిచోట సమితి మెంబర్సు, పరిషత్తు మెంబర్సు వారే వుంటారు. వేరేవారు కారు. ఇది ఇప్పుడు ప్రజలకు బాగా తెలిసింది. నా పరిధిగూ సంగతి చెబుతాను. 5, 10, 15 సం. లు అయిపోయినాకూడ మెంబరు ఒక్కడినం కూడ అక్కడకుపోయి ప్రజలకు ఏమి కావాలనేది అడగలేదు. అక్కడ వున్న ప్రసిడెంట్లు, బి. డి. ఒ. లు రైతులకు ఎరువుల మందుల సంచులు కూడ యివ్వకుండా కష్టపెడతారు. స్ప్రే పంప్స్ ఫ్రీగా యివ్వాలని ప్రభుత్వం ఆజ్ఞ వుంటే కూడ రెండు రూపాయలు తీసుకొని గాని యివ్వరు. అది నడుపుకోడానికి 4-5 రూపాయలు ఖర్చు చేసుకోవాలి. ఒక దినానికి రెండు రూపాయలు యివ్వాలి. డిమానిస్ట్రేషను సీడ్సు, మందుల సంచులు ఏ పేదవారికి యిచ్చారు? అవి వున్నవారికే పోయాయి. అనేక అవక తవకలు జరుగుతున్నాయి. సజ్జలు పండగానే తీసుకుంటామని, ఆ పంట వేయమని రైతులకు ఫుడ్ కార్పొరేషను వారు చెప్పారు. పంట పండిందని చెబితే కోయండి, పంట కోసినతరువాత తీసుకుంటా మన్నారు. కోసిన తరువాత సంచులలో నింపండి, తీసుకుంటాము అన్నారు. సంచులలో నింపితే ఇప్పుడు అవసరం లేదు. అంటున్నారు. హైబ్రిడ్ స్లీడ్స్ రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతారు, అవి తీసుకుపోయినా, పంట పండలేదు. ఆ పేద రైతులు ఏమి చేయాలి? రైతులు వ్యవసాయ పనిముట్లు కొనుక్కోలేక

పోతున్నారు. డబ్బు ఎక్కడైనా అప్పు తీసుకుంటే వడ్డీ కట్టలేకపోతున్నారు. తాత ముత్తాతల కైములో ఎప్పుడో ఒక చేట వడ్లో, కందులో, పెసలో తెచ్చుకుంటే దానికి వడ్డీలు యివ్వలేకపోతున్నారు. ప్రజలు ఆస్థితిలో వున్నారు. 20 సంవత్సరాలలో చేయని ప్రభుత్వం యికముందు ఏమి చేస్తుందని మేము నమ్మాలి? అందువల్ల యీ అవిశ్వాసతీర్మానం తీసుకురావలసివచ్చింది. ప్రభుత్వం ఇప్పుడైనా దీనిని గ్రహించాలి. బ్లాకుమార్కెటింగు వుంది. ఏ బ్లాకుమార్కెటీరు నైనా పట్టుకొని ప్రజలలోకితెచ్చి ఏమి శిక్ష యిచ్చారు? బ్లాకుమార్కెటు అవుతోందని మేము మొత్తుకుంటున్నాము. ఫ్రీ మార్కెటు ఏమి దొరుకుతోంది? ఒక వస్తువు దొరుకుతోందా? బేబీఫుడ్, ఓవల్టీన్ దొరుకుతోందా? ప్రభుత్వం యీ విధానాన్ని ఎందుకు ఎంకరేజీ చేస్తోంది? ఇది ప్రభుత్వానికి తెలియదా? ఇలిసిట్ లిక్కర్. గుడంబా యింటింటికీ ఆడవారు అమ్ముతున్నారు. పోలీసు డిపార్టుమెంటు, ఎక్సయిజు డపార్టుమెంటు ఎందుకువున్నాయి? జేబులు నింపుకోడానికా? ఇవన్నీ ప్రభుత్వం పనులాలేక ఇంకెవరి పనులైనా? ప్రభుత్వం శ్రద్ధతీసుకోవడంలేదు. కారణాలు ఏమిటి? ప్రాజెక్టుల విషయం వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మన ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి నోరుతెరచుకొని డబ్బుకోసం నిలబడుతున్నారు. వారు బెగ్గింగ్ బౌల్స్‌తో ఇతరదేశాలకు వెళ్ళి డబ్బు అప్పుతెచ్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇతర అన్నీ స్కీములు తీసేసి ఒక్క నాగార్జున సాగర్ ప్రాజెక్టు తీసుకుంటే ఎన్నో పంటలు పండుతాయి. మనం ఎగుమతి చేయవచ్చు. ఈ నాడు దానిపైన కోట్ల కొలది ఖర్చుచేసి—యీ అప్పుభారమంతా ఎవరి మీద వెడతారు? ఇండియాను అమ్ముతారా? తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతోంది. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచించాలి. మీరు అంటున్నారు కాబట్టి మేము ఆంటున్నాము అనే ధోరణిలో సభ్యులు ఒక విధంగా మాట్లాడడం బాగుండదు. రూలింగు పార్టీలోవున్నవారంతా కూడ మనసులో పైకి అనలేక బాధపడుతున్నారు, వారి మనసులు వారిని పీడిస్తున్నాయి. మేము నోరుతెరవలేక పోతున్నాము అని బాధపడుతున్నారు, చెప్పలేకపోతున్నారు.

ఒక గౌ. సభ్యులు :—మేమెప్పుడము అట్లా బాధపడటం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—బలిసినవారు పెద్దవారు ఇంకా పెద్దవారై పోతున్నారు. రూలింగు పార్టీ సభ్యులకు బీద ప్రజల సంగతి తెలియదు. దిన మంతా మేము బీదతనంలో వుంటాము కాబట్టి వారితో వుంటాము కాబట్టి వారి పల్స్ ఏ విధంగా వుంటుందో మాకు తెలుసు. ఆ ప్రక్క సభ్యులారా అడుగుతున్నారు కాబట్టి చెబుతున్నాను. బలిసినవారు అంటే లక్షలు పడివున్నవారికి బీద ప్రజల కష్టాలు తెలియవు. ఆ కష్టాలు మాకు తెలుసు. వారికి డబ్బున వారికి డస్ట్ కూడ దులపడానికి కష్టంగా వుంటుంది.

పే కమిషను సంగతి వుంది. అది ఎందుకు వేశారు, అది నేను చదవ లేదనుకోండి. కేవలం దానిని చూచి మురుస్తూవుండాలి. మెస్మరిజం చేసుకోవాలి. ఈనాడు చిన్న గుమాస్తాలు యు. డి. సి. ల బ్రతుకులు ఏమిటి? వారి

జీతాలతో యిళ్ళ అద్దెలు కట్టలేకపోతున్నారు. మిడిల్ క్లాసువారి బ్రతుకు ఎట్లావుంది : చాల బాధలు పడుతున్న వారు మిడిల్ క్లాస్ ఫామిలీల వారు. వారి సంగతి తెలిసికూడ ప్రభుత్వం గ్రుడ్డివారివలె వ్యవహరిస్తోంది. హరిజనులకు కాన్ స్టిట్యూషనల్ రైట్స్ యివ్వాశంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ చేయి చాల వుంది. కాన్స్టిట్యూషనల్ రైట్స్ ప్రకారం హరిజనులకు పన్నెండున్నర పర్సంటు వున్న వారికి ఆ రైట్స్ ఏ డిపార్టుమెంటులో యిచ్చారు ? ఒక్క డిపార్టు మెంటులోనైనా యిచ్చారేమో చెప్పండి. వారిలోకూడ చదువుకున్న వారు కొద్దో, గొప్పో వున్నారు. నాగిరెడ్డిగారు, లచ్చన్నగారుకూడ చెప్పారు. కమర్షి యల్ టాక్సు ఒక ఆఫీసరు ఏమి చేస్తున్నాడు. 21 సలవత్సరాలు అయింది అన్నారు. దాని మీద ఎంతవరకు యాక్షను తీసుకున్నారు ? హరిజనుడు ఆఫీ సరుగా పైకి వస్తే పైకి రాదు, ఆఫీసరు కాదు. రైట్స్ వున్నవారికి ఎందుకు యివ్వరు ? Why should we forego our rights. పేద రైతులు ఎంతో బాధ పడుతున్నారు. వారికి భూములు ఇస్తాము అంటు న్నాము. వినోభా భావేగారి ఉద్యమం క్రిందకూడా పేదవారికి రాళ్లు, రప్పలుగా ఉన్నవిఏవో దొరికాయి. తెలంగాణా రీజియనల్ కమిటీలోకూడా దరిద్రులకు భూమి ఇవ్వాలని అన్నారు. అక్కడ కూలీలున్నారు. వారికి సమానత్వం లేదా, వారు మనుష్యులుకారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు :—అధ్యక్షా, ఈ రోజున మా ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజారాజ్యంలో సామాన్య ప్రజానీకానికి కనీస అవసరం ఆహారం-బియ్యం. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేసిన కృషి ఏమిటంటే ప్రజల కష్టాలను మరచిపోయి మిల్లర్లకు ఆఫీసర్లకు ఈ విషయం వదలి పెట్టి నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇందులో విచారకరమైన ఘట్టాలు ఎన్నోఉన్నాయి. మిల్లర్లు లెవీ పద్ధతిపై కొన్ని ధాన్యాంనుంచి కొంత బియ్యం తీసుకుంటున్నారు. ఆ బియ్యాన్ని ప్రభుత్వం పర్మిట్లపై wholesale dealers కు ఇస్తున్నారు, వారి నుంచి తహసీల్దారుల పర్మిట్లపై retail shops కు ఇస్తున్నారు. ప్రభుత్వ కంట్రోలులో ఉన్న బియ్యాన్ని ప్రజలకు సప్లై చేసినపుడు ధరలు విపరీతంగా పెరిగి బ్లాక్ మార్కెటులో అమ్మకం జరుగుతోంది, దానిని అరికట్టడానికి ప్రత్యేకమైన సిబ్బందిని నియమించి బియ్యాన్ని సప్లై చేయడానికి కృషి చేస్తున్నదా అంటే లేదు. 78 పైసలు అమ్మవలసిన బియ్యం పంట అధికంగా పండే తూర్పు గోదావరి జిల్లా లోని గ్రామాలలో 180 పైసలకు అమ్ముతున్నారు. ఆ విషయం ఆఫీసర్ల దృష్టికి తెచ్చాను; శాసనసభలోకూడా ప్రస్తావించాను, ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. ఎట్టి పరిస్థితులలోను సామాన్య ప్రజల కష్టనష్టాలను కాంగ్రెసు ప్రభుత్వం పట్టించుకోదు అని ప్రజలలో నిర్ధారణ అయిపోయింది. నా ముందు మాట్లాడిన ప్రతిపక్ష పక్షుల సూచనలతో నేను ఏకీభవిస్తున్నాను. గత జూలై లో తీసిన మాజీ సహకార శాఖా మంత్రి, ప్రస్తుత పంచాయతీరాజ్ మంత్రిగారిపైన పది ఆరోపణలను శాసన సభాపతిపై ఆరోపించాను. వాటినిగురించి జుడీషియల్

ఇన్‌క్వయిరీ చేయాలని ఇన్‌క్వయిరీలో నేను రుజువు చేయలేకపోతే నా శాసన సభా సభ్యత్వం రాజీనామా ఇస్తానని జూడీషియల్ ఇన్‌క్వయిరీ కావాలని కోరాను. తదుపరి మరల జూలై 22 వ తేదీన మాజీ సహకార శాఖా మాత్యులపై అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగం, కుటుంబ లాభంకోసం ఆయన చేస్తున్న తప్పుడు పనులు గురించి ఆరోపణలు చేసాను. కాని ఆ ఆరోపణలకు కూడా నాకు సమాధానం రాలేదు. శాసన సభలో సభాధ్యక్షులు వారు చెప్పినట్లు written complaint కూడా పెట్టాను. రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి గవర్నరుగారికి, స్పీకరుగారికికూడా charge sheet కాపీలను registered postలో పంపాను. కేంద్ర ప్రభుత్వంలోని రాష్ట్రపతిగారికి ప్రధాన మంత్రిగారికి ఉపప్రధాన మంత్రిగారికి లోక్‌సభ స్పీకర్‌గారికి, ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన కామరాజునాడారుగారికికూడా నా chargesheet కాపీలను రిజిష్టర్డు పోస్టులో పంపాను. ఒక్క హోమ్ మంత్రిగారైన చవన్‌గారినుంచి ఒకవిధమైన సరసమైన సమాధానం వచ్చింది. మీ పిటిషనును ముఖ్యమంత్రిగారికి forward చేస్తున్నాను, appropriate action తీసుకోవాలని వ్రాస్తాను అని హోమ్‌మంత్రిగారు వ్రాశారు. మిగతా నాయకులనుంచి సరియైన సమాధానాలు రాలేదు. ప్రజా ప్రభుత్వంలో ఒక మంత్రిపై బాధ్యతకలిగిన శాసనసభ్యుడు ఆరోపణలను అనేక రూపాలలో చేసినపుడు ఆ ఆరోపణలను ఋజువుచేయలేకపోతే శాసనసభాసభ్యత్వాన్ని రాజీనామా చేస్తాను అని కోరుతున్నపుడు కాంగ్రెసు ప్రభుత్వంలోని అగ్రనాయకులందరు ఏమి చర్య తీసుకున్నారనేది నా ప్రశ్న. ఏ చర్య తీసుకోకుండా వదలిపెట్టడంలో అర్థం ఏమిటి? ప్రజల సొత్తుపై పెత్తనంచేస్తున్న ప్రభుత్వ అధినేతలు ప్రభుత్వంలోని నాయకులలో కొంతమంది డబ్బు అపహరిస్తున్నారని అధికార దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బాధపెడుతున్నారని శాసనసభలో చెబుతూంటే సభానాయకులు మాట్లాడక ఊరుకుంటే శాసనసభకు ప్రతిపక్ష సభ్యులుగా రావడం వలన ప్రయోజనం ఏమిటి? వారిని ప్రజలు శాసనసభకు పంపిన ఉపయోగం ఏమిటి? ప్రజాస్వామ్యం, ప్రజారాజ్యం, రామరాజ్యం అంటున్నారు. ప్రజల కష్టసుఖాలుగురించి వారికి జరిగే అన్యాయాలుగురించి మంత్రులు ప్రజానాయకులు చేస్తున్న అక్రమాలు గురించి ప్రజాప్రతినిధులు చెబుతూంటే ప్రభుత్వం పట్టించుకోకుండా ఊరుకున్నది అంటే ఏమనుకోవాలి. నాకు ఒక చిన్న సందేహం ఉంది, జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే అయిదువేలో, పదివేలో ఖర్చు అవుతుంది అని రాష్ట్ర హోంమంత్రులైన బ్రహ్మానందరెడ్డిగారు సందేహిస్తున్నారేమో! నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే-నేను చేసిన ఆరోపణలను ఋజువుచేయలేకపోతే జుడీషియల్ ఎంక్వయిరీకి అయ్యే ఖర్చులుకూడా నేనే పెట్టుకుని శాసనసభ సభ్యత్వం రాజీనామా ఇస్తాను. అందుచేత పంచాయతీరాజ్ మంత్రిగారిపై నేను గత రెండు పర్యాయాలుగా శాసనసభలో తెచ్చిన ఆరోపణలుగురించి written గా ఇచ్చిన charge sheet పై ఆరోపణలుగురించి విచారణజరిపించాలని పదేపదే కోరుతున్నాను. ఈ పరిస్థితులలోకూడా ప్రభుత్వం ఏ చర్య తీసుకొనకపోతే ప్రభుత్వమంతటిలోను ఇటువంటి కుట్ర ఉందని మేము అనుమానించవలసి ఉంటుందని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

(శ్రీ) కె. ప్రభాకరరావు:—అధ్యక్షా, (శ్రీ) లచ్చన్నగారు అవిశ్వాసతీర్మానం ప్రవేశపెడుతూ 1½ గంటలసేపు మాట్లాడారు. మాట్లాడారు అనడంకంటె గంటన్నర తిట్టారు అనడం సత్యమేమో, ఆ తిట్టడం వారికి సహజమైపోయింది. ఒక responsible opposition leader వారు. వారు లేచి మాట్లాడడం మొదలు పెడితే అమూల్యమైన విషయాలు వస్తాయేమో అని ఆదుర్దాతో చూస్తుంటాము. ఎప్పుడూ వారు మాకు నిరాశనే కలిగిస్తున్నారు. తిట్టడంఅనేది అంత కష్టమైన పనికాదు. తిట్టిన తిట్టు తిట్టకుండా గంటలతరబడి మేము తిట్టగలము.

(శ్రీ) టి. నాగిరెడ్డి.—ఏదీ-చేయండి.

(శ్రీ) కె. ప్రభాకరరావు:-అది సభ్యత కాదు. మీరు 20వ నెంబరులో తిడితే మేము 10వ నెంబరులో కూడా తిట్టగలము. ఇది సభ్యతగల ఒక సభ. దీనికి కొన్ని హక్కులున్నాయి. కొంత ప్రతిష్ఠ ఉంది. మనం ఏమి మాట్లాడినా అది ఇనుమడింప జేసేట్లు ఉన్నది. మనం ఏదయినా కొన్ని ఆరోపణలు చేసేటప్పుడు అవి సరియైనవా కావా వాటిని గురించి యీసభలో చర్చించడానికి ప్రాధాన్యత ఉందా లేదా అని కూడా ఆలోచించుకోవాలి. ఉదాహరణకు ఒకప్పుడు లచ్చన్నగారిని గురించి విపరీతమైన అభాండాలు వేశారు. కాని మేము నమ్మలేదు. అదికూడా వారిలాగ చెప్పిన తడవుగా నమ్మి ప్రచారం చేస్తూఉంటే లచ్చన్నగారికి యే విధముగా ఉంటుంది? వారికి ఒక అభిప్రాయము ఉన్నట్లుగా కనిపిస్తున్నది. గోబెల్సు థియరీ ప్రకారం ఒక అబద్ధాన్ని మారు సార్లు ఉచ్చారణచేస్తే అదే నిజం అవుతుందని మేము చెప్పడం తటస్థిస్తే అది నిజం అయేది. నాగిరెడ్డి గారిని చూస్తే నాకు కూడా నవ్వు వస్తుంది. ఎందుకంటే 67 సంవత్సరంలో మా బాపట్ల నియోజకవర్గంలో నాగిరెడ్డిగారు భూకామందు అని అతని కొలది డబ్బు ఉందని బహ్మాండంగా చెప్పినారు, కమ్యూనిస్టుపార్టికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టిలో భూకామందులున్నారని ఆర్గ్యుమెంటుగా చెబుతూ ఉండేవారు. మేము నమ్మలేదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి:- మీరే చెప్పడం నమ్మకపోవడం మీ అతిశయమా?

(శ్రీ) కె. ప్రభాకరరావు:- నాగిరెడ్డిగారు చెప్పింది అర్థం చేసుకుంటారని నేను అనుకున్నాను. ఇతరులు చెబుతూ ఉండేవారు. మేము నమ్మలేదని అన్నాను. అలాగే యేదయినా విషయం వచ్చినప్పుడు ఒక వ్యక్తి మీద అభాండాన్ని వేసే ముందు చక్కగా ఆలోచించుకోవాలి. నిజం తెలుసుకోవాలి. వీలయితే సక్రమమైన మార్గంలో పరిదిద్దడానికి ప్రయత్నం చేయాలి. అప్పుడు కూడా సాధ్యపడకపోతే యీ ఘోరంకు రావచ్చు. ముఖ్యమంత్రిగారున్నారు. మీరు యేవో కొన్ని అవుటాఫ్ ది వేలో జరుగుతున్నాయని చెబుతున్నారు. జరిగితే ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి చెప్పినట్లయితే నాకు తెలిసినంతవరకు సరిచేయగలరని నమ్ముతున్నాను. చాలా విషయాలలో ప్రయత్నం చేస్తే ఆయన ఖండించేవారు. అందువల్ల ఆ పద్ధతిలో పోవడం చాలా మంచిదేమోనని నా

అభిప్రాయము. సుప్రీంకోర్టు జడ్జిమెంటు గురించి అనేక సార్లు మేము ఎన్నిసార్లు చెప్పినా సుప్రీం కోర్టు జడ్జిమెంటును స్కూలు పైనలు తప్పినవాడు చదివినా కూడా అందులో తప్పుడు అర్థం చేసుకొనడానికి సావకాశంలేదు. సుప్రీంకోర్టు వారు ఎప్పుడు కూడా గవర్నమెంటువారికి లాండుమీద టాక్సు వేయడానికి అధికారం లేదని అనలేదు. వేసిన పద్ధతులలో మనం చేస్తున్నటువంటి క్లాసిఫికేషను అర్బిట్రరీగా ఉంది. యూనిఫార్మిటీలేదు అని యిలాంటివి యేవో కాశ చాలచేత తోసిపుచ్చారు. అందువల్ల యే కారణాలైతే సముంజసముగా లేవని చూపించారో వాటిని సరిదిద్దుకోవడం తప్ప యెట్లా ఆవుతుంది. సరి దిద్దుకున్నంత మాత్రాన సుప్రీం కోర్టు కంటెంప్టాఫ్ కోర్టు క్రింద లెక్క పెట్టడం నాకు అర్థం కాలేదు. దానివల్ల యేదో ఘోరం చేస్తున్నాము. హయ్యస్టు ట్రిబ్యునలును అవమాన పరుస్తున్నాము. తీర్పును భంగపరచడానికి యింకోకదారిని ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం సరియైన పద్ధతికాదు. మీకందరికి తెలుసును. ఇప్పటికి దాదాపు 20 సంవత్సరాలు కాంగ్రెసు ప్రభుత్వం యేర్పడినప్పటినుంచి కొన్ని ధ్యేయాలతో కొన్ని అబ్జెక్టువ్సు ముందు పెట్టుకుని కాంగ్రెసు ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో పని చేస్తున్నట్లే మన రాష్ట్రంలో కూడా పనిచేస్తున్నది. వీటిని మనం సాధించుకొనడానికి కొన్ని పాలసీలు పెట్టుకుంటాము. వాటిని విలయినంత సిన్సియరుగా అమలులో పెట్టు తత్వంలో ప్రయత్నం చేస్తున్నాము. అవి సాధించడానికి గట్టిగా కృషి చేస్తున్నాము. వాటి నిమిత్తమై పథకాలు నిర్ణయించాము. చిన్నచిన్న లోపాలుంటే మీలాటి వారు చెబితే లేదా మాకు తెలిస్తే సరిదిద్దుకొనడానికి ప్రయత్నము చేస్తుంటాము. అయిదు సంవత్సరాలకు ఒకసారి మనం ప్రజల ముందుకు పోతున్నాము. ప్రజలు కూడా లోగడ మనం చేసిన పనులు మంచివా కావా, ముందు చేయబోయే కార్యక్రమాలు మంచివా కావా అని చూచి వోటు చేసి వారు మళ్లా మమ్ములను అధికారంలోకి పంపుతున్నారంటే మేము మా ముందు పెట్టుకున్న ధ్యేయాన్ని దానిని సాధించుకొనడానికి చేస్తున్న కృషిని ప్రజలు ఆమోదించి యీ అసెంబ్లీని మళ్లీ 5 సంవత్సరాలు ప్రభుత్వయంత్రాగం నడుపవలసినదిగా మాకు ఆదేశం యిచ్చారు. లేకపోతే మీరు చెప్పినదే నిజం అయితే మీరు చెప్పిన ఘోరాలు మేము చేస్తే 5 సంవత్సరాలుకూడా సావకాశం యిచ్చేవారు కారు కదా, ఎందుకు చెబుతున్నానంటే మనం ఎంత అబద్ధాలు ఆడినా అబద్ధాలను ఎన్నిసార్లు రిపీటు చేసినప్పటికి కూడా ప్రజలను మట్టుకు మోసగించలేము. ఒకప్పుడు కమ్యూనిస్టుపార్టీ వారు మేము గనుక ప్రభుత్వానికి వచ్చినట్లయితే 5 యెకరాలపొలం ఆవు పెయ్యిని యిస్తామని చెప్పిన మాటలు విని విని వోట్లువోట్లు యిచ్చి రావని తెలిసిన తరువాత మానేశారు. అలాగే ఇంకొకపార్టీ యింకొక రకంగా చెబుతున్నారు. మొత్తం మీద ప్రజలలో మా మీద మా పాలసీల మీద నమ్మకం ఉంది కాబట్టి అఖండ విజయాన్ని చేకూర్చారు. ఇంకొక విషయం. 20 సంవత్సరాలలో చాలా అభివృద్ధిని సాధించామనడానికి వీలేదేమో లేదు. అపోజిషను పార్టీలు మేము యేమి సాధించలేదని ఎంత చెప్పడానికి ప్రయత్నం చేసినప్పటికి కూడా వారికి కంటి ఎదుట కనిపించేటటువంటి అఖండ విజయసాధనను చూసి ప్రతివాడూ

వారు చెప్పింది అబద్ధమని తేల్చుకున్నారు. అందువల్ల ఎప్పుడు కూడా ప్రజలకు నిజంచెప్పి నమ్మించాలి. మేము సాధించినవి యివి సాధించారు నిజమే. అంత కంటె సాధించడానికి సావకాశం ఉండి చేయలేక పోయారు. ఫలానా పనులు చేయలేక పోయారని చెప్పి ఉంటే నమ్మి ఉండేవారు. యేదో కథ చెప్పినట్టు మేకను చూచి పులి పులి అని అరవగా వచ్చి చూసినవారు నిజంగా పులి వచ్చినప్పుడు పులి, పులి అని అరిస్తే రాలేదు. అందుచేత అబద్ధాలతో మిళితమైన నిజం విలువ ప్రజలు తెలుసుకోలేదు కాబట్టి ఎప్పుడూ నిజమే చెబుతూ ఉండాలి. మేము సాధించిన విజయాలను గురించి చెప్పనక్కరలేదు. మేము యింకా యేమయినా సాధించే సావకాశం లేకపోతే దానికి బాధ్యత మాకంటే కేవలం అపోజిషన్ పార్టీల మీద ఉందనే దృఢంగా విశ్వసిస్తున్నాను. ఎందువల్లనంటే అపోజిషన్ పార్టీలు కనస్ట్రక్టివుగా అబ్జెక్టివుగా ఒక్కొక్క సమస్యను పరిశీలించి కనస్ట్రక్టివు సజషన్సు చేసే పద్ధతిలో వారు లేరు. యెంత సేపటికి లేబరు దగ్గరకు పోతారు. మీకు సరియైన వేతనం రావడం లేదని వారిని రెచ్చగొట్టి ఎక్కువ వేతనం యిప్పిస్తారు. ఇంతవేతనం యిస్తున్నాము. తక్కువ ఆదాయము వస్తున్నదని ప్రొడ్యూసరును లేవదీసి ధరలు పెంచుతారు. మరల వినియోగదారుని దగ్గరకు వెళ్లి ప్రభుత్వం నిన్ను అన్యాయం చేస్తున్నది. పెరిగిన ధరలను అరికట్టలేక పోతున్నది అని వారికి చెబుతారు. ఒకరిమీద ఒకరికి తగాదాలు పెట్టడం ఎందుకు చేస్తున్నారంటే వారు తెలివి తక్కువవారు కారు. దానికి ఒక ప్లాను ఉంది. అది యేమిటంటే కెయాటిక్కు కండిషన్సు క్రియేటు చేయడం వారికి చాలా అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం లేనటువంటి పార్టీలు కొన్ని ఉన్నాయి. ఆపార్టీ మెంబర్సులో ప్రజాస్వామ్యంమీద నమ్మకంలేదు. నమ్మకం ఉన్నట్లుగా నటిస్తున్నారు. వారు పవరులోకి రావలసిన అవసరం, అట్లాఅయితేకాని వీలులేదని వారిఉద్దేశ్యము. ప్రజాస్వామ్యంతో రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని కొన్నిచోట్ల వారు పవరులోకి వచ్చినారు. పవరులో ఉండి గవర్నమెంటును తన్నుచేస్తూకూడా దేశంలో, ప్రపంచంలో కెయాటిక్కు కండిషన్సు ఎక్కువచేయడానికి విప్లవం రేకిత్తించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అందువల్లనే మరి వెస్టుబెంగాలులో—కేరళలో కమ్యూనిస్టు వీఫ్ మినిస్టరు ఉన్నారు. వెస్టు బెంగాలులో ముఖ్యమంత్రి ఆయన కాకపోయినా డిఫాక్టోగా జ్యోతిగారు ఉన్నారు. వీరు ఉండికూడా ప్రజలను రెచ్చగొట్టి బందులు, తిరుగుబాటులు యెందుకు చేయించవలసి వచ్చింది. వారికి నిజంగా ప్రజాస్వామ్యంమీద నమ్మకంఉంటే వారిచేతిలోకి ప్రభుత్వం వచ్చినప్పుడు వారు సాధించగలిగిన కార్యక్రమాలు యెందుకు చేయలేక పోతున్నారు? చేయలేకపోతున్నారా లేక కావాలని రివల్యూషను తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తున్నారో మీరే ఆలోచించండి. నేను స్వతంత్రపార్టీ వారికి ఒకటి మనవి చేస్తున్నాను. ఎప్పుడైనా ప్రజాస్వామ్యము నిలవాలి అంటే ప్రజాస్వామ్యముమీద నమ్మకము వున్న పార్టీలవారితో కలవండి. ప్రభుత్వాన్ని స్థాపించాలని. ప్రభుత్వాన్ని పట్టుకోవాలనే ఆకాంక్షతో ప్రజాస్వామ్యముందు నమ్మకములేని పార్టీలతో కలవకండి. కమ్యూనిస్టుపార్టీ

సిద్ధాంతము ఏమి అంటే అజేయంగావున్న కాంగ్రెసుపార్టిని ఏదోపద్ధతిపైన పడగొడితే స్వతంత్రపార్టివంటి చిల్లరపార్టిలను ఫలహారంచేసినట్లు చేయవచ్చు ననేది. దానికి స్వతంత్రపార్టివారిని చేయూత ఇవ్వవద్దని మనవిచేస్తున్నాను. వారిలోకూడ constitution తెలిసిన పెద్దలు చాలమంది వున్నారు. రాజ్యాంగములో అబ్బోజిషన్ అంటూ ఏమీ చెప్పబడలేదు. ఇది elected body మనమందరము ఒక లీడరును ఎన్నుకొంటున్నాము. ఆలీడరు కాంగ్రెసుపార్టి లీడరుకాదు. He is leader for us and for you also. Leader of opposition అనేది వ్యవహారికముగా పెట్టుకొన్నాము. Constitution లో ఎప్పుడూకూడ ఇటుఒకరు అటుఒకరు వుండి పెట్టుకోవాలనే ఉద్దేశ్యములేదు, ఒకసారి పార్టీనాయకుని ఎన్నిక జరిగినతరువాత.

(శ్రీ) పి. సుబ్బయ్య:—Constitution చదివాము కాని వారుచెప్పేది మాకు ఎక్కడా బోధపడలేదు perhaps it is a Congress Constitution, it is not a people's Constitution or any Country's Constitution.

(శ్రీ) కె. ప్రభాకరరావు:—ఒకసారి సభానాయకున్ని ఎన్నుకొన్న తరువాత నేను చెప్పేమాటలలో ప్రతిపక్షాలకు నమ్మకములేక పోవచ్చును. నిజముగానే ప్రతిపక్షాలవారికి ప్రజలమీదనే అభిమానమువుంటే, ప్రజలశ్రేయస్సే వారి ఉద్దేశ్యమైతే ఇదికాదు చేయవలసినపని. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రతివాళ్లము మనకువున్న platforms పైన మనము చేయబోయేపనులు సాధించేవిషయాలు చెప్పుకొన్నాము. ఒకపద్ధతిలో వారికి ఏదిమేలో అది వారు నిర్ణయించారు. వారు నిర్ణయించుకొన్నపద్ధతులు మంచివో, కావో మనందరము ఈ 5 సంవత్సరాలకాలము కృషిచేసి ఈపద్ధతి సరియైనది కాదని తరువాత తేలితే బాగుంటుంది కాని మొదలుపెట్టినదగ్గరనుంచి ప్రతిదానికి అడ్డమేనా, ఈ strikes బందుల మూలాన ఎన్ని man hours waste అయినవి ఎంత property waste అయినది అలోచించండి studeuts ను సరియైన మార్గములో కాంగ్రెసు ప్రభుత్వము నడపలేక పోతున్నది అని రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ అన్నారు. చాల ఆశ్చర్యకరమైన విషయము. ఎక్కడ student movement ను లేవదీసినా, strikes ను ఏర్పాటుచేసినా, ఏ agitation లో పాల్గొనేటట్లు చేసినా ప్రతిపక్షాలు చేసినవే కాని కాంగ్రెసు వారు చేయలేదు. Anti-national Demonstrations చేయించినది ప్రతిపక్షాలు కాని మేము కాదు. ఆంధ్ర ప్రదేశ్ మధ్య ప్రదేశ్ వంటిదికాదు. మాలోమాకు ఎన్ని భేదాభిప్రాయాలున్నప్పటికి ప్రజాస్వామ్యము కనుక వచ్చే భేదాభిప్రాయాలేకాని ఇందులోనుంచి మంత్రులు ఇస్తామని అంటే గాని, ముఖ్యమంత్రి అవుతారు అంటేగాని, ఏ ఆశ చెట్టినాగాని ఇందులో నుంచి వారిలోకి వచ్చేవారు లేరు. మనందరము కలసి ఒకే పద్ధతిలో పని చేద్దాము. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నిసార్లో అందరి సహకారాన్ని అడిగారు. Land Revenue Bill పైన, Administrative Reforms పైన ఎన్నో చర్చలు unofficial గా చేశారు. చాలావాటికి నేనుకూడ attend అవడము

తటస్థించినది. ఒక్క విషయములో అయినా constructive గా ఇది చేస్తే బాగుంటుంది. దీనిలో ఈ లోపము వుంది అని ఎప్పుడైన చెప్పారా? మన సమాచార శాఖా మంత్రిగారు ఒక ప్రోగ్రామ్ పెట్టుకొని, ఆ విషయములో సలహాలకొరకు ప్రతిపక్షాలవారితో informal గా discuss చేశారు. ఎందుకు సహకారము ఇవ్వరు? మనందరము కలసి పని చేసినాకూడ సక్రమముగా నడవకపోతే పాలసీలో తప్పు వుండి జరగడము తేదనే సావకాశము వుంటుంది. ప్రతిపక్షాలవారందరూ 15 వ తేదీన ఒక ఊరేగింపుగా వచ్చి Land Revenue bill సందర్భములో ఒక పిటిషన్‌ను సమర్పణ చేస్తారుట. అందువల్ల సెక్షను 144 అనవసరము. దానివల్ల వచ్చే నష్టము ఏమీలేదు. సెక్షను 144 ను పెట్టడము వల్ల వారికి ఒక అవకాశము ఇస్తున్నాము అంటున్నాను. వారు చేయగలిగేది ఏమీ లేదు. రేపు వచ్చే procession ను కళ్లారా చూడవచ్చు. ఏదో ప్రచండముగా చేసేవారము అని అన్పించుకోడానికి 144 సెక్షను వుంచుకున్నారు తప్ప లేనిపోని importance కలుగచేస్తున్నారు తప్ప దీనివల్ల వచ్చే నష్టము ఏమీలేదని మనవి చేస్తున్నాను. వారి నాయకులు చెప్పలేని సలహాలు వారు ఏమైన చెబుతారేమో ఎందుకు వినకూడదు. రానివ్వడం మంచిది. వారి తరపున, మా తరపున నమస్కారాలు చెబుతూ 144 సెక్షన్‌ను relax చేయాలని, 15 వ తేదీన కాకపోతే వారు ఏ తేదీన కావాలంటే ఆ రోజున పెర్మిషన్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు:—అధ్యక్షా, మనము ప్రజాస్వామిక యుగములో జీవించేటప్పుడు ఈ శాసనసభ కార్యక్రమములో ప్రధాన భాధ్యత వహించే మంత్రివర్గము యొక్క కార్యకలాపాలను గురించి చర్చించేటప్పుడు మంత్రి మండలి ఈ శాసనసభకు బాధ్యత వహించి పని చేస్తున్నదా లేదా, ప్రజానీకము యొక్క కష్టములను పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నదా లేదా అనే అంశాన్ని చర్చకు తీసుకుని రావడములోనే ఈ అవిశ్వాస తీర్మానము యొక్క సారాంశముగా ప్రభుత్వము గుర్తించవలసి వుంటుందన్నమాట. ప్రభుత్వాన్ని సమర్థించే ప్రతి శాసన సభ్యుడు గుర్తించవలసి వుంటుంది, ప్రతి శాసన సభ్యుడు ఈ శాసనసభ అంతకు బాధ్యత వహించి మాట్లాడవలసి వుంటుం దని నా మనవి. అంతే కాని ఇది నా గుత్త ఆస్థి అన్నట్లుకాని ప్రజాస్వామికము బృహన్నభివలె తన వర్చస్సు నుంచి ఉద్భవించినది అనేది సమంజసమైనది కాదు. అది ఖండించవలసి వుంటుంది. సుమారు 8 నెలల కాలములో 8 కోట్ల ప్రజలు ఎన్నుకొన్న తరువాత ఈ మంత్రివర్గము పనిచేసేటప్పుడు ఏ సమస్యను పరిష్కరించినది అని అడుగుతున్నాను. ఈ ప్రశ్నను మేముకాదు అడగవలసినది. "మీ గుండెలమీద చేయివేసుకొని ఏ సమస్యను పరిష్కరించారు అనేది చెప్పగలరా" అని అడుగుతున్నాను. దురదృష్టవశాత్తు దేశములో తీవ్రమైన కరువు కాటకాలు, నిరుద్యోగము, అక్రమాలు సాగేటప్పుడు బాధ్యతను వహించిన మంత్రిమండలి కొంత ఆలోచించవలసిన అవసరం లేదా? ఇదే అవిశ్వాస తీర్మానము యొక్క సారాంశము అని గమనించాలని మొచ్చరిస్తున్నాను "మీకు

బలము ఏమి. మీకు ఎంత మంది మనుష్యులు వున్నారు. మా మనుష్యులను మీరు కొనుక్కొని పోతారా" అనే వితండ వాదనను మానుమని సభ్యులను హెచ్చరిస్తున్నాను. ఏ మనిషిని ఎవరు కొనలేరు. బాధ్యత వహించి నాయకత్వం వహించి ఈ శాసనసభలో భాగస్వాములుగా వున్న ప్రజల యొక్క కష్టాలను పరిష్కరించడానికి ఏమిచేశారనే అంశముపై యిప్పుడు చర్చిస్తున్నాము. అందుకు మంత్రి మండలి సమాధానం చెప్పాలి. ప్రతిరోజు సమాధానాలు వింటున్నాము. ఏ ప్రశ్న వేసి వప్పటికి, ఏ సమస్యను లేవదీసినప్పటికి, దాని నుండి ఎట్లా తప్పించుకోవాలనే ధోరణితప్ప యింకొక ధోరణి వుందా అని అడుగుతున్నాను. నేరం చేసేవారిని సమర్థించే మార్గం అవలంభిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. ఇకపోతే, అష్టకష్టాలుపడే ఈ ప్రజల తిండి గురించి, వని గురించి సౌకర్యాలను గురించి చూడుమని అన్నట్లయితే ఒళ్ళు వంచి చూస్తామని చెప్పేబదులు "నువ్వా చేసేది నేనా చేసేది" పో అనే ధోరణి అవలంభించడం సమంజసము కాదని అంటున్నాము. నేను హెచ్చరించేటంటిది-No-confidence motion అన్నప్పుడు, మేము బలంగా ఉన్నాము. మాకు మూర్ఖపు బలం వుంది, దానిని ఆధారము చేసుకొని మేము చెలరేగుతాము అని అవడానికి వీలులేదు. బలం వుండవచ్చు—లేకపోవచ్చు బ్రిటిష్ వారికి 200 సంవత్సరాల బలం వుంది. ఏమైంది ? ఈనాడు ప్రతి ఒక్కరూ రాళ్ళు వేస్తున్నారు-ఈ దేశములో ప్రజలు కష్టపడినప్పటికి తిండిలేకుండా, పని చేసినప్పటికి బిడ్డలను పోషించుకోలేని స్థితిలో వున్నప్పుడు, బయటికి రావడానికి సరైన గుడ్డ కట్టుకొని తిరుగడానికి వీలులేనప్పుడు మనమందరము బాధ్యులము గాదా! మమమెట్లా బాధ్యులమో చెబుతాను-ఈ శాసనసభ మండి ప్రజల నుండి ఉద్భవించినటువంటి అధికారాన్ని చేతుల్లో పెట్టుకొని మీరు-మంత్రి మండలి-ఏమి చేస్తున్నారనే ప్రశ్నే ఈ No-confidence motion. అందుచేత దీనిని చులకనగా చూడకూడదని నా మనవి. చర్చకు వచ్చినప్పుడు దీని యొక్క technicalities ఏమిటి ? దానిలో తులు ఏమిటి ? తెలుసుకోవాలి. మీ బలం ఏమిటో, మా బలం ఏమిటో ? అనే సమస్య కానేకాదు. నా నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా వచ్చి నా ప్రజల ముందు నిలబడినప్పుడు-అన్నమో రామచంద్రా అవి అలమటించే ప్రజానికాన్ని చూచినప్పుడు-మిమ్ములను ఏమి అనడం లేదు-నేను విగ్గు పడుతున్నాను. సన్నబియ్యం కిలో గ్రాం రు. 1-50 పైసలు అమ్ముతుంటే సామాన్య ప్రజలు ఏమి తింటారు ? ఏవిధంగా బిడ్డలను పోషించుకుంటారు ? ఈ అంశము చెప్పినప్పుడు వేలుము ద్రబోసి నాకు ఒక petition ఇవ్వమని మంత్రి గారు అంటుంటే అంతకంటె అసమర్థత ఏదైనా వుందా?

(శ్రీ) వి. బి. రాజు:—అట్లా ఎప్పుడు చెప్పలేదు. పెద్దలతో ఆ మాట అనగలవా?

(శ్రీ) సి. వి. కె. రావు:—Alright. It is on record. సాక్ష్యాలు ఆధారాలు కావాలా ? మీ నియోజక వర్గంలో తిండిలేని ప్రజలను రక్షించండి. ఈవాడు కిలో గ్రాం రూ. 1-25 పైసలు, రు. 1-50 పైసలకు అమ్మడం లేదా ? ఏ శాసనం అమలు చెడుతున్నారని అడుగుతున్నాను — ఉన్నాయి శాసనాలు.

ఆమోదించారు. అమలు పెట్టాలనే ఉద్దేశము లేదు. ఈ అసమర్థతతో వున్నారు గనుక అధికారం దుర్వినియోగం అవుతున్నదని చెబుతున్నాను. మిమ్ములను తొలగించి మీ స్థానాలను ఆక్రమించు కోవాలనే తహతహ లేనేలేదు. ఎందు కంటె తద్వారా కాదు ప్రజాస్వామ్యం నడిచేది. ఒకమేళ మీరు ఈనాడు దేశాన్ని పాలించడంలో అసమర్థులు అవుతే ఆది మేము చెప్పనక్కరలేదు-ఆ చెప్పే శక్తి ఉద్భవిస్తుంది. ఏవో స్థానాలలో అమాంబాబతు మనుష్యులు చేరిపోయి, సిద్ధాంతాలు కూడనివారు చేరిపోయి ఆక్రమించాలని కాదు— మీరంతటమీరే— ఆ విషయాన్ని— మనస్పూర్తిగా ఆలోచించినట్లయితే— తిండి లేకుండా అలమటించే ప్రజల విషయము చెబుతున్నాను — చెలిగ్రాములు యిచ్చాను — ముఖ్యమంత్రిగారికిచ్చాను — కనీసం మీకు బాధ్యత వున్నదానికి, సమాధానం యివ్వడానికైనా నోచుకోలేదా? సమాధానం యివ్వడానికి నోచుకోలేదు సరిగదా ఒక complaint లేదు— అంటే మీకు అధికారం వున్నదా? ఆ జిల్లాల్లో వున్నటువంటి జిల్లా అధికారులు మీపైన పెత్తనం చేస్తున్నారా? ఆదే అయితే నేను సిగ్గుపడుతున్నాను. కనుక ఏమిటీ? ఎవరు అధికారాన్ని చలాయించేది? శాసన సభకు బాధ్యత వహించవలసిన మంత్రిమండలి అధికారం చలాయించేదా లేక Burocracy అక్కడ వుండి మీకు జవాబుదారీగా శాసనాన్ని అమలుపరిచేవారా? అధికారాన్ని చలాయించేదీ? లేక ధనాన్ని గుత్తకు తీసుకొని బయట వున్నటువంటి పెట్టుబడి పెట్టే మనుష్యులు యిక్కడకు తెచ్చే మనుష్యులా అధికారాన్ని చలాయించేది? అందుచేత చాలా సిగ్గుచేటుగా వుంది. ఆహార సమస్య చాలా గీటుతాయి— పరీక్ష— ఆహార సమస్య విషయములో అలమటించిపోతున్నారు— మంత్రివర్గానికి అది చాతకాదు-చేయలేదంటున్నాను— ఎందుచేత? ఎక్కడ వుంది యిందులోపం? ఈ లోపమంతాకూడా— ఉద్దేశము లేదు— మీరే శక్తి చేతిలో వున్నారు. ప్రజా శక్తి నుండి మీరు ఉద్భవించి, ప్రజలకు బాధ్యత వహించవలసినవారు, ప్రజలను పిండించే ధనిక వర్గము, భూస్వామ్యవర్గం, చేతులతో వున్నట్లయితే— అధికారం యీ తీర్మానం ద్వారా కాదు. మీ చేతులలో నుండి జారిపోయేది— మనము యిక్కడ కూర్చునే స్థితి వుండదేమో—ఎందుకంటే ఒకనాడు ఏపార్టీగానో, ఏఅధికారంగాని, ప్రజాస్వామ్యాన్ని వమ్ము చేసినట్లయితే దేశములో నిరంకుశత్వం, అరాచకం ప్రబలిపోతుంది. అయితే మిమ్ములను మేము ప్రశ్నించేది ఏమిటంటే దురదృష్టవశాత్తు ఈనాడు శాసన సమాజేశం జరిగేటప్పుడు నిషేధాజ్ఞలు ఎందుకు పెట్టారు. ప్రజలు మనదగ్గరకు ఉద్రేగంపుగా వచ్చి petition ఇచ్చి చెప్పుకోడానికి నోచుకోలేని పరిస్థితిలో ప్రజలపైన మనం పెత్తనం చేస్తున్నామా? వాళ్లంతా వచ్చి బుర్రలు పగులగొట్టివేస్తారని. ఆస్తిపాస్తులను దహనం చేస్తారనే భయభ్రాంతులలో పడి ఉంటూంటే—మనం సున్నితమైన పరిపాలన సాగిస్తున్నాం అని అనుకోనేటట్లయితే— అది సిగ్గుచేటుకదా! నిజానికి చూచినట్లయితే, ఈనాడు మీ చేతుల్లో ఉన్న అధికారాన్ని సద్వినియోగం చేయాలని హెచ్చరిస్తున్నాను. ఈనాడు తిండిలేక పనిపాటలు లేక అలమటించే ప్రజానీకాన్ని రక్షిస్తాం అని ఎలుగెత్తి చాటుతున్నారు. సామాన్య ప్రజలు, సివిల్ ఉద్యోగులు సంగతి అట్లా

ఉంచండి. దేశం యొక్క planning ని అభివృద్ధిచేయవలసిన Engineer లను— 2 వేల మందిని ఉద్యోగం నుంచి తొలగించారే? అప్పుడు దేశం ఏమి కావాలి. ఎవరి తరపున మీరు ప్రాతినిధ్యం వహించేది. ఇది చాలా దురదృష్టకరమైన విషయం అధ్యక్షా! అందుచేత మంత్రివర్గాన్ని పదవుల నుంచి తొలగించివేసి దాన్ని ఆక్రమించాలని కాదు ఈ అవిశ్వాస తీర్మానం యొక్క సారాంశం. మీరు బాధ్యతను కాదని responsibility ని వమ్ముచేశారు. అది వమ్ము చేయవద్దని హెచ్చరించడానికి పూనుకొన్నదే ఈ అవిశ్వాస తీర్మానం. మేము కొంతమంది సామాన్య కార్మికులకు ప్రతినిధులం. కార్మికుల నుంచే ఈ సంపద అంతా ఉద్భవిస్తోంది. ఆ సామాన్య కార్మికుని పనినుంచి, అక్రమంగా, దౌర్జన్యంగా, తన బలంతో, తన మదంతో, తొలగించే యజమాని యొక్క అక్రమాన్ని విచారణ చేయమంటే— ఆధిపత్యం వహించినటువంటి Labour Minister గారు అందుకు నేను రాలేదు అంటున్నారు. అప్పుడు ఏమిటి దిక్కు. ఈ పరిస్థితులలో దేశం ముందుకుపోవడాన్ని మనందరుంకట్టవలసిఉంది. దేశం ముందుకుపోవాలనే మా వాళ్ళు వినాలి. ఇంకొకమార్గం లేనేలేదు నాకు బలం వుంది. నాచెప్పుచేతల్లో మీరు ఉన్నారు. ఎందుకున్నారు. ఎవరిని అయినా విశ్వసించి కొంతకాలం ఉంటారు. కాని అదే కృతిమించి. దేశం క్లిష్టదశలో పడిపోయినప్పుడు తిండి లేక అలమటించే జనం ఎక్కువ అయిపోయి, పని చేసినా జీవితం గడవని పరిస్థితులలో— అదే తిరుగుబాటు క్రింద వస్తుంది. అందుచేత నా మనవి— హెచ్చరిక. ఆధిపత్యంలో ఇంకా ఉండండి. ఆధిపత్యంలో ఇంకా ఉండాలని కోరినంత మాత్రాన, సుస్థిరంగా ఉంటారని నేను అనుకోను. కాని ఈనాడు 8 నెలలు తర్వాత దేశంలో ప్రజలు ఇట్లా అలమటించిపోయేటప్పుడు— నాయొక్క నియోజక వర్గం గురించి చెప్పినట్లయితే — ఒక్కమంత్రికి కూడా లెక్కలేదు. Individual గా చూచినట్లయితే వారంతా మంచివారే. మంచి సౌమ్యం అయిన మనుష్యులు. మంచిగా మాట్లాడుతారు. కావలించుకొంటారు. అయితే అంతటితో సరిపోలేదు. బాధ్యత వారి చేతుల్లో ఉంది. ఆ బాధ్యత సక్రమంగా నిర్వహించాలని అడుగుతున్నాను. కాకినాడ కాలేజీలో girls కి చెప్పే ఒక course ని రద్దు చేశారని Education Minister గార్కి petition పెట్టితే— ఆయనను లెక్కచేయకుండా department రద్దుచేసి G. O. issue చేసింది. ఆయనను అడిగితే నాకు తెలియదు అన్నారు. అందుచేత మీరుకాదు సిగ్గుపడేది. మేము సిగ్గుపడుతున్నాం. సిగ్గుపడే ఈ అవిశ్వాస తీర్మానం తెచ్చాం. అందుచేత ఇప్పటికి అయినా మీరు కళ్లు తెరుస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను అధ్యక్షా!

(శ్రీ) పి. గున్నయ్య:— అధ్యక్షా! ప్రతిపక్షాలవారు ఈ ప్రభుత్వం మీద విశ్వాసం లేదని తీర్మానం తెచ్చారు. శాసన సభకు జాంబవంతుడు లాంటివాడు మా లచ్చన్నగారు. మా అందరికంటె ముందు 48 వ సంగనుంచి వారు శాసన పక్షనాయకులుగా వస్తున్నారు. ఆయనకు ప్రజల విశ్వాసం ఉంది. ఆ విశ్వాసాన్ని కర్నూలులో ఒకపారి కోల్పోయారు. ఈలాగే నాగిరెడ్డిగారు, లచ్చన్నగారు

పెట్టిన అవిశ్వాస తీర్మానం మీద కోపంవచ్చి ఇద్దరు లేచిపోయారు. బకాయనకు కడుపునొప్పి వచ్చి పండుకొన్నారు. నాగిరెడ్డిగారు, లచ్చన్నగారు కలసి ఒక్క ఓటు తేడాలో పోగొట్టారు. అప్పుడు మన కాకినాడ M.L.A గారు కూడా ఉన్నారు. ప్రభుత్వం మీద విశ్వాసం లేదని కేక లో ఒకపాటి గవర్నమెంటుని పడగొట్టారు. కాని ఈ తీర్మానం పెట్టి నూటికి నూరుపాళ్ళు వారు ప్రజల్లో విశ్వాసాన్ని పోగొట్టుకొంటున్నారని చెప్పగలమ అధ్యక్షా! లచ్చన్నగారు, అందరూ కూడా చాలా మంత్రిత్వములు చూచాం. రాజగోపాలాచారి కంటె గొప్పవారు లేరు. ఇప్పుడు మన పక్షా వాయకులు మీద ఈ రాష్ట్రంలో ప్రజానీకానికి, నూటికి 99 మందికి సంపూర్ణ విశ్వాసం ఉంది. కొంచం కోపం చేత పూల సుబ్బయ్యగారు, లచ్చన్నగారిలాంటి వారు ఆ ప్రక్కన ఉన్నారు. ఇలాంటి వాయకత్వం మీద విశ్వాసం లేదని వారు చెబితే, ప్రజలు వారిని ఎట్లా విశ్వసిస్తారో చెప్పండి.

అధ్యక్షా ! Opposition పార్టీవారు వేదవాక్కందరికి ఉపకారం చెస్తాం అన్నారు. ఈ నాయకత్వంలో ఉన్న ఈ ప్రభుత్వం 10 రూ. ల లోపు శిస్తు రద్దు చేశాడు. వీరి పుణ్యమువల్ల పూర్వాపైవ ఉత్తరాంధ్ర రాష్ట్రంలో, మధ్యప్రదేశములో, కలగా పులగం చేసి ముఖ్యమంత్రిగారు చేసిన వాళ్లు ఏదో మాటలు చెబుతున్నారు. కాని ఈ ప్రభుత్వం చేతల్లో చూపించింది. కనీసం 88 లక్షల జనాభా వీరు వేదలైన వారికి శిస్తు లేకుండా చేశారు. అందరి సభ్యులకు తెలుసు. నాకు 3 ఎకరాల భూమి ఉంది. నేను హైదరాబాద్ రావడాన్ని బస్తా 60 రూపాయిలుకు అమ్మాను. Average మీద ఒక్కరూ. 9 రూ. 10 రూ. లోపు శిస్తు పడుతోంది. ఎకరా ఉన్నవాడిని కొంత మినహాయించారు. ఒక బస్తా ధాన్యం అమ్మినట్లయితే, 10 ఎకరాల భూమిని శిస్తు కట్టుకోవచ్చు. అలాంటి పరిస్థితులలో—భూమి శిస్తు వేశారనే opposition వైపు—ఏదో వైతులు అభిమానిస్తారు. వారి పార్టీకి ఓట్లు వస్తాయనే ఉద్దేశంతో—ఈ ప్రభుత్వం మీద విశ్వాసం లేదని చెబుతున్నారు. కూడా. ఈ నాటి నుంచి నూటికి మూరు పాళ్లు వారు ప్రజల విశ్వాసం కోల్పోతారని సంపూర్ణంగా చెప్పగలను అధ్యక్షా! అసలు ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తిండిలేనివాడు తిండి తింటున్నాడు. బట్టలులేనివాడు 4 బట్టలు కట్టుకొంటున్నాడు. పూరిపూట కొనలేని వాడికి పరుపుతో సహా కొని ఇస్తున్నారు. ఆలాగే చేదువారికి ఉపకారం జరగలేదని అంటున్నారు. సామాన్య జనాలు—నోరులేని వారు, కూటివారు, గ్రుడ్డివారు, వయిటివాళ్లు ఈ లాంటి వారికి కావలసిన ఎన్నో పథకాలు ప్రభుత్వం చేస్తోంది. పూల సుబ్బయ్యగారి లాంటి opposition party Leaders చూశారో లేదో, ఇక్కడ ఒక ఆదర్శమైన Social Worker, వోర్లు, కాళ్లు మొదలైనవి లేనటువంటి 5 వందల మందికి Boarding పెట్టి గ్రుడ్డివారికి 'షవి' కూడా చేస్తున్నారు. ప్రజల కాలాకాకు డబ్బు, ఈ విధంగా 5, 6 లక్షలు ఖర్చు చేస్తున్నారు. అదే విధంగా అన్ని జిల్లాలలోకూడా, ఇలాంటి ఆనాధ జనాలకోసం పథకాలు చేస్తున్నారు. లచ్చన్నగారు M. L. A. అయ్యేవాటికి సాంఘిక సంక్షేమ శాఖకు కోటి రూపాయలు ఖర్చు అయ్యేది. ఇప్పుడు అవి 5 కోట్లకు వెళ్లింది. కోటి రూపాయలు ఎక్కడ 5 కోట్లు ఎక్కడ అధ్యక్షా! ఆదేవిధంగా చిన్న దృష్టాంతం

చెబుతాను. 15 సంవత్సరాల నుంచి నేను అదే నియోజక వర్గం నుంచి elect అవుతున్నాను. నేను ఉన్న గ్రామంలో నేను M. L. A. కాకముందు ఒక్క School కూడాలేదు. చెట్టు క్రింద నేను అక్షరాలు నేర్చుకున్నాను అధ్యక్షా! ఆ మాస్టరుకికూడా ఒక కన్ను గుడ్డి. ఆలాంటి మాష్టారు దగ్గర చదువు నేర్చుకొన్నాను. ఆ గ్రామంలో ఇప్పుడు 30 వేలు పెట్టి ఒక School కట్టారు. ఒక Master ఉన్న ఊరిలో 7 గురు మాష్టార్లు ఉన్నారు. ఆ గ్రామ ఆదాయం, ఆదనపు శిస్తుతో కలిపి 5 వేల రూపాయలు. 7 గురు Masters Secondary grade Teachers, ఆ 7 గురి Masters జీతం ఎంతో లెక్క వేయండి. మా గ్రామం బొబ్బిలి మహారాజు గారి Estate లోనిది. నా భూమి కూడా ఆ చెరువు క్రింద ఉంది. బొబ్బిలి మహారాజాగారు ఎప్పుడూ రూ. 250/-లు దాని మరమ్మత్తుకి ఇచ్చేవారు. నేను M. L. A. అయిన తర్వాత, 10 వేల నుంచి-50 వేల వరకు పెట్టి చెరువు మరమ్మతు చేయిస్తున్నాం. 50 వేలు పెట్టి మరమ్మతు చేయిస్తే, ఎకరాకు 20, 30 బస్తాలు ధాన్యం పండించగలుగుతున్నాం. అదే విధంగా ఆ గ్రామానికి Electricity వచ్చింది. రేడియో వచ్చింది. 22 వేలు పెట్టి భూమి కొని, ఆ గ్రామంలో ఉన్న హరిజనులకు, 5 ఎకరాలు చొప్పున పంచి పెట్టారు. ఒక గ్రామానికి ఇంత అభివృద్ధి జరిగింది అధ్యక్షా! ఆలాగే నేను M. L. A. అయ్యే నాటికి 50 వ సం.లో చదువు కొనుటకు పర్లాకిమిడి, పెక్కలి వెళ్లే వాళ్లు. కాని ఇప్పుడు నా area లో చూచుకొంటే, 52 వ సం. నుంచి ఇంతవరకు 15 High Schools వచ్చాయి. ఈ 15 High Schools గాక ప్రతి గ్రామంలో ఒక Elementary School ఉంది. 5 ఇళ్లు ఉన్న గ్రామంలో కూడా ఒక Master ఉన్నాడు. అన్ని గ్రామాలలోకూడా Schools ఉన్నాయి నేను 52 లో Election Propaganda కు ఒక cycle 150 రూ. పెట్టి కొంటే, ఈ 500 గ్రామాలు 30 గ్రామాలకు వెళ్లాను అప్పటినుంచి ఇంచు మించు 450 గ్రామాలు తిరిగింది నా cycle 52 లో కొన్న cycle ఇంకా అట్లాగే ఉంది. అదేవిధంగా ఒక బండి, ఒక ఊరు నుండి మరొక ఊరుకు పోయేదికాదు. నా area లో 500 గ్రామాలు ఉన్నాయి. Inconvinent గా ఉన్న గ్రామాలు 50 లేక 100 కొండమీద ఉన్నవి. ఉంటే ఉండవచ్చు గాని. తతిమ్మా అన్ని గ్రామాలకు రోడ్లు వేశారు. మంచినీటి సౌకర్యాలకు ప్రతి గ్రామంలో ఒక బావి ప్రభుత్వం వారు 52 లో హాస్పిటల్‌కు వెళ్లాలంటే తిరిస్సాలో ఉన్న పర్లాకిమిడికి వెళ్లెవాళ్లం. అటువంటిది పోయి ఇప్పుడు నా area లో 4 హాస్పిటళ్లు అయినాయి. అదేవిధంగా irrigation సౌకర్యాలు చూచినట్లయితే, నా area 200 చెరువులు ఉన్నాయి. ఈ 200 చెరువులు కనీసం. Minor irrigation క్రింద 20 లక్షలు రూ.లు ఖర్చు చేస్తున్నారు. అట్లాగే కొన్ని గడ్డలు ఉన్నాయి. 7, 8. Schemes ఇచ్చారు. బత్తిలి ఎర్రగడ్డ అనే Scheme కు శ్రీయుత్ నందరెడ్డి గారు Finance Minister గా ఉండగా, 8 లక్షలు మంజూరు చేశారు. అప్పుడు వేయి రూపాయలు ఎకరం ఉంటే - ఇప్పుడు 5 వేలు అయ్యేటట్లు వేశారు. ఇంత అభివృద్ధి కార్యక్రమంనా జిల్లాలో జరిగింది. నేను M. L. A. కాకముందు 10, 11 High Schools ఉంటే, ఇప్పుడు 65 High Schools అయినాయి. నేను M.L.A. కాకముందు పెక్కలి శ్రీకాకుళం లాంటి పెద్ద గ్రామాలకు

మాత్రమే Electricityఉండేది. ఒక దృష్టాంతం, మన opposition member గారు చెప్పారు. సంజీవరెడ్డి కాలంలో J. V. నరశింగరావు గారు Irrigation Minister గా ఉండగా, ఈ దినం ఒక M. L. A. కాగితం ఇస్తే. శిరోటుల్లో ఆ పనిచేసే మంత్రి ఆయన ఒక్కడే. అలాంటి వారికి ఇప్పుడు మంత్రి ఇచ్చారు అయిన మీద ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఆయిన Electricity Board Charimen గా ఉండగా. Board కార్యక్రమాలలో 113 నుంచి, 114 అయింది ఆదాయం 8 కోట్ల నుంచి 16 కోట్లు అయింది. అప్పుడు 28 వేల బావులకు Electricity ఉండగా ఈయన వచ్చిన తర్వాత 64 వేల బావులకు Electricity ఇచ్చారు. నిజంగా అటువంటి ఆదర్శమైన మంత్రి మీద ఆరోపణలు చేస్తే -ఏవిధంగా ప్రజలు చెప్పుకోంటారో అర్థం కావటం లేదు అధ్యక్షా! ఆ సమయంలో అప్పుడు పెద్దగా ఉక్కిరి పెట్టింది. అయినప్పటికి ఆయన ఆ 1958 ఆ ప్రాంతాలలో ఆహోరాత్రులు కూడా మాజిల్లాలోవచ్చి పర్యటన చేసి చెరువులు అవన్ని కల్పించారు. రెండు రాత్రులు నిద్రకూడా లేకుండా పనిచేశారు. ఆలాంటి మంత్రిగారిని కూడా ఎవరైనా నిందారోపణలు చేస్తే చాలా కష్టమని తోస్తుంది. కాబట్టి వాళ్లు నిందకు విరమించుకోంటే బాగుంటుందని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. తరువాత లచ్చన్నగారు చెప్పారు, ఈ మత్స్య పరిశ్రమ ఏమీ అభివృద్ధి కాలేదు పొఫిట్ అభివృద్ధి కాలేదని - కర్నూలులో వారు మంత్రిగా వున్నప్పుడు, హరిజన వెల్ఫేర్ అని ఉండేది, అధ్యక్షా, అప్పుడు గోపాలరెడ్డిగారు నాయకులుగా ఉండేవారు. ఆ హరిజన వెల్ఫేర్ తీసివేసి వీరి పుణ్యమా అంటూ రానిని Social Welfare చేశారు; అంతకలగూరగంప చేశారు ఆయన. మరి ఇప్పుడు ఏమవుతుంది. ఏ funds వచ్చినా, Social Welfare Funds క్రింద పోయింది. ఇప్పుడు Harijan welfare అనే పేరును మేము పెట్టుకోవాలంటే ఎన్నో కాలాలు పడుతుందని అనుకొంటాను .ఈ హరిజన సంస్థకు లచ్చన్నగారి న్యాయకత్వంలోనే మా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడినట్లు చేశారని విచారపడవలసివస్తుంది. అదేవిధంగా ఇప్పుడు మనవీరరాఘవులుగారు ఒక మంత్రిగారికి వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తున్నారు. అది న్యాయమైనా అవాలి .... ఇప్పుడు ఏమిటంటే....

(శ్రీ ఎం. వీరరాఘవులు:—న్యాయస్థానంలో తీర్పుకావాలని కోరుతున్నాము, మా పక్షాల మీద.

(శ్రీ పి. గున్నయ్య:—Oppositionవాళ్ళన్యాయాన్ని అన్యాయమని చెప్పినందుకుగాను, పార్టీనుంచి నిజంగా మీలాంటివాళ్లు వస్తే రావచ్చు గాని అందరూరారు. ఇప్పుడు కమూన్యిస్టుపార్టీ వానసేలేదు. ఏదో నాగిరెడ్డి మంచివారు కాబట్టి వచ్చినాడు, లచ్చన్నగారైనాసరే, సంజీవరెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు ఎవరు నాయకులా అనేటటువంటిదానిని తేల్చుకోనేదానికి మా జిల్లాలో లచ్చన్నగారికి ఇచ్చేశాము మేము, లేకపోతే లచ్చన్నగారు ఒకరు తప్పితే తక్కిన వారు ఎవరు వస్తారో హృదయపూర్వకంగా లచ్చన్నగారిని చెప్పమనండి మాలో మేము కూర్చుకొని లచ్చన్నగారికి ఇచ్చేశాము అన్ని సీట్లు.

చైర్మన్ అవున్న:—మీరు మీరు ఒకటి అయిన తరువాత ఒక test చేసుకొండాము.

శ్రీ పి. గున్నయ్య:—ఇప్పుడు ఒకటి అయిపోయినాము. అయిపోయినా లాభము లేదుకదా! అందుకే అది నిలబెట్టి జిల్లాను, రాష్ట్రాన్ని బాగు చేయడానికి opposition leader గా ప్రభుత్వానికి పరిష్కారమైన సలహాలు ఇవ్వండి, ప్రజా మన్ననలను పొందండి. కలకాలం ఈ శాసనసభలో ఉండండి. కాని ఈ న్యాయ కర్తృం మంచిదికాదని అనడంవలన నాకు చాలా బాధగా ఉన్నది. ప్రజలు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని కోరుకున్నారు. మీరు గోపాలరెడ్డిగారి మంత్రివర్గంచూశారు. ప్రకాశం గారి మంత్రివర్గంచూశారు. సంజీవరెడ్డి గారి మంత్రివర్గం కూడా చూశాము. వీరందరికి అనుభవశాలి అయిన నాయకుడు మనకు దొరికాడు. వారిని మనము ఉపయోగించుకొందాము. కాబట్టి ఆ విధమైన మంచి సలహాలు ఇచ్చి ప్రజానీకానికి సేవచేయమని వినయ పూర్వకంగా వారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:—గున్నయ్యగారు సంజీవరెడ్డిగారు ఉండేటప్పుడు వారిని పూజనీయులని అన్నారు. ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ఉంటే, వీరిని పూజనీయులని అంటున్నారు!

శ్రీ పి. గున్నయ్య:—సంజీవరెడ్డిగారు ఏకగ్రీవంగా యే లా డు. బ్రహ్మానందరెడ్డిగారు, మేమందరము ఆ నాయకత్వాన్ని పూజించాము. వారియొక్క అదృష్టం ఏమిటో, వారు ఇప్పుడు centre లో పెద్ద స్థీకరు అయిపోయినారు. మా కందరికి అతీతులుగా మరి యింకా 15 సంవత్సరాలకు పైబడి బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని మీరు, మేము బలపరచి అనుభవ శాలి చేత పనులు చేయించుకోవాలని నా ఉద్దేశము. మన కందరికి కూడా వారు కొంత బాధ్యత తగ్గిస్తున్నారు. ప్రజలు ఏమో వారిని గౌరవిస్తున్నారు. ఆ గౌరవాన్ని ఇంకా కొనియాడాలని నేను వినయపూర్వకముగా ప్రార్థిస్తున్నాను. ఇప్పుడేమంటే, Pay Committee report అన్నారు. అందులో Secretariat కు మన Legislature Secretariat కు చిన్న difference వచ్చింది. మనకు English-Telugu Translators ఉన్నారు. వీరికి జీతము తగ్గించివేసి ఆక్కడ Secretariat లో ఉన్న వారికి ఎక్కించారు. అసలు అసెంబ్లీ అనేది Secretariat కు వాటన్నింటికి బలమైనటువంటిది. కనుక Secretariat లో వారికి ఎంత జీతాలు ఉన్నయో ఇక్కడ మన వాళ్లకు కూడా అదే జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత, నేమ ఈ మధ్య పర్లాకిమిడి వెళ్లినప్పుడు, అక్కడ gang కూలీలు పనిచేస్తున్నారని. కనుక్కొన్నాను. మరి 4, 5 సంవత్సరాలకు పూర్వము, మన Elections కు పూర్వము 82 రూపాయలు, 80 రూపాయలు కూలీలకు ఇస్తూ ఉండే వాము. ఈ కరువు వచ్చిందని చెప్పి మన ప్రభుత్వము, ఈ Roads & Buildings Minister గారు దయదలచి 89 రూపాయలు వారికి జీతము చేశారు. వారు ఎంతో సంతోషిస్తున్నారు. వారికి 82 ఆ ప్రాంతములో ఏదో gang

కూటీలకు మహాసభలు పెట్టి, వాళ్లకు బట్టలు ఉండాలని, టోపీలు ఉండాలని ఏవో తీర్మానాలు పెట్టారు. అవికూడా ఇచ్చారు. ఒక పాగ ఇచ్చారు, తరువాత dress ఇచ్చారు వాళ్లకు, జీతము ఏమో 89 రూపాయలు చేశారు. మరి ఆ లాంటప్పుడు, ఇంకా జీతాలు ఎక్కువచేయాలంటే తప్పకుండా చేస్తారు. కాని మనకు డబ్బు కావాలి కదా : ఇప్పుడు 6, 7, కోట్లు రూపాయలు భూమి మీద పన్ను అనే సరికి No confidence motion ఇంత గొడవ వస్తున్నది. మనము ప్రజలముందు చెప్పుకొన్నట్లు opposition leader గారు, లచ్చన్నగారు నాగిరెడ్డి గారు, ఇంకా మన కొత్త పార్టీ అయిన జవహరు వాయకులు మొదలైవటు వంటి వారు మన రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడతారని, మనకు అనువైన నాయకుని ఎంపరచి, ఏవైనా లోపాలు ఉన్నట్లయితే మీరు చెప్పండి మీకు అవకాశం ఇస్తారు. నేను నిన్నటినుంచి అడిగితే, ఇప్పటికి అవకాశము ఇచ్చారు. 5 నిమిషాలు ఇచ్చారు. ఇప్పటికి అప్పుడే 4 మార్లు బెల్లు కొట్టారు. నాకు ఎన్నో subjects ఉన్నాయి. అయినా అవకాశంలేదు. కనుక మీరు బాగా చెప్పండి. మా మనస్సులో ఉండేవి లచ్చన్నగారు బాగా అడిగినారని మిమ్ములను గౌరవిస్తాము. దానివలన పని జరుగుతుంది. ఆలా చేయండి. కనుక ఈ అవిశ్వాస తీర్మానాన్ని విరమించుకొని ఈ ఏళ్లే కాదు, ఇంకా 15 సంవత్సరాలు మన ఈ ప్రజాహితమైనటువంటి వాయకుని యొక్క వాయకత్వంలో, మిమ్ములను నియోపించుకోండి అని వినయపూర్వకముగా ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—అధ్యక్షా, ఈ వాడు dissident అని అనిపించుకోవడం fashion గా ఉండేటువంటి రోజులలో నేను opposition లో ఉండి dissident గా మాట్లాడ దలచుకున్నాను. ముఖ్యంగా ప్రభాకరరెడ్డి గారిని ఒక విషయంలో congratulate చేయదలచుకొన్నాము. ఈ G.A.D. discussion అప్పుడు corruption గురించి మనము చాలా మాట్లాడినాము. కాని విషయంఏమంటే, దాని తరువాత ఒక నెలతర్వాత కూడా, పెద్ద పెద్ద ఆఫీసర్లమీద probe తీసుకుపోవడం వాళ్లలో కొంతమందిని suspension చేయడం చాలా గొప్ప విషయమని నేను వమ్ముతున్నాను. ఇకపోతే జరిగే పొరబాట్లు, లచ్చన్నగారు చెప్పినవిగాని, ఎవరు చెప్పినవిగాని నా ఉద్దేశము. ఏదో కులదోషము ఆపాదిస్తున్నారు. ఈ కులము, ఈ కాంగ్రెసు కులము ఎప్పుడో రాములవారు ఏర్పాటు చేశారంట. దాని విషయం తరువాత చెప్పుతాను.

నెల్లూరు జిల్లాలో whole sale Co-operative Store అని ఒకటి ఉంది, అది ఒక మంత్రిగారి ఆధీనంలో ఉంది. అక్కడ ఆ steel ను decontrol చేసే దానికి 8 రోజుల ముందు దాదాపు 2 లక్షలు రూపాయలు zinc sheets రైతులకు ఇవ్వాలని అది Collector allotment జరగవలసింది. తరువాత సమితి allotments కు పోతే, సమితి వాళ్లు allotment చేయడంలో కొంత ఆలస్యం అయింది. 1వ తేదీ decontrol చేశారు. ఆ రోజు పోయేటప్పటికి మేము అమ్మివేసినామని చెప్పారు. ఈ రెండులక్షల రూపాయల పీట్ అవాటి black-market price తీసు

కుంటే యింకో రెండు లక్షలు కలసివచ్చిందని చెప్పుకొంటున్నారు. అదే మంత్రి గారికి సంబందించిన బంధువు యింకోకాయన పెద్దజాలళీకుకూడ పాస్ కాక పోయినా-V. R. College Committee కి ప్రెసిడెంటు. దానిని పాలించడం వట్లా జరుగుతున్నదంటే వి. ఎ. లో సీట్ యివ్వాలన్నా మాకువోటు యిస్తారా అని తెల్సుకొనడం. పోయిన జనరల్ ఎలెక్షన్సులో యిచ్చారా, లేదా అని తెల్సు కొనడం, లేక రేపు మ్యూనిసిపల్ ఎలెక్షన్సులో వోట్లు యిస్తారా, లేదా అని తెల్సుకొనడం తరువాత సీట్లు యిచ్చారన్నమాట. ఆ కమిటి 16 సంవత్సరాలనాడే ఎలెక్టయినది. దాని పైన చాలమంది రిప్రెజెంటేషన్సు యిచ్చారు గవర్న మెంటుకు వైస్ చాన్సెలరుకు యూనివర్శిటీకి పంపారు. రెండు సంవత్సరాలైనది. ప్రభుత్వం ఏమీచర్య తీసికోలేదు. నానియోజన వర్గంలో ఒకవిషయానికి గవర్న మెంటును Congratulate చేయాలి. ఈ నడుమ అక్కడ agricultural operations hamperచేయడానికి ఆర్గనైజర్ గాLeft Comunists or Right Comunists ఒక పార్టికూడి సంఘం పెట్టుకొని purposeful గా agricultural గా operation hamper చేయమని రైతులను బెదరగొట్టటం, life కు డేంజర్ అయ్యేట్లు-రాత్రిళ్లు ఊరేగింపులు చేయడం' నివాదాలు చేయడం తంజావూరులో సాధించామని. నక్సల్ బారీలో సాధించామనిచెబుతూ రైతులరక్తం ప్రాగుతా మనిచెప్పడం, ఇళ్ల మీద రాళ్లువేయడం, కత్తులూ కఠార్లు పుచ్చుకొని వీధుల్లో తిరగడం సంభవించింది. ఆ పరిస్థితులలో పోలీసురక్షణ లేకపోయినట్లయితే రైతాంగం పోయేది. గవర్న మెంటు శ్రద్ధ తీసుకున్నందుకు సంతోషిస్తున్నాను.

కాంగ్రెసుకులం సంగతి చెబుతున్నాను....రాములవారు అడవులకు పోయే టప్పుడు అయోధ్య నుంచి కొంతమంది ప్రజలు ఆయన వెనకపోయారు. ఆయనతో ఊరిగమిట్టకి పోయినతరువాత రాములవారు వారితో—ఇకమీరు పొండి అంటే వారు పోలేదు. మళ్లీ 14 సంవత్సరాల తరువాత రాములవారు తిరిగి వస్తే ఆ ప్రజలు అక్కడనే కాచుకొని ఉన్నారు. వారిని ఉద్దేశించి రాములవారు; "సోదర సోదరీ మణులారా, మీ భక్తికి మెచ్చాను, ఏమి వరం కావాలి?" అంటే—"మేము ఆరెండూకాదండి, మేము మీ భక్తులమే అన్నారట. అట్లా గైతే మీకు ఏమి కావాలంటే, మాకు ఏదో చూపించమని వారు అంటే—"కలియుగంలో గాంధిమహాత్ముడు పుట్టుతాడు, ఆయన రామరాజ్యం ఏర్పాటు చేస్తాడు: ఆ రామరాజ్యం మీరంతా చూడరు—" అని వరం యిచ్చి ఊళ్లోకి వచ్చాడట. ఊళ్లోకివచ్చిన తరువాత అక్కడ మగవారంతా ఆడిగినారట!— ఆదేమీటండి!— ఆడ, మగ, కాని వారందరికి ఆలా వరం యిచ్చారేమిటి, అంటే "కొద్ది రోజులు పోయిన తరువాత ఒక కులం పుట్టుతుంది—సింగు అనేవారు పుట్టుతారు—రావు బీరేంద్రసింగ్, నారాయణ్ సింగ్, చరణ్ సింగ్— వారు అంత్యం చేసేస్తారు, మీరేమీ భయపడ పనిలేదు—అని చెప్పాడట. (నవ్వులు). Thank you—

శ్రీ పి. నర్సారెడ్డి (నిర్మల్) :—అధ్యక్షా, ఈ No-Confidence motion పైన అనేక మంది సభ్యులు తమతమ విచారాలు ప్రకటిస్తూ వస్తున్నారు.

ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు తరపునుంచి two pronged attack స్వతంత్ర పార్టీ తరపునుంచి లచ్చన్నగారు. కమ్యూనిస్టు పార్టి పరపు నుంచే రాజేశ్వరరావు గారు తమతమ charges యీ మంత్రివర్గంపై level చేశారు. ఈ two pronged attacks లో వారిద్దరి విచారాలు చూస్తే వారిపార్టీ నియమావళి గాని, వారి election manifesto గాని - dynamically opposite views. ఒకరు కంట్రోల్సు ఉండాలంటే ఒకరువద్దని, ఒకరు land tax progression గా వేయాలంటే. ఒకరు land tax అసలే వద్దని, ఒకరికి ప్లానింగ్ పై అభిమానంఉంటే ఇంకొకరికి అభిమానంలేకుండా ఉంది. అటువంటివారు కలిసి చర్చిల్ అన్న సూత్రంపై - enemies enemies my friends అన్నట్లు వీరుఇప్పుడు ఏకమై యీ no-confidence motion ప్రతిపాదించారు. వారిద్దరు చెప్పినట్లు కాంగ్రెసు ప్రభుత్వం నడవాలంటే అదిమా Principle కే సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. ఒకమాట ఉన్నది. మనకు మాట్లాడే స్వాతంత్రం ఉన్నప్పుడు యీ రోజుల్లో character assosiation పై ఒక సరదాఉన్నట్లు కనిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో మనం ప్రజాప్రతినిధులుగా ఎన్నికై వచ్చినప్పుడు యీ Legislature - August body కి సభ్యులుగా ఉన్నప్పుడు ఒక పద్ధతిగా, మర్యాదగా charges గాని, criticism గాని level చేస్తే బాగుంటుంది. కొన్ని principles కు మనం కట్టుబడి లేకపోతే ప్రజాస్వామ్యం మన దేశంలో ఉండటం కష్టమని మనవిచేస్తున్నాను. నిజాంగారు అనేవారు "ఇన్సాన్ ఆప్నిఅఖల్ అవుర్ దూస్రేకి దౌలత్ బడీహై సమఝ్‌తాహై" —అంటే వారిని ఇతరులు చాల ధనికులని ఆరోపించేవారు. ప్రతివారు తమకు తెలిసినట్లు ఆయనపై ఆరోపణలు చెప్పినారు. ఆలాగే యిప్పుడు చెప్పేది మీతో చెప్పినట్లు నడవాలని అక్కడ వున్నవారే రైతుల representatives అని ఇక్కడి వారు కారని, వీరేదో మందికి మోసం చేసి వచ్చారని ఆరోపణ చేశారు. అయితే వారి ఉద్దేశాలతో ఏకీభవించ లేక పోయిన చో వీరు ప్రజాప్రతినిధులా - అని అనుమానించడం శోచనీయమని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా పెద్దలు మాధవరావుగారు చెప్పినప్పుడు we are not going to torpedo the Government అన్నారు. వారు minority లో ఉండి challenge చేసి ఆ conclusion కు రావడం అది ఒక patent కాబట్టి ఆ విధంగా చెప్పడంలో ఎక్కువ ఏమీలేదు. బలం లేనప్పుడు no-confidence motion తెచ్చి ముమ్మాటికి మీరు ఎక్కువ సంఖ్యతో ఉన్నారు, మీ ఇష్టంవచ్చి నట్లు చేసుకోవచ్చు అని ఆరోపించడం ఎంతవరకు న్యాయం? ముఖ్యంగా ఈ భూమిశిస్తు బిల్లు సుప్రీంకోర్టు జడ్జిమెంటును. defy చేసి ప్రభుత్వం తెస్తున్నదని చెబుతున్నారు. ప్రకాశ్ రావుగారు సెలవిచ్చినట్లు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ చదివిచే తెలుస్తుంది - వారుకొన్ని సూచనలుమాత్రం కొన్ని డైరెక్షన్స్ మాత్రం యిచ్చారు. Article 14 కు వ్యతిరేకంగా ఉంది కాబట్టి equal protection లేదు, discrimination ఉన్నదనివారు కొట్టేశారు. సుప్రీంకోర్టు తీర్పునం ధర్మవాక్యంగా పట్టుకొన్నప్పుడు దానిని సవరించుకొనుటకు బిల్లు తీసురావడంలో తప్పుఉన్నదా? సుప్రీంకోర్టు జడ్జిమెంటు అందరు సభ్యులూ వినేఉంటారు. అసలు fundamental rights chapter - యీ పార్లమెంటుకు ఏమాత్రం హక్కులేదు;

నవరణ తేచాలనేతీర్పు సుప్రీంకోర్టు చేసింది. దానిని గురించి ఢిల్లీలో jurists - తెలివితేటలుగల పెద్దలు కూర్చుని యస్. సి. పెటల్‌వాడ్, యస్. ఆర్. దాస్ వీరందరుకలిసి దానిని తొందరగా రద్దుచేస్తే మంచిదని సూచించారు. ఆ సూచనతోనే వారు సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్‌ను డిసై చేసినారా? ప్రజలకు వారు చెప్పిన న్యాయం కాదని అనటంలో దానిని ఉల్లంఘించినట్లు అవుతుందా అని నేను పెద్దలను ప్రశ్నిస్తున్నాను. సుప్రీమ్‌కోర్టు తీర్పు అయింది కాబట్టి దీని కొరకు ఆనలు భూమిశిస్తు వేయకూడదు అని ప్రచారం చేస్తే అది కేవలం పావులాటీ గెయిమ్ చేయటానికి, వాస్తవాలను దాచిపెట్టినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. పంచాయతీరాజ్యం పై ఆరోపణ చేస్తున్నారు. పంచాయతీ రాజ్యంను మనం కాన్‌స్టిట్యూషన్‌లో ఒక డైరెక్టివ్ ప్రిన్సిపుల్‌గా పెట్టుకొన్నాము. పంచాయతీరాజ్యం ప్రతి రాష్ట్రంలో నిర్మాణం కావాలి, మనం ఫెడరేటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టేటు లెవెల్‌లో, దేశం లెవెల్‌లో ఉంచుకొంటే సరిపోదు. విలేజ్ లెవెల్‌లో డివల్యూక్స్‌గా మనం వాటిని అక్కడ వీర్పాటు చేయాలని అనుకొన్నాము. ఏ పంచాయతీ సమితిలోగాని, ఏ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్‌లోగాని, ఎక్కడా అవకతవకలు జరగలేదని నేను అనటంలేదు. జరిగిఉంటాయి, కాని, మొత్తానికిమనం ఇల్లాంటి ఇన్‌స్టిట్యూషన్స్ రద్దుచేస్తే వీనువకు ఎకావమీఉంటుంది. దేశంలో ఉన్న కరప్షన్ అంతా అక్కడనేఉంది; అరాజకమంతా పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లోనేఉంది అంటే—అది సత్యదూరమని మనవి చేస్తున్నాను. మనం యీ ఇన్‌స్టిట్యూషన్స్ జాగరూకతపరిస్తే—మనదేశంలో ప్రజా స్వామికం మంచి స్థితిలో వుండేటట్లువుంచే స్థితిలో ఉంటామని మనవిచేస్తున్నాము. వారి కాన్‌స్టిట్యుయన్సీలోని సమితి ప్రెసిడెంట్‌పై, జిల్లా పరిషత్ చైర్‌మన్ పై ఆరోపణలు చేస్తూ, మొత్తం పంచాయతీరాజ్ సిస్టమ్‌నే రద్దు చేయాల్సిఉంటుందని అరోపణ చేయటం సరైనదికాదు. గవర్నమెంట్‌కు గుండెజబ్బు పట్టిఉంది, ఏనాడో హార్ట్ ఫెయిల్ అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. దేవుడెరుగు స్థితి దేవుడికే తెలియాలిగాని అవతలవారికి తెలియదు. అవతలివారు ఆతనికి గుండెజబ్బువచ్చి చనిపోతాడని అనుకొన్నట్లుగా మీరు యీ ప్రభుత్వం పడి పోతుంది మీ ప్రభుత్వం వస్తుందని అశతో—యీ మోమన్ గెలవదని అనుకొన్న వ్యక్తికి, తాపిని బలవరుస్తూ, ఊపిరే దూపిస్తూ, మల అసెంబ్లీ సైజ్‌ను వేస్ట్ చేయటం ఎంత సమంజసంగా ఉంటుందని ఆలుగుతున్నాము. మనకు స్వతంత్రం వచ్చిన తదుపరి ప్లాన్ డెవలప్‌మెంట్ కావాలని మనం వేపనల్ లెవెల్‌లో తీర్మానించి యీ దేశంలో కష్టాలు, దారిద్ర్యం పోవటానికి ప్లాన్డ్ డెవలప్‌మెంట్ తప్ప ఇంకో మార్గం లేదని భావించి, ప్లాన్ డెవలప్‌మెంట్ మనదేశంలో ఉండాలనే ఉద్దేశ్యంతో జవహర్‌లాల్ నెహ్రూగారి నాయకత్వాన మన దేశంలో అది ప్రవేశ పెట్టుకొంటూవచ్చాము. ప్లాన్డ్ ఎకానమీతో స్టేట్ రిసోర్సెస్ వాడుచేయకపోతే మనం యీ కార్యక్రమాలు ఎలాగా ముందుకు తీసుకువెళ్లలేమన్నది అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ వారు ఒక దీక్షతో ప్లాన్ ఎకానమీని మన మీదు పెట్టి ఎట్టాగైనా మన దేశం అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యమేతప్ప, భూమిశిస్తు అధికంగా వసూలైతేనే ఈ ఉద్దేశ్యం ఎవరికి లేదని మనవిచేస్తున్నాను. భూమి

శిస్తు గురించి అనేక అభిప్రాయాలు ఉన్నవి. మనం ఎగ్రేరియన్ ఎకానమీ ఉంచే ఇతర దేశాలలో చూస్తే—జపాన్ రష్యావారు ఎగ్రేరియన్ ఎకానమీలో ఎగ్రికల్చర్‌తో సంబంధం ఉన్నవారితోనే వారి ఎకనామి స్టెబిలైజ్ చేయటం కొరకు కృషిచేశారు. మనం ఒకసారి నికాలవ్ కాల్డర్ రిపోర్ట్ చూస్తే అండర్ డెవలప్డ్ కంట్రీస్‌కు ఎక్కడైతే ఎగ్రేరియన్ ఎకానమీ ఉన్నదో, అక్కడ మనం తప్పకుండా వారితో సహాయం తీసుకొనే అవసరం ఉన్నదని పెద్దలు అంటున్నారు. ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్ అయిన నికాలస్ కాల్డర్ ఎన్నోచోట్ల ప్రసంగించారు. మన దేశంలో ఎగ్రేరియన్ ఎకానమీలో ప్లాన్డ్ డెవలప్‌మెంట్ కొరకు వారి తరుపు నుండి కంట్రిబ్యూషన్ సరిగా రావటంలేదు. ఎందుకంటె వెస్టెడ్ ఇంటరెస్ట్స్ అంతా కలసి యీ రూరల్ ఎకానమీని డామినేట్ చేసి ప్లాన్డ్ డెవలప్‌మెంటులో అడ్డుపడుతున్నారని వారు కూడ అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. కొందరు సభ్యులు ఇతర రాష్ట్రాలలో లాండ్ టాక్స్‌ను తీసివేసిన సంగతి చెబుతూ మన రాష్ట్రంలో కూడ తీసివేస్తే బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఇతర రాష్ట్రాలలో—ముఖ్యంగా మద్రాసులో మధ్య ప్రదేశ్‌లో చూస్తే—ఇది పొలిటికల్ స్టంటా, లేక నిజంగా రూరల్ ఎకానమీని బాగు పర్చటం కొరకు ప్రయత్నం చేస్తున్నారా అంటే—అది మనకు స్పష్టంగా కనబడుతున్నది. మద్రాసులో డ్రయిఎసెస్‌మెంట్ బాదాపు 2 కోట్ల రు. వచ్చే ఆదాయం తీసివేసి వాటర్ సోర్సెస్ పైన రాబడి వచ్చేట్లుగా టాక్సువేసి లాండ్ టాక్సు మొత్తం వేస్తామని అంటున్నారు బీహార్‌లో మొత్తం లాండ్‌టాక్సు తీసివేసి కామినల్ సెస్సు లాండ్‌మీద వేసి, ఎగ్రికల్చర్ ఇన్‌కమ్‌టాక్సు, ఇతర టాక్సు ఎగ్రికల్చర్ ఎకానమీలో వేసి రాబడి చూసుకొంటామని వారు ప్రకటిస్తున్నారు. కేవలం లాండ్ రెవిన్యూ తీసుకోకుండా ఉంచేనా రైతులు లాభం చేసిన వారల అవుతామనే ఉద్దేశ్యం సరికాదు. 1966లో యాక్టులో కన్నా మనం ఎన్నో ప్రోగ్రేసివ్ రిలీఫ్ ఇస్తున్నాము. పది రు. శిస్తు కట్టేవాడిని మినహాయించి అదనంగా కోటిన్నర, రెండు కోట్ల రు. లు వీదరైతులకు ఇస్తున్నాము. నికాలస్ కాల్డర్ ఢిల్లీ ఇన్‌స్టిట్యూషన్‌లో ప్రెజంట్ చేసిన ఎస్సేలో ఒక సూచన ఉంది. The small ryot should always be exempted from land tax అన్నది వారి ముఖ్యాంశము. మనం లాండ్‌టాక్సు అసలు తీసివేసి లాండ్ ఎకానమీలో మనం చేసే ప్రయత్నాలు గురించి వెనక్కు పెట్టితే బాగుండదేమోనని మనవిచేస్తున్నాను.

144 వ సెక్షన్ గురించి పెద్దలు అనేకమంది తీవ్రంగా ఉపన్యాసం ఇవ్వటం జరిగింది. చీఫ్ మినిస్టర్ గారు చెప్పినట్లు 144 వ సెక్షన్ యీ ఒక సెషన్‌తోనే ప్రొమల్‌గేట్ చేయటం అన్నది జరగలేదు. సెక్షన్ను జరిగినప్పుడల్లా 144 సెషన్ ప్రొమల్‌గేట్ అయినది. దీనివల్ల స్పీకర్ గారికి మంత్రులకు ప్రజలు అప్లికేషన్ ఇవ్వకుండా చేస్తున్నారని సి. వి. కె. రావుగారు అన్నారు. 144 వ సెషన్ ఉన్నప్పుడు ఐదుగురు అంతకుమించి ప్రొసెషన్ చాకూడదుగాని ఇద్దరు ముగ్గురు రైతులు వచ్చి చీఫ్ మినిస్టర్ గారికిగాని స్పీకర్ గారికిగాని పిటీషన్

ఇవ్వాలంటే ఎవరూ అడ్డుపడేవారులేరు. ఊరికే దీనిని పొలిటికల్ స్లోగన్‌గా చేసి చెబుతున్నారు. మనం అసెంబ్లీ ప్రొసీజర్ శాంతియుతంగా జరుపుకొనేట్లు ఉండాలని, అందరం కలిసి డెమాక్రటిక్ ప్రొసెస్‌లో చర్చలు జరిపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇది వరకు ఢిల్లీలో పార్లమెంట్ ఎదుట సాధు సమాజ్ వారు చేసింది మనకు తెలుసు. ప్రొసెషన్స్ తీసుకువచ్చి అలజడి చేయటం సరైనదికాదు. మన అసెంబ్లీ పరియాకు వచ్చి హడావుడిచేసి దెబ్బలాడి ఫర్నీచర్ అంతా చెడగొట్టి తమాషా చేయటం మంచిది అనుకొంటే బాగుంటుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. మనం డెమాక్రటిక్ పద్ధతులలో ఇక్కడ చర్చలు జరుపుకోవాలి. లాండ్ ఎనెస్‌మెంట్‌లో తగు సూచనలు ఇచ్చి, రీజినల్ ఇంబాలెన్స్ గురించి తగు సూచనలు ఇచ్చి తగు రిలీఫ్ ఇప్పించే చేస్తే బాగుంటుందో చర్చించటం అన్నది విడిచిపెట్టి, మనం యీ పద్ధతిని అవలంబించటం సరైనది కాదని మనవిచేస్తున్నారు. మంత్రి వర్గంలో 18 మంది ఉన్నారు కాబట్టి వీరిని గురించి ఎంత చెప్పినా సమయంలేదని పెద్దలు అన్నారు. Non-Congress Government champions అయిన వారి మంత్రి వర్గాలు ప్రతిరోజు నలుగురు అయిదుగురు పెరుగుతూనే ఉన్నారు ఒకరు యిద్దరుకారు. వారు champion చేసే State's political stability, instability అంతా ఉన్నప్పుడు యిక్కడ stability ఉన్నది వాళ్ళకు బాగా అనిపించడం లేదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. No Confidence motion కు ఏ క్రొత్త సమస్య అగపడడం లేదు. Two days debate అనవసరం. Municipal Elections, యింకా వేరే యితర కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. కాబట్టి మనం తొందరగా మన business ఫేస్ చేసి, వేరే కార్యక్రమాలు చేస్తే బాగా ఉంటుందని సూచన చేస్తూ non confidance motion విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, when we can not mend we must have to end. ఇప్పుడు మా పద్ధతి ఏమి అయింది అంటే— when we can not end we must have to mend ఈ రెండింటిలో ఏది చేయడమా అనే సమస్యలోనే మేము ఉన్నాము. ప్రభుత్వాన్ని end చేయగలమా అంటే యింకా అంత ధైర్యం రాలేదు. శక్తి ఉన్నది. ధైర్యం లేదు. ధైర్యం ఉంటే ఆ ప్రక్కనుంచి కొందరు యిటు వచ్చే వారు. వాళ్ళకు ధైర్యంలేదు. Mend చేయాలి అంటే ఎట్లా? End చేస్తాము అని ప్రారంభిస్తేగాని mend అయ్యేటట్లు లేదు. ఈ ప్రభుత్వం చేస్తున్న పద్ధతులలో, 6 నెలల ప్రభుత్వం మీద యిప్పుడు charge sheet చెప్పాల్సి వచ్చినది. ఇక్కడ కూర్చున్న వారందరికి ఒక మంచి సాంప్రదాయం ఉన్నది. ఒకరినొకరు ఎంత వ్యతిరేకంగా మాట్లాడుకున్నా personal గా మాత్రం సరదాగానే ఉంటాము. కాని ఈ field దాటిపోయిన తరువాత ఆ జనం ఒక్కొక్కడు చెపుతున్న కష్టాలువింటే, ఏమి చేస్తే బాగా ఉంటుందనిపిస్తుంది. ఇక్కడికి వచ్చేటప్పటికి మళ్లీ కలర్లుచెప్పేటప్పటికీ చల్లగావే ఉంటుంది. Parliamentary democracy లో ఉన్న ప్రమాదం యిదే అనిపిస్తుంది. అంతా బాగా ఉంటుంది. Responsibility, affection and anger dilute అయిపోతోంది, Affection చూపిద్దామా directive గా

అవుపడదు. అతనికి ఉద్యోగం యిప్పించండి. అంటే గుమాస్తా ఎల్లుండి అంటాడు ఆవలెల్లుండి అంటాడు అటావు వెల్లుండి అంటాడు. చివరికి వాడికి రాదు. Anger ఉన్నది. చూపిద్దాము అంటే చానికి procedene తీర్మానం యివన్నీ వచ్చేటప్పటికి యిది పోయింది. కనుక parliamentary democracy లో ఉన్న ప్రధానమైన విషయం either anger or affection is completely diluted క్రింద ఎవరైతే యథార్థంగా బాధపడుతున్నారో వాళ్ళ బాధను ఆ time లో చెప్పినప్పుడు ఉన్నంత anger తరువాత రాదు. అది చెపుదాము అనే టప్పటికి పరిస్థితులు మారుతున్నాయి. ఇప్పుడు 6 నెలలనుంచి changes తీసుకున్నట్లయితే ఒకటి food position మన ఆంధ్ర రాష్ట్రం స్వయం సమృద్ధం అనుకుంటున్నాము. స్వయం సమృద్ధం అనుకున్న ఆంధ్ర రాష్ట్రంగాని, అన్నపూర్ణ అనుకొన్న డెల్టాస్ గాని అక్కడితినే ధాన్యం రాళ్ళురప్పలు. అంతకన్న అక్కడ లేకుండా పోతున్నది. ఇది ప్రభుత్వ తప్పు అందామా ? బసవరాజుగారిని అడిగితే కలెక్టరుకు చెప్పానే ఆయన వినలేదు అంటారు. కలెక్టరును అడిగితే D. so కు చెప్పాను, ఆయన చూడలేదు అంటాడు. తాసిల్దారు దగ్గరకుపోతే permit యిచ్చానండి ఏమయిందండి అంటాడు. క్రిందివాడి దగ్గరకు పోతే మీరు యిన్ని ఉపన్యాసాలు చెప్పండి మాకేమి రాలేదండి అంటారు.

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—రాళ్ళు రప్పలు ఎక్కడ యిస్తున్నారు. బియ్యం కావాలంటే యిపిస్తాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రాళ్ళు రప్పలు బియ్యంలో యిస్తున్నారు.

(శ్రీ టి. నాగిరెడ్డి :— ఇప్పుడు ఆ వైపునుంచి మాట్లాడుతున్నవారు millers తరఫునుంచి వకాల్తా పుచ్చుకున్నారా ?

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇందాక లచ్చన్నగారు చెప్పింది యథార్థం. వారికి మంచి బియ్యం దొరుకుతున్నాయి. అది యథార్థం అని యిప్పుడుతోచింది. రాళ్ళు ఎక్కడ ఉన్నాయి అంటున్నారు. వాళ్ళ యింట్లో బియ్యం కాదు. బజారులో కొనుక్కొనే బియ్యంలో రాళ్లు ఉన్నాయని చెపుతున్నాను. ఎక్కడ నుంచి వచ్చినాయి అని ముఖ్యమంత్రిగారిని అడిగితే మేము దానికి శ్రద్ధ తీసుకొన్నాము అని అంటారు. వచ్చి పడ్డాయి. వి. బి. రాజుగారు ఆ instance ఏదో చెప్పండి నేను పోయి విచారిస్తాను అంటారు. మరి ఎవరికి చెప్పుకోవాలి ? రాజగోపాలరెడ్డిగారు ఎక్కడ ఉన్నాయి అంటారు. వారి యింటిలో లేవు బజారులో కొనుక్కొని అవస్థ పడే వాళ్ళ యిట్లో ఉన్నాయి. వారి యింటిలో ఎందుకు ఉంటాయి ? వారి యింట్లో పునాదులలో రాళ్లు ఉన్నాయి. ప్రక్కన రాళ్లు ఉన్నాయి. గట్టిగా ఉండే rock మీద వారు ఉన్నారు. రాళ్ళ బియ్యంతో జనం బాధ పడుతున్నారు. దానిని పరిష్కారం చేయాలి. అసలు భారతదేశం ఒక vicious atmosphere లో యిరుకున్నది. అదేమిటంటే Pederal Government & Congress Government మీరు ఒక్కరే ఉన్నారు. మీరు అయినా యివ్వకపోతే ఎట్లాగు అంటే—కాదంటే ఏమి అంటారో, నాగార్జు

నాగార్జునసాగర్‌కు డబ్బు యివ్వనంటూ రేమోనని సరే, బియ్యం యిస్తానన్నది. బియ్యం తీసుకొని, డబ్బు వారు తీసుకొని నాగార్జునసాగర్‌కు డబ్బు అడిగేటట్లుపటికి లేదు, అన్నది. బ్రహ్మానంద రెడ్డిగారి అసమర్థత అందామా, కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ అందామా, లేక మన దురదృష్టం అందామా? Democracy యొక్క ఫలితం అందామా? ఏమని అందాము దీనిని? ఎవరని అనడానికి వీలు లేదు. Dilute అయిపోయింది. ఎవరి మీద నేరం లేదు. అందరు బాగా ఉన్నారు. దురదృష్టం అనుభవించే వాడి చేతిలో ఉన్నది. అన్నపూర్ణగా ఉన్నటువంటి ఆంధ్ర దేశంలో కరువు వచ్చినది. ఎందువల్ల నంటే distribution తప్పు అయింది. Mal distribution ఎందుకు జరుగుతున్నది? ఎందువల్ల black market అవుతున్నవి. వాళ్ళు ఎందుకు పెరుగుతున్నారు? వాళ్ళను ఈ ప్రభుత్వం ఎందుకు పట్టుకోలేకుండా ఉన్నది? ఇది first charge అని మనవిచేస్తున్నాను. ఇందాక రాజగోపాలరెడ్డిగారు మీరు బియ్యం యిప్పిస్తారా అన్నారు. ఇది complaint లో ఒక భాగం మేము బియ్యం యిప్పిస్తామయ్యా అంటే బ్రహ్మానంద రెడ్డిగారు మనకు Food Corporation ఉన్నది. నేను ఏమిచేస్తాను. పంపిచానయ్యా కొనుక్కోమని చెప్పాను. అంటారు. వారు మాకు అక్కర లేదు అంటారు. Contractor కొంటాడు. Contractor కూడ నాకు అక్కర లేదు అంటారు. ప్రభుత్వం వాళ్ళ మీద చర్య తీసుకోలేదు వీళ్ళ మీద చర్య తీసుకోలేదు. దుకాణంమీద చర్య తీసుకోదు. ఎవరిమీదచర్యమనం కొన్నాళ్ళు wait చేయాలి, ఇప్పుడు patience మీద ఉన్నాము. Assembly లోకి వస్తే impatience వస్తుంది. గాని life అంతా patient గా ఉండమని చివరకు patient అంటే రోగిగా ఉండడం జరుగుతుంది. ఆ పైపు ఏమి జరగడం లేదు. అందు చేత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మీద first charge, విజ్ఞయించాలి అనేటట్లయితే surplus రాష్ట్రమే కాకుండా surplus జిల్లాగా ఉన్న కోసిమలోగాని యింకెక్కడైనా సరే వాళ్ళకు బియ్యం దొరకక పోయేటటువంటి దురదృష్టం వచ్చింది. దీనికి ఎవరిని అనాలి 6 నెలలకు యిది చాలదా?

Sri V. B. Raju :—Does he advocate free market. వారుచెప్పేదంతా 100 కి 100 పాళ్ళు విజమే. పెద్దలు అనుభవం వల్ల చెప్పవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఏ point raise చేస్తున్నారో నాకు తెలుసు. నేను ఒక వేళ మినిస్టర్‌గా లేనేమోగాని రాజకీయాలలో అర్థం నాకు తెలుసు. Atmosphere అంతా చూస్తే అయ్యో బీదలకు రాలేదు అని కార్చవడుతున్నారు. స్వతంత్ర పార్టి free market అంటున్నది. మీ భావ ఆ పైపుకు పోతున్నా దేమోనని అడగడానికి వారు అడిగారు. నేను free market కోరేవాడని కాదు. Planning కావాలని కోరేవాడిని. కాని యివ్వాళ జరిపినటువంటి అభ్యాస్పద planning కాదు నేను కోరేది. ఇవ్వాళ జరుగుతున్నటువంటి అభ్యాస్పద distribution మేము కోరడం లేదు. Distribution system సరిగా లేదు. Black marketeer ను బలవరిచేటటువంటి బురోక్రాటిక్‌గా ఉన్న అధికారులు, లంచాలు తీసుకొని ఏమి చేస్తున్నప్పటికి అడగలేనటువంటి పైన కూర్చున్న పెద్దలకు అసమర్థత వచ్చినట్లు వాళ్ళను మేము ఏమి చేస్తాము అనే

distribution systems కాదు నేను అడిగేది. అయితే దీనికి ప్రధాన కారణం ఏమి అంటారు? Character లేదని ఒప్పుకుంటే అన్నింటికి చిక్కు లేకుండా పోతుందని తేలికగా చెప్పేస్తాము. Character ఎక్కడ నుంచి రావాలి? క్రింది నుంచి రాదు. పై నుంచి వస్తుంది. యథారాజా తథా ప్రజా అన్నారు. అంటే యిప్పుడు రాజరికం చేస్తున్న వాళ్ళు ఎవరు ఉన్నారో వాళ్ళలో ఎప్పుడు character వస్తుందో అప్పుడే క్రింద కూడ వస్తుంది. అంతమాత్రాన మాకు irresponsible అనడంలేదు. మాకేమి character అక్కరలేదు మేము యిష్టంవచ్చినట్లు ఉంటాము. మీకే character కావాలని చెప్పడానికి నేను తయారుగా లేను. క్రింది నుంచి మేము character build up చేయాలి. మీరు పై నుంచి character build up చేయాలి. మధ్యలో వాడి character ఎప్పుడైతే భగ్నం అవుతుందో అప్పుడు జనం తంతుంది మీరు ఉద్యోగంలో నుంచి తీసివేస్తారు. ఈ opportunity తీసుకొని ఎక్కడ ఏది వచ్చినప్పటికీ వాడు ఎక్కడ నందుదొరికితే అక్కడ తాను ఉపయోగ పరచుకొంటున్నాడు. ఇప్పుడు ప్రభుత్వం నడిపే distribution లో చాల లోపాలు ఉన్నాయి. అసమర్థత అంటే బాగా ఉండదు కాని ఏమి అనాలో తెలియ లేదు. Inefficient అనడానికి బాగా ఉండదు. ఏమి అనాలో దీనికి సరిపోయేటట్లుగా ఆ భాష చెపితే ఒప్పుకోడానికి తయారుగా ఉన్నాను.

ఇంక, మనకు కేంద్రప్రభుత్వం నుండి డబ్బు రావడం విషయమున్నది. కేంద్రప్రభుత్వం నుండి మనకు డబ్బు రావడం లేదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వుంది. ఇది ఏవిధంగా పూర్తి అవుతుందో అర్థం కావడం లేదు. ప్రతిసారీ మనం డబ్బు కొరకు ఎదురు చూస్తూ కూర్చోవడమే. ఈ పరిస్థితి మనకు ఎంత కాలం వుంటుంది? జీవితాంతం ఆంధ్రుల పరిస్థితి యిదేవిధంగా వుంటుందా? అని నేను అడుగుతున్నాను. మొన్న ఇందిరాగాంధీగారు అన్నారు—నాగార్జునసాగర్ వస్తే ధాన్యం మీరు యిస్తామంటున్నారు. మీ లెక్కల ప్రకారం అదంతా మీకు సర్ప్లస్ యేగదా, మీరు యిప్పుడే మాకు యివ్వడం లేదు అప్పుడుమాత్రం యిస్తారా అన్నారు. నేను చెప్పాను—"అమ్మా ఒక్కసారి మా ప్రాంతాలకు వచ్చి మా ప్రజలు ఏ బియ్యం తింటున్నారో చూడండి' అంటే 'అసలు మావాళ్లు తినడంలేదుగదా' అన్నదామె. బియ్యం యిస్తున్నప్పటికి వారిలో అటువంటి అభిప్రాయం వుంది. మన బ్రహ్మానంద రెడ్డిగారు ఢిల్లీ వెళ్లంగానే ప్రతి మంత్రి వచ్చి అడుగుతాడు మాకు పది బస్తాలు యిస్తావా, మాకు వెయ్యి బస్తాలు యిస్తావా? మాకు లక్ష బస్తాలు యిస్తావా, మాకు పదివేల టన్నులు యిస్తావా? అని. ఏమీ అనకపోతే బాగుండదుగదా అని—అసలు ఆయన పేరు ఆనందం, అంటులో బ్రహ్మానందం—వాళ్లకు బియ్యం అంతా యిచ్చేస్తూ మనలను ఏడిపిస్తున్నాడాయన. మళ్లీ నాగార్జునసాగర్‌కు సంబంధించి పత్రికలలో చూశాము, మళ్లీ కొద్దిగా బిచ్చం పెట్టారట, ఒక కోటి రూపాయిలు. ఈవిధంగా బిచ్చం ఎన్నాళ్లు వేడుతూ వుంటారో వాకు తెలియడం లేదు. దీనికి కారణం ఏమిటి? ఈ గవర్నమెంటుకు సమర్థత లేదు, లేకపోతే ప్రజలు, రాష్ట్రప్రజలంతా కూడా తమ వెంటవున్నప్పటికి యీ విషయంలో ఎందువలన కేంద్రాన్ని గట్టిగా అడగలేకపోతున్నది? వీళ్లకి కేంద్రందగ్గరకు

పోగలిగిన స్థోమతు లేదు. జనాన్ని పుంజుకుందామా అంటే యిక్కడ లోలోపల వున్న లుకలుకలన్నీ జ్ఞాపకం రావచ్చు. అది వాకుసంబంధంలేదు. అసలు అడిగేందుకు ఎందుకు ప్రయత్నించడం లేదు? ఇవాళ యీ నో-కాన్ఫిడెన్స్ మోషన్ ఎందువలన రావలసివచ్చింది? దానికి కారణాలు మీకు కూడా తెలుసు. ఇవాళ నిరుద్యోగం రాష్ట్రమంతటా తాండవిస్తోంది. నిరుద్యోగం మనకేకాదు, ఇండియా మొత్తంగా వున్నది; అయినా మనరాష్ట్రంలో పరిస్థితులు మాత్రం చాలా భయంకరంగా వున్నాయి. రెసిషన్ వచ్చింది, ఇన్ఫ్లేషన్ వచ్చింది. ఆ రెంటి మధ్య ఇరుక్కున్నాం. దానితో నేను ఒప్పుకుంటున్నాను. కాని, ఏరకంగా చేస్తున్నారు? పబ్లిక్ సర్వీసు కమిషన్ వారిని ఉద్యోగాలకు ఎనౌన్స్ చేయమన్నారు. జిల్లా పరిషత్తులవారిని ఉద్యోగాలకు ఎనౌన్స్‌చేయమన్నారు. దరఖాస్తులు పెట్టుకోమన్నారు. వారు పెట్టుకున్నారు. ఆ దరఖాస్తులను వారు కన్సిడర్ చేశారా; రిజెక్ట్ చేశారా? ఏ విషయమూ వారికి తెలియదు. వారికి చెప్పరు. రిక్రూంచ్ చేస్తున్నాము కాబట్టి యిప్పుడు యిచ్చే విషయమేమీ లేదన్నారు. బాగానే వుంది. పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు విషయం తీసుకోండి. ఇంజినీరింగు సెక్షన్ అంతా, ఎన్ని ఏళ్లబట్టి వాళ్లు పని చేస్తున్నప్పటికి, మొత్తం తీసేశారు. ఒక్కొక్క మంత్రికి ఒక్కొక్క పెట్ డిపార్ట్‌మెంట్ వుంది. ఆ డిపార్టుమెంట్సులో మొన్న మొన్నవే తీసుకున్నం ఇంజినీర్సును మాత్రం అలాగే వుంచారు, పబ్లిక్ వర్క్సులోమాత్రం ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తూవున్నప్పటికి వారిని మాత్రం వెళ్లిపొమ్మన్నారు. అలాగే పంచాయితీరాజ్ డిపార్టుమెంటుగాని, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటుగాని ఆ డిపార్టుమెంట్సులో యీమధ్య చేరిన వారిని అలాగే వుంచారు. అట్లాగే జిల్లా పరిషత్తులలో ఆ పెన్‌పర్సెంట్ కట్ వారికే వదిలిపెట్టామంటారు. రాఘవులు గారు యిక్కడ మేము టీచర్సునెవరినీ రిక్రూంచ్ చేయమనలేదు అన్నారు. అక్కడకుపోతే వాళ్లు గోలపెట్టారు. ఇదేమిటయ్యా మంత్రిగారు ఎవరినీ తీయలేదంటున్నారు, మీరేమో మమ్మల్ని రిక్రూంచ్ చేశారంటున్నారు..... అసలు యీ కాంట్రడిక్షన్ ఎక్కడవస్తున్నది? అటుచూస్తే టెక్నికల్ పోస్టుల విషయం అలా వుంది, యిటుచూస్తే టీచర్సు పరిస్థితి యిట్లా వుంది. ఇంక, సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగాలు కొన్నివున్నాయియిక్కడ. మహారాష్ట్రలోగాని, మైసూరులోగాని, ఒరిస్సాలోగాని, వారు డొమొసైల్డ్ అయితేగాని లేకపోతే వుండడానికి వీల్లేదంటున్నారు వాళ్లు. ఇంక ఒరిస్సా వారు ఎంతవరకూ వెళ్లారంటే—మిగ్ ఫ్యాక్టరీ కట్టాలంటే మొత్తం మా చేతికి యివ్వండి, మా ఉద్యోగులేవుంటారు, మా ఇంజినీర్సే కడతారు, మీరెవరినీ పంపగూడదు అని అంటే సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పుకుంది. ఆ విధంగానే ఆడ్వర్ టైజ్ చేశారు. ఇక్కడ క్రింది లెవెల్‌లో జానానికి పని లేదు. నిరుద్యోగం తాండవిస్తున్నది. టెక్నికల్ సైడ్ చూస్తే ఆట్లావుంది. బహుశా భారతదేశంలో టెక్నికల్ సైడ్‌న యింత నిరుద్యోగం వున్నది ఒక్క ఆంధ్రదేశంలోనే అనుకుంటాను. ఈ పరిస్థితి ఎందువలన వచ్చింది? ఒక డిపార్టుమెంటుకు, మరొక డిపార్టుమెంటుకూ ఎటువంటి సంబంధంలేకపోవడంవలన యీ పరిపాలనా

సౌలభ్యమేగాక, యిటువంటి పరిస్థితికి కూడా దారితీసే పరిణామాలేర్పడు తున్నాయి. పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వుంది. మేము చెలిగ్రాంలు యిచ్చామంటారు రామస్వామిగారు. పాత డేట్ వేసేసి చేసేశారు వెస్ట్‌గోదావరి జిల్లాలో. గుంటూరుజిల్లా విషయంవచ్చింది, ఆగమన్నారు, మళ్లీ అప్పాయింట్ మెంట్ యిచ్చారు. కృష్ణాజిల్లా విషయంలో అప్పుడే అపాయింట్ మెంట్సు అయి పోయాయి అన్నారు. ఇంక మీరు చెప్పింది ఏమిటి? మేము ఆపమన్నాం అంటారు, అంతకు ముందు వున్న ఉద్యోగుల పరిస్థితి ఏవిధంగా వుంది? కొంతమంది సర్వీసులో వున్నవారు వచ్చి అడిగితే నువ్వు వుండడానికి వీలులేదు, కొత్తవాడు రావలసిందే అంటున్నారు. ఇంకొక విషయం చెబుతాను మనం సైన్యంలోకి కమీషన్డ్ ఆఫీసర్సుగాను, డాక్టర్సును ఎంతోమంది యువకులను ప్రోత్సాహించి పంపించాము ఊరేగించాము. తిరిగి వారు వచ్చి మా ఉద్యోగాలు ఏవి అని అడిగితే నువ్వు ఎవరు? అని అడుగుతున్నారు. వారు అక్కడనుండి తిరిగిరారు, పోతారు అనుకున్నారనుకుంటాను. వీరులుగావెళ్లారు, వీరులుగా తిరిగివచ్చారు. వారికి తిరిగి ఉద్యోగాలు యిచ్చే పరిస్థితి వుందా? ఒక డిపార్టుమెంటుకుపోయి అడిగితే మా దగ్గర రికార్డ్సు లేవు పొమ్మన్నారట. మీరెప్పుడూ కూలీలసంగతే చెబుతారు అని అంటారు, అందువలన యీ లెవెల్‌లో కూడా పరిస్థితి ఏవిధంగా వుందో నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. వాళ్ళకు ఉద్యోగాలు చూపించకపోతే వారేమి కావాలి? పన్నెండు సంవత్సరాల సర్వీసువున్నవారు, ఎనిమది తొమ్మిది మంది పిల్లలు వున్నవారు వారిని బయటికి పొమ్మంటే వారి పరిస్థితి ఏమిటి? అని అడుగుతున్నాను. మాకు మంత్రులు కావాలని వుందని కొందరు అన్నారు. చాలపోరపాటు పడ్డారు. మాకు ఆ ఆశగాని, ఆ కోరికగాని లేదు. ఆ విధంగా అనుకుంటే మాత్రం చాలా తప్పుగా పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారని చెప్పక తప్పదు. ఇందాక మాలె వెంకటనారాయణ గారు మాట్లాడారు. కథలు చెప్పారు. వినడానికి బాగానే వుంటుంది. పేరిగాడు రాజంట, అన్నట్లుగా చెప్పారు. రాత్రే ప్రశాపరుద్రీయం చూసినట్లుగావున్నారు. ఆయన అట్లామాట్లాడు తూవుంటే వినడానికి బాగానే వుంటుంది. కాని రియాలిటీ ఏమిటి? ప్రభుత్వం పడిపో తుందని ఎవరూ అనడం లేదు. ఎవరూ అనుకోవడంలేదు. మాలో చీలికలు వున్నా యన్నారు మీలో చీలికలొస్తే మాలో మాత్రం కలవరు. వాళ్ళలో వాళ్లకి చీలికలొస్తే వాళ్ళూ వాళ్ళూ కలిసే చోట్లు వేరే వున్నాయి. అక్కడే కలుస్తారు. అది నాకు సంబంధంలేదు. మాకు బలంలేక మేము తన్నుకుంటున్నాము, మీకు బలంలేక మురు పన్నుకుంటున్నారు, మేము బయటనే కొట్టుకుంటున్నాము, మీరు లోపల్లోపల కొట్టుకుంటారు. ఇంక మొన్న ఋణాలు వసూలు చేశారు. ప్రభుత్వం ఋణాలు వసూలు చేయగూడదని నేను అనడంలేదు, కాని అది ఏ విధంగా వసూలు చేశారు? ఏ విధంగా జరిగింది? కాన్ఫిడెన్షియల్ రికార్డ్సు సావద్ద వున్నవి. కలెక్టరు తహసిల్దారును పంపించాడు అయిదు వందలు, ఆరు వందలు అట్లా వసూలు చెయ్యి, కాకుల్ని కొట్టుకురా, బ్యాంకుల్లో గద్దలున్నాయి వాటికి వేద్దాం అన్నట్లుగా సాగింది. పది కోట్లు తీసుకువస్తే —నేను దానిని బిలిటిల్ చెయ్యడం లేదు. పెద్దవాడి దగ్గర ఎవడిదగ్గర వసూలు చేయలేదు. పేదవాడిపై

భారం విపరీతంగా మోపేశారు. రశీదులు యివ్వకుండా, కౌంటర్ ఫైల్‌లో మాత్రం అంకె వేసుకున్నాడు, యింకొకచోట అసలు వివరాలేకుండా కలెక్ట్ చేశారు. అందులో జరిగినదండా ముఖ్యమంత్రిగారికి తెలుసు. పల్లెటూళ్లలో డబ్బు వున్నవాడిదగ్గర మీరు ఎందుకు వసూలు చేయలేదు? బ్లాకు మార్కెటీర్స్ దగ్గర ఎందుకని వసూలు చేయలేదు? వారి దగ్గరనుండి మీరు వసూలు చేయ లేరు. అయితే, యీ గవర్నమెంటుకు, యింతకు ముందువున్న గవర్నమెంటుకు ఒక తేడా మాత్రం వుంది. ఆ గవర్నమెంటులో జమీందారులంతా వున్నారు. యీ గవర్నమెంటులో వారులేరు. అది అభినందించవలసిన విషయమే. జమీందారులు మాత్రం పోయారు గాని కొత్తగా జమీందారులయ్యేవారు వున్నారు. మఠాధిపతులూ, ముతాదారులూ వీరందరికీ మీరు భయపడే పరిస్థితి లోకి వచ్చారు. మీరు వారిదగ్గర తింటున్నారని నేను చెప్పశంకాదుగాని, వారికి మీరు భయపడే పరిస్థితిలో పడ్డారు. లేకపోతే యీ నాడు యీ అవస్థ వచ్చి వుండేది కాదు. వారికి అతీతంగా మీరు వుండలేక పోతున్నారు. ఒకసారి పట్టాభిగారు చెప్పారు—జమీందారులకంటే జమీందారీ తత్వం వున్నవాడు కొంప ముంచుతాడని. అలాగే లంచం పుచ్చుకునే వాడికంటే వాడి ప్రక్కన వుండేవాడు కొంపలు ఆర్పేస్తాడు.

శ్రీ వి. నిరంజనరావు (మల్లేశ్వరం):—అధ్యక్షా, ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని నేను అనేక కారణాలవల్ల బలపరుస్తున్నాను. మనది వ్యవసాయ రాష్ట్రం. వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడానికి ఏమి చేశారు అని నేను ప్రశ్నిస్తున్నాను. బ్రిటిషు వారి హయాములో వీళ్ళాటు చేసిన వ్యవసాయ సదుపాయాలే గాని యీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత యీ 20 సంవత్సరములలో ఎన్ని అభివృద్ధి చేశారు? ఏమీ కూడ చేయలేదు. కృష్ణా, గోదావరి డెల్టా పిస్టములో యీనాడు యింక కొద్దిగా ఖర్చుచేస్తే ఫలసాయానికి వచ్చి ఎక్కువ పంటలు పండించే భూములు వుంటే వాటికివున్న కెనాలు సిల్టం పూడిగించడంగాని, వాటి గట్లు పెద్దవి చేసి సదుపాయాలు చేయడంగాని చేశారా? కృష్ణా గోదావరి డెల్టాలలోవున్న రైతులకు ప్రభుత్వంమీద వున్న అభిప్రాయమేమంటే—20 ఏండ్లు పోయినా కూడ ప్రభుత్వం పాగులో వున్న ఆయకట్టును అభివృద్ధిపరచలేదు. అని. అధికారపక్షములోని కొంతమంది మిత్రులు గ్రామాలలో పాఠశాలలు వచ్చాయి, కాలాకాలంలో హైస్కూల్సు వచ్చాయి. అభివృద్ధి చెందాయి అని చెబుతున్నారు. ఈనాటికి కూడ గ్రామాలలోకి పోతే, ప్రజలు బ్రిటిషు ప్రభుత్వమే ఆనకట్టలు కట్టింది, రోడ్సు వేసింది, కాబట్టి అదే చాల మంచిది అంటున్నారు. తరువాత వచ్చిన జస్టిస్ ప్రభుత్వం కూడ మంచి పరిపాలనే చేసిందని చెప్పేవారున్నారు. కాలం జరుగుతున్న కొద్దీ కొన్ని పనులు జరుగుతూ వుంటాయి. 20 సంవత్సరాలు పరిపాలన చేసినప్పుడు ఏవో కొన్ని సదుపాయాలు చేసినా, సామాన్య మానవుడికి కావలసిన సదుపాయాలు చేయలేకపోయారు. మురుగు నీటి సమస్య పరిష్కారం కూడ చేయలేదు. వూర్వం సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలో వచ్చే మొదటగు యీనాడు జూన్, జులై నెలలలోనే వస్తుంటే ఏమి సదుపాయాలు చేయాలనే ఆలోచన లేదు. మిద్రా కమిటీ శిఫారుచ్చులలో ఏ ఒక్కటైనా అమలు

చేయడానికి ప్రయత్నం చేశారా? బడ్జటు ఉపన్యాసములో యీ సంవత్సరం యిన్నికోట్లు ఖర్చుచేస్తాము అంటున్నారు. 5 సం. లు అయ్యేటప్పటికి ఇన్నికోట్లు ఖర్చుచేస్తాము, ఇంత ఫలితం వచ్చింది అని చెప్పే ధైర్యం వారికి వుందా? వ్యవసాయిక రాష్ట్రమైన యీ రాష్ట్రములో ఇన్నికోట్లు ఖర్చుచేసినప్పటికీ—శ్ర ప్రణాళికలు అయినతరువాత ఇన్నికోట్లు ఖర్చు చేస్తే ఇంత ఫలితం వచ్చింది అని గుండెల మీద చేయివేసుకొని ధైర్యంగా చెప్పగలరా? అందులో, విఫలత వచ్చింది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు కూడ చెప్పారు—యీనాడు రుణాల క్రింద డబ్బు పనులు చేయమని అధికారులను పంపిస్తున్నారు. అధికారులు ఆ విధంగా వసూలు చేయడానికి చట్టం వుందా? కలెక్టరులు ఇంతింత కోటా అని ఆఫీసరులకు నిర్ణయిస్తున్నారు. ఇది చాల అవాంఛనీయమైన పరిస్థితులలో వసూలు చేస్తున్నారు, బ్లాకు మార్కెటుచేసే మిల్లరుదగ్గరకు ఒకటి ఎన్. ఒ. వెళ్లి వేయి రూపాయలు వసూలు చేస్తున్నారు, లేపు ఆ మిల్లరు బ్లాకుమార్కెట్ చేస్తే ఆ ఆఫీసరుకు పట్టుకోడానికి అవకాశం వుందా? నాకు తెలుసు, బందరులో ఒక్కొక్క మిల్లరు దగ్గరనుంచి వేయి రూపాయలు వసూలు చేస్తున్నారు. తవిసిపూడి అనే గ్రామంలో ఒక ఆఫీసరు రైతు దగ్గరకువెళ్ళి యీ రుణానికి కమిషను యివ్వమని కోరినప్పుడు ఆ రైతు ఇవ్వనని నిరాకరిస్తే ఆవేళ సాయంత్రమే వేరుశనగ అమ్మే కానికి గుంటూరు లారీ పంపిస్తే ఆ లారీని రాత్రి 8 గంటలకు పట్టుకొని తాలూకా ఆఫీసు దగ్గర పెట్టారు. నేను వేరు సెనగ అమ్ముకుంటే, వారికి కమిషను యివ్వలేదనే కారణ్యముతో వా లారీ పట్టుకున్నారు అని చెబితే నేను వెళ్ళి, అతనికి పే సర్టిఫికేటు వుంది, కావలసిన రశీదులు వున్నాయి. ఎందుకు పట్టుకున్నారు అని అడిగితె ఏమి చేయమంటారు, మాకు పై అధికారులు కోటా నిర్ణయించారు. అది మేము పూర్తిచేయాలి అంటున్నారు. పదికోట్ల రూపాయలు కమిషను—రుణం వసూలు చేసి అభివృద్ధి సాధిస్తారా అంటే, దీని ద్వారా అధికారుల చేత వ్యభిచారం చేయించి పరిపాలన పర్వనాశనం చేసి రానున్న తరాల వారికి యిచ్చేది ఫలితంకాదు, అభివృద్ధికాదు, పరిపాలన నిర్జీవమై, నిర్వీర్యమై, కరప్షను బాగా ఎక్కువై ఇండియాలో చాంగ్ కై షేకు ప్రభుత్వంవలె తయారవుతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి దమ్మువుంటే ఒక చట్టం పాస్ చేసి, వసూలు చేసే అధికారం తీసుకొని వసూలు చేయాలి. మద్యపాన నిషేధం పెట్టారు. నిషేధించారా? ఎక్కడకు పోయినా మద్యం వుంది. పాటాన్ని నిషేధించారా అంటే—ఇదివరకు రహస్యంగా నూటికి పదిమంది త్రాగితే యీనాడు నూటికి తొమ్మండి త్రాగుతున్నారు. ఈనాడు యీ యిస్యూమీద వైటైజ్ తీసుకోమనండి. అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమైనప్పుడు ఆక్కడ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో పత్రికలలో రాశారు కాని అధికార నివేదనలో నున్న సత్యాలంతా బడ్జటు సమావేశములో, ఇప్పుడు యీ అవిశ్వాస తీర్మానం పై మేము చెబుతున్నమాటలనే చెప్పారు. బలపరుస్తున్నామని చెప్పినప్పటికీ వారు అప్పుడు యీ విషయాలన్నీ ఏ కరువు పెట్టారు. ఏ కాంగ్రెస్ కార్యవాహ సత్యవాది అయినా బయట అడిగితే మద్యపాన నిషేధమును తర్లు చేస్తే బాగుంటుంది, కాని పార్టీ చెబుతున్నది. ఏమి చేయమంటారు అంటారు. అత్మవిశ్వాసం

లేక మనోదౌర్బల్యం చేత యీ చట్టము సరిగా అమలు చేయలేక పోవడం వల్ల పోలీసులలో, ఉద్యోగులలో అవి నీతి పెరగడానికి కారణం అయింది. మద్యమును గాని, పోనియమునుగాని నిషేధించలేదు గాని ప్రజలలో నీతిని, చట్టాలయందు వుండవలసిన గౌరవమును నిషేధించారు. ఉద్యోగులలో చట్టమును అమలు చేయాలనే డిసిప్లిమను నిషేధించారు. ఏనాటికైనా, ప్రజలు గుర్తించి—యీ మద్యపాన నిషేధమనే యిస్యూ మీదనే ప్రభుత్వం పతనం కాకతప్పదని చెబుతున్నాను. ఈనాడున్న ప్రభుత్వమే క్రిందటిసారి కూడ వుంది. వారి అధికారాన్ని స్వార్థానికి వుపయోగించుకోకుండా వున్నారా అంటే అది చేయలేదు. గత ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి నా నియోజకవర్గము వచ్చి చూళవాయిస్తే వోట్లు వప్తాయంటే ఇప్పుడు అధికారంలోవున్న మంత్రులే రాజుకు ఒక ఆర్డరు యిచ్చారు. అదివరకు జిల్లావారీగా, తాలూకావారీగా చాళవా యిస్తుండేవారు. నియోజక వర్గాలనుంచి అభ్యర్థులు వచ్చి అడిగినప్పుడల్లా చాళవా యిస్తే—ఇప్పుడు ప్రజల్లో వున్న అభిప్రాయమేమంటే అధికారులు ఏమిచెప్పినప్పటికీ, ఇష్టం వచ్చినట్లుగా చాళవావేసే స్తే ఏమీ చేయరు అని. అట్లాగే గండ్లు కొట్టి దివి. బందరు తాలూకాలలో 27 వేల ఎకరాలలో అనాధరైడ్డ్ ఇరిగేషను చేయడం జరిగింది. లా బ్రేకింగును యీ నాడు ప్రభుత్వం డైరెక్టుగా ఎంకరేజి చేస్తోంది. లోనుకోసం కమిషను వసూలు చేయడంలో ప్రభుత్వం ఒక బ్రోకరుగా, ఒక ఏజెంటుగా, ఒక తొత్తుగా వ్యవహరించిందని మనవిచేస్తున్నాను. వారికి బలం వుండవచ్చు. కాని అది ఎన్నాళ్లు వుంటుంది? ఈ అవిశ్వాస తీర్మానాన్ని క్రిందటి శాసన సభలో వెట్టితే దానికి విలువవుండకపోవచ్చు. ఈ శాసన సభలో ఈ అవిశ్వాస తీర్మానం పెట్టడములో—దేశంమొత్తంమీద యీ వేళ నూటికి 65 వంతుల ప్రజలు నాన్ కాంగ్రెసు గవర్నమెంటుక్రింద వున్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగినది ఇక్కడ జరగదని కొంతమంది మిత్రులు చెబుతున్నారు. మధ్యప్రదేశ్‌లో యిట్లా జరుగుతుందని ఎవరైనా ముందుగా వూహించారా? అట్లాగే, ఆంధ్ర రాష్ట్రములో కూడ జరగవచ్చు?

[Mr. Speaker in the Chair]

ఈనాడు మాలోకి వారేవస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో గండ్లుతెగి నీరు పోయినట్లుగా కాంగ్రెసువారే ఇతర పార్టీలలోకి వస్తున్నారు. అది ఎవరైనా చెప్పారా? లేదు. అధికారంలోవున్నారు కాబట్టి పరిపాలన చేస్తున్నారు. మమ్ములను కన్‌స్ట్రక్టివ్ విమర్శలు చేయమంటున్నారు. మేము కన్‌స్ట్రక్టివ్ విమర్శలే చేస్తున్నాము. ఈనాడు ప్రభుత్వం వసూలుచేసే కమిషను ప్రజలు ఆమోదిస్తున్నారా? ఉద్యోగస్తులు ఎంత డిమోరలైజ్ అయిపోతున్నారో ఆలోచించండి. మద్యపాన నిషేధం సరిగా అమలు జరుగుతోందా? లేదు. దానిని రద్దు చేయాలి. నివిలు తప్పులు విషయం వుంది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. కృష్ణ జిల్లాలోని గ్రామాలలో బియ్యం కొనుక్కోడానికి లేని గ్రామాలున్నాయి. నేను మంత్రిగారికి ప్రశ్నగా ప్రశ్నించగా పిటిషను యిచ్చాను, వారు చర్య తీసుకున్నారు. ఈనాడు ఎత్తివేయడానికి ధాన్యం యివ్వవద్దని ఆర్డరులు యిస్యూ చేస్తున్నారు. కృష్ణాజిల్లాలలో [illegible] బందరు పట్టణంలో యీనాడు బియ్యం దొరకడం లేదని ఫాంగర్

స్టయిక్ వచ్చింది. దేశంలో ఎక్కడో పంపుతున్నారు. ఇక్కడ బియ్యం లేదు, పంచదార లేదు, ధరలు పెరిగాయి. సత్ఫలితాలిచ్చే ఆలోచన చేయకుండా యిష్టం వచ్చినట్లుగా ప్రణాళికలు పెట్టుకోవడంవల్ల వచ్చిన ఫలితం యిది. 6 నెలలు గడిచింది అనుకుంటున్నారు, కాని, మరలా అవకాశం యిస్తే తుడిచిపెట్టుకు పోతారని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఎ వాసుదేవరావు:—అధ్యక్షా, నేను గత పర్యాయం కూడా ఈ శాసన సభలో సభ్యుడిగా ఉన్నాను. అనేకసార్లు ప్రతి పక్షాలనుండి ఇదే మాదిరి విశ్వాస రాహిత్య తీర్మానాలు వచ్చాయి. చివరకి అందరము ఎవరి కాతాలు వారు పుచ్చుకుని జమా ఖర్చులు తేల్చుకోడానికి ప్రజల ముందుకు వెళ్లాము. ఇప్పుడు పెద్దలు ఏ విషయాలై తే మాట్లాడారో అందులో నూటికి 99 పాళ్లు ఆరునెలలకు పూర్వం మాట్లాడిన మాటలుగానే నాకు వినబడ్డాయి. ఈ మాటలే ఆ రోజున ప్రజల ముందు చెప్పుకున్నాము. ఎందుకంటే వారు మనకు రాజులు కాబట్టి, వారు మనకు తీర్పు ఇచ్చారు. తీర్పు ఏమిటో అందరికి తెలిసిన విషయమే. ఈ విశ్వాస రాహిత్య తీర్మానం వారు ఎందుకు తీసుకువస్తున్నారనేది నాకు బోధ పడ దు. ఎవరైనా అవిశ్వాస తీర్మానం తీసుకురావాలి అనుకున్నప్పుడు నూత నంగా ఏర్పడిన ప్రభుత్వానికి కావలసిన సమయాన్ని ఇచ్చి అవకాశం ఇచ్చి సహకారాన్ని ఇచ్చి ఒకటి రెండు సంవత్సరాలు గడిచిన తరువాత ప్రభుత్వం, అందులోని మంత్రులు అందరూ అదే పనిగా తప్పులు చేస్తూంటే తప్పకుండా ప్రతిపక్షం ఇటు వంటి అవిశ్వాసం తీర్మానంతెచ్చి సంఖ్యా బలం లేకున్నా ప్రజలకు శాసన సభకు దేశానికి ఎరుకపరచవలసిన అవసరం ఉండేది. అటువంటప్పుడు నేను కూడా అవిశ్వాస తీర్మానానికి మా బోటి వారితో కలిసి ఓటు చేయ కపోయినా సంతోషపడే వాణ్ణి. అటువంటి న్యాయమైన అవకాశం ఇవ్వలేదే? వారు అన్నారు. దేశం మొత్తంమీద 60% జనాభా Non-Congress Government చేతులలో ఉన్నదని, మేము కాదన్నామా? ఛాలెంజి చేస్తున్నామా? ఉండినది దేశంమొత్తం మీద ఏ ఏ రాష్ట్రాలలో ఏ ఏ ప్రభుత్వాలు ఏర్పడినా ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్య పద్ధతులలో ఈ రోజు వరకు నడుస్తున్న ప్రభుత్వం సుస్థిరంగా నడుస్తున్నదని కల్లారా కనిపిస్తున్నదే! శాంతి భద్రతలు చూచుకుంటే ఎక్కడా చెప్పుకోదగిన అల్లరులు వే! Firings కాల్పులు ఏవీ లేవే! ప్రదర్శనలు, ఊరేగింపులు జరిగినా ఎవరి హక్కులు వారు పరిశీలించుకోడానికి కావలసిన ప్రజా స్వామిక సూత్రాలపై నడుచుకొంటున్నాము. నా మిత్రులు నరసింహారెడ్డిగారు కొంపమునిగిపోయే అన్యాయాలు జరుగుతున్నాయని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారు. రాజకీయాలలో దిగినప్పటినుంచి నేర్చుకొన్న విద్య అది, ఎక్కడ అన్యాయాలు ఎక్కడ స్త్రీలు, ఎక్కడ దోపిడీలు ఇవన్నీ చెబితే బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్రము లో Left communist party వారు చేస్తున్న అరాజక చర్యలను యింకా దాక్షిణ్యంతో చూస్తున్నారని చెబుతున్నాను. ఇటువంటి అరాజక శక్తులను కట్టుదిట్టంగా అదుపులో పెట్టక పోతే అరాజకాన్ని సృష్టించడానికి ప్రభుత్వము యొక్క ఉదాసీనతయే తోడ్పడు తుందని మనవి చేస్తున్నాను. అనేక సందర్భాలు చెప్పారు. ఉదాహరణకు

వారి మేనమామ అయిన సత్యనారాయణరెడ్డి గారిని గాదిరెడ్డి గూడెంలో వారి పార్టీ వారే చంపినారని అందరూ చెప్పుకుంటున్నారు. కోర్టులో కేసు నడుస్తోంది. గడ్డి వాములు తగుల బెడుతున్నారు; పంట కుప్పలు దోపిడీ చేయుచున్నారు. ఇదంతా ఎవరండి చేస్తున్నది ?

(శ్రీ బి. నరసింహారెడ్డి :— ఈ వేళ మీరు చెబుతున్నారు

(శ్రీ ఎ. వాసుదేవరావు :— చాలా పొరపాటు; ఈ విద్య మా గురువులు మాకు నేర్పలేదు. పెద్ద విద్య ఏమిటంటే—మొగుణ్ణి కొట్టి ఎవరో మొరపెట్టుకున్నారని చెబుతారే ఆమాదిరిగా ఉన్నది. చేసేది వారు, అయ్యా, ఫలానా వారు చేస్తున్నారని చెప్పడం అలవాటు అయిపోయింది. వందసార్లు అసత్యమైన విషయాన్ని గట్టిగా చెబితే నిజమని అందరూ అంగీకరిస్తారని ప్రజలు మోసపోతారనే పాత టెక్నిక్ కొద్దిగా మానుకుంటే చాలా మంచిది. ఈరోజు ప్రజలు మనకు ఇచ్చిన శాసనసభ సభ్యత్వానికి కావలసిన గౌరవాన్ని సమకూర్చుకున్న వారము అవుతామని వినయంగా మనవి చేస్తున్నాను. పెద్దలు లచ్చన్న గారు ప్రొద్దుట మాట్లాడారు. వారు మాట్లాడిన పద్ధతి చూస్తే నాబోటి కుర్రవాడికి గుండెలలో గుక్కలాలు పడుతున్నాయి. దౌర్జన్యం, అహంకారం, అమానుషత్వం—పెద్ద మాటలు వాడారు. తీరా ఆలోచిస్తే ఏదైనా ఒక్కటైనా న్యాయంగా చేసిన అంశమేమైనా ఉన్నదా ? ఆరు నెలలై ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తరువాత బ్రహ్మానందరెడ్డి గారి మంత్రి వర్గం చేసిన తప్పులు ఏమిటో ఏమైనా చెప్పారా అంటే నాకు బోధపడటం లేదు. ఆహార విధానంలో లోటుపాట్లు ఉన్నాయి అన్నారు. ఏదో మూసలో పోసిన విధానం తయారు చేసుకొని అది తప్ప శరణ్యం లేదు. అనుకొనే పిడివాదంలో కూర్చున్న వారము కాదే. ఆహార విధానం విషయంలో బడ్జెటు సందర్భంలో రెండు సార్లు అనేక అభిప్రాయాలు వచ్చాయి. ప్రతి గ్రామము లోను Statutory rationing ను ఏర్పాటు చేసి ప్రతి రైతుకు కావాల్సిచ్చి procure చేసే విధానం వల్ల ఇప్పుడున్న machinery అమలులో పెట్టాలంటే ఇబ్బందులు వస్తాయి. కరప్షన్ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రధానమైన పట్టణాలలో అందరికి అందుబాటులో ఆహారపదార్థాలు ఉండడానికి ఒకటి రెండు చోట్ల statutory rationing పెట్టుకొని మిగతా చోట్ల బిల్లాలో పరిస్థితులను బట్టి కొంత buffer stocks పెట్టుకుని ఇతర చోట్లకు పంపడానికి జోనువిధానం రూపొందించుకున్నాము. అందులోను కొన్ని లోపాలు ఉన్నాయి. లోపాలు లేవని చాలా సవ్యంగా ఉందని నూటికి నూరు పాళ్ళు జరుగుతోందని మాబోటి వారు చెప్పి పెద్ద సర్టిఫికేటు ఇవ్వదలచుకోలేదు. ఇంతకు ముందు వచ్చిన లోపాలే మరల వస్తాయని అనుకోవడం లేదు. లేవు క్రొత్త లోపం రావచ్చును. దానిని సరిచేసుకోవడానికి ప్రయత్నం చేసుకోవచ్చును. అందుకు కావలసిన సూచనలు ఇవ్వడానికే కదా మీరు ఉన్నది ? అవిశ్వాస తీర్మాణం ఎవరైనా తెస్తే తెచ్చే అవకాశమే ఉంటే భారత దేశంలోను, ఆంధ్ర దేశంలోను కూడా ప్రతి పథకం మీద అవిశ్వాసం తీసుకురావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా ఈ జాతియొక్క అభివృద్ధిని

ప్రతిబింబించడానికి ప్రకటించడానికి పటిష్టమైన జాతీయ ప్రతిపక్షం అంటూ ఒకటి ఏర్పడి ఉంటే అటు పెద్దలు చెప్పారే—మావైపు కొంతమంది కడుపులో చాలా అనుకుంటున్నారని—వారైనా ఆలోచించే వారు. ఉన్న తాదర్శాలు కలిగి సక్రమంగా గట్టిగా ప్రభుత్వాన్ని నడుపగలుగుతారనే అవకాశం ఉంటే మావైపు ఎవరికైనా అసంతృప్తి ఉన్నా బాధ ఉన్నా అన్యాయాలు సహించనివారున్నా మీమధ్యకు వచ్చి చేరేవారు. కాని ఆఖతం ఇది; దారి లేదు; డొంక లేదు. తెన్నూ లేదు. మిగిలిన రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నదో చార్వాకం చూస్తున్నాము కదా! ఏదో ఒకరిపై ఒకరు నిరాధారంగా ఆరోపణలు చేసుకోవడమే పని కాదు. పూల సుబ్బయ్యగారు నాకు మిత్రులు; వారంటే నాకు గౌరవం. ఈరోజు వారు మాట్లాడిన పద్ధతి నాకు కూడా చాలా కష్టం వేసినది. బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మంత్రులను వేసుకున్నారు; వయోవృద్ధులను వేసుకున్నారు; అనుభవశాలురను వేసుకున్నారు; కుప్రవాళ్ళను వేసుకున్నారు. ప్రోత్సహం ఇచ్చి మంచి పద్ధతిలో నడిపించాలని కార్యక్రమానికి పూనుకున్నారు. బ్రహ్మానంద రెడ్డి గారు ఈసారి ముఖ్యమంత్రి అయిన తరువాత ఫలానా తారీఖున ఫలానా మంత్రి ఈవని చేశారని ఏమైనా చెప్పారా? పాత పుక్కటి పురాణాలు, కథలు, చెబితే— I am not going to yield, Sir. నీరు ఇట్లా చేయండి, మేము కూడా చెబుతాం. ఏ మంత్రి అయినా అవినీతిగా ఏదైనా పని చేశాడని అంటే, ఏ శాసన సభ్యుడైనా అవినీతికరమైన మని చేశాడంటే సహించడానికి వీలులేదు; గట్టిగా ధైర్యంగా ముందుకు పొండి; Clear administration ను ప్రోత్సహించండి అని ఆత్మ విశ్వాసం బ్రహ్మానంద రెడ్డి గారికి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత శాసన సభ్యులకు ప్రవర్తనా నియమావళికి సంబంధించి మంత్రుల ప్రవర్తనకు సంబంధించి సూచనలు చేసారు. శాసన సభ్యులు, మంత్రులే కాదు; వారికి దగ్గరగా ఉండే బంధువుల ఆస్థి పాస్తుల జాబితాలు సమర్పించుకొని మనలో మనం—ఒకరిని మనం శాసించే వారము కాబట్టి మనలను మనమే శాసించుకొని—ఒక ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేసుకోవాలని అన్నాము. ప్రతిపక్ష నాయకులతో మాట్లాడుతామని అన్నారు. 'ఓడి' అంటే 'ఓడి' అని ఆల్లరి పెట్టే తత్వం తప్ప రెండు సంవత్సరాలైనా న్యాయమైన time ఇచ్చి పరిస్థితులు ఏమైనా మెరుగు పడ్డాయా లేదా బేరీజు వేసుకుంటే బాగుండేది.

శ్రీ వి. నరసింహా రెడ్డి :— 20 సంవత్సరాలు అట్లాగే గడచినది.

శ్రీ ఎ. వాసుదేవరావు :— మేమూ చూసాము. నల్గొండలో మన ప్రభుత్వం పోవడానికి 20 సంవత్సరాలు కావలసి వచ్చింది. మీ అరాచకత్వాలు పోవడానికి ఇంత కాలం పట్టింది. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయంలో ఉదాసీనత, దాక్షిణ్యం వహించవలసిన అవసరం లేదని బ్రహ్మానంద రెడ్డి గారికి అధ్యక్షులవారి ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇక ఈసారి అవిశ్వాస తీర్మానం తీసుకురావడానికి చెప్పిన ప్రధానమైన కారణాలలో ఒకటి లాండు రెవిన్యూ బిల్లు. అధ్యక్షా, లాండు రెవిన్యూ భూమిమీద

ఆసలే ఉండడానికి వీలులేదని చెప్పినవారిలో నేనుకూడా ఒకడను. సరే యీ లాండు రెవిన్యూ 1962 సంవత్సరంల అడిషినలు అసెస్మెంటు బిల్లు పాసు చేసుకున్న తరువాత ఆందరమును ప్రజల దగ్గరకు పోయాము. సుప్రీం కోర్టునుంచి వచ్చిన తరువాత అందరమును పోయినామని చెప్పిన విషయమే మరల చెప్పనవసరంలేదు. దురదృష్టవశాత్తు మన ఆందరి సమిష్టి కార్యత రాష్ట్ర ఆర్థిక దుస్థితి యీ నాడు యే విధముగా ఉందని ఆలోచించినప్పుడు రాష్ట్రం ముందుకు పోవాలని అభిమానం రాష్ట్రంమీద ఉండి గౌరవం ఉన్నప్పుడు ఆదాయం ఆర్థికంగా ఉనరులను తక్షణంగా పెంచుకొనవలసిన అవసరం ఉన్నప్పుడు పాతవి 25 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించుకొనవలసిన అవసరం ఉందని గుర్తిస్తున్నప్పుడు యివ్వాళ యేవోకొన్ని సిద్ధాంతాలు ముందు పెట్టుకుని కేవలం ఆచరణకు సంబంధంలేని నిర్ణయాలు తొందరపడి తీసుకోకుండా పాతపద్ధతిలో దానిపైన కొద్దిగా పెంచు శిస్తు వేసుకుని యిప్పుడున్న యిబ్బంది తొలగించుకుని ఏదైనా కార్యక్రమాలు ముందుకు పూనుకోవాలని ప్రభుత్వం ఆలోచించింది. అందులో తప్పు యేముంది? కాశ్మీరులో ఆకస్మికంగా ఆలోచించిన ఆలోచన. ముందుకాలంలో మనం బాగా నడవగలిగినప్పుడు భూమిపైన తీసివేయడానికి అవకాశం లేదని చెప్పడానికి అవసరం మాబోటివారికి యెవరికీ లేదే. కనీసం నడిచే శక్తి లేనప్పుడు ఇది ఆదునుగా చూసి ప్రభుత్వం యెదుర్కుంటున్న ఆర్థిక చిక్కులను ఆసరగా తీసుకుని రాష్ట్రంలో భయాటిక్కు కండిషన్సును సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నం కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నాయి. ఆ ఉద్దేశ్యము చెబితే కోపం వస్తుంది కాని పైగా ప్రజలు అర్థం చేసుకుంటూ వారిపైన వారి అవిశ్వాస తీర్మానం పైన ప్రజలు యెక్కడ తీరుబాటు చేస్తారోననే అభిప్రాయంకూడా కొంతవరకు ఉంది. ఆ ధైర్యము లేదని మనవి చేస్తున్నాను. లచ్చన్నగారు చెప్పారు. యెట్లా చేస్తారో చూస్తామన్నారు. చాలా గట్టిగా చెప్పారు. అయ్యా, శాసనసభలో అందరం కూర్చున్నాము. మనము చట్టరీత్యా కాన్స్టిట్యూషను రీత్యా హక్కులున్నాయి. బిల్లు ముందుంది. యేదయినా సరే యివ్వాళ బిల్లులో 10 రూపాయల శిస్తులోపు రైతులందరికి మినహాయించడం జరిగింది. చెప్పండి, 20 రూపాయలు శిస్తులోపు రైతులందరిని మినహాయించ మనండి. యింకా యెక్కువ సౌకర్యాలు కలుగజేయండని చెప్పండి. అది బాగుండేది. అట్లా యేమి కాదే. అది కాకుండా యేమిటంటారు? చర్చలలో చాలవరకు చాలమంది స్నేహితులతో మాట్లాడినప్పుడు యే మాత్రంగా పరిపూర్ణంగా యీ పద్ధతి అయితే బాగుంటుందని చెప్పే స్థితి ప్రాక్టికలుగా యిది సొల్యూషను అని చెప్పేస్థితి యెవరికీ లేకపోయిందనే విషయాన్ని నాబోటివాడు అర్థం చేసుకున్న తరువాత యిప్పుడున్న పరిస్థితులలో తక్షణం యీ బిల్లు యీ విధముగా రావడమే సమంజసము, కోర్టులబాధ ఈనాడు తక్షణ ఆర్థిక దుస్థితిని తొలగించుకొనడానికి యీ నాడు గ్రామాలకు వెళ్ళితే యీ నాలుగైదు మాసాలుగా నాకు కలిగినటువంటి యెక్సుపీరియన్సును మనవి చేస్తున్నాను. బిల్డింగు కట్టనచోట డబ్బు యిచ్చేదిలేదు. బావులు త్రవ్వినచోట డబ్బు యిచ్చేదిలేదు. యెక్కడికి పోయినా కార్యక్రమాలు బందు అయినాయి. రైతాంగం మమ్మ

లను చూచి యేమయ్యా, భరతుని రాజ్యము చేస్తున్నారా, మీరు మీ ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు. గ్రామాలలో మీరు డబ్బు అడిగితే యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము. ఖానూనులో కావలసిన నాలుగు వసతులు కలిగించు కొనకుండా మీరు యేమి రాజ్యము చేస్తారు. మీకు పిచ్చివట్టిందా, తొందరగా మేము శుభ్రంగా పండించుకొనే పంటలకు నాలుగు రూపాయలు ధర కోరుకుంటాము కాని భూమిమీద శిస్తు కట్టడానికి అభ్యంతరంలేదు. అది గ్రామాలకు తిరిగి వచ్చే పథంలో, అని చెబుతున్నారు. డబ్బులు యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము తీసుకొనడానికి ఉన్న ప్రతిబంధకాలను తొలగించుకోండి అని జనం చెబుతున్నారు.

(శ్రీ) బి. నరసింహారెడ్డి:—వోట్లకోసం వెళ్ళినప్పుడు యేమి చెప్పినారో మరచిపోకండి,

(శ్రీ) ఎ. వాసుదేవరావు:—మేము యెన్నికలలో యెప్పుడూ అబద్దాలు చెప్పలేదు. అదనపు శిస్తు వేసిన తరువాతనే యెన్నికలకు పోయినాము.

(శ్రీ) బి. నరసింహారెడ్డి :—చేసిన దౌర్జన్యాల విషయం చెప్పలేమిటి ?

(శ్రీ) ఎ. వాసుదేవరావు :— మేము యేమీ దౌర్జన్యాలు చేయలేదు. లఱుల గొర్రెలు పట్టుకుంటాము, ప్రాణాలు తీస్తాము, పశువులను చంపుతాము, చైనా చరిత్ర తెలుసుకోండి, దగ్గరకు వచ్చింది, బెంగాలులో మాపార్టీ డామినేటు చేస్తున్నాది, కేరళలో ముఖ్యమంత్రి మాపార్టివాడే, దగ్గరకు వచ్చింది, రెండు రోజులలో వస్తుంది, దానికి సిద్ధంకండి, ఆయుధాలు తయారు చేసుకోండని దొంగచాటుగా ప్రచారం యీ రోజున కూడా చెబుతున్నారు. ఈ రోజున గ్రామాలలో అరాచక పరిస్థితులను కల్పిస్తున్నారు. దానికి కావాలంచే బ్రహ్మానందరెడ్డిగారిని ఒక అధికారిని సుప్రీంకోర్టు అధికారిని వేస్తే రుజువు చేస్తానని మనవి చేస్తున్నాను. మా కాంగ్రెసు వారిని కొడితే కొట్టారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా అనే రైటు కమ్యూనిస్టులను పొరపాటు సహించడం లేదు, తలకాయ పగుల కొట్టారు, కాళ్లువిరగ కొట్టారు, కుప్పలు దోపిడి చేస్తున్నారు, గడ్డివాములు తగులపెట్టారు, యేమాత్రం సహించడం లేదు. మీరు చెప్పేది నేతిబీరకాయ ప్రజాస్వామ్యం అని తెలుసును. 20 సంవత్సరాల నుండి అనుభవించి మీ యొక్క అరాచకతత్వంనుంచి కొద్దో గొప్పో యిప్పుడే ముక్తి పొందుతున్నారు ప్రజలు. వారు మాట్లాడినప్పుడు యీ హాలు అంతా యెగిరిపోయిందని అనుకున్నాము. ఉన్న మాట అంచే కోపం యెందుకు, అధ్యక్షా. వారు మాట్లాడినప్పుడు నేను యెదురు ప్రశ్న వేయలేదు. వారు చెప్పినది నిజం అనుకున్నారు. నేను చెప్పిన తరువాత వారు యింతకుపూర్వం నిజం చెప్పలేదని అనుకుంటారని కోపమా ? యెందుకండీ యీ బలహీనత ? అందుకని ప్రతిపక్షనాయకులతో పెద్దలతో మాబోటివారియొక్క వినయ పూర్వకమైన విజ్ఞప్తి యేమిటంచే అయ్యా మన అందరము కూడా శాసన సభ్యులుగా మన కర్తవ్య నిర్వహణలో ప్రభుత్వానికి సహకారం చేసి ప్రభుత్వంలో ఉండే లొటుపాట్లను సరిదిద్దడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారికి కావలసిన

క్తినివ్వండి. గతించిన 20 సంవత్సరాలుగా యెక్కడెక్కడ యే లోపాలున్నాయో క్రమేపీ పోవాలిగాని యేదో మసిపూసి మంత్రించితే పోయే జాడ్యాలుకావని మాకు కూడా తెలుసును. అందుచేత జాడ్యాలు పోగొట్టడానికి రాష్ట్రంయొక్క సర్వతోముఖాభివృద్ధి అందరం కృషిచేసే ఉద్దేశ్యముతో యీనాడు తీసుకువచ్చిన అవిశ్వాసతీర్మానాన్ని ఉపసంహరించుకుని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని బలపరిచి రాష్ట్రశ్రేయస్సుకు కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, యెన్నికలైన తరువాత బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం ఆరుమాసాలపాటు పరిపాలన కొనసాగించింది. అయితే యీ స్వల్ప వ్యవధిలోనే ప్రతిపక్షాలనుంచి యీ అవిశ్వాసతీర్మానం తీసుకురాబడినది అంటే దీనికి ప్రత్యేక కారణాలు లేకపోలేదు. ఈ స్వల్ప కాలంలో ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం వచ్చిన తరువాత వారి యొక్క అధికారమదా ప్రయోజనాలకోసం అధికార దుర్వినియోగం అటుంచి అసలు ప్రజా సమస్యలను యేమయినా పరిష్కరించిందా అంటే యే ఒకటి కూడా పరిష్కరించలేదనేది మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. అది యేమిటంటే ప్రజలందరికి కావలసిన తిండి సమస్య విషయంలో గాని అట్లాగే నిత్యావశ్యక ధరలు విపరీతంగా రోజు రోజుకు పెరిగిపోతూ ఉంటే ప్రతివస్తువు ధర పెరిగిపోతూ ఉంటే ఆందోళన చెందిన ప్రజలు కంట్రోలు ధరలకు నష్టములు చేయండని కోరుతూ ఉంటే అరికట్టడంలేదు. ధరలను అరికట్టడంలేదు సరికదా రోజు రోజుకు ధరలు పెరిగిపోతున్నాయి. చేనేతపారిశ్రామికుల సమస్యలను గురించి మనం ప్రతి బడ్జెటు సమావేశంలో అందరము విమర్శించాము. చేనేత కార్మికుల వృత్తిని రక్షించడానికి బదులు భక్షించే కార్యక్రమం తీసుకున్నారు. అవసరపు భూమిశిస్తు చట్టం గురించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును మన్నించడానికి బదులు తొడ్డిదారిన తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేశారు. అంతే కాదు. 20 సంవత్సరాలనుంచి ప్రొహిబిషను బిల్లు ఆచరణలో విఫలమైనది. దానిని రద్దు చేయవలసిందనే ప్రజలకోర్కెను మన్నించడానికి బదులు ప్రొహిబిషను అమెండింగు బిల్లు ద్వారా దానిని మరింత కట్టుదిట్టం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేదనే అభిప్రాయముతో retrenchment అనే మేరతో, 10% cut అనే మేరతో వేలాది ఉద్యోగస్థులను తీసివేస్తున్నారు. సుమారు 70, 80 వేల మంది వరకు peons అగాయతు L.D Cs, ఇంజనీర్లు, కార్మికులు అనేకమందివి తొలగించిన సంఘటన చిన్న విషయము కాదు. ఈ సమస్యలన్నింటికైన ప్రతిపక్షాలలోనే కాదు, రాష్ట్రములోని ప్రజలలోకూడ అవిశ్వాసము పెరిగినమీదటనే దీనిని ప్రవేశపెట్టడము జరిగింది. High-ways Department లోని retrenchment విషయము. రోడ్లు పాడైపోయి మన్ను రూట్లు పెరుగుతున్నకొంది రోడ్లు పాడయి పోతున్నవి. ఆ రోడ్లను మరమ్మత్తు చేయడానికి గాంగుకూలీలు, మేస్త్రీలు ఇదివరకు 5 మైళ్ళకు ముగ్గురు వుంటే. వారిలో ఒకరిని తగ్గించి ఇద్దరిని వుంచారు. Rubbish roads కు 5 మైళ్లకు ఇద్దరు వుంటే వారిని పూర్తిగా తీసివేశారు. 7 వేలమందివరకు గాంగుకూలీలు,

మేస్త్రీలు వుంటే 2500 మంది వరకు ఈ రిక్రూట్‌మెంటుకు గురి అయివారు. ఇక మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు. పట్టణ పారిశుధ్యానికి సంబంధించిన విషయము. పట్టణాలు అభివృద్ధి అవుతున్నకొలది జనాభా అక్కడ పెరుగుతున్నది. పట్టణము పెరిగేకొద్దీ పారిశుధ్యముయొక్క అవసరాలు పెరుగుతాయి. దాని అవసరం పెరిగేకొలది Scavengers యొక్క సంఖ్యను పెంచవలసిన అవసరము వుంటుంది. పెంచడానికి బదులు రిక్రూట్‌మెంటును అమలుజరిపి అనేక కౌన్సిల్స్‌లో వుండలాది Scavengers ని తొలగించడం జరుగుతున్నది. ఇక ఉపాధ్యాయుల విషయములో తొలగించడానికి వీలులేదని ఆర్డర్సున్నా ఆర్డర్సు వస్తున్నవి. మంత్రులు చెబుతున్నారుకాని ఆచరణలో వారిని తొలగించడము జరుగుతున్నది. ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా, 7, 8 సంవత్సరాలు పర్వీసు వున్న వారిని తొలగించిన సంఘటనలు లేకపోలేదు. ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలో ఒక వెటరినరీ కాంపౌండరు వున్నాడు. అతను peon గా ఉద్యోగములో చేరినాడు. 8½ సంవత్సరాలు peon post లో వున్నాడు. తరువాత అటెండరయి, తరువాత training అయి veterinary course చదివినాడు. Promotion వచ్చింది. 8 మాసాలనుంచి వెటరినరీ కాంపౌండరుగా పని చేస్తున్నాడు—సుమారు 7 సంవత్సరాలు సర్వీసు వున్న ఇతనిని 10% cut లో తొలగించడము జరిగింది. అలా వేలాదిగా జరుగుతున్నది.

ఆహార సమస్య. మన రాష్ట్రము మిగులు రాష్ట్రమని చెప్పుకొంటున్నాము. రాయలసీమ, తెలంగాణాను అటు వుంచండి. గోదావరి జిల్లాలో డెల్టా ప్రాంతములో అనేక సంఘటనలు జరుగుతున్నవి. కలెక్టరుమద్దతు తలుపు తెళ్ళి M.L.A. అము meet అయినాము. మా రిప్రజెంటేషన్‌ను ఇవ్వడం జరిగింది. అనేక గ్రామాలలో లైసెన్సులు లేక డిపోలు ఏర్పాటు చేయడములేదు. కొత్త లైసెన్సులు ఇచ్చి అయినా major panchayat villages లో అయినా డిపోలు పెట్టండి అని అడిగితే "మా చేతులలో లేదు, గవర్నమెంటుమందు ఉత్తర్వులు వస్తేతప్ప ఏమీ చేయడానికి వీలులేదు. గ్రామాలకు కొత్త లైసెన్సులు ఇవ్వవద్దని, డిపోలు ఇవ్వవద్దని స్పెషల్ ఆర్డర్సు వున్నవి. అందువల్ల నేను ఏమీ చేయలేకపోతున్నాను" అని కలెక్టరు అంటే దానిపైన V.B. రాజుగారు D.O. లెటరు వ్రాశారు. అలా కలెక్టరుకు రిప్రజెంటు చేస్తే ఈవిధంగా అన్నారు. కనీసము flood affected areas లో ration dealers ను appoint చేసి డిపోలు పెట్టించండి అని D.O. లెటరు వ్రాస్తే దానికి V.B. రాజుగారు reply యిచ్చారు, దానికి సంతోషించాము. "మీ విషయము పరిశీలించాను, కలెక్టరుకు పంపాను" అని మంత్రిగారు వ్రాయడము జరిగింది. దీని అర్థము ఏమిటి? మేము కలెక్టరుదగ్గరకు వెళ్ళి రిప్రజెంటు చేశాము. అక్కడ చేయడములేదు. మంత్రిగారయినా action తీసుకోవాలని అంటే మరల మా పిటీషనును కలెక్టరుకు పంపడము జరిగింది. ఈరకముగా గ్రామాలలో ఆహార సమస్యను పరిష్కరించడములో విఫలమైనారు. అధిక శిస్తులు, బియ్యము ధరలు పెరిగినవి. పంచదార ధర పెరిగింది. కూరధరలు పెరుగుతున్నవి, black-marketing ను అరికట్టడములోనము గ్రామాలలోగాని, పట్టణాలలోగాని ప్రజలు ప్రయత్నము చేస్తూవుంటే అక్కడున్న అధికారులు

పోలీసులు ఈ కార్యకర్తలను నిర్బంధములోకి తీసుకొన్న సందర్భాలు మాజిల్లాలో లేకపోలేదు. అనేకసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకునివచ్చాము. ఈ విషయములో D.O. letters వ్రాశాను. Action తీసుకోలేదు. ఇక అధికార దుర్వినియోగము చెప్పు చెరిగిపోతున్నది. ఇంతకు ముందు కాంగ్రెసు సభ్యులు, పేరు తెలియదు —నల్గొండ జిల్లా విషయములో Left Communists పైన దాడి చేశారు. నల్గొండ జిల్లాలోగాని, శ్రీకాకుళం జిల్లాలోగాని, నెల్లూరు జిల్లా చామలమడుగు ప్రాంతములోగాని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోడానికి ప్రభుత్వము చేయకపోతే వారే పరిష్కరించుకోడానికి ముందుకు వస్తే ప్రభుత్వము భూస్వాములకు అండగావుండి పోలీసు యంత్రాంగాన్ని పెట్టి బలవంతముగా అరాచకాన్ని రెచ్చగొట్టడానికి గ్రామాలలో వున్న భూస్వాములు అక్కడున్న కాంగ్రెసు గుండాలు తప్ప మరొకరు కారని మనవి చేస్తున్నాను. ఇది ఒక నక్సల్‌బరిగా సృష్టిస్తున్నారని కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు కాకాని వెంకటరత్నం గారు చెబుతున్నారు. దానికి ప్రత్యామ్నాయంగా ఒక ఉదాహరణ మనవి చేస్తాను. కాంగ్రెసు గుండాలు పోలీసు స్టేషనుపై దాడిచేసి S.I. ని పట్టుకొని కొడితే అతీగతీలేదు. వరంగల్లు జిల్లా నర్సంపేటలో. అక్కడ కాంగ్రెసు పార్టీ నాయకత్వములో వున్న సమితి ప్రెసిడెంటు, పంచాయతీ అధ్యక్షులు చెప్పినట్లు వినలేదని కొంతమంది కాంగ్రెసు పార్టీవారి గుండాలను తీసుకొని వెళ్ళి S. I. తన ఇంటిలో వుండగా ప్రవేశించి ఆయనను కొట్టి నానా హింసలకు గురిచేసిన సందర్భము ఒకనెల క్రిందట జరిగింది. ఇది ప్రభుత్వానికి తెలిసే వుండవచ్చు. ఇది బ్రహ్మానందరెడ్డిగారి ముఠాకు సంబంధించిన వ్యక్తులు చేసిన సంఘటన కనుక దీనిని నక్సల్‌బరి అని ఎవ్వరూ అనలేదు. వ్యవసాయ కార్మికులు వారి కూలి డబ్బుకోసం పోరాడుతూవుంటే ఆ ఉద్యమాన్ని అణిగ కొట్టి నక్సల్‌బరీని సృష్టించడము వారు కాని మేము కాదని మనవి చేస్తున్నాను. S. I. ఫిర్యాదు చేస్తే కనీసము పోలీసు వున్నతాధికారులకు కూడ ఎంక్వయిరీ చేసేధైర్యము లేకపోయినది. కాని ఆ S. I. ని transfer చేశారు తప్ప ఇంత వరకు అతీగతీలేదు. వా నియోజక వర్గములో మొగల్తూరు అనే గ్రామములోవుంది. ఎన్నికలయిన తరువాత, శి మాసాల క్రితము స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు, సుమారు 200 మంది పోలీసు స్టేషన్ పైన దాడి చేశారు, ఎందుకంటే ఒక సైకిలు పైన ఇద్దరు వ్యక్తులు వెడుతూంటే పోలీసు కాన్‌స్టేబుల్ పట్టుకొని కేసు పెట్టాడు. ఒక వ్యక్తి జామీను యిచ్చాడు. తరువాత ముద్దాయి పోలీసు స్టేషనుకు హాజరు కాకపోతే ముద్దాయిని హాజరు పరుచుమని జామీను దారుని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. అది చట్టప్రకారమే జరిగింది కాని అక్కడున్న కాంగ్రెసు కార్యకర్తలు సుమారు 100 మంది పట్టపగలు 11 గంటలకు ఆ పోలీస్ స్టేషను పైన దాడిచేసి ఆ S. I. కుర్చీలో కూర్చొనివుండగా ఆ arrest చేసిన constable ని బయటకులాగి తన్నడం జరిగింది. అక్కడున్న S. I. నిస్సహాయుడై తలుపు వేసిండించారు. దానిపైన చర్యతీసుకొన్నారా అంటే లేదు ఆ constable భార్య వీడుతుట్టలేక మరువాడు పోలీసు డిపార్టుమెంటుకు లెటర్ గ్రాం యిచ్చారు. వెంటనే S.P. వెంటనే తావడము జరిగింది. అక్కడ ఎవరిని వెంటనే అరెస్టు

చేయలేదు S. P. వచ్చి గట్టిగా చెప్పిన మీదట దీనికి బాధ్యులయిన వ్యక్తులను అరెస్టు చేయకుండా ఏదో చాటుగా తిరిగి ఇద్దరు, ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. అయితే constable భార్య టెలిగ్రాం యిచ్చింది. వచ్చారు. S. I. ని suspend చేశారు ఇవన్నీ పత్రికలలో వస్తాయా అంటే రావు. భూస్వాముల ప్రభుత్వము కనుక పెట్టుబడి దారుల పత్రికలు కనుక ఇటువంటివిరావు.

ఇక అధికార దుర్వినియోగము నా నియోజక వర్గములో జరిగిన సంఘటన గురించి ప్రశ్న వేస్తే సమాధానము యిచ్చారు నర్సాపురం నియోజక వర్గము లోని రామన్న పాలెం గ్రామం కాలువ గట్టున లక్ష రూపాయలు విలువగల సర్వే చెట్లున్నవి. వాటిని ఎన్నికలముందు నామీద ఓడి పోయిన కాంగ్రెసు అభ్యర్థి పరకాల శేషావతారం. అక్కడున్న కాంగ్రెసు కార్యకర్తలకు ఈ లక్ష రూపాయల విలువకల సర్వే చెట్లను రు. 8500 లకు కట్టబెట్టారు. దానిపైన తాలూకా కమ్యూనిస్టు పార్టీ కరపత్రాలను వేసినది. ముఖ్యమంత్రిగారికి D. O. letters వ్రాశాము. అక్కడున్న ప్రజలు దీనిని సహించలేక ప్రజల డబ్బు దుర్వినియోగమయిపోతున్నదని బహిరంగ వేలము వేసినట్లయితే 60 వేల రూపాయలకు పైనము పాడడానికి సిద్ధముగా వున్నాము అని చెప్పడము జరిగింది. నేను అసెంబ్లీలో question వేసిన మీదట మంత్రి వర్గము దానిని ఆలోచించి తాత్కాలికముగాఆపుచేసిన విషయము ప్రశ్న వేస్తే సమాధానము చెప్పడంజరిగింది. ఆదిలాబాదు జిల్లా మంచిర్యాల డివిజను చెన్నూరు తాలూకా కొత్వాలజాగీరు ప్రాంతములో 20 లక్షల రూపాయలు విలువగలిగిన కర్రను కొట్టించి 3/4 th కంట్రాక్టరుకు 1/4 th ప్రభుత్వానికి యిచ్చే పద్ధతిపై రామానుజరావు అనే కంట్రాక్టరుకు ఇచ్చారట. ఇది చాలా ఆశ్చర్యం. ఇందులో Forest మంత్రిగారికి వాటాలున్నాయో లేకపోతే అక్కడవున్న కాంగ్రెస్ వారికి వాటాలున్నాయో, అసలు ఎవరికి వాటాలున్నాయో తెలియదు. 20 లక్షలుగల యీ ఆస్తులను యీ రకంగా contract యిచ్చే పద్ధతికాదు-ఆక్కడవున్న సర్వేచెట్లు-లక్ష రూపాయలు కలిగిన ఆస్తులకు రు. 3. 500 లకు కట్టబెట్టే వద్ధతులు-కొన్ని ఉదాహరణలు చెప్పాము. అలాగే అనేక సంఘటనలు జరుగుతున్నాయి. ఇవ్వాళ మేము చెప్పనక్కర లేదు-సుమారు 10, 15 రోజుల నుండి కాంగ్రెస్‌లో వున్నటు వంటి disidents బహిరంగ సభల ద్వారా స్పష్టముగా అనేక ఉదహరణలు చెబుతున్నారు. భవిష్యత్తులో Charge-sheet పెట్టడానికి సిద్ధముగా వున్నారని తెలుస్తున్నది. వారు బహిరంగంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మంత్రి పదవులు రాలేదని చేశారా! లేకపోతే యింకోకదానికి చేశారా? అది మాకు అనవసరం. ఈ ఆరుమాసాల స్వల్ప కాలములో ప్రజల కార్యక్రమాన్ని ఏ ఒక్కటి అమలు జరుపనందుకు యీ ప్రభుత్వానికి, మంత్రి వర్గానికి ఒక్క రోజు కూడా గద్దెమీద వుండి అధికారం చలాయించే హక్కు లేదని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటాను.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా! బ్రహ్మానందరెడ్డి గారి ప్రభుత్వం బ్రహ్మానందం, భజగోవిందం: ఆశ్రితజన పక్షపాతం, ముఖాతత్వం, విచ్చలవిడిగా వీరవిహారం చేస్తున్నది. ప్రజాసేవ పేరుతో భోషాణములు నింపుకోవడం కుల్లాయి

కట్టిన గాంధీగారి శిష్యులమని చెప్పుకునే మీరు నాటి నవాబులకు, నరకాసురులకు తీసిపోతారా? మీ ముస్తాబు, సరంజామా, పాహితనం కొరకు ప్రజాధనం ఎంత దుర్వినియోగం చేస్తున్నారో తెలుస్తున్నది. కడుపు నిండా అన్నం, ఒళ్లు నిండా బట్ట లేకుండా మలమలాడే ప్రజలను కొంతమంది వందిమాగధుల ఆండదండలుచే మభ్యపెట్టి—

'ముఖం పద్మదళాకారం
వాచా చందనసీతళం
హృదయో కర్కశ సంయుక్తం
అతి వినయం ధూర్త లక్షణమ్'

అన్నట్లు ఎలాగో majorityబలంవల్ల పరిపాలించడం శాశ్వతం అనుకుంటున్నారా? పరిపాలించడం శాశ్వతం అనుకుంటున్నారా? మొత్తానికి అభివృద్ధి అను పేరుతో పన్నులపై పన్నులు విధిస్తూ ప్రజలను దివాళా తీయించారు. ఇకపోతే ప్రభుత్వ ఖజానా చూద్దామా, శూన్యంగా తుడిచి పెట్టారు. చిన్నతరహా ఉద్యోగులు అధిక ధరలవల్ల, సరిపోని వేతనాలవల్ల నానా యాతనాలు పడుతున్నారంటే Pay Commission నియమించి కొన్ని లక్షలు ఖర్చు పెడితే అది ఉద్యోగుల పాలిట వెనుభూతం అయింది. మన ఆర్థిక పరిస్థితి చూడండి. మీ పేనికాలి కారులు, Air-conditioned Rooms, మీ అనవసరం tour programmes, యివ్వన్నిటిపై చేసే ఖర్చులు గాంధీయ లక్షణాలా? మీ ఖర్చులకే సరిపోవని రెవిన్యూ శిస్తు పెంచిస్తున్నారా? ప్రజల రక్తమును యీ విధంగా పీల్చిపిప్పి చేసి నిద్రాణులుగా చేసి, వారి నెత్తిపై వీరవిహారం చేసే మీ ప్రభుత్వం శాశ్వతమా? మిమ్ములను చరిత్ర క్షమిస్తుందా? చిరు ప్రయత్నాలవల్ల అనగా 'జంజర్ జమీన్' జిత్తులచే రోజు రోజు సంఖ్యా బలం పెంచుకుంటున్నామనే ధీమాతో యీ అవిశ్వాస తీర్మానం వీగిపోగలదని విర్రవీగడం, మీకు వినాశనం లేదను కుంటున్నారా? మహాత్మాగాంధీ గారి సిద్ధాంతాలు మీలో మచ్చుకైనా కంచుకాగడా వెదికినా కానరావే—వాటి పేరుతో ఇంకొన్నాళ్లు ప్రజలను మోసపు మాటలతో పరిపాలిస్తారు? మూడు సమాజ రాచణబ్రహ్మ, దుర్యోధనుల గతి ఏమైంది? అలాంటి గతి మీకు సంప్రాప్తించక తప్పదు. కాలమే నిర్ణయిస్తుంది—అధ్యక్షా, ధన్యవాదాలు.

శ్రీ పి. వి. వెంకట్రామా రెడ్డి (ఆలేరు) :—అధ్యక్షా, అచ్చన్నగారు అవిశ్వాస తీర్మానం తెచ్చారు. వారి విమర్శకరం. ఎడుకులు బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వము ఎన్నికలకు నెలలు కాలేదు ఏదైనా వారు నిందలు వేస్తున్నారంటే మలానిది అని ఇస్తారు. అన్నింటికి దౌర్జన్యం, నియంతృత్వం అవ్వారు. ఇది లో Revenue Bill pass అయిన తరువాత కూడా నల్లగొండ జిల్లాలో మొన్నటి ఎన్నికలలో, ప్రతిపక్షాలపై విశ్వాసం వుండబట్టే, మేము గెలిచాము. ఎన్నికల తరువాత ఆలేరు నియోజక వర్గములో కమ్యూనిస్టు పార్టీవారు రెండు హత్యలు చేశారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు, భయంకరంగా దెబ్బలు కొట్టి ఏదో చెట్టుమీద వేలాడదీసి ఆత్మహత్యగా అనుపత్రికలో వేస్తే, అది కాదని దెబ్బలు కొట్టారని ఫిర్యాదు చేస్తే శత్రువుగా police కు report చేశారు. ఆ ఒక్క గ్రామ పంచాయతీ

పెత్తనం క్రింద యీ విధంగా ఎన్నో జరిగినట్లుగా సుబూతులున్నాయి-మీరు చేస్తున్నటువంటి దౌర్జన్యాలు ఎన్నో వున్నాయి-ఎవరు ఏమి చేసిందీ? ఎన్ని లాటీలు చేసింది న్యాయంగా తేలాలంటే ఒక కమిటీ వేయండి. పార్‌పల్లిలో తండ్రి కొడుకులకు పంచాయతి పెట్టి, గ్రామాల నుండి పశువులను-తీసుకొనిపోయి రేనిగుంటకు తోలుకపోతే రైతులందరు కలసి న్యాయం కావాలని కోర్టుకు వస్తే-నిన్న వాలుగు ఊర్ల ప్రజలను తీసుకపోతే ఆ గ్రామం వస్తే దిక్కు మొక్కు లేదు. సాక్ష్యం లేదు-ఈ విధంగా ఎన్నో చేస్తూ యీ నాడు ప్రభుత్వం వుంటా? ప్రభుత్వం ఏమి చేస్తుంది? పెత్తందార్లు అని అంటున్నారు-భూమి కిస్తు చూచినప్పుడు రు. 10 కిస్తు కట్టే రైతుకు సానుభూతిగా మాఫీ చేస్తున్నాము. ప్రతి పక్షాలవారు ఏదైన proposal పెట్టారు అంటే లేదు. మేము వ్యతిరేకం చేస్తున్నామంటారు. దీనిమీద? ఇవ్వాళ మధ్య ప్రదేశ్‌లో ప్రభుత్వం పడిపోయింది. ఇక్కడ ముఠా వుందని, ఆ ముఠా వారు ఏదో చేస్తే మేము బలపరుస్తామని గుసగుసలు మొదలు పెట్టారు-ఈ మధ్య Papers చూస్తే-వారి tours లో వారితో మీరు సంభాషణలు చేస్తే-కల్లబొల్లి మాటలకు ప్రజలుగాని శాసనసభ్యులు గాని మోసపోయే పరిస్థితిలో లేదు-ఎందుకంటే యీ నాడు సంపూర్ణంగా ప్రభుత్వం మీద నమ్మకం వుంది. ఇవ్వాళ్ల చెప్పారు, మీరు మూడు సంవత్సరాలు జిల్లా పరిషత్తును పరిపాలించారుగదా! జిల్లా పరిషత్తులో ఎన్ని తప్పులు చేశారు? మీ Chairman ను మీరే విమర్శించారుగదా? మరి యీ మినిస్టరు యిది చేశారు, అది చేశారని చెబుతారు. ఎక్కడైనా జరిగిందా? ఉదాహరణకు చందాలు చేశారు అన్నారు. మీరు ఎన్ని చందాలు చేసి ఎంత dominate చేసి జిల్లా పరిషత్తు ఎన్నికలు పెట్టారు ఎన్నికలలో ఓడిపోయిన తరువాత బిల్లులు మాకు యివ్వమంటే యివ్వకుండా వుంచారు ఎన్ని ఉదాహరణలు-మూడు అతుల దూషాయలు కమ్యూనిస్టుపార్టీ రాజేశ్వర్ రావుగారు చెప్పారు జిల్లా పరిషత్తులలో పంచాయితీ సమితిలలో చాలా ఆవినీతి వుందని అయ్యా మీరు చేసింది! బిల్లు pass అవుతున్నప్పుడు తప్పకుండా General Fund నుంచి యిస్తున్నప్పుడు మీకు ఇంత డబ్బు యిస్తే నేగాని, లేకపోతే మంజూరు చేయమన్న విషయము Standing Committee ముందుకుకూడా వచ్చింది. జిల్లా పరిషత్తు కమ్యూనిస్టు పార్టీ చేతిలో వుండెగదా! మరి యిది ప్రజాస్వామ్యం అంటారా? మేము majorityలో వుండికూడా మూడు మాసాలు ఓపిక పట్టి, మీరు రాజీనామా యివ్వండి, మేము majorityతో ఉన్నామని న్యాయంగా అడిగాము. అవి శాపం అన్నాము. ముఖ్యమంత్రిగారు కాదని పదే పదే చెప్పారు. Majority లో వున్నామని చెప్పినప్పటికి, ఒపికతో పరిశీలించి సందేశం యిచ్చారు. అధికారంతో నిండగొండ జిల్లా పరిషత్తులో మానిడోడ్డు నియోజకవర్గంలో ఎక్కడమాదిరిగా భయంకరంగా వుంది. ఈ వేళ కొన్ని గ్రామాలలో లాటీలు జరిగితే దానికి విచారణలేదు. మీరు domination ఉన్న గ్రామాలకు పోదాం రండి. అక్కడ ఉన్నవాళ్లని డబ్బులు కొట్టితే సాక్ష్యానికి బయటికి రానీయరు. ఇదే ప్రజాస్వామ్యం ఇదే న్యాయం అని పదే పదే చెబుతారు-ఇది కాదని అంటారా? రుజువు చేస్తారా? ఈ వేళ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? అక్కడకు Police లు పోతే మంచి మాట

లతో తిరిగిరారు వారు చెప్పినట్లు వినాలి. ఇవన్నీ కాదని మీరు చెప్పగలరా? ఇదే మేము శాసన సభలో చెబితే, కలబొల్లి మాటలని ఎన్నిసార్లు అన్నారు. మీ పరిపాలనలో న్యాయం చేశాం అని ఒక ఉదాహరణ చెప్పండి. Electricity Board Chairmanగా ఉన్న ఆయన, Resign చేసి, ఈ వేళ నేను ప్రజాస్వామ్యంలో నిలబడ్డాను, ఓట్లు ఈయమని అడిగి ఎన్నికలలో గెలిచిన తర్వాత మంత్రిగా వచ్చారు. అదే విధంగా ఓటు ఇచ్చే ప్రజ మనకు రాజు. మీరు చెప్పే కల్లిబొల్లి మాటలునమ్మి మీకు ఓట్లు ఇచ్చి గెలిపించారు. 62 శిస్తు కంటే ఇప్పుడు ఎక్కువ అయిందని ప్రజల దగ్గరకు పోయి చెబుతున్నాను. ఈనాడు జాగీరు గ్రామాలు ఉన్నాయి. వాటికి Electricity కావాలి. ఇవన్నీ ఇక్కడనుంచి వస్తాయి. చెరువులు బాగు కావాలి. Police Action కు ముందు మన తెలంగాణాలో పరిస్థితి ఏమిటి? ఒక్క భువనగిరి తాలూకాలో ఒక High School ఉండేది. అమ్మాలులో 4వ తరగతి వరకు ఉండేది. ఇప్పుడు ఆ ఒక్క తాలూకాలో 22 High Schools ఉన్నాయి. ఇవన్నీ ఎక్కడనుంచి వచ్చాయి. ఈ సౌకర్యాలన్నీ ఎట్లా వచ్చాయి. మన ప్రభుత్వానికి కొంచెం అవకాశం ఇవ్వండి బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వం వచ్చి 6 నెలలేగదా అయింది. ఎక్కడో కొన్ని ప్రభుత్వాలు పోయాయి. ఇదికూడా పోతుందంటే తప్పు కాంగ్రెసులో అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. మాలో అభిప్రాయభేదాలు ఉన్నా మాకాళ్ల మీద మేము నిలబడి మాట్లాడగలం. మీకు ఒక ఉదాహరణ చెబుతాను. మాలో మేము మాట్లాడినా, మాకు మీరు ఓట్లు ఇవ్వవలసిందేగాని, అధికారంలోకి వచ్చే అవకాశంలేదు. ఆలేరు సమితి చూడండి. అక్కడ Congress dominate చేసింది కాని, కమ్యూనిష్టుపార్టీ చేయలేదు. కమ్యూనిష్టులు ఏదోచేసి, ఏదో లాభం పొందాలని అనుకొన్నారు. మీకు అధికారం ఇవ్వాలంటే ప్రజలు ఒప్పుకోరు. ప్రజలే మీకు మంచి బుద్ధి చెప్పుతారు. అట్లాగే జరిగింది. ఈవేళ లచ్చన్నగారు ఈ అవిశ్వాస తీర్మానం తెచ్చి ప్రజలను రెచ్చగొట్టి, ప్రభుత్వాన్ని పడగొడ్తాం అంటే అది సాధ్యంకాదు. రైతులు దగ్గరకుపోయి పన్నులు ఎక్కువ అయినాయని, కూలీల దగ్గరకు వెళ్లి కూలీ ఎక్కువ లేదని చెబుతారు. రైతుకు కావలసిందేమిటి? కావలసిన సౌకర్యాలు ఏమిటి? అది ప్రభుత్వాన్ని అడిగి అవచ్చే అవకాశాలు చేయండిగాని, బూర్జువా తత్వం అంటున్నారు. గవర్నమెంటువారు ఎప్పుడో పూర్వకాలంలో ఉన్న చెరువు మరమ్మతుకు 25 వేల compensation ఇస్తాం అంటే, 40 వేలు ఇచ్చేంతవరకు మరమ్మతు చేయం అని, 2 సంవత్సరాలు దానిని మీరు ఆపలేదా? దాని వల్ల దాని క్రింద ఉన్న రైతులు ఎంత కష్టపడ్డారు. ఎప్పుడో జాగీరు కాలంలో గంట్లు పడిన ఆ చెరువును మరమ్మతు చేయక ఆ మరమ్మతు ఆపిన కమ్యూనిష్టులు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తారా? ప్రజలను బాగు చేస్తారా? ఆయన కమ్యూనిష్టు పార్టీ సభ్యుడు, మీ Leader, తాలూకా సెక్రటరీ గదా. అయనను ఒప్పించి ఏందుకు చెరువును బాగు చేయంచలేదు. ఆ చెరువు బాగుచేసినట్లయితే 500 కుటుంబాలు బ్రతుకుతాయి. మాధవరెడ్డిగారు, రామచంద్రరెడ్డిగారు, Collector గార్ని అడగగా, ఆయన 100 కుటుంబాలు బాగు పడేటప్పుడు ఒక కుటుంబం నష్టపోయినా పరవా

లేదని అన్నారు. Compensation ఇస్తాం, ముహూర్తం పెట్టండని 8 సంవత్సరాలు అయింది. సిద్ధారెడ్డిగారు దయదలిచి ఆ చెరువును, మల్లాపురం చెరువును Budget లో పెట్టి మంజూరు చేశారు. ఆయన 200 ఎకరాల పట్టేదారు ఆ ఊరిలో పెద్ద రైతు. ఆయన కమ్యూనిస్టు పార్టీ గనుక, ఆయనను ఏమీ చేయలేదు. ఊరికే బీదలు అన్యాయం అంటున్నారు. నేను వాస్తవం చెబుతున్నాను. వాస్తవంగా మీరు ఎంతమంది బీదలను బాగుచేశారు. బీద రైతులు మూటలు కట్టుకోకుండా తగాదా వస్తే, వారి తగాదాలు తీర్చారా? సబ్సిడీ బావులకు రూ. 750 లు ఇస్తే– ఎంత మందిని ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి సక్రమంగా పంచిపెట్టారు. దీనిలో ఎంత డబ్బు తినలేదు. ఇది కాదంటే నేను శాసన సభా సభ్యత్వానికి రాజీనామా ఇస్తాను. 750 రూపాయలు సబ్సిడీ తీసుకొని దానిని మాఫీ చేస్తారా? ఇది న్యాయమా? తహసీల్దారు దగ్గరకు పోయి మాఫీ చేయిస్తారా? ఇదా కమ్యూనిస్టుల న్యాయం, సిద్ధాంతం. ఇక మీ కల్లి బొల్లి మాటలు ప్రజలు నమ్మరు. సామాన్యరైతులకు ఏమి సౌకర్యాలు చేశారో చెప్పండి. అవి చెప్పరు. గనుక మీరు ఈ విషయాలన్నీ ఆలోచించి, మీరు తీసుకు వచ్చిన ఈ అవిశ్వాస తీర్మానాన్ని హృదయపూర్వకంగా ఉపసంహరించుకుంటారని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. శివయ్య :— అధ్యక్షా! జనరల్ ఎన్నికలలో మనం అంతా ప్రజల దగ్గరకు వెళ్లాం. వాళ్ళు తీర్పు ఇచ్చారు. ఇక్కడ మనం కూర్చున్నాం. కాని ఈ రోజున ప్రతిపక్షాలు ప్రభుత్వం పైన అవిశ్వాస తీర్మానం పెట్టేటప్పుడు, ఒక distinction చేయాలని కోరుతున్నాను. Our No Confidence Motion is not against Mr.Brahmananda Reddy's Congress Party.Our motion is only against Sri Brahmananda Reddy Ministry. Our aim is only against the Congress Party's rule in the State. ఈ distinction మాత్రం సభ్యులు చేయాలని కోరుతున్నాను. తర్వాత ఒక ప్రశ్న వస్తుంది. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఏర్పాటుచేసి 8 మాసాలే గదా అయింది. ఈ 8 మాసాల లోపల.....

Mr. Deputy Speaker :—He wants further explanation for that.

Sri G. Sivayya :— Sir, I only mean we are moving the no-confidence motion against the Government which is led by the Congress Party and not against the individuals.8 మాసాల్లో ఈ ప్రభుత్వం పైన అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కారణం ఏమిటి? 8 మాసాలు కాకుండా, ప్రభుత్వం ఏవిధంగా అనుకొన్నపనులు చేయగలుగుతుంది. కొంత time ఇచ్చినట్లయితే,ఆ time లోపల చేయలేక పోయినట్లయితే–అప్పుడు పెట్టితే అర్థంఉందిగాని,ఇంత త్వరలో తీసుకురావటం అన్యాయం కదా అని కొంతమంది గౌరవసభ్యులు అభిప్రాయపడుతున్నారు. కాని యిక్కడ మాత్రం ఒక విశేషం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కేవలం ఈ రోజు వచ్చినటువంటి పార్టీ గవర్న మెంటు కాదు. ఈ కాంగ్రెసు పార్టీ గత20 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని ఏలుతున్న విషయం తెలుసుకోవాలని కోరుతున్నాను. కేవలం వ్యక్తులు మారవచ్చు .కాని This is a continuation of the Congress Government in this area. 20 సంవత్సరాల లోపల ప్రభుత్వం

చేయలేని పనులు 6 మాసాలలో ఏవిధంగాచేస్తుంది అనేది సందేహంగా ఉన్నది. కాని ఇప్పుడు ఈ 6 మాసాల లోపల విషయం తీసుకుందాము. ఆశించాము. కనీసం దేశంలో General Elections అయిన తరువాత దేశం మొత్తం మీద ఎక్కువ రాష్ట్రాలలో కాంగ్రెసు గుత్తాధికారం పోవడం కాంగ్రేసే ఇతర పక్షాలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఎందుకు వచ్చింది,20 సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీ ప్రభుత్వము దేశంలో సక్రమంగా పరిపాలన చేసి ఉన్నట్లయితే ప్రజలఅవసరాలను తీర్చిఉన్నట్లయితే సాధారణంగా ప్రజనీకం ఆపార్టీ ప్రభుత్వాన్ని తీసివేయదు. 20 సంవత్సరాలుగా ఈదేశ ప్రజానీకం కానివ్వండి లేక ఈ రాష్ట్ర ప్రజానీకం కానివ్వండి. కాంగ్రెసు పార్టీ పైన కాంగ్రెసు నాయకత్వం పైన విశ్వాసంతో ఆశతో మనము ఏమైన మంచి పనులు చేయగలిగితే ఈ కాంగ్రెసు పార్టినే చేయగలుగుతుంది అనే విశ్వాసంతో జవం కాంగ్రెసు వెనకే ఉన్నారు. 20 సంవత్సరాలు చూసిన తరువాత ఆశలు వదలుకొని వేరే వైపు మరలడం ప్రజానీకానికి పరిపాటి అయిపోతున్నది. అందుకని అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వం పోవడం అనే విషయం గుర్తుంచుకోవాలి. ఇక్కడ కూడా ఈ రోజు మెజారిటీ ఉండవచ్చు. కాని ఈ 5 సంవత్సరాలలో నైనా సరే సక్రమమైన ప్రజలకు న్యాయమైన పరిపాలన గలిగితేనే ఈ పార్టీ తిరిగి ప్రభుత్వం లోకి రావడానికి అంచనాలు వేసుకోవచ్చు. కనుకనే కాంగ్రెసుప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ అవిశ్వాసతీర్మానాన్ని పెడుతున్నాము. సాధ్యమైతే దీనిని నెగ్గించుకోవాలని అట్లా సాధ్యం కాని పక్షంలో, పక్షాలు దీనిని వ్యతిరేకించిన పక్షంలో కనీసంగా let the Government take this as a warning of what is happening in the country and what they should do in the country. ఆ రెండు అభిప్రాయాలతోనే ఈ అవిశ్వాస తీర్మానాన్ని నేను support చేస్తున్నాను. Elections అయినాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. కాని దేశంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న ఆహార సమస్యను ఏవిధంగా పరిష్కారం చేయాలి? దానికి పెద్ద బ్రహ్మాండంగా నెలలు సంవత్సరాలు అవసరంలేదు. కొద్దినెలలలోనే సక్రమంగా చేసేటటువంటి పద్ధతులు, అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వానికి శక్తి కూడా ఉన్నది. కాని అమలులో పెట్టలేదని నాబాధ. మన దేశం మిగులు దేశం అయినప్పటికి కూడ కొరత ఉంటున్నది. సక్రమమైన ధరలకు ప్రజానీకానికి అందుబాటులో లేకుండా ఉన్నది. ఒక గౌరవనీయ సభ్యుడు ప్రభాకరరావు గారు ఈ ప్రతి పక్షంలోనే ఒక వైపు ఎక్కువ ధరలు కావాలి అంటున్నారు. ధాన్యానికి ఇంకో వైపు ఏమో ధరలు చాలా తక్కువకావాలని ప్రజానీకానికి అందుబాటులో ఉండేటట్లు చేయాలని కోరుతున్నారు. మీలో మీలోనే contradictions ఉన్నాయని చెప్పారు. వాస్తవమే. కాని ఒకటి మాత్రం స్పష్టం చేస్తున్నాను. రైతుల దగ్గర ఎంత ధరకు కొంటున్నారో అది తిరిగి consumer దగ్గరకు వచ్చేటప్పటికి ఏధరకు అమ్ముతున్నారు. ఈ మాసాలు కష్టపడే రైతుకు కనీసం బస్తాకు 10 రూపాయలు మిగలడం లేదు గదా. ఒక వెల రోజులు వ్యాపారంచేసి బస్తాకు 20 రూపాయలు సంపాదిస్తున్నారే. ఇంత vast difference ను తగ్గించి సక్రమంగాపెట్టడానికి ఎందుకు ఎక్కువ time కావాలి?

అది ఈ 6 మాసాలలో చేయలేదు కాబట్టే ఈ ప్రభుత్వం ఇక మురిదు ముందు ఏవిధంగా చేస్తుందనేటటువంటి నమ్మకం పోతున్నది కాబట్టి బహుశః ఈ అవిశ్వాస తీర్మానాన్ని support చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ 20 సంవత్సరాల నుంచి ఎన్ని గ్రామాలు electrify చేశారు? అటు గోదావరి నుంచి పెన్నార్ వరకు ఈ మధ్యలోనే ఉన్నాయి నదులన్నీ. మా కర్మమన్నట్లు మా ప్రాంతంలో నదులు లేవు. ఏమీ లేవు. కొండలు ఉన్నాయి. రాళ్ళుఉన్నాయి. మేము ఏ విధంగా బ్రతకాలి? రాయలసీమ ప్రాంతంలో? అవిధంగా వెనక బడిన ప్రాంతాలకు electricity ఎంత త్వరగా తీసుకుపోవాలి? దీని పైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఈ సంవత్సరం 490 గ్రామాల కంటె ఎక్కువ గ్రామాలకు electricity యివ్వలేము అని చెప్పారు. ఈ rate న 5 సంవత్సరాలలో బహుశః 2,000 గ్రామాలకు వస్తుందేమో! మేము 20 సంవత్సరములి నుంచి వేచి ఉన్నామే, కనీసం electricity వస్తుందేమో గ్రామాలు అభివృద్ధి అవుతా యేమోనని అ భి ప్రా య పడ్డాము. ఇంకా ఎన్నాళ్ళు బ్రతికేది? కనీసం ఆశించాము. ఇక మీదటనైనా న్యాయంగా వస్తుందేమోనని ఆశించాము. కాని ఈ ఆరు మాసాల లోపల ఆశలేదుగదా కనీసం వెనుకబడిన గ్రామాలకు వస్తుందనే ఆశకూడ లేకుండా పోతున్నది. Production మాత్రం ఉన్నది distribution మాత్రం లేదు. మరి ఈ విషయంలో గ్రా మా ల కు rural electrification చేయడం సాధ్యం కాలేక పోతున్నది. ఈ ప్రభుత్వం యికముందు మాత్రం ఏమి చేస్తుందనే నిస్పృహ తెలపడానికి ఈ అవిశ్వాస తీర్మానం ఒక అవకాశము అని భావిస్తున్నాను. అట్లాగే irrigation విషయంలో plans మాత్రం ఉన్నవి. కాని అవి సక్రమంగా జరగడంలేదు. ఈ 5 సంవత్సరాల లోపల కనీసం ఒకటి రెండు irrigation schemes మా ప్రాంతాలలో implement చేయడానికి సాధ్యం అవు తుందో లేదో అనే భయం మాత్రం నాకు ఉన్నది. పోనీ ఆశపెట్టుకుందాము అంటే ఆశకూడా లేదు. ఈ సంవత్సరం ఏమిలేదు. వచ్చే సంవత్సరం ఆలోచన చేయడానికి కూడ వీలులేదు. ఇంకెప్పుడో వస్తుందో లేదో సందేహంగా ఉన్నది. కాబట్టి irrigation side ఏ విధంగా త్వరగా develop చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేకుండా ఉన్నది. ఉన్నప్పటికి కూడ డబ్బు లేదు అనే సాకుతో యివన్నీ మనకు అయ్యేవికావు అని చెపుతున్నారు. వారు చెప్పినట్లు డబ్బు లేదు కాని ఎందుకు లేదు. 20 సంవత్సరాల నుంచి ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం పాలన వల్ల సరైనటువంటి విధానం లేక పోవడంవల్ల, we have become bankrupts. అందుకని యిది సక్రమంగా ముందుకు రాలేదేమోనని అభిప్రాయపడుతున్నాను. ఇంకో చిన్న విషయం Land tax వేయవలసిందే కాని additional tax ను మాత్రం మేము వ్యతిరేకిస్తున్నాము. 20 సంవత్సరాల నుంచి బ్రిటిష్ కాలంలో East India కాలం నుంచి రాణిగారి ప్రభుత్వం నుంచి కాంగ్రెసు పరిపాలనవరకు ఏ విధమైన అభివృద్ధి లేనటువంటి కొన్ని గ్రామాలు ఉన్నాయి. వాటికి చెరువులు లేవు కాలవలులేవు. ఉన్న చెరువులు repairs లేవు. మాది అంటే మద్రాసుకు దగ్గరలగా ఉన్నవి కాబట్టి అక్కడ కొన్ని చెరువులు వేసినారు కాని వీటన్నిటికి ఈ 20 సంవత్సరాల నుంచి ఏమి repairs లేవు. 20 ఏళ్ళకు పూర్వం బ్రిటిష్

గవర్నమెంటులో ఏ విధంగా ఆ గ్రామాలలో పరిస్థితులు ఉన్నాయో అవే పరిస్థితులు ఈ రోజుకు కూడ ఉన్నాయి. ఆ రోజున tax pay చేస్తున్నారు. ఈ రోజున tax pay చేస్తున్నారు. ఎందుకని additional tax మేము యివ్వాలని అడుగుతున్నాను. గ్రామాలకు ఎటువంటి అదనపు సౌకర్యాలు ఉన్నాయి. విద్యకు Education tax కడుతున్నాము. రోడ్లు వేశారో లేదో గాని Road tax కడుతున్నాము. ఇట్లా అనేకరకాలుగా additional గా tax కడుతున్నాము. ఇంకా 4 additional గా 75% dry land మీద 100% wet land మీద ఎందుకోసం యివ్వాలి? ఈ విధంగా ఈ ప్రభుత్వం విచక్షణ లేకుండా యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నది కాబట్టి ఈ అవకాశం తీసుకొని ఈ అవిశ్వాస తీర్మానాన్ని suppor చేస్తున్నాను.

(శ్రీ వి. కూర్మయ్య (తిరువూరు):—అధ్యక్షా, ప్రతిపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశ పెట్టడం కేవలం ప్రచారం కోసం, ప్రజలందరిని కూడ ఏదో అసెంబ్లీలో మేమంతా మాట్లాడి ప్రభుత్వాన్ని విమర్శించాము అని చెప్పుకోవడం కొరకే. కాని నిజంగా ఏదో ప్రభుత్వం ప్రజలకు తృప్తికరంగా పరిపాలన చేయడంలేదు అనిగాని లేదా ప్రభుత్వం ఏదో చెడ్డ పనులు చేస్తున్నదని గాని దీనిని ప్రవేశపెట్టడం లేదని నేను భావిస్తున్నాను. గత 20 సంవత్సరముల నుంచి మన రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం వస్తున్నది. అదే ప్రభుత్వంలో మన బ్రహ్మానందరెడ్డిగారు గత term లోను యిప్పుడు కూడ పరిపాలన చేస్తున్నారు. అయితే ఈ పరిపాలనలో ఎంత అభివృద్ధి గలిగిందో మా పార్టీ సభ్యులంతా మాట్లాడినారు. ఒక విద్య విషయంలో చూచినట్లయితే నేను చదువుకొనే రోజులలో మా జిల్లాలో రెండు కాలేజీలు ఉండేవి. High Schools పదులు వందలు అయిపోయినాయి, ఈ రోజున 8 కాలేజీలు కృష్ణా జిల్లాలో ఉన్నాయి. అలాగే గుంటూరు జిల్లాలో రెండు కాలేజీలు ఉండేవి. ఇప్పుడు 10,11 కాలేజీలు ఉన్నాయి. ఈవిధంగా విద్యాభివృద్ధి ఎంత ముందుకు వచ్చిందో మనందరికీ తెలుసు. తరువాత, రైతులకు అడిషనల్ టాక్సు వేస్తున్నారని, పన్నుభారం ఎక్కువ అగుతున్నదని, చాలకష్టముగా ఉన్నదని, రైతులంతా వ్యతిరేకంగా ఉన్నారని చెప్పడం వరియైనదికాదని నా అభిప్రాయం. శిస్తులు చెల్లించడానికి వారు భయపడుట లేదు. కాని పకాలములో ఎరువులు కావాలని అడుగుతున్నారు. ఈ సంవత్సరము పకాలములోనే అందాయి. బ్లాక్ మార్కెటులోకూడ మా సర్కారున్నులో ఎవరూ కొన్నట్లు చెప్పలేదు. అచ్చన్నగారు గంభీరమైన ఆవేశంతో, దూషణలతో కూడిన ఉపన్యాసం చేశారు. వారుకూడ కాంగ్రెసు ప్రభుత్వంలో కర్నూలులో మంత్రిగా చేసినవారే. ఆయన మంత్రిగా ఉండగా—హృదయపూర్వకంగా చెప్పమనండి—ఆయన సక్రమంగా పరిపాలన చేశారా? అప్పుడు హరిజనులము అంతాకూడ ఆయనమీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆలోచించుకొన్నాము. అప్పుడు సంజీవరెడ్డిగారు, గోపాలరెడ్డిగారు—మంత్రివర్గంలో ఉన్నారు; అయితే అక్కడిమీద అట్లా తీర్మానం పెట్టుతారా, పెట్టడానికి వీలులేదన్నారు.

(శ్రీ కె. అచ్చన్న:—నేను మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అక్రమం ఏదైనా చెప్పమనండి.

శ్రీ వి. కూర్మయ్య :—హరిజనులకు హరిజనసంక్షేమ సంఘం అని ఉంటే తీసేసి సోషల్ వెల్ఫేర్ అని పేరు పెట్టారు. వారు ఏమి చేశారో అప్పటి రికార్డ్సు తీసి ఏ విధంగా హరిజనులకు అక్రమం జరిగిందో పరీక్ష చేయించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. హరిజన్సు హాస్టల్సు ఉన్నవి, ఆ రోజుల్లో హరిజనులకు కేటాయించిన నిధులనుంచి హరిజనులకు విద్యాపేతనాలు యిస్తూండే వారు. లచ్చన్నగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక జి. ఓ. జారీచేసి హరిజన హాస్టల్సులో 10 పర్సెంట్ బాక్‌వర్డ్ క్లాసెస్ వారిని కూడ చేర్చుకోమని చెప్పారు. దానిని మేము వ్యతిరేకించాము. గోపాలరెడ్డిగారితో, ప్రకాశంగారితో, సంజీవ రెడ్డిగారితో చెప్పాము. కాని మార్పు జరగలేదు. 10 పర్సెంటు ఎక్కువ మాకు డబ్బు యిచ్చి వారిని హరిజన హాస్టల్సులో జేర్చుకొమంటే మాకు అభ్యంతరములేదు. నలభై, ఏభై లక్షలుయిచ్చే ఆ రోజుల్లో హరిజననిధినుంచి 10 పర్సెంటు బాక్‌వర్డ్ క్లాసెస్‌కు హరిజన హాస్టల్స్‌లో నిర్భంధముగా ఖర్చు పెట్టాలనడంవల్ల హరిజనులకు అపకారం జరిగింది. బెడవాడలో హరిజన హాస్టల్సువారి మహాసభ జరిగింది. వ్యతిరేకిస్తూ తీర్మానంపెట్టమని డి.యస్. మూర్తిగారు చెబితే మంత్రి లచ్చన్నగారు మనమూ కాంగ్రెసువారమే, కాంగ్రెసు మంత్రిమీద వ్యతిరేక తీర్మానం పెట్టడం మంచిదికాదని వారించాను. కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా fishing rights యివ్వడంలేదని లచ్చన్నగారు చెప్పారు. Fishing right, fishermen కే యివ్వాలని G. O. లేదు. ఎవరైతే fishing చేస్తూంటారో వారంతా కలిసి కోఆపరేటివ్ సొసైటిస్ పెట్టుకుంటే fishing rights ఇవ్వమని మద్రాసు ప్రభుత్వం తీర్మానం చేసింది. ఆ విధంగా కోఆపరేటివ్ సొసైటీస్ పెట్టుకొన్న వారికి యిచ్చారు. లచ్చన్నగారు చాలచోట్ల వారి కులాల వారికి యివ్వడానికి ప్రయత్నం చేశారు. ఉదాహరణకు చెబుతాను: పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరులో 11 చెరువులున్నవి; 4 మాలపల్లెలున్నవి. అక్కడ ఆయన కులంవారికి యివ్వడానికి హరిజనులకు fishing rights తీసేశారు. అది మేము గోపాలరెడ్డిగారికి చెప్పాము. ఓబులరెడ్డిగారు తరువాత వచ్చారు : న్యాయం, ధర్మం చేయాలంటే న్యాయం అంటే ఏమిటి, ధర్మం అంటేఏమిటి—అన్నారు. న్యాయం అంటే law ప్రకారం ధర్మం అంటే above law అని అర్థం చెప్పి ఆ జి. ఓ. ను—లచ్చన్నగారి ఆర్డర్సును రద్దు పరిపించి compromise గా 1/4 వారికి 3/4 హరిజనులకు యిచ్చారు. చెప్పాలంటే యిట్లాంటివి చాల ఉన్నవి. లచ్చన్నగారు చెప్పారు—హరిజన హాస్టల్సు అంటే estates అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలురాక పూర్వమే గాంధి మహాత్ముడు హరిజనోద్ధరణకు పూనుకొన్నారు. Constitution లో చెప్పారు : Adequate funds should be reserved for the uplift of the Harijans from the State and Central funds. ఈశ్వరీబాయిగారు చెప్పారు—హరిజనులకు ఏమీ జరగలేదని. అయితే కాంగ్రెస్ ప్రభుత్వాలు రాక పూర్వం 1948 కు పూర్వం హరిజనులకు ఎంత ఖర్చు పెట్టారో, తరువాత ఎంత ఖర్చు చెట్టుతున్నారో చూస్తే తెలుస్తుంది. ఆ రోజులలో కాలేజీ చదువులో వి. యస్. మూర్తిగారు, నేను, నీలకంఠంగారు—ముగ్గురం మాత్రమే ఉన్నాము. ఇప్పుడు వందల మంది చదువుతున్నారు—ఇంజినీర్లు, డాక్టర్లు, Heads of the

Departments ఉన్నారు—సుబ్బారావు అని మార్కెటింగ్ సొసైటీలో ఉన్నారు—దురదృష్టవశాత్తు, reverse చేశారు. High Court లో ఉంచె, ఆ సంగతి యిప్పుడు నేను మాట్లాడదలచుకోలేదు. చీఫ్ మినిస్టరుగారు దానిని గురించి ఆలోచిస్తారని అనుకొంటున్నాను. ఇంకొక ఆమె Women's Welfare Department లో హేమలత అనే అమ్మాయి ఉన్నది; ఎప్పుడో M. A. చదువుకొన్నది; ఆమెను దురదృష్టవశాత్తు తీసేశారు; ఆలోచించాలని కోరుతున్నాను. కొంతమందికి కొన్ని చోట్ల హరిజన్సుకు అపకారం జరిగినమాట వాస్తవమే గాని, మొత్తం మీద హరిజనోద్ధరణకు కాంగ్రెసు ప్రభుత్వంలో దోహదమేజరిగింది. కమ్యూనిస్టులు అంటూవుంటారు—హరిజన హాస్టల్సులో దుర్వినియోగం చేస్తున్నారని. ఒకప్పుడు సంజీవయ్యగారు అడిగారు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారిని, కర్నూలులో ఉన్నప్పుడు—నీవు బాగా హాస్టల్సు నడిపితే నీకే వప్పగిస్తానంటే—రు. 20 లు యిస్తే నడుపుతానన్నాడు. వారు రూ. 15 చొ॥ తీసుకొని నడిపితే నీకు రు. 20 లు ఎట్లా యిస్తామన్నారు. కమ్యూనిస్టులు హరిజనులకు సహాయం చేయలేదు. కాని హరిజనుల ఓట్లు సంపాదిస్తున్నారు—సర్కార్సులో హరిజనులను మోసంచేసి ఆవు యిస్తామని 5 ఎకరాలు భూమి యిస్తామని అంటే కమ్యూనిస్టులకు ఓటు యిచ్చారు. కాని యిప్పుడు అంతా గ్రహించారు. మూడు జనరల్ ఎలక్షన్సులో చూశారు—కమ్యూనిస్టుల చెప్పే మాటలు మోసమని తెలుసుకొన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం గెలవగలిగినదంటే హరిజనులే చాలమంది ఓట్లు వేశారు. కాని ఈశ్వరీబాయిగారు చెప్పింది కరెక్టు కాదు. గున్నయ్యగారు కరెక్టుగా చెప్పారు. హరిజనులకు ఎమి జరిగిందో తెలుస్తుంది. Backward classes తీసుకుంటే 46 కు పూర్వం వారికి స్కాలర్‌షిప్స్ లేవు, ఉద్యోగాలలో ఆ స్థానాలు లేవు—కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాతనే హరిజనులకు, Backward classes ఉద్ధరణకు దోహదం చేస్తోంది; చేయలేదనడం ద్రోహం. వారివలె ప్రజలవద్ద డబ్బు వసూలు చేయడం, లిస్తులు మాఫీ చేయిస్తామని హై కోర్టుకు రిట్సుకు డబ్బు ఖర్చు పెట్టడం—యిది కాంగ్రెసు ఎప్పుడూ చేయలేదు. కమ్యూనిస్టులుకూడ చందాలు పార్టీ వాళ్ళనుంచి, వీరినుంచి వసూలుచేసినట్లు కాంగ్రెసు చేయలేదు. ఏ సంస్థనూ పోషించడానికి ఒక దమ్మిడికూడ వసూలుచేసిన రోజులులేవు. నేను కాంగ్రెసు వాణిగా పుట్టాను, కాంగ్రెసువానిగా పెరుగుతున్నాను. అచ్చన్నగారు కూడ కాంగ్రెసు వాడే. తరువాత స్వతంత్ర పార్టీలోకి వెళ్లారు—ఇక్కడ మంత్రిగా స్థానం లేదు కాబట్టి, లేకపోతే ఆయన కాంగ్రెసు వాడుగా ఉండి మంత్రిగా చేసిన వాడు యీ రోజున స్వతంత్ర పార్టీకి ఎందుకు వెళ్లాడు?

శ్రీ జి. లచ్చన్న :—మంత్రి పదవి వద్దని అన్నామండీ.

(The House then adjourned till Half-past-Eight of the clock, on Thursday, the 14th September, 1967).